ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM , VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
31-7-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 181, పేజీలు : 10+6 వెల : 6.50

పాక్‌లో బాంబు పేలుడు
**35 మంది మృతి**
5లో

అప్పుల జాబితాలో అగ్ర భాగాన ఎపి



# ఇస్రో డబుల్ హ్యాట్రిక్

శ్రీహరికోట నుంచి అంతరిక్షానికి దూసుకెళుతున్న పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్

- అంతరిక్షంలోకి దూసుకెళ్లిన పిఎస్ఎల్‌వి సి-56
- ఖచ్చితమైన కక్ష్యలో ఏడు సింగపూర్ ఉపగ్రహాలు
- భారత్‌కు మరోసారి వాణిజ్య లాభాలు
- డీఆర్బిటింగ్ ప్రయోగం సక్సెస్
- షార్ నుంచి ఆరు నెలల్లో ఆరు రాకెట్లు, ఆరు విజయాలు
- ఈ యేడాది ఇప్పటికి ఏకంగా 50 ఉపగ్రహాల ప్రయోగం
- త్వరలోనే మరో నాలుగు: ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/శ్రీహరికోట

అంతరిక్ష పరిశోధనలో ఇస్రో డబుల్ హ్యాట్రిక్ సాధించింది. ఈ ఏడాది ఇప్పటికి వరుసగా ఆరు రాకెట్లు విజయవంతంగా ప్రయోగించింది. మన తెలుగు నేల శ్రీహరికోట ఇందుకు వేదికగా నిలిచి భారత గఘన కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పింది. ఆదివారం ఉదయం ఉషోదయ వేళ శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 58వ రాకెట్‌ను ప్రయోగించారు. ఎన్ఎస్ఐఎల్ ఆధ్వర్యాన ఇస్రో శాస్త్రవేత్తలు ఈ రాకెట్ ప్రయోగం చేపట్టారు. ఉదయం సరిగ్గా 6.31 గంటలకు పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ మంచుతెరలను ఉదయ సూర్యుని కిరణాలను దాటుకొని ≫2



శబరి-గోదావరి నదుల ఉగ్రరూపంతో నీటిమునిగిన గ్రామాల చిత్రం

జనావాసాలను ముంచేసిన వరదలు

గోదావరి-శబరి నదుల ఉగ్రరూపం

సహాయక చర్యలు ముమ్మరం

తుఫాను రూపంలో పొంచిఉన్న మరో ముప్పు

# నీళ్లల్లో 142 ఊళ్లు

**చింతూరు, జులై 30 ప్రభాతవార్త:** గోదావరి-శబరి నదులు ఉగ్రరూపం దాల్చటంతో ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాలోనే దాదాపు 142 గ్రామాలు నీటమునిగాయాయి. రెండు జాతీయ రహదారులు యన్.హెచ్ 30, యన్.హెచ్ 326 నీటమునిగి తెలంగాణాలోని భద్రాచలంతో ఎపి, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది. రహదారులు నీటమునిగిపోవటంతో వాహనాల రాకపోకలు ఎక్కడి అక్కడే నిలిచిపోగా అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. మరపడవలు, లాంచీలను రంగంలోకి దింపిన అధికారులు వరద ముంపుకు గురైన గ్రామాల్లోని ప్రజలకు వైద్య సౌకర్యంతో పాటు నిత్యవసర సరుకులను పంపిణి చేస్తున్నారు. భద్రాచలం వద్ద గత 11 రోజులుగా మొదటి ప్రమాద హెచ్చరిక నుండి తోలిసారిగా గోదావరి నది మూడవ ప్రమాద హెచ్చరికను దాటి ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలకు 56.10 అడుగులకు చేరింది. భద్రాచలం నుంచి దిగువకు దాదాపు 15,96,899 క్యూసెక్కుల వరద నీరు దిగువకు వెళ్తుంది. దాంతో కూనవరం వద్ద శబరి, గోదావరి నదులు సంగమ ప్రాంతం భయానకంగా మారటంతో పాటు కూనవరం వద్ద ప్రమాద స్థాయిని దాటి 42.31 మీటర్లుకు చేరింది. ఆదివారం ఉదయం నుంచి గోదావరి నది 56 అడుగులు వద్ద నిలకడగా ఉండగా చింతూరు వద్ద శబరి నది 46అడుగులకు చేరింది. దాంతో కూనవరం, వి.ఆర్.పురం, చింతూరు మండల కేంద్రాలతో పాటు మొత్తం 142 గ్రామాలు నీటమునగా వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. గత మూడు రోజులుగా వర్షం లేకపోవటంతో వరద బాధితులు ≫2



రైలుకు తగిలి దూరంగా పడివున్న రైలు పట్టా

# రైలు పట్టాలపై 'పట్టా' ముక్కలు

ధర్మవరం-నరసాపురం ఎక్స్‌ప్రెస్‌కు తృటిలో తప్పిన ముప్పు

తక్షణమే ఘటనాస్థలానికి అధికారులు

**కావలి, జులై 30 ప్రభాతవార్త:** కావలి-బిట్రగుంట రైల్వే స్టేషన్ల మధ్య ధర్మవరం-నరసాపురం ఎక్స్‌ప్రెస్ రైలుకు పెను ప్రమాదం తప్పింది. కావలి సమీపంలోని ముసునూరు వద్ద పట్టాలపై రైలు పట్టా ముక్కను గుర్తు తెలియని వ్యక్తులు పడేయడంతో శనివారం అర్ధరాత్రి ధర్మవరం-నరసాపురం ఎక్స్‌ప్రెస్ రైలు లోకో పైలెట్ గుర్తించి రైలు వేగాన్ని తగ్గించి వెళ్లడంతో ప్రమాదం తప్పింది. బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో ఈ రైలు లోకో పైలెట్ ఫిర్యాదు చేసేందుకు రైలును ఆపారు. అనంతరం రైలు వెళ్లిపోయింది. రైలు పట్టాల మధ్య వున్న రైలు పట్టా ముక్క రైలుకు తగలడంతో పెద్ద శబ్దం వచ్చింది. ఆ పట్టా ≫2

# టెలిమెడిసిన్‌లో రాష్ట్రం ఫస్ట్

వైద్య రంగంలో అనూహ్య సంస్కరణలు

మెడికల్ కాలేజీలు, జిల్లా ఆస్పత్రుల్లో ప్రత్యేక హబ్‌లు

ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యం: సిఎం జగన్



**విజయవాడ,జులై30,ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్య రంగంలో ప్రభుత్వం తీసుకుని వచ్చిన పలుసంస్కరణలు అనుహ్యమైన ఫలితాలను సాధిస్తున్నాయని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. టెలిమెడిసిన్ ద్వారా వైద్యసేవల్లో జాతీయ స్థాయిలో ఏపీ అగ్రస్థానంలో ఉందన్నారు. ఇల్లుకదలేని స్థితిలో అనారోగ్యంతో ఇంటి వద్దనే బాధపడుతున్న వయోవృద్ధులు, మహిళలకు నేరుగా ఇంటినుంచే వైద్యసేవలను అందించడంతో పాటు, మందులను అందించ గలుగుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశంలోనే ప్రయోగాత్మకంగా కరోనా సమయంలో టెలి మెడిసిన్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నాననే మాటకు అనుగుణంగా టెలిమెడిసిన్ సేవలందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా వైద్యకళాశాలలు, జిల్లా ఆస్పత్రుల్లో ప్రత్యేక హబ్‌లను ఏర్పాటు చేసినట్లు సీఎం జగన్ తెలిపారు. వీటిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్స్, వైఎస్సార్ విలేజీ హెల్త్ కిన్లిక్‌లతో అనుసంధానం చేసారు ఏపీలో అత్యధికంగా హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానం చేస్తూ టెలిమెడిసిన్ సేవలకు సంబంధించి 21,236 స్పోక్స్ హబ్‌లను ఏర్పాటు చేసారు. ఒక్కో హబ్‌కు ఇద్దరు జనరల్ మెడిసిన్, గైనకాలజీ, పీడియాట్రిక్, కార్డియాలజీ స్పెషలిస్టులు ఉంటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, విలేజీ క్లినిక్స్‌కు వచ్చిన రోగులకు స్పెషలిస్టు డాక్టర్ల వైద్య సేవలు అవసరమైతే టెలిమెడిసిన్ ద్వారా హబ్‌లోని వైద్యులు సంప్రదిస్తారు.

ఈ విధానంలో అనారోగ్యంతో ఇంటి వద్దనే అసహాయ స్థితిలో ఉన్నవారికి నిర్దేశిత టోల్‌ఫ్రీ నెంబరుకు కాల్ చేస్తే, వైద్య సేవలను అందిస్తారు. ఆయా అనారోగ్య సమస్యలకు అవసరమైన మందు లను అందజేస్తారు సమీప ≫2



రేపటి నుంచి నీటిప్రాజెక్టుల సందర్శనకు

# చంద్రబాబు

నంద్యాల, కడప జిల్లాల నుంచి శ్రీకారం

**అమరావతి, జూలై 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నీటిప్రాజెక్టుల సందర్శనను ఆగస్టు 1వ తేదీ నుంచి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టనున్నారు. వరుసగా 10 రోజులపాటు ఈ పర్యటన సాగనుంది. ఆగస్టు 1న నంద్యాల, కడప జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. ఒకటో తేదీన ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నివాసం నుంచి బయలు దేరి బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని విమానంలో 10.45 గంటలకు కర్నూలు ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం (వయా నంద్యాల చౌరస్తా, కర్నూలు) ద్వారా మధ్యాహ్నం 12 గంటలకు నందికొట్కూరు టౌన్‌కు చేరుకుంటారు. అనంతరం న్యామసీదు నుంచి పటేల్ సెంటర్ ద్వారా రోడ్‌షోలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.30నుంచి 1.30 వరకు పటేల్ సెంటర్‌లో బహిరంగ ≫2

# రాష్ట్రంలో పెరుగుతున్న కళ్ల కలక

**విజయవాడ,జులై30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో కళ్ల కలక వ్యాధి కేసులు పెరుగుతున్నాయి. తరుణ వ్యాధిగా స్పష్టీకరించకున్నా సాధారణంగా వర్షా కాలంలో కళ్లకలక (కంజెటివైటీస్) వ్యాధి ఇబ్బంది వాడే వారి సంఖ్య కన్పిస్తుంది. ఈ ఏడాది అందుకు భిన్నంగా కళ్లకలక వ్యాధితో ఇబ్బంది పడుతున్న వారి సంఖ్య అధికంగా కన్పిస్తున్నట్లు వైద్యవర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలోని శ్రీకాకుళం, విశాఖ, పార్వతీపురం మన్యం, ఎన్టీఆర్, కృష్ణా, ఉమ్మడి గుంటూరు జిల్లాలతో పాటు పలు జిల్లాల్లో కళ్ల కలక కేసులు నమోదవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఈ వ్యాధి కంగారు పడాల్సిన అవసరం లేదని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఇబ్బంది ఉండదని వైద్యులు చెబుతున్నారు. సాధారణంగా వర్షా కాలంలో ఎడినో సూక్ష్మ క్రిమి కళ్ళపైనే ప్రభావం చూపుతుందని వైద్యులు అంటున్నారు. కళ్ళు తెరిచి ఉండటంతో దుమ్ము. దూళి, వేడి, చలి, నీటివల్ల ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. దీని వలన కళ్ళు ఎర్రబడలం వంటి, నీరు కారడ, మండటం వంటి లక్షణాలు కన్పిస్తాయి. అయితే బాక్టీరియా వల్ల వచ్చే కళ్లకలక వారం రోజుల్లో తగ్గిపోతుందని అంటున్నారు. అయితే వైరస్ ప్రభావంతో వచ్చే కళ్లకలక కొద్దిగా ఎక్కువ రోజులు పడుతుందన్నారు.



ఆదివారం అద్దంకి బహిరంగ సభలో ప్రసంగిస్తున్న నారా లోకేష్

వచ్చే అధికారం

# టిడిపిదే

యువగళాన్ని సాగనిస్తే పాదయాత్ర

అడ్డంకులు కల్పిస్తే ఈ ప్రభుత్వానికి అంతిమ యాత్ర

అద్దంకి బహిరంగ సభలో నారా లోకేష్

**అద్దంకి, జూలై 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసిల పాలిట సైతాన్‌గా మారాడని, ఈ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికలలో ఇంటికి పంపాలని యువగళం పాదయాత్ర అధిపతి నారా లోకేష్ అన్నారు. ఆదివారం రాత్రి అద్దంకి పాతబస్టాండ్ సెంటర్‌లో జరిగిన భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభలో నారా లోకేష్ మాట్లాడుతూ జయహో బిసి కార్యక్రమాన్ని చూసి జగన్ గజగజ వణికి పోయి గల్లి నుండి ఢిల్లీ వరకు వైఎస్సార్సీ బిసి నేతలను రంగంలోకి దింపి నన్ను తిట్టాంచాడు అని అన్నారు. కనీసం నన్ను తిట్టించడానికి అయిన బిసిలను మాట్లాడిటంచడం సంతోష దాయకమని అన్నారు. అమర్‌నాథ్ గౌడ్‌ని కాళ్లు చేతుల కట్టేసి తగలబెట్టారని, 5వ తరగతి చదువుతున్న బాలికపై హత్యచారం జరిపితే వైఎస్సార్సీలో వున్న బిసి నేతలు ఎందుకు మాట్లాడటం లేదు అని ఆయన ప్రశ్నించారు. స్థానిక ఎన్నికలలో 10శాతం రిజర్వేషన్ తగ్గించినా, రాష్ట్రంలో 26వేలమంది బిసిలపై అక్రమ కేసులు పెట్టినా, వైసిపి లోని బిసి నేతలు ఎందుకు నోరు విప్పరు అన్నారు. కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసి కనీసం కుర్చీలేని ఆలంకార పదవులు కట్టబెట్టి, ఒక పేద బిసికి కూడ ఒక్క రూపాయా రుణం ఇవ్వలేని స్థితి ఈ ప్రభుత్వం కల్పించదన్నారు. బిసి బిడ్డ ఉదయభానును కూడ బెదిరించారని రోబోయే ఎన్నికలలో తెలుగుదేశం అధికారంలోకి వస్తుందని 100 రోజులలో బిసిలకు అట్రాసిటీ చట్టాన్ని తెచ్చి ఈ సైకో జగన్ ప్రభుత్వంలో బిసిలపై ఎవరైతే దాడులు చేసారో వారందరిని 100 రోజులు శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు.

రాష్ట్రంలో అవినీతి పెచ్చుమీరిపోయిందని ఈ 5ఏళ్లలో ఇసుక దోపిడి ద్వారా 5400 కోట్లు జగన్ దోచుకున్నాడని లోకేష్ విమర్శించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు మరమ్మత్తులకు గురి అయితే రిపేర్లు చేయించకపోవడానికి కూడ ఇసుకను దొంగిలించడానికే అర్ధమైయిందని లోకేష్‌విమర్శించారు. జగన్ బటన్ వీకైయిందని నెల రోజుల గడిచిన అమ్మవడి బటన్ నొక్కలేక పోయాడని ఎద్దేవా చేసారు. తల్లిచెల్లిని గెట్టివేసిన జగన్, రాష్ట్రంలోని అమ్మల బాధలను ఏలా తీరుస్తాడు అని ప్రశ్నించారు. గత తెలుగు దేశం హాయంలో పెట్టుబడులకు తెస్తే జగన్ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసాడని, నాయుడు ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తే నియంత పాలనలో విధ్వంసం సృష్టిస్తున్నాడని జగన్ కటింగ్ ఫిటింగ్ ≫2

# ప్రొఫెసర్ల రిటైర్‌మెంట్ వయసు పెంపు
6లో

మున్సిపాలిటీల్లో

# 'ముందస్తు ఆడిట్'

అమలుకు 74 జిఒ జారీ

'బిల్లు' పెడితే ఆడిట్ 'ఆమోదం' తప్పనిసరి!

రాష్ట్ర ఆడిట్ విభాగానికి ప్రత్యేక ఆదేశాలు

'టాప్ ప్రియారిటి' అంటూ ఉత్తర్వులు

**రాజంపేట అర్బన్, జులై 30 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అన్నిశాఖలలో ముందస్తు ఆడిట్ (ప్రీ ఆడిట్) తీసుకురాలని యోచిస్తోందా? వివిధ శాఖల్లో దుబారాను కట్టడి చేయాలని ప్రయత్నిస్తోందా? లేక కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందా? ప్రభుత్వ శాఖల్లో ఎప్పుడూ లేని విధంగా ఖర్చులపై బిల్లులు పెట్టిన వెంటనే ఆడిట్ ఏమిటి? ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం చివర్లో జరుగుతున్న ఆడిట్ తాజాగా ప్రతి బిల్లు మంజూరు కావాలంటే ముందస్తు ఆడిట్ అనుమతి తప్పనిసరి చేయడం వెనుక జగన్ సర్కార్ లక్ష్యం ఏమిటన్నది చర్చనీయాంశమైంది. రాష్ట్ర ప్రభుత్వం అన్నిశాఖలతో ఆర్థిక లావాదేవీలపై ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత ఆడిట్ నిర్వహిస్తోన్న విషయం తెలిసిందే. ఈ ఆడిట్‌లో నిబంధనలు పాటించకుండా చేసే ఖర్చులపై ఆడిటర్లు పరిశీలన తర్వాత రికవరీ చేయడం లేదా నోటీసులు ఇవ్వడం జరుగుతోంది. ప్రత్యేక పరిస్థితుల్లో అయితే సంబంధిత బిల్లు మంజూరు చేయడంపై 'రిమార్క్స్' కూడా అడుగుతుంటారు. అయితే ఈ తతంగమంతా ఆర్థిక సంవత్సరం చివర్లోనో లేకపోతే ముగిసిన తర్వాత జరిగే ప్రక్రియ. తాజాగా మున్సిపాలిటీల్లో (అర్బన్ లోకల్ బాడీస్) ముందస్తు ఆడిట్ అమలు తప్పనిసరిగా చేయాలంటూ రాష్ట్ర మున్సిపల్ పరిపాలనశాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ పి.కోటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ మేరకు దీనికి సంబంధించి ఆర్‌ఒసి నంబరు 14035/1/2022/కెఎస్‌సి సర్క్యులర్ జారీ చేశారు. అంతేగాకుండా ఆర్థికశాఖ జిఒఎంఎస్ 74 జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే 15వ ఆర్థిక సంఘం నిధులు, అమృత్ పథకం నిధులను ఖర్చు చేసే విషయంలో తప్పనిసరిగా మార్గదర్శకాలను పాటించాలని ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు, కమీషనర్లకు, రీజనల్‌డైరెక్టర్లకు, రాష్ట్ర ఆడిట్ డైరెక్టర్‌కు, సిఎఫ్ఎస్ఎస్ సిఇఒకు పంపిన ఉత్తర్వుల్లో ప్రీ ఆడిట్ ప్రొటోకాల్ విధిగా పపాటించేలా చూడాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ముందస్తు ఆడిట్ అమలుచేసే విషయాన్ని 'టాప్ ≫2



ఆదివారం ఇండోర్ సమీపంలోని జనపావ్ ఆలయాన్ని సందర్శించిన అమిత్‌షా, సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్

# టెలిమెడిసిన్‌లో రాష్ట్రం ఫస్ట్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఈ మందులను ఇంటికే తెచ్చి ఇస్తారు..ఒక వేళ ఎన్టీఆర్‌వైద్య ఆస్పత్రికి తరలించాల్సిన అవసరం ఉంటే వారిని ప్రత్యేక 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి వైద్యం అందజేసారు. వాస్తవానికి ఈ సేవల్లో వయో వృద్ధులు, మహిళలకు టెలి మెడిసిన్ సేవలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.హబ్ నుంచి వైద్యులు ఆడియో,వీడియో కాల్‌రూపంలో రోగులతో మాట్లాడి తగిన ఎలాంటి మందులు వాడాల్సి వివరిస్తుంది.ఆ మందులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లోని వైద్య సిబ్బంది రోగులకు అందజేస్తున్నారు.స్మార్ట్ ఫోన్ ఉన్న వారు ఈ-సంజీవని (ఓపిడి) యాప్‌తో ఇంటి నుంచే వైద్యసేవలను పొందవచ్చు.స్మార్ట్ ఫోన్‌లేని వారితోపాటు వాటిని వినియోగించలేని వారి కోసం ఇంటి వద్దే ఈ - సంజీవని ఓపీ డిపార్ట్‌మెంట్ సేవలను అందించేందుకు ప్రభుత్వం 42వేల మంది ఆశావర్కర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసింది.వీటిని హబ్‌లకు అనుసంధానించారు.దీంతో మారుమూల ప్రాంతాల్లోని వారు కూడా టెలిమెడిసిన్ ద్వారా స్పెషలిస్టు డాక్టర్ల వైద్యసేవలను పొందగలుగుతున్నారు.ఏపీలో పెద్ద ఎత్తున అందిస్తున్న టెలి మెడిసిన్ సేవలపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అవగాహన కల్పించడంతో అత్యధికంగా వృద్ధులు మహిళలకు టెలిమెడిసిన్ సేవలు అందుతున్నాయి, కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ఈ విషయాన్ని ప్రకటించింది.ఈ ఏడాది జులై19 తేది నాటికి దేశ వ్యాప్తంగా 1,10,12,570 మంది వయో వృద్ధులు టెలిమెడిసిన్ సేవలు అందాయి.ఇందులో ఆంధ్ర ప్రదేశ్‌లో 34.17లక్షల మంది ప్రయోజనం లభించింది. ఈ విషయాన్ని ఏకంగా పార్లమెంటులోనే కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రకటించింది. దేశ వ్యాప్తంగా పోలిస్తే ఏపీలో 31.04 శాతం వయో వృద్ధులకు వైద్యసేవలు అందాయి.

మహిళలకు టెలిమెడిసిన్ సేవలందించడంలో కూడా ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది.దేశంలో 5,22,15,224 మంది మహిళలకు టెలిమెడిసిన్ సేవలు అందాయి.ఒక్క ఏపీలో 1.37 కోట్ల మంది మహిళలకు దీని సద్వినియోగం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా గమనిస్తే ఏపీలో 26.41శాతం మంది మహిళలకు టెలి మెడిసిన్ సేవలు పొందారు. ఏపిలో మినహా మరే రాష్ట్రంలోను కోటిమందికిపైగా మహిళలకు టెలిమెడిసిన్ సేవలు అందలేదు.పశ్చిమ బెంగాల్‌లో 85.16లక్షల మంది మహిళలు, తమిళనాడులో 62.94లక్షల మంది మహిళలకు టెలిమెడిసిన్ సేవలు వినియోగించుకున్నట్లు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ తెలిపింది. మన రాష్ట్రం ఈ ఘనతను సాధించినందుకు వైద్య, ఆరోగ్యం,కుటుంబ సంక్షేమ అధికారులను సిఎం జగన్ అభినందించారు. వైద్య ఆరోగ్య సేవలు అందించడంలో మన రాష్ట్రం ఇతర విధానాల్లోను ముందంజన ఉందని సిఎం జగన్ వ్యాఖ్యానించారు.

# నీళ్లల్లో 142 ఊళ్లు

సురక్షితంగా తమ తమ సామాగ్రిని ఎగువ ప్రాంతాలకు తరలించారు.కొండలు,గుట్టలపై గుడారాలు ఏర్పాటు చేసుకోవటం,వరద ముంపు లేని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన షెల్టర్ పల్లల్లో తలదాచుకుంటున్నారు.గోదావరి ,శబరి ఎగువ ప్రాంతాల్లో మూడు రోజులుగా వర్ష పాతం నమోదు కాకపోవటంతో ప్రస్తుతానికి భారీ గండం నుంచి గట్టెక్కినా ఆగష్టు నెలలోకి ప్రవేశించటం,తెలంగాణాని ఎగువ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికతో మరో సారి ముంపు ప్రాంతాలకు పిడుగుపాటు లాంటి వార్త .దాంతో ఇప్పటివరకు 142 గ్రామాలు నీటమునగా అనేక గ్రామాలను వరదనీరు చుట్టుముట్టి ఉంది.మళ్లీ భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి వస్తె అగమ్య గోచరమే.ప్రజలు సైతం పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్త చర్యలకు శ్రీకారం చుడుతున్నారు.గోదావరి ,శబరి నదులు వరదపోటుతో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వరరామచంద్రాపురం మండలంలో 76 గ్రామాలు,చింతూరు మండలంలో 7 గ్రామాలు,కూనవరం మండలంలో 48 గ్రామాలు,ఎటపాక మండలంలో 11 గ్రామాలు ముంపునకు గురైనాయి. మొత్తం 103షెల్టర్ పల్లల్లో దాదాపు17778 కుటుంబాలు తలదాచు కుంటున్నాయి. ఇది అల్లూరి సీతారామరాజు జిల్లాలోని నాలుగు విలీన మండలాల్లో పరిస్థితి కాగా ఏలూరు జిల్లా లేదా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని వేలేరుపాడు,కుక్కునూరు మండలాలతో పాటు తెలంగాణాలోని భద్రాచలం,దుమ్ముగూడెం ఐటిడిఎ పరిధిలోని దేవిపట్నం మండలాల్లో వందల సంఖ్యలో గ్రామాలు వరదనీటిలో మునిగాయి.లంక గ్రామాల పరిస్థితి మరింత దయనీయం.ఇలా గోదావరి,శబరి నదుల ఉగ్రరూపంతో పాటు పైన కాళేశ్వరం,దిగువన పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో గత 11 రోజులుగా ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది.ఇది తాజా పరిస్థితి కాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడినట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి.అయితే ఆదివారం ఉదయం 10గంటల వరకు పెరుగుతూ వచ్చిన గోదావరి.శబరి నదుల ఉధృతి మెల్ల మెల్లగా తగ్గుముఖం పడుతుంది.ఆదివారం రాత్రి 9గం॥ భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 49 అడుగులకు చేరే అవకాశం ఉండగా చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం సైతం 42 అడుగులకు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు.ఇలా నిత్యం వరదలతో వేల కుటుంబాలు అతలాకుతలం అవుతూ పరిపాటిగా మారింది.దాంతో పోలవరం పరిహారం ఆర్ అండ్ ఆర్ ఇస్తే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్తాం మాకు ఇదేం ఖర్మరా బాబు అంటు ముంపు ప్రాంత ప్రజలు తలలు పట్టుకుంటున్నారు.ఇది ముంపు ప్రాంత ప్రజల తాజా పరిస్థితి.

# 'పట్టా' ముక్కలు

ముక్క దూరంగా పడిపోయింది. దీంతో ఈ రైలుకు పెనుముప్పు తప్పింది. లోకో పైలెట్ ఫిర్యాదును పురస్కరించుకొని ఆఘమేఘాలపై జీఆర్‌పి డిఎస్పీ మల్లికార్జునరావు, నెల్లూరు సిఐ శ్రీనివాసాచారి, కావలి ఎస్ఐ అరుణకుమారిలు బృందాలతో సంఘటన ప్రదేశానికి చేరుకున్నారు. విజయవాడ ఆర్‌పిఎఫ్ సీనియర్ అధికారులు కూడా రంగప్రవేశం చేశారు. గుంతకల్ రైల్వే ఎస్పీ ఈ సంఘటనపై ఆరా తీస్తున్నారు. రైల్వే పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. శనివారం అర్ధరాత్రి సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కావలి సమీపంలోని ముసునూరు రామానగర్ ఎల్‌సి గేటు నెం.150 వద్ద సమీపంలో వున్న రైలు పట్టా ముక్కల్ని దొంగిలించారన్నారు. దొంగిలించిన రైలు పట్టా ముక్కల్ని ముసునూరు కోళ్లఫారం వద్ద ట్రాక్ దాటించే సమయంలో అప్‌లైన్ ట్రాక్ మధ్యలో కెయం నెం.220/19-17 మధ్య దాదాపు ఒకటిన్నర మీటరు పొడవు గల రైలు పట్టా ముక్క ఒకటి నిలువుగా పడివుందన్నారు. అర్ధరాత్రి 1.30 గంటల ప్రాంతంలో ట్రైన్ నెం.17247 ధర్మవరం ఎక్స్‌ప్రెస్ లోకో పైలెట్ రైలు పట్టా మధ్య వున్న రైలు పట్టా ముక్కను గుర్తించి రైలు వేగాన్ని తగ్గించాడన్నారు. ఈ పట్టా ముక్క రైలుకు తగలడంతో పెద్ద శబ్దమొచ్చిందన్నారు. ఎక్స్‌ప్రెస్ రైలు లోకోపైలెట్ రైలును బిట్రగుంటలో నిలిపివేసి ప్రమాదం ఏదైనా జరిగిందా అని చూసుకున్నాడన్నారు. ఎటువంటి ఇబ్బంది లేదని గమనించి అక్కడ ఫిర్యాదు చేసి వెళ్లిపోయారన్నారు. గేటు సమీపంలో వుంచిన రైలు పట్టా ముక్కలు దొంగిలించిన దొంగల కోసం జీఆర్‌పి, ఆర్‌పిఎఫ్ పోలీసులు గాలిస్తున్నారు. అంతేవ్య దుశ్చర్య జరగలేదని పోలీసులు చెప్పారు. ప్రయాణికులకు అత్యధిక భాగాన్ని రిస్క్ చేసేలా రాతలు రాయవద్దని అధికారులు తెలిపారు. రైళ్ల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేదన్న విషయం అందరు తెలుసుకోవాలన్నారు.



ఆదివారం ఇండోర్‌లో శివాలయం దర్శించిన మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు కమల్‌నాథ్

# వచ్చే అధికారం టిడిపిదే

మాస్టార్ అని లోకేష్ అన్నారు. ఒక బటన్ నొక్కి రూపాయి ఇచ్చి మరో బటన్ నొక్కి 100 కట్ చేస్తారని ఎద్దేవా చేసారు. రాష్ట్రంలో ఇప్పటికి 9సార్లు విద్యుత్ చార్జీలు, మూడు సార్లు ఆర్‌టిసి చార్జీలు, ఇంటి పన్నులు, చెత్త పన్నులు, పెట్రోలు, డీజిల్ ధరలు నిత్యావసర వస్తువుల ధరలను పెంచారని లోకేష్ పేర్కొన్నారు. త్వరలో వాలంటీర్ మీ ఇళ్లకు వచ్చి మీరు పీలుస్తున్న గాలికి కూడా పన్ను వేస్తారని లోకేష్ ఎద్దేవా చేసారు. ఈ కటింగ్ మాస్టార్ జగన్ అన్నా క్యాంటిన్, పండుగ కానుక, పెండ్లికానుక, చంద్రన్నబీమా, బెస్ట్ అవెలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్‌మెంట్, 6లక్షల పెన్షన్‌లు ఈ విధంగా 100 సంక్షేమ పథకాలను ఈకటింగ్ మాస్టార్ రద్దు చేసారని ఆయన అన్నారు. అదే విధంగా ఎన్నికల ముందు పూర్తి మధ్య పాన నిషేధం, 45ఏళ్ళ బిసి, ఎస్.సి.ఎస్.టి. మహిళలకు పెన్షన్ అని ఆ వాగ్దానాలను అమలు చేయకుండా మోసం చేసాడని అన్నారు. అయితే ఈ సైకో ప్రభుత్వంలో పనిచేస్తు తెలుగుదేశం కార్యకర్తలను ఇబ్బందిపెట్టే అధికారుల జాబితా తన వద్ద వున్న ఎర్ర డైరీలో నోట్ చేయబడ్డాయని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అటువంటి అధికారులపై మెజిస్ట్రీరియల్ విచారణ జరిపి దోషులను భర్తీ చేయడమే కాక శిక్షించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. టిడిపి అధికారంలోకి వచ్చినవెంటనే అన్ని శాఖల అధికారుల సంబంధించిన పరిష్కరిస్తామని ఉద్యోగాలు, అటు ప్రవేటు, ఇటు ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీలను భర్తీ చేసి నిరుద్యోగ యువకులకు ఆదుకుంటామని లోకేష్ ప్రకటించారు. వెలుగొండ ప్రాజెక్టును అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తామని ప్రకటించి, దానిని కూడ వదిలివేసాడని అన్నారు. వైవి సుబ్బారెడ్డి తండ్రి పేరుతో వున్న యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకంను కూడ అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తామని లోకేష్ ప్రకటించారు. శ్రీకాకుళం-నడికుడి రైలుమార్గం పనులు కూడ పట్టించుకోవడం లేదని లోకేష్ విమర్శించారు.

# 'ముందస్తు ఆడిట్'

ప్రయారిటీగా భావించాలని సర్కులర్లు పేర్కొన్నారు. దీంతో మున్సిపాలిటీల్లో అత్యవసర పనులు చేసినా బిల్లు జిల్లా కేంద్రాల్లోని ఆడిట్ అధికారుల ఆమోదం తప్పనిసరి చేయడంతో అధికారులు తల పట్టుకుంటున్నారు. ఆడిట్ క్లియరెన్స్ ప్రక్రియ ముగిసిన తర్వాతే బిల్లు మంజూరుకు సిఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అసలే నిధుల కొరతతో అభివృద్ధి పనులు నామమాత్రంగా జరుగుతోన్న పరిస్థితుల్లో ముందస్తు ఆడిట్‌పై సర్కారు నిర్ణయం వ్యక్తమవుతుండగా నిజాయితీ అధికారులు మాత్రం భవిష్యత్తులో ఇది తమకు తలనొప్పి లేకుండా పోతుందని వ్యాఖ్యానిస్తున్నారు. అయితే పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా విభాగాల్లో అత్యవసర పనులపై ప్రీ ఆడిట్ ప్రభావం పడనుంది.

# చంద్రబాబు

సభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత రామ చంద్రమిషన్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 2.15 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి పగిడ్యాల మండలం మచ్చుమర్రి గ్రామంలోని మచ్చుమర్రి ఎత్తిపోతల పథకం వద్దకు చేరుకుని పరిశీలిస్తారు. ఆ తర్వాత బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌ను సందర్శిస్తారు. సాయంత్రం 4.30 గంటల నుంచి 6 గంటల వరకు అక్కడే పరిశీలిస్తారు. అనంతరం రోడ్డుమార్గంద్వారా ఆత్మకూరు, వెలుగోడు, సంతజుటూరు, బండి ఆత్మకూరు, నంద్యాల, నూనిపల్లి, రైతునగరం, కోవెలకుంట్ల, నోస్సం, గుండ్లకుంట మీదుగా జమ్మలమడుగు చేరుకుంటారు.



షార్‌లో తెల్లవారకముందే వీక్షకుల గ్యాలరీకి చేరిన సందర్శకులు

# ఇస్రో డబుల్ హ్యాట్రిక్

గగనతలానికి వడివడిగా దూసుకెళ్లింది. సింగపూర్ దేశానికిచెందిన ఏడు ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెట్టారు. ఇందుకు కేవలం 23 నిమిషాల సమయం మాత్రమే పట్టింది. ఈ ప్రయోగ విజయంతో ఇస్రో మరో సారి వాణిజ్య లాభాలను ఆర్జించింది. ఈ ఏడాది ఇది మూడవ వాణిజ్య ప్రయోగం.

**డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ విజయవంతం**

విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించి భారత్‌కు డాలర్ల పంట పండటమే కాకుండా పనిలో పనిగా ఇస్రో అంతరిక్షంలో తన సమర్ధతను మరోసారి ఈ ప్రయోగం ద్వారా చాటిచెప్పింది. ఇటీవల ఐక్యరాజ్య సమితిలో తీర్మానించిన మేరకు అంతరిక్షంలోని వ్యర్ధాలను ఎప్పటికప్పుడు నిర్మూలించాలన్న దానిపై కట్టుబడి డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ ప్రయోగం చేపట్టింది. రాకెట్ ఉపగ్రహాలను క్షేమంగా అంతరిక్షంలో విడిచిపెట్టిన తర్వాత దాని నాలుగో దశ మరింత కిందికి వచ్చి మరో కక్ష్యలో పరిభ్రమించడమే ఈ డీఆర్బిటింగ్ లక్ష్యం. ఆదివారం ప్రయోగించిన పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ 535.9 కిలోమీటర్ల అంతరిక్ష కక్ష్యలో ఉపగ్రహాలను విడిచిపెట్టింది. ఈ ఉపగ్రహాలు వృత్తాకార కక్ష్యలో క్షేమంగా పరిభ్రమిస్తున్నట్లు షార్, పోర్ట్‌బ్లెయిర్‌లలోని ట్రాకింగ్ కేంద్రాలు పసిగట్టి శాస్త్రవేత్తలకు సమాచారం అందించాయి. అయితే అక్కడే రాకెట్‌లోని నాలుగవ ద్రవ ఇంధన దశ ఉండాల్సి ఉంది. ఈ ప్రయోగంలో ఈ నాలుగో దశ ఇతర ఉపగ్రహాలకు అడ్డంకి లేకుండా కిందికి దించారు. ఇందుకు గాను ఈ దశలో అదనపు ద్రవ ఇంధనాన్ని సమకూర్చారు. ఈ కారణంగా భూకేంద్రాల నుంచి దీన్ని మండించి భూమికి 300 కిలోమీటర్ల ఎత్తుకు చేర్చారు. అంటే అంతరిక్షం నుంచి 235 కిలోమీటర్ల దూరం ఇది కిందికి దిగింది. ఇందుకు గాను 862 సెకన్ల సమయం పట్టింది. ఈ ప్రయోగాత్మక డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ విజయవంతం కావడంతో ఇకపైన కూడా ఇదే విధంగా అంతరిక్ష వ్యర్ధాలను నిర్మూలించడానికి ఇస్రోతో పాటు ఇతర దేశాలు సైతం ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఏ ఉపగ్రహాలూ పరిభ్రమించని చోట ఇది భూమికి దగ్గరగా ఉన్న కారణంగా తక్కువ సమయంలోనే భూ వాతావరణంలోకి తిరిగి ప్రవేశించే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు తేల్చారు.

**రాకెట్ ప్రయాణం ఇలా...**

భారత శాస్త్రవేత్తలకు దశాబ్దాలుగా ఘన విజయాలు తెచ్చిన పిఎస్ఎల్‌వి సిరీస్‌లో ఆదివారం ప్రయోగించిన రాకెట్ ఖచ్చితమైన కక్ష్యకు దూసుకెళ్లింది. ఈ రాకెట్ మొత్తం ఏడు ఉపగ్రహాలను శాస్త్రవేత్తలు అనుకున్న సమయానికి అనుకున్న చోట విడిచిపెట్టింది. మొదట ఉపగ్రహాల శ్రేణిలో పెద్దది అయిన సింగపూర్ శాస్త్రవేత్తలు రూపొందించిన భూపరిశీలన ఉపగ్రహం డిఎస్-సార్ 19 నిమిషాల 45 సెకన్లలో కక్ష్యలోకి ప్రవేశించింది. అనంతరం ఈ ఉపగ్రహ శ్రేణిలో అత్యంత తక్కువ బరువు కేవలం 3 కిలోల న్యూలియన్ ఉపగ్రహం మరో 10 సెకన్లలోనే కక్ష్యకు చేరింది. ఆ తర్వాత 13 కిలోల బరువు ఉన్న ఓఆర్‌బి-12 స్ట్రైడర్ ఉపగ్రహం, ఆ వెంటనే 3.5 కిలోల బరువు ఉన్న గెలాసియా-2 ఉపగ్రహం, ఆ తర్వాత 4 కిలోల బరువు ఉన్న స్కూబ్-2 ఉపగ్రహాలు కక్ష్యకు చేరుకున్నాయి. మరికొద్ది సేపట్లో 24 కిలోల బరువు ఉన్న ఆర్కేడ్ ఉపగ్రహంతో పాటు 23 కిలోల బరువు ఉన్న వెలాక్స్‌ఎఎం ఉపగ్రహం కూడా అంతరిక్ష కక్ష్యలో చేరడంతో శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్న సింగపూర్ శాస్త్రవేత్తలు ఆనందంతో చప్పట్లు చరిచారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌ను పలువురు శాస్త్రవేత్తలు అభినందించారు.

**ఈ ఏడాది ఇప్పటికి 50 ఉపగ్రహాలు**

శ్రీహరికోట నుంచి ఈ ఏడాది ఇప్పటికి ఆరు రాకెట్ల ద్వారా 50 ఉపగ్రహాలను శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రయోగించారు. అందులో స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. ఫిబ్రవరి 10న ఎస్ఎస్ఎల్‌వి-డి2 రాకెట్ ద్వారా మూడు ఉపగ్రహాలను, మార్చి 26న ఎల్‌విఎం-3 ఎం3 రాకెట్ ద్వారా వన్‌వెబ్ వారి 36 ఉపగ్రహాలను, ఏప్రిల్ 22న పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్ ద్వారా రెండు సింగపూర్ ఉపగ్రహాలను శ్రీహరికోట నుంచి ప్రయోగించారు. మే 29న జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్ ద్వారా మన నావిగేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఈ నెల 14న ఎల్‌విఎం3 ఎం-4 రాకెట్ ద్వారా ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3ని నిర్ణీత కక్ష్యకు చేర్చారు. ప్రస్తుతం కేవలం 16 రోజుల వ్యవధిలో ఆదివారం పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ ద్వారా ఏడు సింగపూర్ ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించారు. ఈ వరుస విజయాల తర్వాత మరో నాలుగు రాకెట్ ప్రయోగాలను అతి త్వరలో ప్రయోగించనున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ సగర్వంగా ప్రకటించారు.

**తెల్లవారక ముందే వీక్షకుల గ్యాలరీకి...**

తెల్లవారకముందే సుమారు పదివేల మంది సందర్శకులు షార్‌లోని వీక్షకుల గ్యాలరీకి వచ్చి దగ్గరగా ఈ రాకెట్ ప్రయోగాన్ని తిలకించారు. ఎక్కువమంది చిన్నపిల్లలు, పాఠశాలల విద్యార్థులు ఉండటంతో కేరింతలు కొడుతూ రాకెట్ ప్రయోగాన్ని ఆస్వాదించారు.

## వారం - వర్జ్యం

31-7-2023 సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి
చతుర్దశి రా.02-56; పూర్వాషాఢ సా.06-21
శే.వ.ఉ.06-12
తిరిగి వర్జ్యం రా.01-52 ల 03-22
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. స్త్రీలకు శుభ యోగం.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**కర్కాటకం:** వ్యాపారులకు లాభాలుంటాయి. ఉద్యోగులకు ప్రశంసలుంటాయి.

**సింహం:** ప్రయాణ సూచనలున్నాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**తుల:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**వృశ్చికం:** ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది. స్వల్ప ఆరోగ్య సమస్యలు.

**ధనుస్సు:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ వార్తలు వింటారు.

**మకరం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. వాహన యోగం.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. శుభ వార్తలు వింటారు.

**మీనం:** స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:30/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 855929
2nd Prize Rs.7000/- 47582
3rd Prize Rs.3500/-
05376 22702 37440 39709 79708
81893 84243 89824 90520 94759
4th Prize Rs.200/-
2307 2439 2940 3425 4019 4478 4869
6104 8922 9603
5th Prize Rs.100/-
0034 0983 1675 3178 4667 4934 5245
5852 6576 9012
6th Prize Rs.50/-
0083 1593 2874 5441 7197 8417 9321
0145 1866 3063 5735 7272 8419 9333
0148 1868 3086 6041 7285 8439 9350
0165 1881 3278 6052 7374 8448 9454
0257 1910 3344 6067 7518 8581 9462
0297 2112 3632 6106 7585 8654 9503
0346 2205 4099 6200 7668 8828 9610
0402 2406 4234 6268 7761 8857 9636
0481 2573 4398 6436 7822 8870 9826
0519 2610 4424 6481 7848 8902 9967
0535 2670 4476 6533 7881 8939
0542 2705 4647 6831 7959 8966
0664 2751 4857 6847 8141 9086
1560 2757 4933 6987 8150 9252
1578 2769 5289 7116 8201 9255

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 528416
2nd Prize Rs.7000/- 87357
3rd Prize Rs.3500/-
05325 06547 43181 44333 46048
58675 59804 70968 72220 95480
4th Prize Rs.200/-
0789 3088 3538 4300 5353 6742 7557
8487 9064 9413
5th Prize Rs.100/-
1125 2912 4611 5404 6739 8046 8249
9310 9916 9971
6th Prize Rs.50/-
0226 1633 2918 4087 5628 7203 8791
0288 1696 2920 4093 5652 7381 8820
0414 1705 2930 4341 5689 7639 9068
0434 1819 2953 4345 5924 7703 9070
0472 1931 3042 4347 6015 7733 9216
0615 2107 3126 4521 6034 7734 9288
1051 2148 3187 4610 6053 7801 9560
1080 2237 3192 4684 6131 7886 9619
1088 2247 3325 4726 6141 7904 9845
1097 2455 3364 4844 6557 8166 9974
1236 2492 3481 4913 6620 8167
1291 2625 3499 4937 6648 8369
1432 2686 3847 4987 7049 8631
1448 2734 3942 5242 7136 8666
1483 2811 3979 5494 7154 8718

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:30/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 521534
2nd Prize Rs.7000/- 12553
3rd Prize Rs.3500/-
14925 18046 18564 19901 44009
53005 59543 61445 66211 87751
4th Prize Rs.200/-
0451 2567 3998 4281 5908 6875 8624
8916 9212 9266
5th Prize Rs.100/-
2416 2962 3400 4032 4115 5092 5349
7965 8088 9853
6th Prize Rs.50/-
0023 1908 3028 4213 5849 7087 8859
0094 1942 3032 4291 5933 7150 9017
0107 2029 3082 4349 6019 7242 9072
0303 2125 3234 4663 6084 7565 9120
0477 2126 3260 4734 6120 7567 9121
0806 2159 3288 4851 6194 7585 9265
0895 2201 3412 4918 6229 7639 9277
0909 2414 3418 4924 6347 7685 9284
1111 2446 3429 5089 6365 7962 9843
1232 2458 3490 5185 6470 8367 9985
1641 2602 3528 5489 6481 8385
1695 2737 3685 5634 6529 8651
1787 2858 3924 5783 6793 8682
1828 2982 4011 5791 6879 8719
1852 2992 4133 5839 7083 8734

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 468892
2nd Prize Rs.7000/- 95140
3rd Prize Rs.3500/-
05347 11555 12348 16093 24784
33891 43105 46304 53613 61012
4th Prize Rs.200/-
0510 2722 3854 3908 4079 4752 6979
7788 9112 9821
5th Prize Rs.100/-
0789 1642 2835 5188 5890 6678 7792
8022 8980 9759
6th Prize Rs.50/-
0053 1036 2876 4603 5720 6734 8282
0121 1079 3257 4614 5740 6827 8328
0131 1205 3440 4637 5833 6961 8375
0159 1390 3445 4649 5879 6986 8604
0168 1430 3460 4715 6026 7073 8763
0256 1629 3653 4853 6045 7109 9386
0409 1699 3736 5021 6138 7326 9478
0559 1738 3809 5056 6230 7459 9617
0667 1747 3832 5063 6392 7488 9634
0690 2134 3871 5078 6448 7602 9851
0735 2179 4048 5122 6618 7676
0768 2581 4067 5241 6619 7779
0799 2604 4302 5498 6674 7926
0888 2651 4305 5500 6694 7971
1025 2756 4369 5668 6706 8176

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:30/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 597347
2nd Prize Rs.7000/- 26332
3rd Prize Rs.3500/-
35482 43033 57248 75036 75195
75472 77027 77083 86399 99288
4th Prize Rs.200/-
1733 2355 2477 3317 3551 4448 6443
7922 8005 9372
5th Prize Rs.100/-
0927 1018 2303 2514 5601 5739 8330
8800 8849 9078
6th Prize Rs.50/-
0046 1552 2819 4178 6920 8227 9180
0064 1842 2825 4438 6976 8288 9223
0100 1870 2991 4548 6992 8303 9261
0179 1872 3096 4723 7000 8370 9281
0203 1936 3273 4853 7152 8618 9326
0322 2147 3315 5157 7158 8636 9355
0431 2162 3436 5312 7226 8643 9356
0455 2186 3521 5448 7321 8655 9415
0717 2194 3594 5609 7351 8977 9601
0785 2274 3621 5690 7641 9087 9785
0848 2338 3635 5698 7646 9088
0877 2445 3670 6236 7650 9089
1111 2498 3854 6248 7739 9108
1214 2499 3999 6493 7998 9109
1250 2507 4170 6605 8064 9164

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 158653
2nd Prize Rs.7000/- 54303
3rd Prize Rs.3500/-
05623 09735 11546 32934 35513
43459 48909 58274 77734 86947
4th Prize Rs.200/-
3406 4377 4435 4815 5766 6903 7508
8622 9084 9878
5th Prize Rs.100/-
0955 1381 2589 2604 2958 4114 5364
6623 6823 9304
6th Prize Rs.50/-
0024 1394 2657 4032 5444 7440 8966
0036 1444 2665 4055 5481 7592 9253
0110 1480 2956 4107 5663 7599 9333
0122 1663 3038 4115 5982 7611 9343
0211 1675 3215 4288 6021 7742 9351
0290 1725 3216 4290 6142 7750 9381
0421 1820 3491 4488 6160 7891 9422
0426 1934 3528 4499 6163 8031 9488
0528 2020 3579 4790 6230 8458 9506
0624 2027 3699 5164 6468 8550 9779
0769 2082 3709 5169 6529 8561
0845 2208 3841 5258 6961 8646
1235 2224 3862 5400 7222 8755
1250 2525 3960 5424 7305 8762
1341 2628 4011 5436 7353 8772

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:30/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 154912
2nd Prize Rs.7000/- 61278
3rd Prize Rs.3500/-
08913 10781 15460 25581 29854
48703 50332 53816 94708 99985
4th Prize Rs.200/-
0125 0223 1249 1615 2545 4904 5321
5938 8700 9745
5th Prize Rs.100/-
2038 2518 3473 3820 4580 7446 8401
8897 9142 9181
6th Prize Rs.50/-
0000 1638 2932 4100 5577 6982 8755
0127 1652 3039 4153 5657 6991 8794
0188 1810 3157 4208 5870 7318 9131
0306 1836 3185 4323 5913 7410 9169
0314 1919 3197 4575 5920 7490 9209
0459 2062 3267 4594 5948 7508 9244
0534 2074 3274 4624 5956 7527 9728
0585 2208 3293 4848 5977 7530 9896
0655 2444 3430 5171 6165 7548 9911
0795 2529 3446 5313 6251 7604 9958
1082 2626 3669 5320 6262 7653
1145 2693 3681 5450 6424 7743
1330 2800 3702 5458 6717 7984
1341 2854 3954 5547 6819 7987
1532 2916 4085 5576 6907 8023

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 494245
2nd Prize Rs.7000/- 64981
3rd Prize Rs.3500/-
10682 19095 21058 26939 30490
32599 39871 88190 96837 99696
4th Prize Rs.200/-
0878 1925 2474 3406 4655 5077 6025
6044 6151 6923
5th Prize Rs.100/-
0002 2113 2202 3940 5010 6535 7003
8046 9408 9831
6th Prize Rs.50/-
0001 1365 3388 4474 5696 7310 8574
0032 1488 3564 4509 5775 7311 8586
0164 1534 3655 4575 5814 7367 8589
0207 1631 3715 4808 5816 7584 8693
0221 1653 3781 4867 5831 7616 8923
0326 1714 3789 4876 5876 7722 9202
0425 1750 3932 4997 5916 7740 9229
0483 1799 3936 5004 6005 7852 9304
0510 1811 4043 5054 6357 7892 9315
0561 1975 4192 5232 6371 7993 9367
0600 2165 4217 5321 6378 8041
0608 2209 4235 5423 6760 8110
0754 2249 4399 5560 7077 8200
0833 2377 4428 5575 7222 8268
1240 2492 4444 5582 7259 8278

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:30/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 939732
2nd Prize Rs.7000/- 24974
3rd Prize Rs.3500/-
03352 03782 09831 15238 17514
21238 28098 32414 89341 99169
4th Prize Rs.200/-
1524 1749 2855 4507 5033 5307 6262
7519 8109 8222
5th Prize Rs.100/-
1590 1594 1816 2808 3009 3290 3596
7004 8388 9157
6th Prize Rs.50/-
0082 1469 3174 5127 6452 8131 9358
0344 1596 3216 5128 6581 8162 9377
0501 1788 3228 5140 6739 8237 9420
0513 1869 3698 5315 7005 8314 9455
0687 1870 3891 5554 7067 8333 9459
0702 1885 4039 5737 7256 8438 9514
0825 2064 4074 5805 7384 8617 9533
0862 2193 4080 5864 7448 8637 9720
0921 2194 4133 5953 7506 8679 9756
1077 2387 4528 5962 7705 8787 9980
1169 2490 4560 6003 7764 8870
1262 2511 4587 6088 7819 8897
1329 2524 4745 6267 7884 8926
1379 2652 4990 6272 7965 9090
1428 2901 5037 6426 7992 9103

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 635653
2nd Prize Rs.7000/- 72895
3rd Prize Rs.3500/-
05364 05728 12061 13198 22395
26618 32887 33774 58812 69974
4th Prize Rs.200/-
0340 0465 0661 1801 2308 4320 5674
8283 8326 8454
5th Prize Rs.100/-
0128 0912 1276 3090 5112 5463 6431
6797 8038 8713
6th Prize Rs.50/-
0011 1320 3087 4313 6645 8044 9462
0092 1398 3204 4350 6674 8119 9563
0180 1508 3444 4429 6869 8542 9568
0228 1598 3449 4442 7009 8601 9607
0247 1691 3464 4453 7017 8773 9633
0318 1761 3488 4634 7046 8810 9720
0378 1773 3521 4664 7060 8821 9807
0505 2191 3556 5017 7113 8867 9817
0776 2209 3722 5041 7186 8908 9882
0810 2286 4028 5240 7284 8918 9994
0869 2760 4032 5501 7363 9109
0956 2776 4080 5894 7582 9124
0962 2797 4085 6420 7669 9197
1162 2863 4139 6424 7766 9270
1215 3034 4272 6521 7911 9406

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:30/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 843677
2nd Prize Rs.7000/- 65993
3rd Prize Rs.3500/-
19633 21802 32217 32918 43148
54324 65447 76835 87583 98336
4th Prize Rs.200/-
1407 2357 2959 3119 5244 7690 7849
7911 8222 9245
5th Prize Rs.100/-
0024 1541 3685 4202 5567 5889 6864
9194 9280 9742
6th Prize Rs.50/-
0084 2004 3100 4625 5855 7279 8694
0334 2075 3192 4642 5886 7385 8743
0338 2238 3254 4669 5925 7417 8784
0359 2243 3346 4685 5956 7559 8895
0634 2386 3352 4689 6037 7603 9055
0826 2455 3626 4697 6087 7632 9083
0906 2470 3644 4791 6330 7656 9125
1132 2571 3892 5254 6364 7710 9753
1149 2614 4048 5342 6424 7779 9916
1264 2621 4181 5452 6543 7903 9998
1327 2703 4287 5588 6548 7906
1444 2764 4319 5614 6573 7972
1469 2828 4377 5632 6737 8029
1789 2880 4412 5720 6906 8239
1936 3019 4419 5811 6972 8471

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 153385
2nd Prize Rs.7000/- 64133
3rd Prize Rs.3500/-
18678 29644 31249 31806 42416
64756 75677 86939 97372 97780
4th Prize Rs.200/-
0160 0311 1631 2287 3532 3533 3925
5850 6738 8179
5th Prize Rs.100/-
0183 1088 1466 2161 3344 3400 3709
5218 6197 9866
6th Prize Rs.50/-
0026 0863 3298 4960 6230 7724 9150
0030 0893 3437 4970 6278 7807 9177
0031 0932 3468 5158 6340 7853 9216
0092 0979 3688 5290 6535 7984 9219
0119 1151 3718 5340 6560 8058 9307
0124 1296 3739 5369 6575 8440 9455
0171 1362 4067 5409 6629 8457 9539
0321 1575 4076 5607 6830 8463 9611
0337 1745 4091 5699 7068 8756 9624
0464 1771 4130 5718 7154 8787 9964
0558 1928 4153 5729 7344 8812
0578 1981 4177 5757 7398 8833
0639 3163 4208 5868 7515 9005
0782 3178 4362 5873 7516 9079
0813 3294 4693 6044 7615 9088

# పెద్ద మొత్తంలో కానుకలకు
# స్టీల్ హుండీలు సమర్థనీయమేనా!?

## భారీ గంగాళాల స్థానంలో టిటిడి కొత్త ప్రయోగం!



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శించుకుంటున్న భక్తుల సంఖ్య సరాసరి 90వేల మంది....తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి సమర్పిస్తున్న రోజువారీ ఆదాయం దాదాపు 4కోట్లరూపాయలు పైగానే ఉంటుంది. ఇంతటి భారీ ఆదాయం వస్తున్న తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పురాతనకాలంనుంచి అనాదిగా ఇత్తడితో తయారు చేసిన తెల్లటివస్త్రంతో కొప్పరగా పిలవబడే భారీ నిలువెత్తు గంగాళాలు వినియోగిస్తున్నారు. ఈ గంగాళాలను నిండిపోతే రోజుకు ఐదుసార్లు మార్చుతుంటారు. వీటిని ప్రస్తుతం ఆలయానికి సమీపంలోనే కొత్త పరకామణి భవనానికి తరలించి లెక్కిస్తారు.

ఇలా ఆలయం నుండి వెలుపలకు తీసుకురావడానికి శ్రీవారిసేవకులు, బ్యాంకుల ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఒక్కోసారి ఇబ్బందిపడుతున్నారు. లారీల్లో ఎక్కించే సమయంలో కానుకలు కూడా క్రిందపడిన సందర్భం ఉంది. ఈ గంగాళాలను తరలించడం కొంత కష్టంగా మారిన నేప థ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఇప్పుడు భారీ గంగాళాల స్థానంలో సులభంగా హుండీలను తరలించేందుకు వీలుగా ప్రయోగాత్మకంగా ఐదు అడుగుల ఎత్తుతో స్టీల్ హుండీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకు తొలుత దీన్ని ప్రయోగాత్మకంగా గోవిందుని ఆలయంలోపల బంగారుబావి వద్ద ఏర్పాటుచేసి భక్తుల నుంచి స్పందన ఎలా ఉంటుందని గమనించాలని యోచిస్తున్నారు. ఇప్పటికే ఆలయానికి చేరిన ప్రయోగాత్మక స్టీల్ హుండీని పలువురు భక్తులు కూడా పరిశీలించి కానుకలకు ఇవి ఎంతవరకు సబబని అంటు న్నారు. ఐదు అడుగుల ఎత్తుతో తయారుచేసిన ఈ స్టీల్ హుండీకి మూడువైపుల కానుకలు వేసేలా దేవాదాయశాఖ పరిధిలోని ఇతర ఆలయాల్లో ఉండే హుండీ తరహాలో అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనేగాక దేశవ్యాప్తంగా ఉన్న పలు దేవుళ్ల, దేవతల ఆలయాలను రోజువారీగా సుమారు ఐదారువేల మంది వరకు భక్తులు దర్శించు కొంటుండగా ఒక్క కలియుగవైకుంఠం తిరుమల వెంకన్న ఆలయాన్ని రోజుకు 90వేలమంది వరకు భక్తులు దర్శించుకుంటున్నారు. కానుకల రూపంలో ఆదాయం కూడా ఈ ఆలయానికి చేకూరేటంత ఆదాయం మరే ఆలయంలో లేదు. రోజుకు దాదాపు 4కోట్ల రూపాయలుపైగానే చిల్లరనాణేలు, కరెన్సీ నోట్లు, విదేశీ కరెన్సీ, భక్తుల నిలువుదోపిడీలు వంటివి ఆలయంలో హుండీకి వచ్చి చేరుతుంటాయి. ఇప్పుడు ఈ స్టీల్ హుండీల ఏర్పాటు ఎంతవరకు ప్రయోగాత్మకంగా సత్ఫలితాలనిస్తుంద నేది మాత్రం చూడాల్సిందేనని పలువురు భక్తులతోబాటు టిటిడి ఆలయ వర్గాలుకూడా చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్నహుండీల్లో భక్తులు చేయివేసి కానుకలు చోరీచేసే వీలుందని, కొత్త హుండీల్లో ఆ అవకాశం ఉండదని తెలుస్తోంది.

**ఇత్తడి గంగాళాలు హుండీలుగా వినియోగం:**

కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అనాదికాలం నుంచి ఇత్తడి గంగాళాలను తెల్లటివ్రస్తంతో తయారుచేసిన హుండీలను వినియోగిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయంలో ఏ కార్యక్రమ మైనా ఆలయ అర్చకులు, ఆగమపండితులు, సలహా దారులు పాటి స్తారు. ఇప్పుడు ఏకంగా ప్రయోగాత్మకంగా స్టీల్‌హుండీలు తీసుకువచ్చి ఏర్పాటుచేయాలని నిర్ణయించడం కొన్ని విషయాల్లో సరైన నిర్ణయ మేనని చెబుతున్నారు.

భక్తులు కూడా స్టీల్‌హుండీలో మూడువైపుల నుంచి కానుకలు వేసేందుకు, భక్తులు ఎవరూ హుండీలో చేయిపెట్టే వీలులేకుండా మధ్యలో ఇనుపచువ్వను కూడా అమర్చారు. ఈ హుండీల వినియోగం, కానుకలు నిండే తీరును పరిశీలించిన తరువాత టిటిడి అధికారులు కూడా ప్రస్తుతం వినియోగిస్తున్న ఇత్తడి గంగాళాలను పక్కనపెట్టి స్టీల్ హుండీలను పూర్తిస్థాయిలో ప్రధాన హుండీతో బాటు ఉప ఆలయాల వద్ద,మినీ హుండీలను ఏర్పాటుచేసేందుకు చూస్తున్నారు.



## తిరుపతి గంగమ్మకు కేంద్రమంత్రి
## డాక్టర్ భారతీ ప్రవీణ్ సారె

**తిరుమల.జులై 30ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ఆరోగ్యశాఖ సహాయమంత్రి డాక్టర్ భారతిప్రవీణ్ పవార్ తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా ఆది వారం ఉదయం తిరుపతినగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మకు సారెను సమర్పించారు. ఉదయం తిరుపతికి చేరుకున్న కేంద్రమంత్రి డాక్టర్ భారతి దంపతులకు తిరుపతి బిజెపి నేత గుండాల గోపీనాథరెడ్డి,సుబ్రమణ్యంయాదవ్, రాజశేఖర్‌రెడ్డి , గంగమ్మ ఆలయ ఇఒ ఎం.మునికృష్ణయ్య, అర్చ కులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పట్టుచీర, పూలు,పండ్లు, పసుపు, కుంకుమతో సారెను పవిత్రంగా తలపై పెట్టుకుని ఆలయంలోనికి చేరుకున్నారు. గంగమ్మకు సారెను సమర్పించి అమ్మవారి ఆశీస్సులందుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసా దాలు అందజేశారు.

## ఇస్రో శాస్త్రవేత్తలకు సిఎం జగన్ అభినందనలు

**విజయవాడ, జులై30, ప్రభాతవార్తప్రతినిధి:** ఇస్రో చేపట్టిన పిఎస్ఎల్వీ సి-56 రాకెట్ ప్రయోగం విజయవంతమైనందుకు ఏపీ సీఎం జగన్ ట్వీటరు వేదికగా హర్షం వ్యక్తం చేసారు.ట్విటరు వేదికగా ఆయన ఇస్రో శాస్త్రవేత్తలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అభినందనలు తెలిపారు, పిఎస్ఎల్‌వి సి-56 వాహన నౌక ప్రయోగం విజయవంతం అయింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ఆదివారం ఉదయం 6.31 గంటలకు పీఎస్ఎల్‌వీ-సీ56 ప్రయోగం నిర్వహిం చారు. నాలుగు దశలో రాకెట్ ప్రయోగం జరిగింది. ఈ పందర్భంగా సీఎం జగన్ వ్యాఖ్యానిస్తూ ఏడు ఉపగ్రహాలతో విజయవంతంగా రాకెట్టును ప్రయో గించిన ఇస్రో బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకో వాలని సిఎం జగన్ ఆకాంక్షించారు.ఈ ప్రయోగం విజయవంతం కావడంతో అటు దేశప్రతిష్ఠ పెరగ డంతోపాటు, రాష్ట్రానికి ఖ్యాతి లభించిందన్నారు.



## వెంకన్న సేవలో
## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ

**తిరుమల, జులై 30ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ దంపతులు దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలసి ఆలయంలోనికి చేరుకున్న న్యాయమూర్తి తొలుత ధ్వజస్తంభం మొక్కి ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమ ర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండి తులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేశ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి
### కేంద్రమంత్రి డాక్టర్ భారతీ ప్రవీణ్‌సవార్ సారే

**తిరుమల.జులై 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షా లతో దేశప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ సహాయమంత్రి డాక్టర్ భారతీప్రవీణ్ సవార్ సారే తెలిపారు. ఆది వారం ఉదయం కేంద్రమంత్రి దంపతులు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఉద్యోగులకు శుభవార్త తెలిపిన ప్రభుత్వం
### జగనన్న స్మార్ట్ టౌన్ షిప్పుల్లో 10శాతం రిజర్వు, 20శాతం రాయితీ

**విజయవాడ, జులై 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యో గులకు ఎపి ప్రభుత్వ శుభవార్త తెలిపింది.జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్పుల్లో 10శాతం ప్లాట్‌ను రిజర్వ్ చేసి,20శాతం రాయితీతో ప్రభుత్వమే ప్లాట్లు అందిస్తోంది. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఏర్పాటు చేసిన ఎంఐజీ జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌లో వీటిని ఇస్తున్నట్లు ఏపీసీఆర్‌డీఏ కమీషనర్ వివేక్ యాదవ్ తెలిపారు.ఈ ప్లాట్లుల 200,240 చదరపు గజాలుగా అందుబాటులో ఉన్నాయ న్నారు. చదరపు గజానికి రూ.17,499గా ధర నిర్ణయించామన్నారు.

ఒప్పందం అయిన నెల లోపు మొత్తం సొమ్మును ఒకేసారి చెల్లించిన వారికి 5శాతం తగ్గింపు ఉంటుందన్నారు.40 శాతం అభివృద్ధి ధరపై రిజిస్ట్రేషన్ చార్జీలు మినహాయింపు ఇస్తున్నట్లు వివేక్ యాదవ్ తెలిపారు. ఎస్‌బిఐ, ఐసీఐసీఐ బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం ఉంద న్నారు. ఇతర వివరాలు ఎంఐజీ పోర్టల్ హెచ్‌టీటీపీఎస్://ఎమ్ఐజిపిడిటిసిపి.ఏపీ..జీవోవి.ఐ ఎన్, ఏపీసీఆర్‌డీఏ పోర్టల్ హెచ్‌టీటీపీఎస్: //పిఆర్‌డిఏ.ఏపీ.జీవోవి.ఐఎన్‌లో ఆగస్టు1 నుంచి అందు బాటులో ఉంటాయన్నారు. ఆగస్టు 31 సాయంత్రం 5గంటల్లో దరఖాస్తులు సమర్పిం చాల న్నారు. ఇతర వివరాలకు 0866-2527124 ఫోన్ నంబరులో సంప్రదించాలని ఆయన సూచిం చారు.ప్రభుత్వ ఉద్యోగులకు మరో అవకాశాన్ని సీఎం జగన్ ప్రభుత్వం కల్పించింది. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్పు ప్రాజెక్టుల్లో ఎక్క డైనా కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించింది.

## శివయ్య సేవకు పెరుగుతున్న భక్తులు: 30వేల మంది దర్శనం



**శ్రీకాళహస్తి, జూలై 30 ప్రభాతవార్త:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆదివారం ఆలయం భక్తులతో కిటకిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు 25వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇక వరుస సెలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఒ వికెసాగర్ బాబులు వివరించారు. ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు.ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది.ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 2850 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు ఐదువేల ఐదు వందలమంది జరిపించుకున్నారు. అభిషేకా లకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 99 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 50 జరిగాయి.అర్చనలు 117,గోపూజలకు 74 మంది దీపారాధన 5 చండీ హోమాలు 11,నిత్యకళ్యాణం 9 జరిగినట్లు అధికారులు వివరించారు.

### అభిషేకాలకు పెరుగుతున్న ఆదరణ
### 5వేలు దాటిన రాహుకేతు దోష నివారణ పూజలు

**ఇఓ స్వీయ పరిశీలనలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో చోటు చేసుకున్న రద్దీ దృష్ట్యా ఆదివారం వేకువజాము నుంచి ఆలయ ఇఒ కెవి సాగర్‌బాబు స్వీయ పరిశీలన జరిపారు.ఆయన హోమ్‌గార్డులతో కలసి నాలుగు గోపురాల వద్ద ప్రత్యేకంగా పరిశీలించారు. ఒకటవ గేటు వద్ద కొందరు సెక్యూరిటీ గార్డులు రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు ముందుగానే కొనుగోలు చేసి వాటిని భక్తులకు బ్లాకులో అమ్ముతుండగా గుర్తించి పట్టుకున్నారు.వారిని మందలించారు.ఇఓ ప్రత్యేకంగా పరిశీలనలు జరపటమే కాకుండా కంచుగడప వద్ద నిలబడి ఎవరు టిక్కెట్లు కొంటున్నారు? ఎవరు దౌర్జన్యంగా ప్రవేశిస్తున్నారనే అంశాన్ని గుర్తించి దళారుల దందాకు బ్రేక్ వేసారు. ఇఓ ప్రత్యక్షంగా పరిశీలించటంతో దళారులు కూడా వెనకడుగు వేసారు.ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. కొత్తగా లోబావిలో కైలాస సదన్‌లో 125 గదులున్నా తగిన సమాచారం లేదు.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.

## శాస్త్రోక్తంగా శ్రీవారి పాదాలకు ఛత్రస్థాపనం



**తిరుమల.జులై 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం శేషాచలకొండల్లోని నారాయణగిరి శ్రీవారి పాదాలకు ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా ఛత్ర స్థాపనం చేశారు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువే వేంకటేశ్వరస్వామిగా కలియుగానికి వచ్చినపుడు తొలిసారిగా నారాయణగిరిపై పాదం మోపినట్లు ఆధారాలు. ప్రతి ఏడాది ఈ కాలంలో ఎక్కువగా గాలులు వీస్తాయని నారాయణగిరి శిఖరం ఎత్తులో ఉండటంతో మరింత ఎక్కువగా గాలుల నుండి ఉపశమనం స్వామివారిపాదాలకు కల్పించేందుకు ఇక్కడ గొడుగును అమర్చుతారని పురాణాల కథనం. ఆదివారం ఉదయం దేవదేవుని ఆలయం నుంచి పూజాసామాగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగుతో మంగళవాయిద్యాల నడుమ ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపుగా నారాయణగిరికి చేరుకున్నారు.

ముందుగా శ్రీవారిపాదాలకు విశేషంగా పాలు, పెరుగు, తేనె,చందనంతో అభిషేకం చేశారు. అనం తరం అలంకారం, పూజచేసి నైవేద్యం సమర్పిం చారు. వేదపారాయణదారులు ప్రబంత శాత్తుమొర వినిపించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ప్రధాన అర్చకుల్లో ఒకరైన ఎటి గోవిందరాజదీక్షితులు, అర్చకులు గోవిందాచార్యులు, ఏఎస్ కృష్ణచంద్ర దీక్షితులు, పారుపత్తేదార్ ఉమామహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ‘విదేశీ విద్య’ను సర్వనాశనం చేసిన ఘనత జగన్‌దే
### ‘అంబేద్కర్ ఓవర్సీస్’లో అంబేద్కర్ పేరు తొలగించి ‘జగనన్న విదేశీ విద్య’ మార్చటం దళితులను వంచించడమే
### టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చిరామ్ ప్రసాద్

**అమరావతి, జులై 30, ప్రభాతవార్త ప్రతినిధి:** విదేశీ విద్యను వైఎస్సార్సీ ప్రభుత్వం విధ్వంసం చేసిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చిరామ్ ప్రసాద్ విమర్శించారు. ఆదివారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. విదేశీ విద్యలో జగన్ మోసం చేశారని ప్రశ్నల వర్షం కురిపిం చారు.. కుటుంబానికి వెలుగునిచ్చే జ్ఞాన జ్యోతి విదేశీ విద్య అని,, ఒక కుటుంబంలో విద్యార్థి విదేశాల్లో చదువుకుంటే ఆ కుటుంబ పరిమితి ఒక మెట్టు ఎక్కేవ అవకాశం ఉందన్నారు. ఉన్నత శిఖరాలకు చేర్చే నిచ్చెనవంటిది విదేశీ విద్య అన్నారు.. నిచ్చెన లాంటి విదేశీ విద్యను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సర్వనాశనం చేశారనేది వాస్తవం కాదా?అని ప్రశ్నిం చారు.. బడుగు, బలహీనవర్గాలకు అందని ద్రాక్షలా ఉన్న విదేశీ విద్యను గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు అందరికీ అందేలా చేశారని అన్నారు. 2014-10 ఎన్టీఆర్ విదేశీ విద్య కింద 4,923 మందిని పంపిన ఘనత చంద్రబాబుకే దక్కింద న్నారు.1,926 మంది బిసి విద్యార్థులు, 783 మంది ఈబిసి విద్యార్థులు, 1,196 మంది కాపు కులానికి చెందిన విద్యార్థులు ఎన్టీఆర్ విదేశీ విద్య ద్వారా లబ్ధిపొందారని తెలిపారు.. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా విధానం ద్వారా 491 మంది,527 మంది మైనార్టీలు, బ్రాహ్మణ పరిషత్ కార్పొరేషన్ ద్వారా 150 మంది విద్యార్థులు విదేశీ విద్య ద్వారా విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించామ న్నారు.. అంబేద్కర్ ఓవర్సీస్ పథకాన్ని అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్య అని పెట్టటం దళితులను వంచించటమే కాకుండా, మొదటి మూడేళ్లలో విదేశీ విద్యను అటకెక్కించి, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మోసపూరిత నిబంధ నలతో విద్యార్థులను మోసం చేస్తున్నారని విమర్శిం చారు..సబ్జెక్ట్ వైజ్ 50 యూనివర్సిటీలకు మాత్రమే పంపిస్తామనే నిబంధనతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇంటికి ఒక్క విద్యార్థికే అనుమతి నిబంధనతో పేద, మధ్యతరగతి విద్యా ర్థులు, తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో ఉన్నట్టు తెలిపారు. విదేశీ విద్యను అటకెక్కించి సర్వనాశనం చేసిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు.

## ఒక అర్బన్, నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎన్‌క్యూఎస్

**విజయవాడ,జులై30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒక అర్బన్, నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్‌క్యూఎస్( నాణ్యత ప్రమాణాల ధ్రువ పత్రాలు) పొందాయి.ఎన్టీఆర్ జిల్లా కండ్రిక యూపీహెచ్‌సీ,నెల్లూరు జిల్లా రామతీర్థం పీహెచ్‌సీ, శ్రీసత్యసాయి జిల్లా వీఎం చెరువు పీహెచ్‌సీ, అల్లూరి సీతారామరాజు జిల్లా యెల్లవరం పీహెచ్‌సీ, అన్నమయ్య జిల్లా పెదమాంద్యం పీహెచ్‌సీలకు ఈ గుర్తింపు లభించిందని వైద్యఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది.నాణ్యతా ప్రమాణాలను అనుసరించి వీటి నిర్వహణ ఉన్నట్లు నిశిత పరిశీలన ద్వారా గుర్తించినట్లు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ సంయుక్త కార్య కార్యదర్శి విశాల్ చౌహాన్,వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖ్వా తిరుమల కృష్ణబాబుకు లేఖ రాసారు.మంగళగిరిలోని ఇందిరానగర్ యూపీహెచ్‌సీకి ఇటువంటి గుర్తింపు లభించినట్లు వైద్యఆరోగ్యశాఖ తెలిపింది.రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో అర బ్లన్,విలేజీ క్లినిక్కులును ప్రభుత్వం నిర్వహిస్తుంది.ఈ కేంద్రాలు రిఫరల్ కేంద్రాలుగా ఉంటున్నాయి.వీటితో పాటుగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను పూర్తి సదుపాయాలు కల్పిస్తుంది.కచ్చితంగా ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంది. ఈ కేంద్రాల్లో అన్ని అత్యవసర మందులు,కీలక వైద్యపరీక్షలు అందుబాటు ఉంచుతుంది.క్షేత్ర స్థాయిలో ఇవి వైద్య సేవలు ప్రజలకు దగ్గరగా అందిస్తున్నాయి.ఈ కేంద్రాల నిర్వహణపై వైద్య ఆరోగ్య శాఖ అధికార యంత్రాంగాన్ని ఏపీ సీఎం జగన్ దాదాపు ప్రతి రోజు పర్యవేక్షణ చేస్తున్నారు.

## ‘విద్యార్థి దశ నుంచే కెమిస్ట్రీపై ఆసక్తి పెంచుకోవాలి’
### రసాయశాస్త్ర కార్యక్రమంలో వక్తలు



ఐసర్‌లో విద్యార్థులకు మూడురోజుల క్యాంప్

**శ్రీకాళహస్తి రూరల్,జులై 30 ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుంచే కెమిస్ట్రీపై ఆసక్తి పెంచుకోవాలని తిరుపతి ఐసర్‌లో ఏర్పాటు చేసిన యూసుఫ్‌హమీద్ కెమిస్ట్రీ క్యాంప్‌లో వక్తలు పిలుపు నిచ్చారు. మూడు రోజుల పాటు జరిగిన క్యాంప్‌కు 34 ప్రభుత్వ పాఠశాలల నుంచి 84 మంది 9వ తరగతి చదివే విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఇక్కడి ఐసర్ విద్యాసంస్థలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.మూడు రోజుల శిక్షణా కార్యక్రమాలు ఆదివారంతో ముగిసింది. సంబ రాలు ఏర్పాటు చేసారు.ఐసర్ నుంచి మొదటి బ్యాచ్ విద్యార్థులు సైంటిస్టులుగా బయటకు వచ్చారు.ఈ విద్యాసంస్థ నుంచి చక్కటి యువ సైంటిస్టులకు అవకాశం కల్పిస్తున్నారు.

**చిన్నారులకు ఉపయోగపడే అవగాహన సదస్సులు:**

సమాజంలో నేడు నెలకొన్న పరిస్థితి దృష్ట్యా విద్యార్థి దశ నుంచే కెమిస్ట్రీపై అవగాహన కల్గి ఉండాలని మూడు రోజుల శిబిరంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. శిక్షణ శిబిరాలకు అధ్యక్షత వహించిన ఐసర్ ఫౌండర్ పద్మశ్రీ ప్రొఫెసర్ కె.ఎన్ గణేష్ మాట్లాడుతూ యూసుఫ్ హమీద్ భారత దేశంలోని సంస్థలో చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కెమిస్ట్రీపై అవగాహన కల్పించుటకు క్యాంపులు నిర్వహించటం అభినందనీయం అన్నారు. చిన్నారులకు కెమిస్ట్రీపై అవగాహనతో పాటు ప్రాధాన్యతను వివరించారు.ఇలాంటి క్యాంపుల నిర్వహణతో చిన్నారుల మదిలో కెమిస్ట్రీ మీద అవగాహనతోపాటు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొను టకుచొరవ చూపుతారని అభిప్రాయపడ్డారు.ఐసర్ చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు క్యాంపులు నిర్వహించి గ్రామీణాభివృద్ధిలో భాగస్వాములౌతామని వివరించారు. ముఖ్య అతిధులుగా ప్రొఫెసర్ విజయమోహన్‌కె.పిళ్ళై హాజరై మాట్లాడుతూ సమాజంలో నిరుపేద కుటుంబం నుంచి సైంటిస్టులు రావాలని కోరారు.మారుతున్న వాతావరణాల దృష్ట్యా యువకులు సైంటిస్టులు కావాలని ప్రయోగాలకు అవకాశం కల్పించాలని కోరారు.ఒకే సారి విద్యార్థుల్లో కెమిస్ట్రీపై ఉత్సాహం ఉండదని ప్రాథమిక విద్యదశ నుంచే వారికి ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు.

**చిన్నారుల మదిలోని విజ్ఞానాన్ని బయటకు తీయటానికే క్యాంపులు: యూసుఫ్ హమీద్**

ది రాయల్‌సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీకి చెందిన యూసుఫ్ హమీద్ మాట్లాడుతూ తిరుపతి ఐసర్‌లో క్యాంప్ నిర్వహించటం గర్వకారణంగా ఉందన్నారు.తాము కేవలం ప్రాథమిక విద్యాదశ నుంచే విద్యార్థుల్లో ఆసక్తి పెంచుటకు క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.విద్యార్థులు తమలోని విజ్ఞానాన్ని పెంపొందించుకొని శాస్త్రవేత్తలుగా ఎదగటానికి వారిలో ఉత్సాహం నింపటానికి తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.భారత దేశంలోని విద్యా ర్థుల్లో ఆసక్తి ఉందని దానికి పదును పెట్టడానికి ప్రభుత్వాలు ప్రయత్ని స్తున్నాయని ప్రోత్సహిస్తున్నాయని వివరించారు.ఈ క్యాంపుల్లో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.మూడు రోజుల క్యాంపుకు వచ్చిన విద్యార్థులకు చక్కటి ఏర్పాట్లు చేసారన్నారు.రాయల్ సొసైటీ ద్వారా భారత దేశంలోని ఔత్సాహికులనుప్రోత్సహించుటకు చక్కటి వేదికను ఏర్పాటు చేస్తుందని యూసుఫ్ హమీద్ వివరించారు.

## ప్రభుత్వంపై విమర్శలు మానేసి విభజన హామీల కోసం కృషి చేయండి
### బిజెపి అధ్యక్షురాలికి సూచించిన ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జులై 30, ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి తెలుగు దేశం పార్టీ కోసం ఎపి ప్రభుత్వంపై నిరాధారమైన విమర్శలు మానేసి, విభజన హామీలు అమలయ్యేం దుకు కృషిచేయాలని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సా ర్‌సిపి జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి సూచించారు. అలాచేస్తే స్వర్గంలో ఉన్న మీ నాన్న గారు ఎన్టీఆర్ సంతోషిస్తారని పురందేశ్వరికి సలహా ఇచ్చారు. ఎపి ప్రభుత్వంపై ఆమె చేసిన విమర్శలపై ఆదివారం విజయసాయిరెడ్డి సోషల్ మీడియాలో స్పందించారు. బిజెపి అంటే బాబు జనతా పార్టీ కాదని, టిడిపి ఇచ్చేస్క్రిప్ట్‌తో, తండ్రి పెట్టిన పార్టీపై ప్రేమతో, చంద్రబాబు కళ్ళలో ఆనందం కోసం పురందేశ్వరి ఎపిప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నా రని అన్నారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్‌విగ్రహం పెట్టి నప్పుడు కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ధన్యవాదాలు తెలిపిన పురంధేశ్వరిఇప్పుడు బిజెపిలో కొనసాగుతున్నారంటే మిమ్మల్ని అభినం దించాల్సిందేనన్నారు. పోలవరం ప్రాజెక్టు కాంట్రా క్టుపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, కాంట్రాక్టరు చంద్రబాబు చెప్పినవారైతే ఆయనకు ఒకేనాఅంటూ ప్రశ్నించారు. గతంలోఎప్పుడూ ఒక పిల్లకాలవపై వంతెన కట్టిన అనుభవంలేనిమాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు కాంట్రాక్టర్‌గా పెట్టిన ఘనాపాటి అంటు మండిపడ్డారు. ప్రమాద కరంగా ప్రవహిస్తున్న గోదావరి ఏటిగట్లు తెంచుకుని ఊళ్ళపై పడిపోకుండా తీసుకునే రక్షణ చర్యల్లో వలంటీర్లేకీలకంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు.

వార్త

మానవాళికి అద్భుతాలపైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.
-డేవిడ్ హ్యూమ్

# జీవజలాలు సముద్రంపాలేనా!

'అన్నీఉన్నా అల్లుడినోట్లో శని' అన్నట్లుగా ఉంది నీటిపారుదల రంగం పరిస్థితి. తెలుగు రాష్ట్రాల్లో చిన్నాపెద్ద కలిపి మొత్తం నలభై నదులకుపైగా పొంగిపొర్లుతున్నాయి. కోట్లాది ఎకరాల బీడుభూములున్నాయి. కోట్లాదిమంది శ్రమజీవులున్నారు. బీడుభూములకు ఆ నీటిని తరలించడంలో అనాదిగా పాలకులు ఘోరంగా విఫలం కావడంతో ఆ వనరుల్లో అధికశాతం నీరు నిరుపయోగం అవుతున్నది. ఈ పార్టీ, ఆపార్టీ అనికాకుండా అధికారంలో ఎవరున్నా నిన్నమొన్నటివరకు సాగునీటి విషయంలో సమర్థవంతంగా వ్యవహరించలేదేమోననిపిస్తున్నది. దీనికితోడు పాలకుల పక్షపాతం, అవగాహనారాహిత్యం, కొందరు అధికారుల దుర్బుద్ధి కారణంగా తెలుగురాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాలకు తీరని అన్యాయం జరిగింది. తెలంగాణ, రాయలసీమతోపాటు ఆంధ్రాలోని ప్రాంతాలు కూడా కొన్ని ఇందులో ఉన్నాయి. ఫలితంగా వరుస కరవు, దుర్భిక్షం, వలసలు, ఆకలిచావులు, మరొకపక్క వరదలతో ఆయా ప్రాంతాలు అల్లాడిపోతున్నాయి. అతిపెద్ద నీటి వనరులైన గోదావరి, కృష్ణానదులు ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రవహిస్తున్నా బంగారం పండే సారవంతమైన భూములున్నా ఆరుగాలం కష్టపడి స్వేదాన్ని చిందించి ఉత్పత్తులను పెంచే శ్రమజీవులున్నా సాగునీటి సౌకర్యాలు లేని కారణంగా అవన్నీ నిరుపయోగం అవుతున్నాయి. యేటా లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు పాలకుల చేతకానితనాన్ని రుజువు చేస్తూ కళ్లముందు సముద్రంలో కలిసిపోతున్నది. యేటా గోదావరి, కృష్ణా రెండు నదుల్లో కలిపి దాదాపు వెయ్యి టిఎంసిలకు తగ్గకుండా నికర జలాలు సముద్రంలో కలిసిపోతున్నాయి.ఇక వరదజలాల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఈ యేడాది ఇప్పటివరకు 507 టిఎంసిలకుపైగా నీరు గోదావరి నుంచి సముద్రం పాలైనట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. గత యేడాది ఆరువేలకుపైగా టిఎంసిలు సముద్రం పాలయ్యాయి. 2018- 19లో 2,446 టిఎంసిలు 2019-20లో 3,797 టిఎంసిలు, 2020-21లో 3,400 టిఎంసిలు గోదావరిలో నీరు సముద్రంలో కలిసిపోయింది. ఇక కృష్ణానది విషయంలో ఆ స్థాయిలో లేకపోయినా గత యేడాది 1331 టిఎంసిలు, 2020-21లో 1270 టిఎంసిలు సముద్రంలో కలిసింది. మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే అనేక గ్రామాలు గుక్కెడు మంచినీటికోసం అలమటిస్తున్నాయి. తమకు పాలకులు అన్యాయం చేస్తున్నారని, ఎవరు వచ్చినా ఒరిగేదేమీలేదనే భావన ఆయా ప్రాంతాల్లో పెరిగిపోతున్నది. ఇటీవల కాలంలో వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా సముద్రంలో వాయుగుండమో, సుడిగుండమో ఏర్పడడంతో ప్రకృతి విరుచుకుపడుతున్నది. ఈ వర్షాలు కుంభవృష్టిగా మారి విరుచుకుపడినప్పుడు అవసరానికి మించి కుండపోతగా కురియడంతో కుంటలు, చెరువులు నిండి తెగిపోయిన సంఘటనలు కోకొల్లలు.ఈసారి కూడా ఇటీవల వరదల్లో వందవరకు చిన్ననీటి వనరులకు గండ్లుపడినట్లు అధికార వర్గాలు అంటున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల పంట లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేసే పోలవరం ప్రాజెక్టు రకరకాల కారణాలతో నిర్మాణంలో ఊహించని జాప్యం జరుగుతున్నది. అసలు ఏ ముహూర్తాన ఆ ప్రాజెక్టు ప్రారంభించారో కానీ అడ్డంకుల మీద అడ్డంకులు వస్తున్నాయి. దశాబ్దాల తరబడి పెండింగ్‌లో పడిపోతున్నది. వాస్తవంగా ఆంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో నిత్యం తాండవించే కరవును పారద్రోలేందుకు పోలవరం ప్రాజెక్టు ఏకైక మార్గమని దాదాపు ఎనిమిది దశాబ్దాల క్రితం అంకురార్పణ చేశారు.1941లో అప్పటి మద్రాస్ ప్రభుత్వ చీఫ్ ఇంజినీరింగ్ దివాన్ బహదూర్ వెంకటకృష్ణయ్యర్ దీనిని మొట్టమొదటిగా ప్రతిపాదించారు. ఆనాటి నిజాం సర్కార్ కొంత నిర్మాణం కూడా చేపట్టింది. అప్పటి అంచనాల ప్రకారం 208 అడుగుల ఎత్తున ఆనకట్ట కట్టి మొత్తం 830 టిఎంసిల నీటిని నిల్వ చేయాలని రూపకల్పన చేశారు. ఆ తర్వాత డాక్టర్ కె.ఎల్‌రావు పోలవరం నుంచి కాలువ తవ్వి కృష్ణానది మీద అక్విడేట్ నిర్మించి గోదావరి నీటిని గుంటూరు జిల్లాకు తీసుకుపోవాలని ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదన కూడా అటకెక్కింది. 1980లో ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య మధ్యప్రదేశ్, ఒడిశా ముఖ్యమంత్రులతో చర్చలు జరిపి పోలవరం నిర్మాణానికి అనుమతి సంపాదించారు.ఈ మూడు రాష్ట్రాలమధ్య ఒప్పందం కూడాజరిగింది. దాని ప్రకారం ప్రాజెక్టు ఎత్తును 150 అడుగులు తగ్గించాలని తద్వారా ముంపునకు గురయ్యే భూమిని తగ్గించవచ్చని నిర్ణయించారు.ఆ తర్వాత ఎగువన ఉన్న రాష్ట్రాల అభ్యంతరాలు, కేసులు, వివాదాలతో ప్రాజెక్టు నిర్మాణం మరుగునపడిపోయిందనే చెప్పొచ్చు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మళ్లీ దీనికి ప్రాణం పోశారు. ఏ పరిస్థితుల్లోనూ పోలవరం కట్టితీరాలని ఢిల్లీలో కాలికి బలపం కట్టుకొని అన్ని ఆఫీసులచుట్టూ తిరిగి అనుమతులు సంపాదించారు. గోదావరి నుంచి80టిఎంసిల నీటిని కృష్ణానదిలో కలపడం ద్వారా అంతమేర శ్రీశైలం రిజర్వాయర్ నుంచి తీసుకొని రాయలసీమ బీడుభూములను సస్యశ్యామలం చేయాలని కలలుగన్నారు. మరొకపక్క విశాఖపట్నం వరకు కాలువ తవ్వి ఆనగరానికి తాగునీటితోపాటు పరిశ్రమలకు కూడా నీరు ఇవ్వాలనే పథకానికి రూపకల్పన చేశారు.దీంతో గోదావరిలో వృథాగా కలిసిపోయే నీటిని వాడుకునే అవకాశం ఉంటుందని ఇంజినీర్లు కూడా అంగీకరించారు. ఇది ఏకోణంలో చూసినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వరప్రసాదమే. కానీ ఎందుకోఏమోకానీ ఇప్పటికీ వాయిదాల మీద వాయిదాలు పడుతున్నది. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా నేతలు విశాల దృక్పథంతో వ్యవహరించి పోలవరం పూర్తి చేసేందుకు నడుం కట్టాల్సిన అవసరం ఉంది. త ద్వారా గోదావరి ద్వారా యేటా సముద్రం పాలవుతున్నా వేలాది టిఎంసిల నీటికి కొంతమేరకైనా అడ్డుకట్టవేయవచ్చు.

> మంచి మాటయే గొప్ప అలంకారం. ఆభరణాలన్నీ నశిస్తాయి కాని, వాక్కు అనే ఆభరణం ఎన్నటికీ నశించదు.



భర్తృహరి

> వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాలు.



గౌతమ బుద్ధుడు

## ప్రజావాక్కు



### చిట్‌ఫండ్స్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతూ ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని చిట్‌ఫండ్స్ సంస్థలు,ప్రజలు ఉద్యోగులు,ఉపాధ్యాయుల నుండి చిట్టిలు వేయించుకుని ప్రతి నెలా చిట్టి డబ్బులు తీసుకుని చిట్టి పూర్తి అయిన తర్వాత కూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయా చిట్‌ఫండ్స్ సంస్థలు ముందు ధర్నాలు, గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి. అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీద కోట్లాది రూపాయలు కూడబెట్టి, ఇల్లు, భూములు కొంటూ వారిఆస్తులు పెంచుకుంటూ చీటీలు వేసేవారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. ప్రభుత్వం, పోలీసుశాఖ స్పందించి చిట్‌ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిట్టీదారులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### చేతులు కాలాక...

మణిపూర్‌లో పరిస్థితులు పూర్తిగా దిగజారక ముందే కేంద్రం జాగ్రత్తపడవలసింది. కఠిన చర్యలు తీసుకోవలసింది. రాష్ట్ర పగ్గాలను సమర్థుడైన నాయకుడికి అప్పగించవలసి ఉంది. అదీకాకుంటే మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించవలసింది. ఇవేవీ చేయలేదు. చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి మనసురాలేదు.మణిపూర్‌సర్వనాశనమై మహిళలమాన ప్రాణాలు పోయాక ఈ ఘటనలు సిగ్గుచేటని, నిందితులని కఠినంగా శిక్షిస్తామని అది చేస్తామని ఇది చేస్తామని తాపీగా స్టేట్‌మెంట్లు ఇవ్వడం ప్రధాని మోడీకే చెల్లింది. విపక్షాలను విమర్శించడమే కాదు ప్రజలకు రక్షణ కల్పించడంలోనూ శ్రద్ధ చూపించాలి.

-మిథునం, హైదరాబాద్

### నలిగిపోతున్న మధ్యతరగతి ప్రజలు

ప్రభుత్వం మోస్తున్న, సపోర్టుచేస్తున్న అత్యంత ధనవంతులు, ప్రభుత్వం సృష్టించినపేదవారు బాగానేఉన్నారు. మధ్యతరగతి వాళ్లు నలిగిపోతున్నారు. బ్యాంకుల్లో చాలా పెద్ద మొత్తంలో అప్పులుతీసుకొని విదేశాలకు పారిపోయిన అత్యధిక ధనవంతులకు కేంద్రం సపోర్టుచేస్తూ ఉన్నారు. నిజానికి భారతదేశంలో కష్టపడగల మనస్తత్వం ఉన్న జనాభా ఎక్కువ మంది ఉన్నారు. అందరూ కష్టపడితే భారతదేశం ధనిక దేశం అవుతుంది. పరిపాలన బాగుంటే అవినీతి లేకుండా ఉంటే ప్రపంచానికి ఒక సూపర్ పవర్‌గా ఎదగగలదు. కానీ అలా ఎదగడానికి కేంద్రం సహకరించడం లేదు. అత్యధిక శక్తివంతులని, ఆలోచనాపరులని అమెరికా పంపించేస్తున్నారు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### ప్రజలను మోసం చేస్తున్న పార్టీలు

తాము లెక్కలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గతంలో పనిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడూ తమలా సంక్షేమపథకాలు అమలు చేయలేదని అక్కడి బిజెపి ప్రభుత్వం ఇక్కడి బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పుకుంటున్నాయి. ఇంటింటికి వెళ్లి తమ పథకాలకు ప్రచారం చేసుకుంటున్నాయి. లక్షలాది మంది తమ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సంతోషంగా ఉన్నారని కూడా వాళ్లు ప్రచారం చేసుకుంటున్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టే ఆలోచన చేస్తున్నారు.మేనిఫెస్టో తయారీలో నిమగ్నమై ఉన్నారు. ఇలా ఇంకా ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతారు? ఎన్ని మేనిఫెస్టోలు రూపొందిస్తారు? ఇదంతా ప్రజలనుమోసం చేయడానికే కదా! ఇంతకన్నా తమ పనితీరుకి సంబంధించిప్రోగ్రెస్‌రిపోర్టును ప్రజలముందు పెడితే సరిపోదా!

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### రహదారుల మరమ్మతులు చేపట్టాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఈ మధ్య కురిసిన భారీ వర్షాల వలన రోడ్లు కంకర తేలడం, రోడ్లుసైడులకు కయ్యకోయడం, మట్టి కొట్టుకుపోవడం, గుంతలుపడడం,రోడ్లపై వాహనాలు నడవకుండా ఆటంకాలు కలగడం, అంతరాయం ఏర్పడడం జరుగుతుంది.వాహనదారులు గతంలోవలె కాకుండా చాలా జాగ్రత్తగా వాహనాలు నడపాల్సిన అవసరంఉంది.కనుక రాష్ట్ర ప్రభుత్వం జాతీయరహదారులను కేంద్రప్రభుత్వంమరమ్మతులు చేసివాహనదారులకు, ప్రయాణికులకు తగినసౌకర్యాలు కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### నాయకత్వం అంటే..

ఇతరుల బాధ్యతను తనమీద వేసుకుని నడిపించే వాడే నాయకుడు. అటువంటినాయకుడు ఎందరికో మార్గదర్శకుడవుతాడు. నేడు నాయకత్వ లక్షణాలు ఏ మాత్రం లేని చాలామంది నాయకులుగా చెలామణి అవుతున్నారు. సమస్యలు ఎదురవగానే ఆవేశంతో ఊగిపోయే వారు నాయకులు కాలేరు. నాయకుడికి ఆత్మనిగ్రహం అవసరం.పదవి, హోదాకావాలి. బరువు, బాధ్యతలు వద్దు అనేవారు నాయకులు కాలేరు. ఇది దిగజారుడు నాయకత్వానికి నిదర్శనం అనిచెప్పవచ్చు. ఇలాంటి నాయకులు కాదు మనకి కావాల్సింది. భిన్నంగా ఆలోచిస్తూ, మంచి ప్రవర్తన కలిగి హుందాగా ప్రదర్శించగలిగిన నాయకత్వం అవసరం.ఆలోచనల్లో దార్శనీకత మాటల్లో సూటిదనం, నిర్ణయాల్లో పరిపక్వత, చర్చల్లో మేధావితనం వంటి లక్షణాలు ఉన్న వ్యక్తి విలక్షణ నాయకుడవుతాడు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

# అస్తవ్యస్త విధానాలతో ఆహార భద్రతకు ముప్పు!

**భారతబియ్యం ఎగుమతులను నిషేధించడం ప్రపంచం మొత్తంపై ప్రభావం చూపుతుందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే ఉక్రెయిన్, రష్యా యుద్ధ ప్రభావం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగాయి. అత్యధికంగా బియ్యం ఉత్పత్తిదారులు అయినటువంటి చైనాలో కూడా వాతావరణం అనుకూలించకపోవడంతో దిగుబడి బాగా పడిపోయింది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం తెలివిగా జాతీయ, అంతర్జాతీయంగా పంట లపై దృష్టిపెట్టి మన రైతుల పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లభించేలా చూడాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉందనే విషయాన్ని ఎప్పటికి తెలుసుకుంటుందో.**

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

దేశ ప్రజల అవసరాలకు ఎంత మేరకు ఆహార ధాన్యాల అవసరం అవుతాయో కూడా మన కేంద్ర ప్రభుత్వం దగ్గర సరైన అంచనాలు లేవంటే, ఎంత అసమర్థతగా, ఎంత అధ్వాన్నంగా పాలిస్తుందో దేశ ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థంఅవుతుంది. ఇక కేంద్రప్రభుత్వంలో ఆహార ప్రజాపంపిణీ శాఖమంత్రి పీయూష్ గోయల్ అంత అయోమయం మంత్రి మనకు ఎంత గాలించినా, ఈ దేశంలో కాదుకదా మరే దేశంలో కూడా దొరకరు. ఈ పెద్దమనిషి రెండు, మూడు నెలల వ్యవధిలో నాలుగుసార్లు మాటలు మార్చారు. ఉదాహరణకు తెలంగాణ రాష్ట్ర మంత్రులు బిఆర్ఎస్, యంపిలు ఎన్ని సార్లు ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ 'మా రాష్ట్రంలో వరి పంట విస్తారంగా పండింది, కనుక దయచేసి మీ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (యఫ్,సి.ఐ) ద్వారా ఈ ధాన్యాన్ని సేకరించవలసిందిగా అనేక సార్లు విజ్ఞప్తులు చేశారు. అప్పుడు ఇదే కేంద్రమంత్రి పీయూష్ గోయల్ 3, డిసెంబర్ 2021న ఏ మన్నారంటే 'మా దగ్గరే అవసరానికి మించి గోదాముల్లో ధాన్యం నిల్వలు నాలుగు సంవత్సరాలకు సరిపడా ఉన్నాయని, డాంభికాలు పలికారు. పైగా మీ పంటను బహిరంగ మార్కెట్లో అమ్ముకోండి అని హేళనంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి ఉచిత సలహా కూడా ఇచ్చారు. అలాగే తెలంగాణలో మర ఆడించిన బియ్యం తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వంకోరితే, కేంద్రం అనేకసార్లు కొర్రీలు పెట్టి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకుండా ఏదో మొక్కుబడికి, నామమాత్రంగా కొనుగోలు చేసింది. ఇప్పుడు దేశంలో,విదేశాల్లో బియ్యం కొరత ఏర్పడింది. కనుక బియ్యానికి కేంద్రప్రభుత్వం గగ్గోలు పెడుతుంది. పైగా రైతులు తమ ధాన్యాన్ని అవసరం ఉన్న పొరుగు,ఇరుగు పొరుగు రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఎగుమతులు చేయకుండా నిషేధం కూడా విధించింది. రైతులకు నష్టం కలిగించే ఇలాంటి తెలివి తక్కువ నిర్ణయాలు చూసి ప్రజలు నివ్వెరపోతున్నారు. వాస్తవానికి ఇప్పుడు అమెరికాలో బియ్యం, గోధుమల నిల్వలు తరిగిపోయాయి. ముఖ్యంగా మన ప్రవాస తెలుగు ప్రజలకు బియ్యం కొరత ఏర్పడింది. ఇప్పుడు మన రైతులు అమెరికా,ఇతర యూరోపియన్ దేశాలకు బియ్యం ఎగుమతి చేస్తే, తెలుగు రైతులకు మంచి లాభాలు వస్తాయి. ఈ తరుణంలో బియ్యం ఎగుమతులపై నిషేధం విధించడాన్ని రైతులు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు. విదేశీ అవసరాలు మార్కెట్‌లో ఎగుమతులు, దిగుమతులపై సరైన అవగాహన లేని ఈకేంద్ర ప్రభుత్వ అనాలోచిత చర్యవల్ల రైతుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.గతంలో కేంద్ర వ్యవసాయ మంత్రి పీయూష్ గోయల్ దేశంలో రైతులు పండించే వరి ధాన్యానికి అంతర్జాతీయంగా మార్కెట్ లేదు అన్నారు. కనుక ఒక గింజను కూడా తెలంగాణ నుంచి తాము సేకరించేది లేదనీ, ఖరాకండిగా చెప్పారు. పైగా వరి పంట పండించవద్దని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని మీ రైతులకు చెప్పుకోండని సలహా కూడా ఇచ్చారు. దానితో మన రైతులు కూడా గిట్టుబాటు ధర లేని వరి సాగుకు సగానికి తగ్గించారు. ఇప్పుడు దేశ, విదేశాల్లో వరి ధాన్యానికి బాగా డిమాండ్ పెరిగింది. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.కేంద్ర గోదాముల్లో నిలువలు నిండుకున్నాయి. ముందు చూపులేని కేంద్ర సర్కార్ ప్రజల ఆకలితో రైతుల జీవితాలతో ఆటలు ఆడుకుంటుంది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన వెంటనే కెసిఆర్ రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గించడానికి వ్యవసాయ రంగానికి తొలి ప్రాధాన్యతను ఇచ్చారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా వేల చెరువులలో పూడికలు తీయించారు. పొరుగునున్న కర్ణాటక రాష్ట్రంతో ఒప్పందం చేసుకుని, వాయువేగంతో రికార్డుస్థాయిలో కాళేశ్వరం ప్రాజెక్టును, ఇతర పెండింగ్ ప్రాజెక్టులను కూడా సకాలంలో పూర్తిచేశారు. రిజర్వాయర్లను,చెక్ డ్యాములతోసహా నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపరిచారు. 24 గంటల



ఉచిత కరెంటును రైతులకు అందించారు. సకాలంలో ఎరువులను, నాణ్యమైన విత్తనాలను సమకూర్చారు. ముఖ్యంగా రైతులకు అవసరమైన పెట్టుబడిని 'రైతుబంధు పథకం' ద్వారా అందించారు.దానితో తెలంగాణ రాష్ట్రం గత 9ఏళ్ల అతి తక్కువ కాలంలోనే ఎన్నడూ లేనంతగా ధాన్యం ఉత్పత్తిని 200 శాతం పెంచగలిగింది. అలాంటప్పుడు కేంద్రం తలచుకుంటే రైతు సంక్షేమం ఎందుకు సాధ్యంకాదు? రైతులు ఒకపక్క వినియోగదారులు మరో పక్క ప్రశ్నిస్తున్నారు. అదే సమయంలో విపరీతంగా పండిన వరి పంటను కొనడం చేతకాక 2022 మార్చి 24న మీ రాష్ట్రంలోని ప్రజలకు నూకలు తినడం అలవాటు చేయండి అంతేకానీ మేము నూకలు సేకరించే ప్రసక్తే లేదు అని కేంద్ర మంత్రిపలికారు. అర్థ సంవత్సరం దాటకుండానే మాటమార్చి నూకల అవసరం ఉందని ఆలస్యాంగా గమనించి నూకల ఎగుమతిపై కూడా నిషేధం విధించాడు. ఇదీ ఆయన తెలివి. తిరిగి జులై 6,2022 దేశంలో వరి సాగు తగ్గింది.భవిష్యత్తులో బియ్యంకొరత ఏర్పడుతుంది. అందువల్ల ప్రస్తుత పరిస్థితుల్లో ఆహార కొరత రాకుండా మీ రైతులను వరి సాగు చేసేలా ప్రోత్సహించండి అని నాలుక మడతతిప్పారు. ఆయన ఎప్పుడు ఏం మాట్లాడుతాడో ఎవరికీ అర్థంకాదు. సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకోలేని కేంద్ర మంత్రి ఇంతపెద్ద వ్యవసాయ ఆధారితదేశంలో ఇంత అయోమయంలో ఉంటే ఎలా? అంతేనా ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం బాస్మతియేతర బియ్యం ఎగుమతిపై 20 శాతం పన్నును విధించింది. దీనిపై విమర్శలు రావడంతో ఆ నిర్ణయాన్ని తిరిగి వెనకకు తీసుకుంది. ఇలాంటి తత్తరపాటు నిర్ణయాలను తీసుకోవడం ఆయనకు పరిపాటే. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి అనాలోచిత,అసమర్థ నిర్ణయాలు తీసుకోవడం వల్ల తెలంగాణతోపాటు వరి,గోధుమలు పండించే ఇతర రాష్ట్రాలకు కూడా పెను శాపంగా మారనుంది. ఎగుమతి నిషేధించిన కొన్ని రకాలను తెలంగాణలో అధికంగా పండిస్తున్నారు. వీటిని ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసి విదేశాలకు ఎగుమతులు చేస్తారు. తద్వారా రైతులకు మద్దతుకు మించిన ధర లభిస్తున్నది. కానీ ఇప్పుడు కేంద్రప్రభుత్వం ఎగుమతులు నిషేధం విధించింది. దానితో వ్యాపారులు అధిక ధరవెచ్చించి ఈ రకం ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి లేదు.ఇప్పుడు రైతులను నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇలాంటి తొందరపాటు నిర్ణయాలతో దేశ,విదేశాల్లో ఉంటున్నటువంటి మన భారత పౌరులను కూడా తీవ్ర బాధలకు గురి చేస్తుంది. బియ్యం ఎగుమతి నిషేధం విధించడంతో అమెరికాలోని భారతీయులకు ముఖ్యంగా బియ్యం అధికంగా వినియోగించే తెలుగువారు ఆహాకారాలు చేస్తున్నారు. ఇక ముందుబియ్యం కొరత ఉండవచ్చుఅన్న భయంతో ముందస్తు జాగ్రత్తతో షాపింగ్ మాల్స్‌పై పడి బస్తాలకు బస్తాలు బియ్యం కొనుగోలు చేస్తున్నారు. దీంతో తెలుగువారు అధికంగా ఉండే ప్రాంతాల్లో మాల్స్‌లో బియ్యం నోస్టాక్ అని బోర్డులు పెడుతున్నారు. అనేక మాల్స్‌ల్లో బియ్యం కొనేందుకు ప్రజలు కిలోమీటర్ల దూరంలో నిలబడ్డారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అమెరికాలోని ఓహియోలోని మేషన్ పట్టణంలో ఉన్న స్టోర్లలో ఒక కొనుగోలుదారునకు ఒక్కటే బియ్యం బ్యాంకు విక్రయిస్తానని అక్కడ షరతు విధించారు. బాస్మతి రైస్‌తోపాటు అన్ని రకాల బియ్యం కొన్ని గంటల్లోనే అమ్ముడుపోయాయని మాల్స్ యజమానులు చెబుతున్నారు. బియ్యంకోసం ప్రజలు ఒక్కసారిగా ఎగబడటంతో మాల్స్‌లో రెండు రోజుల్లోనే బియ్యం ధరలు 11 శాతంపైగా పెరిగాయి. భారతీయులు అత్యధికంగాఉండే టెక్సాస్‌లో 20 పౌండ్ల సాధారణ బియ్యం సంచి 34 డాలర్లకు అంటే (రూ.2,787.68) రూపాయలకు అమ్ముతున్నారు. భారతబియ్యం ఎగుమతులను నిషేధించడం ప్రపంచం మొత్తంపై ప్రభావంచూపుతుందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే ఉక్రెయిన్, రష్యా యుద్ధ ప్రభావం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగాయి. అత్యధికంగా బియ్యం ఉత్పత్తిదారులు అయినటువంటి చైనాలో కూడా వాతావరణం అనుకూలించకపోవడంతో దిగుబడి బాగా పడిపోయింది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం తెలివిగా జాతీయ, అంతర్జాతీయంగా పంటలపై దృష్టిపెట్టి మన రైతుల పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లభించేలా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందనే విషయాన్ని ఎప్పటికి తెలుసుకుంటుందో. ●

# ప్రతిపక్షాల అస్త్రం అవిశ్వాస తీర్మానం!

ఐ.పి.రావు

ప్రజాస్వామ్య దేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి సభా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కానీ ఇటీవల కాలంలో వారివారి సొంత అజెండాలకు,పట్టింపులకుపోయి సభా సమయాన్ని వృధా చేయడం జరుగుతుంది. గత పార్లమెంటు సమావేశాల్లో అదాని ఆర్థిక వ్యవహారాలపై జెపిసి వేయాలని విపక్షాలు పట్టుబడుతున్నా, ఏ మాత్రం లెక్క చేయకుండా అధికారపక్షం కాలం వెలిబుచ్చారు. దాంతో విలువైన సభాసమయం వృధా అయింది. దీంతో పార్లమెంటు జరిగే ప్రతినిమిషానికి కొన్ని లక్షల రూపాయలు ప్రజాధనం వృధా అవుతుంది అనిగ్రహించాలి. పార్లమెంటు సమావేశాల్లో ప్రజలకు అవసరమైన వివిధ చట్టాలను ప్రవేశపెట్టడం, సమగ్రమైన చర్చజరిగి, అధికార/విపక్ష పార్టీలు సభ్యులు సూచించిన ఆమోదయోగ్యమైన సలహాలు పరిగణనలోకి తీసుకుని చట్టాలను తయారు చేయాలి. ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పరితపించాలి.కానీ ఇటీవలకాలంలో అలా జరగడంలేదు. ప్రస్తుతం దేశం తలదించుకునేలా చేసిన మణిపూర్ అమానుష సంఘటనలపై ప్రస్తుతం పార్లమెంటు సమావేశాల్లో దేశ ప్రధాని మాట్లాడాలని విపక్షాలు పట్టుబడుతున్నా, నేటికీ ప్రధాని మాట్లాడకపోవడం శోచనీయం. ఎలాగైనా ప్రధాని చేత మాట్లాడించాలని ప్రతిపక్షాలు ప్రయత్నాలుచేసినా లాభంలేకపోయింది. దీంతో విపక్షాలకు బలం లేకపోయినా, ప్రధాని చేత నోరు విప్పించాలని, వాస్తవాలు వెలుగులోకి రప్పించాలని ఒకే ఒక్క ఉద్దేశ్యంతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 28వ అవిశ్వాస తీర్మానం నోటీసు, ప్రస్తుత మోడీ ప్రభుత్వానికి 2వ అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది. స్పీకర్ ఆమోదం పొందడం జరిగింది. త్వరలో చర్చ,ఓటింగ్ జరగనుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1962లో చైనా చేతిలో భారత్ ఓడిన సందర్భంగా ఆచార్య కృపలాని, అప్పటి ప్రధాని నెహ్రూపై 1963లో అవిశ్వాస తీర్మానం మొదటిసారిగా ప్రవేశపెట్టినారు. లాల్‌బహదూర్ శాస్త్రిపై మూడుసార్లు, అత్యధికంగా ఇందిరాగాంధీపై 15 సార్లు అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది. కేవలం ఒకే ఒక ఓటు తేడాతో వాజ్‌పయి ప్రభుత్వం పడిపోయిన సందర్భం కూడా మన కళ్లముందు కనపడుతుంది. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రం అయిన మణిపూర్‌లో అనేక హింసాసంఘటనలు జరుగుతున్నా, గత మూడు నెలలుగా మంటల్లో కాలిపోతున్నా అధికారంలో ఉన్న ప్రధాని కనీసం ఒక్కసారైనా ఆ రాష్ట్రాన్ని సందర్శించకపోవడం బాధాకరం. కనీసం వాస్తవ పరిస్థితులు దేశ ప్రజలకు పార్లమెంటు వేదికగా తెలపకపోవడం శోచనీయం. ప్రతిపక్షాల ఒత్తిడి చేసినా నోరు విప్పకపోవడంతో, ఇక ఆఖరి అస్త్రంగా అవిశ్వాస తీర్మానం ద్వారా, ప్రధాని చేత మాట్లాడించాలని నిర్ణయించారు. గెలుపు ఓటములు ఎలాగున్నా, దేశంలో జరిగే వివిధ సమకాలీన సమస్యల్ని ఉద్దేశించి పాలకులు ప్రజలకు వివరించాలి. అనుమానాలను, భయభ్రాంతులను పటాపంచలు చేయాలి. అన్యాయం జరిగిన వారికి ధైర్యం, భరోసా ఇవ్వాలి. వ్యక్తిగత బెట్టుకుపోరాదు. 332 మంది పార్లమెంటు సభ్యుల బలం మనకుంది అనే ధోరణితో, ప్రజలకు వాస్తవాలు తెలపకుండా ఉండటం సమంజసంకాదు. అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ సొంత మైలేజ్ కోసం పనిచేయడం మాని, దేశ ప్రజలు సమస్యలు పరిష్కారంకోసం పనిచేయాలి. ఎంతో ప్రజాధనాన్ని వెచ్చించి నడుపుతున్న పార్లమెంటు,వివిధ రాష్ట్రాల శాసనసభల, శాసనమండలి సమావేశాలు ప్రజాసమస్యలు పరిష్కారం కోసం, ప్రజాశ్రేయస్సుకోసం, అభివృద్ధి కోసం వేదికలుగా వాడుకుంటూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారత్ ప్రజాస్వామ్య వ్యవస్థను సమోన్నంతంగా ఉంచడానికి ప్రజాప్రతినిధులు కృషిచేయాలి. మూడోసారి మరలా అవకాశం ఇవ్వండి, నన్ను ప్రధానిని చేయండి దేశాన్ని మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దుతాను అని చెబుతున్న పాలకులు ప్రస్తుతం దేశంలో ఉన్న నిరుద్యోగం, అధిక ధరలు, పేదరికం, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, కుల, మత, జాతి, వర్గ, లింగ, ప్రాంతీయ భాష వివక్షతలు ఆధారంగా చేసుకుని జరుగుతున్న అమానుషాలను పారద్రోలే విధంగా పారదర్శకంగా పాలన అందించాలి. అప్పుడే ఏ పాలకులైనా ప్రజల ఆదరణ పొందుతారు. ●

# ఓట్ల సంపాదనకే సోషల్ మీడియా 'వల'



అన్నవరపు బ్రహ్మయ్య

స్వేచ్ఛ పేరుతో సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టులపై ఎవరి అదుపు లేకుండా ఉంది. రాజకీయ పార్టీల నేతలు ఓట్లు సంపాదించడమే పరమావధిగా సోషల్ మీడియాను వినియోగిస్తున్నారు.ఏది నిజం, ఏది అబద్ధం, ఏది అసలు, ఏది నకిలి ఓ మహాత్మ అని మహాకవి అన్నట్టుగా రాజకీయపార్టీలు, రాజకీయ వేత్తలకు సంబంధించి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న అంశాలలో ఏదినిజమో, ఏది అబద్ధమో, ఏది గ్రాఫిక్, ఏది వాస్తవమో గుర్తించడం కష్టంగాఉంది.గ్రాఫిక్ ద్వారా తలలు మార్చేస్తున్నారు.వాయిస్‌ను మిమిక్రీ చేస్తున్నారు. లోకేషన్లు మార్పు చేస్తున్నారు. తమకు ఇష్టంలేని నాయకులను ప్రధానంగా మహిళలను ఎంత దారుణంగా చూపించాలో అంత దారుణంగా చూపిస్తున్నారు. స్వార్థపరులైన నాయకులు తమ అవసరాల కోసం సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తున్నారు. సోషల్ మీడియా పుణ్యమా అని ఆనాటి ఉద్దండ రాజకీయ వేత్తలు, మహారచయితలు, అగ్రశ్రేణి పాత్రికేయులు, సంస్కరణవేత్తలకు, విద్యావంతులకు నిలయమైన ఆంధ్రప్రదేశ్‌ను చివరకు కులాల కంపు కొట్టేరాష్ట్రంగా దిగజార్చారు. ఒక్కమాటల్లో చెప్పాలంటే సోషల్ మీడియా వెర్రి తలలు వేస్తోంది. సోషల్ మీడియాను చూసి సాధారణ టెలివిజన్ ఛానళ్లు కూడా ప్రభావితమవుతున్నాయి. ప్రింట్ మీడియాలో వార్తలు ప్రచురించే విషయంలో మంచి,చెడు విక్షణతో వ్యవహరించే సంప్రదాయం ఉంది. ఏదైన ప్రాంతంలో ఘర్షణ, ఉద్రిక్తత పరిస్థితులు ఉంటే మతం, కులం, వ్యక్తుల పేర్లు ప్రస్తావించకుండా వార్తలు ఇచ్చేవారు. ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన కొత్తలో కూడా ఇంచు మించు ఈ విలువలనే పాటించేవారు. ప్రింట్ మీడియాకు సంబంధించి వార్తా పత్రికలు ప్రారంభించాలన్నా, టెలివిజన్ ఛానళ్లు ఏర్పాటు చేయాలన్నా వందల కోట్ల రూపాయలు, ప్రభుత్వపరంగా లైసెన్స్ కావాలి. సోషల్ మీడియాకు ఎటువంటి పెట్టుబడి అవసరం లేదు. ఎవరి అనుమతి అవసరం లేదు. చేతిలో ఉన్న ఆండ్రాయిడ్ ఫోన్‌తో ఇష్టం వచ్చినట్లు పెట్టుకోవచ్చు. మీడియా ధనవంతులు, పలుకుబడి కలిగిన వారికే పరిమితమైన నేపథ్యంలో సోషల్ మీడియా అందుబాటులోకి రావడం వల్ల సామాన్య వ్యక్తులు కూడా తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తం చేసుకోవడానికి వీలు కలిగింది. ప్రస్తుతం సోషల్ మీడియా సామాన్యులకు ఉపయోగపడటం కంటే రాజకీయపార్టీలకు, వివిధ వ్యాపార సంస్థలకు ఎక్కువగా ఉపయోగపడుతోంది. రాజకీయ వర్గాలు టెలివిజన్ ఛానళ్ల ఏర్పాటు కోసం కోట్ల రూపాయలుఖర్చు చేయకుండానే సోషల్ మీడియా సెంటర్లను ఏర్పాటు చేసుకొని సమాజాన్ని కలుషితం చేస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీలు సొంతంగా సోషల్‌మీడియా సెంటర్లను నిర్వహిస్తున్నాయి. ఒక్కొక్క సెంటర్లలో ఆయా పార్టీల నేతలు వేల సంఖ్యల కార్యకర్తలను నియమించుకొని బోగస్, బినామీ యుట్యూబ్ ఛానళ్ల ద్వారా ఏది నిజమో ఏది అబద్ధమో తెలియని రీతిలో వందల సంఖ్యలో పోస్టులు పెడుతున్నాయి. తమకుఇష్టం లేని ఒక వ్యక్తి గురించి తొలుత ఫలానా నాయకుడు లేదా వ్యక్తి మంచివాడని పోస్టు పెడతారు. ఆ తర్వాత ఆ పోస్టును ఆసరా చేసుకొని ఆ వ్యక్తిని ఎన్ని రకాలుగా అభాసుపాలు చేయాలో అన్నిరకాలుగా అభాసుపాలు చేస్తారు. పోస్టులను ఫార్వడ్ చేసినందుకే అరెస్టు చేసే పోలీసులు విచ్చలవిడిగా పోస్టులు పెట్టేవారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. స్వదేశంలో ఉన్న ప్రబుద్ధులే కాకుండా విదేశాలలో ఉన్నవ్యక్తులు కూడా ఇంగితం లేకుండా సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. ఈ వ్యక్తులు విదేశాలలో ఉండటమే కాకుండా మారు పేర్లు ఉపయోగించడం వల్ల వారిపై చర్యలు తీసుకోవడం కూడా అంతతేలికైన అంశం కాదు. అధికారమే పరమావధిగా రాజకీయ పార్టీలు, నాయకులు నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారు. ఓట్ల కోసం, అధికారం కోసం,నీతి నియమాలకు తిలోదకాలు ఇచ్చారు. తమను తాము బజారున వేసుకోవడమే కాకుండా చివరకు భార్యలను, కుటుంబ సభ్యులను వీధిన పడేస్తున్నారు. సినిమాలకు సెన్సార్ బోర్డు ద్వారా యు-ఎ-యుఎ సర్టిఫికెట్లు ఇస్తున్నారు. ఆ సర్టిఫికెట్లను బట్టి పిల్లల హింస, సెక్స్‌తో కూడిన సినిమాలు చూడకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. కానీ నేడు కొంత మంది రాజకీయ నాయకులు సోషల్ మీడియా ద్వారానే కాకుండా టెలివిజన్ల ఛానళ్లలో కూడా పచ్చిబూతులు మాట్లాడుతున్నారు. కొంతమంది రాజకీయ నాయకులు మాటలకు బూతు సినిమాలకు, ఎక్స్..డబుల్స్, ఎక్స్,ట్రిబుల్స్, ఎక్స్ సర్టిఫికెట్లు ఇవ్వాల్సి ఉంటుంది. రాజకీయ నాయకులు వాడుతున్న బూతుపదాలు విన్న చిన్న పిల్లలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడం ఇబ్బందిగా మారింది. ఉచ్చం నీచం లేని కొంత మంది నేతల తిట్లు వింటుంటే వీరేనా మన ప్రజాప్రతినిధులు అని సిగ్గుతో తలవంచుకోవాల్సి వస్తోంది. సోషల్ మీడియా భాగోతం చాలదన్నట్టుగా టెలివిజన్ ఛానళ్లలో నాయకులు చెప్పులుచూపించుకొంటున్నారు. రికార్డింగ్ డాన్స్‌లు వేస్తున్నారు. తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ప్రభుత్వపరంగా రాతపూర్వ కంగా ఇచ్చే ఉత్తర్వుల విషయంలో కూడా ఇదే ధోరణి కనిపిస్తోం ది. ఇటీవల వరకు నైతిక విలువలు కలిగిన వారిని మాత్రమే రాజ్యాంగ పదవులలో నియమించే సంప్రదాయం ఉంది. కానీ ప్రస్తుతం పార్టీ కార్యకర్తగా ఉంటూ పార్టీ అధినేత భజను చేస్తూ, ప్రభుత్వం గురించి ఉన్నవి లేనట్టుగా, లేనివి ఉన్నట్టు చెప్పగలిగితే చాలు రాజ్యాంగ పదవుల్లో నియమిస్తున్నారు. అంతేకాకుండా నియామకాల్లో కులం,మతం షరామామూలే. అత్యంత బాధకరమైన విషయం ఏమిటంటే చనిపోయిన వ్యక్తులకు సంబంధించిన అంశాలను కూడా వక్రీకరణ చేస్తున్నారు. సోషల్ మీడియా పుణ్య మా అని జీవించి ఉండగా ఎంతో మంచిపేరు తెచ్చుకొన్న నేతలు సైతం మరణించిన అనంతరం చెడ్డవారిగా మారిపోతున్నారు.రెండో వివాహం, అక్రమసంబంధాలు వంటి అంశాలను మర్యాద లేకుండా పోస్టుచేస్తున్నారు. జీవించి ఉన్న నాయకులపై ఒకవేళ ఆరోపణలు వచ్చినా కనీసం సంబంధిత వ్యక్తి వివరణ ఇచ్చుకొనే అవకాశం ఉంటుంది. చనిపోయిన వ్యక్తి సంబంధించి అవాస్తవాలు ప్రచారం చేసినప్పుడు కనీసం వివరణ ఇచ్చుకొనే అవకాశం కూడా ఉండదు. ఒక సినిమా కవి 'పోయినోళ్లందరూ మంచోళ్లు ఉన్నోళ్లు పోయిన తీపిగుర్తులు' అన్నారు. కానీ సోషల్ మీడియా పుణ్యమా అని జీవించి ఉన్నోళ్లు తీపి గుర్తులు కాదు చేదు గుర్తులుగా అనిపిస్తున్నారు. ●

(రచయిత: సీనియర్ పాత్రికేయులు)

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అమరవీరుల కోసం 'మేరీ మాటి మేరా దేశ్'

మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జులై 30:** ప్రతి నెలా చివరి ఆదివారం ప్రధాని మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ఆల్ ఇండియా రేడియోలో మాట్లాడుతారు. ఈ వారం 103 ఎపిసోడ్‌లో మోడీ కీలక ప్రకటన చేశారు. మేరీ మాటి మేరా దేశ్ పేరుతో కొత్త ప్రచారానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని గౌరవించుకునేందుకు ఈ ప్రచారాన్ని ప్రారంబి.స్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా అమరవీరుల గౌరవార్థం పలుకార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు చెప్పారు. అమరవీరులకు గౌరవ సూచ కంగా దేశంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక శాసనాలను ఏర్పాటు చేస్తాం. దాంతోపాటు అమృత్ కలశ యాత్ర పేరుతో దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి 7,500 కలశాల్లో మట్టి, మొక్కలను సేకరించి ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక స్తూపం పక్కనే అమృత్‌వాటిక పేరుతో ప్రత్యేక స్తూపాన్ని నిర్మించనున్నాం. ఏక్‌భారత్ శ్రేష్ట్ భారత్‌కు ప్రతీకగా ఈ అమృత్ వాటిక నిలుస్తుంది అని ప్రధాని తెలిపారు. అకాల వర్షాలు కారణంగా దేశంలోని వేర్వేరు రాష్ట్రాల్లో సంభవించిన వరదల్లో చిక్కుకున్న వారిని ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు కాపాడిన తీరును ప్రధాని అభినందించారు. ఈ కార్యక్రమంలో అమెరికాకు ప్రధాని మోడీ కృతజ్ఞతలు తెలిపారు. తన పర్యటన సం దర్భంగా భారత్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 100కు పైగా కళాఖండాలను అమెరికా తిరిగి వెనక్కు ఇచ్చిందని చెప్పారు. 2016, 2021లో తన అమెరికా పర్యటన సందర్భంగా కూడా అమెరికా కొన్ని కళాఖండాలను భారత్‌కు తిరిగి ఇచ్చినట్లు తెలిపారు. సుమారు రూ.12 వేల కోట్ల విలువైన 10 లక్షల కేజీల మత్తు పదార్థాలను భారత్ నాశనం చేసి రికార్డు సృష్టిం చిందని ప్రధాని మోడీ వెల్లడించారు. డ్రగ్స్‌కు వ్యతిరే కంగా దేశ యువత సమష్టిగా చేస్తున్న పోరాటం అభినం దనీయమన్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఒక్కరోజులో 30 కోట్ల మొక్కలు నాటి రికార్డునెలకొల్పారని, ప్రజాభాగస్వామ్య మంతోనే ఇది సాధ్యమైందని అన్నారు. భారత్‌లోని యాత్రా స్థలాలకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు వస్తున్నారని, కాలిఫోర్నియా నుంచి అమర్‌నాథ్ యాత్రకు ఇద్దరు యాత్రికులు వచ్చారని ప్రధాని చెప్పారు. గతేడాది అక్టోబర్ ఉత్తరాఖండ్ మహిళల నుంచి తాను ప్రత్యేకంగా అందుకున్న భోజ్‌పత్ర గురించి ప్రధాని మోడీ ఈ కార్యక్రమంలో మాట్లాడారు. విభిన్నమైన కళాకృతిని భోజ్‌పత్రంపై వారు తనకు బహూకరించినట్లు తెలిపారు. పురాతనకాలం నుంచి గ్రంథాలు, పుస్తకాలను భోజ్‌పత్రాలలోనే భద్రపరుస్తున్నట్లు మోడీ చెప్పారు. ఉత్తరాఖండ్‌కు వెళ్లే పర్యాటకులు స్థానిక ఉత్ప త్తులను ఎక్కువగా కొనేందుకు ప్రయత్నించాలని సూచిం చారు. ఐరోపా, ఆసియాతోపాటు హిమాలయాల్లో పెరిగే బెతులా యుటిలిస్ లేదా హిమాలయన్ బిర్చ్ అనే మొక్క బెరుడునే భోజ్‌పత్ర అని పిలుస్తారు. కాగితం కని పెట్టక ముందు ఈ చెట్టు బెరడుపైనే గ్రంథాలు రాసేవారు.



## అక్రమ వలసదారులను గుర్తించేందుకు మణిపూర్ ప్రభుత్వం కీలక నిర్ణయం

**ఇంఫాల్, జులై 30:** జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో శాంతి నెలకొల్పేందుకు అధికారులు దిద్దుబాటు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగా మయన్మార్ నుంచి అక్రమంగా రాష్ట్రంలోకి ప్రవేశించిన వారిని గుర్తించే ప్రక్రియను చేపట్టారు. ఇందుకోసం మణిపుర్ ప్రజల నుంచి బయోమెట్రిక్ డేటాను సేకరిస్తున్నట్లు ప్రభుత్వ యంత్రాంగం తెలిపింది. మయన్మార్ నుంచి అక్రమంగా రాష్ట్రంలోకి ప్రవేశించి ఇక్కడే ఉంటున్న వారిని గుర్తించేందుకు బయోమెట్రిక్ డేటా సేకరణ ప్రారంభించాం. ఈ ప్రక్రియ సెప్టెంబరు చివరినాటికి పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి డేటా సేకరించేందుకు జాతీయ నేరాల నమోదు సంస్థ నుంచి మణిపుర్‌కు ప్రత్యేక బృందాలు వచ్చాయి అని మణిపుర్ హోంశాఖ జాయింట్ సెక్రటరీ పీటర్ సలామ్ తెలిపారు. మణిపుర్‌లో హింసకు మయన్మార్ నుంచి వచ్చిన శరణార్థులతోపాటు, నార్కో టెర్రరిజమ్ కూడా కారణమని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలోనే మయన్మార్ నుంచి మణిపుర్‌కు అక్రమంగా ఆయుధాలు సరఫరా చేస్తున్న వ్యక్తులను రెండు నెలల క్రితం ఇంటెలిజెన్స్ అధికారులు అరెస్టు చేశారు. గత వారం రెండు రోజుల వ్యవధిలో సుమారు 700 మంది సరైన ప్రయాణ పత్రాలు లేకుండా మయన్మార్ నుంచి మణిపుర్‌లోకి ప్రవేశించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ముందుగా అక్రమ వలసదారులను గుర్తించి వారిని తిరిగి మయన్మార్‌కు పంపేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు కల్లోలిత మణిపుర్‌లో ఇండియా కూటమి నేతలు పర్యటించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. దేశంలోని అన్ని పార్టీలు కలిసి మణిపుర్ సమస్యకు శాంతియుత పరిష్కారం కనుగొనాలని కూటమి నేతలు అభిప్రాయపడుతున్నారు. మణిపుర్‌లో పర్యటిస్తున్న ఇండియా కూటమి నేతలు ఆదివారం గవర్నర్ అనుసూయ ఉకెయ్‌ను కలిశారు. ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయిన 21 మంది ఎంపిలు మెమోరాండం సమర్పించారు. మణిపుర్‌లో శాంతి పునరుద్ధరించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.



## కాశ్మీర్‌లోయలోకి తేజస్ యుద్ధ విమానాలు

### పైలట్లకు మెరుగైన అభ్యాసాలు

**జమ్ము, జులై30:** పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ అభివృద్ధి చేసిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్. ఈ విమానాలను తాజాగా భారత వైమానిక దళం జమ్మూకాశ్మీర్‌కు తరలించింది. పాకిస్థాన్‌లో సరిహద్దు పంచుకుంటున్న కశ్మీర్‌లోయలో వీటి అభ్యాసాలను మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకుంది. లోయలో ప్రయాణించడంలో అనుభవం సంపాదించేందుకు, ఇతర ఆపరేషన్ల కోసం తేలికపాటి యుద్ధ విమానం సమూహాన్ని ఫార్వర్డ్ బేస్‌లకు తరలించాం. ఫైటర్ పైలట్లు అక్కడ విస్తృతంగా ఈ విమానాలను నడపనున్నారని రక్షణశాఖ అధికారులు వెల్లడించారు. ఈ కేంద్రపాలితప్రాంతంలో భారత వైమానిక దళం స్థావరాలున్నాయి. చైనా, పాక్‌లను ఎదుర్కోవడానికి ఈ స్థావరాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి.జమ్మూకాశ్మీర్‌లోనే కాకుండా లద్ధాఖ్‌కు సైతంభారత వైమానిక దళం ఎంతోప్రాధాన్యతనిస్తోంది. దశలవారీగా ఈ విమానాలకు సరికొత్త సామర్థ్యాలను జోడిస్తోంది. మొదటి కార్యాచరణ క్లియరెన్స్‌లో భాగంగా ఐఎఎఫ్ ఇప్పటికే రెండు తేజస్ స్క్వాడ్రన్‌లను ప్రవేశపెట్టింది. తుది కార్యాచరణ క్లియరెన్స్ వెర్షన్లు 83మార్క్ 1ఎ కోసం ఒప్పందంపై సంతకాలు పూర్తయ్యాయి. మరి కొన్నేళ్లలో అవి అందుబాటులోకి రానున్నాయి. భారత రక్షణ పరిశోధన, అభివృద్ధిసంస్థ అభివృద్ధి చేస్తున్న ఎల్‌సిఎ మార్క్2, ఎఎంసిఎలపై సైతం వైమానిక దళం దృష్టిసారించింది. ప్రస్తుతం భారత్ అభివృద్ధి చేసిన తేజస్ యుద్ధ విమానాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. ఇవి పాక్, చైనా కలిసి అభివృద్ధి చేసిన జెఎఫ్ 17 యుద్ధవిమానాల కంటే మెరుగ్గా ఉన్నట్లు వెల్లడయింది.

## మన రాకెట్ల ద్వారా మరిన్ని సింగపూర్ ఉపగ్రహాలు

### ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్



రాకెట్ ప్రయాణాన్ని ఆసక్తిగా తిలకిస్తున్న సింగపూర్ శాస్త్రవేత్త



షార్‌లో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), జూలై 30 ప్రభాతవార్త:** సింగపూర్ దేశానికి చెందిన మరిన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టడానికి సిద్ధంగా ఉన్నామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ఆదివారం శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఆయన మాట్లాడారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న కారణంగా రాకెట్ ప్రయోగ విజయం అనంతరం జరిగే ప్రెస్‌మీట్ రద్దయింది. ఈ కారణంగా ఛైర్మన్ ఎంసిసి నుంచి మాత్రమే మాట్లాడారు. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్, సింగపూర్ అంతరిక్ష పరిశోధన సంస్థలకు పిఎస్ఎల్వి సి-56 ప్రయోగ విజయాన్ని అంకితం చేస్తున్నట్లుగా సోమనాథ్ పేర్కొన్నారు. ఇప్పటికే పలుసార్లు సింగపూర్ ఉపగ్రహాలను మన శ్రీహరికోట రాకెట్ల ద్వారా ప్రయోగించామని, వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటామని చెప్పారు. ఈ ఏడాది మరో నాలుగు ప్రయోగాలను అతిత్వరలో చేపట్టనున్నట్లు సోమనాథ్ పేర్కొన్నారు. ఎస్ఎస్ఎల్వి డీ-3 రాకెట్‌తో పాటు మరో పిఎస్ఎల్వి రాకెట్‌ను త్వరలోనే ప్రయోగిస్తామన్నారు.పిఎస్ఎల్వి సి-57 ద్వారా ఆదిత్య ఎల్1 ప్రయోగం ఉంటుందని చెప్పారు. జిఎస్ఎల్వి రాకెట్ ద్వారా ఇన్‌శాట్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తామన్నారు. గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ మిషన్‌ను కూడా త్వరలోనే శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నట్లు చెప్పారు. ఆదివారం రాకెట్ ప్రయోగంలో డీఆర్బిటింగ్ ఎక్స్ పెరిమెంట్ చేపట్టి అంతరిక్షంలోని వ్యర్థాలను తగ్గించడానికి భారత్ తమవంతుగా కృషి చేసిందని ఛైర్మన్ పేర్కొన్నారు. ఎన్ఎస్ఐఎల్ సిఎండి రాధాకృష్ణన్ మాట్లాడుతూ 2015లోనే టిలోఎస్-1 ద్వారా సింగపూర్ దేశానికి చెందిన ఉపగ్రహాలను తాము ప్రయోగించామని గుర్తు చేశారు. ఇప్పటికి మూడుసార్లు తమను నమ్మి సింగపూర్ దేశస్తులు ముందుకు వచ్చారని, ఇది నాలుగోసారిగా ఆయన చెప్పారు. మా మీద నమ్మకాన్ని ఉంచిన సింగపూర్ దేశస్తులకు ఇంకా ఇంకా అవకాశం ఇచ్చి వారి ఉపగ్రహాలను ప్రయోగిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

మిషన్ డైరెక్టర్ ఎస్ఆర్ బిజు మాట్లాడుతూ పిఎస్ఎల్వి సిరీస్‌లో 58వ ప్రయోగం అయితే, 56 విజయాలు సాధించి నట్లు చెప్పారు. కేవలం 16 రోజుల్లోనే ఇస్రో రెండు పెద్ద ప్రాజెక్టులను విజయవంతం చేసినం దుకు సహచర శాస్త్రవేత్తలు, ఇస్రో కేంద్రాల అధికారులు, ప్రైవేటు కంపెనీలు వంటి వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తమ మీద నమ్మకం ఉంచుతున్న విదేశీ కస్టమర్లకు కూడా ఆయన అభినందనలు చెప్పారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-50

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 50 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,536కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,165మంది కోలుకోగా 1456 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారిసంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,135కి చేరగా,80,21,509మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,105కి చేరింది. అందులో 68,34,145మంది కోలుకున్నారు.71,945మంది మరణించారు.

# శాంతిభద్రతల రక్షణలో మణిపూర్ ప్రభుత్వ యంత్రాంగం దారుణ వైఫల్యం

## రాష్ట్ర గవర్నర్‌కు ఇండియా కూటమి ఎంపిల ఉమ్మడి లేఖ

**న్యూఢిల్లీ, జులై 30:** మణిపూర్‌లో గత మే నెల 3వ తేదీ నుంచి మొదలైన హింసాత్మక సంఘటనలు, రెండు జాతుల మధ్య కొనసాగుతున్న సంక్షోభాన్ని, సాయుధ సంఘర్షణలను దాదాపు మూడు నెలల నుంచి నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందనేది స్పష్టమవుతున్నది. ఈ మేరకు ఇండియా కూటమికి చెందిన 21 మంది ఎంపిల సంతకాలతో కూడిన ఓ ఉమ్మడి లేఖలో రాష్ట్ర గవర్నర్ అనుసూయ ఉకీకు తెలిపారు. ఇండియా కూటమి ఎంపిల ప్రతినిధి బృందం మణిపూర్‌లోని చురాచాంద్‌పూర్, మోయిరాంగ్, ఇంఫాల్‌లో రెండు రోజులపాటు పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఆయా ప్రాంతాల్లోని పునరావాస శిబిరాలను సందర్శించి బాధితులతో మాట్లాడారు. తమ పర్యటనపై ప్రతినిధి బృందం మాట్లాడుతూ శిబిరాల్లోని బాధితుల హృదయ విదారక సంఘటనలు విని దిగ్భ్రమ చెందామన్నారు. కనివిని ఎరుగనిరీతిలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు, అనిశ్చిత పరిస్థితులు, ఒక్కొక్కరి విషాదగాథలు తమను కదిలించి వేశాయని గవర్నర్‌కు రాసిన ఉమ్మడి లేఖలో ఎంపిల బృందం పేర్కొన్నది. రాష్ట్రంలోని రెండు గిరిజన తెగలు మధ్య మొదలైన ఘర్షణల కారణంగా పరస్పరం కోపావేశాలు, తాము పరాయివారమనే భావాలు పొడసూపాయని ఈ విపత్కర పరిస్థితిని ఇక ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా చక్కదిద్దాల్సిన అవసరమెంతైనా ఉందని ఎంపిల ప్రతినిధి బృందం తెలిపింది.



మణిపూర్‌లో రాష్ట్రంలోని రెండు జాతుల మధ్య నెలకొన్న ఘర్షణల కారణంగా ఎన్నో ఆస్తులకు, ఎంతోమంది ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, ప్రజల ప్రాణాలు, వారి ఆస్తులను కాపాడడంలో పూర్తిగా విఫలమయ్యారని దీనికి ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్రప్రభుత్వానిదే బాధ్యత అని ఇండియా కూటమి ప్రతినిధి బృందం పేర్కొన్నది. గత మూడు నెలల కాలంలో దాదాపు 60 వేల మంది చెల్లాచెదురైపోయారని ఆ బృందం తెలిపింది. గత కొద్ది రోజులుగా ఎడతెగని కాల్పులు జరుగుతున్నట్లు, గృహదహనాలు జరిగినట్లు ఆయా ప్రాంతాల నుంచి సమాచారం అందుతున్నదని గవర్నర్‌కు రాసిన లేఖలో ఆ బృందం పేర్కొన్నది. గత మూడు నెలల కాలంలో మణిపూర్‌లో శాంతిభద్రతలు పూర్తిగా మృగ్యమయ్యాయని, పరిస్థితులను చేజారిపోకుండా నియంత్రించడంతో రాష్ట్రప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందనడంతో ఎటువంటి సందేహం లేదన్నారు.

ఇదిలా ఉండగా రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాల్లో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని, అక్కడి పిల్లల ఎరిస్థితి మరింత శోచనీయమని గవర్నర్‌కు రాసిన లేఖలో నొక్కిచెప్పారు. విద్యాసంస్థలు, పాఠశాలలు అన్ని మూసేయడతో అక్కడి విద్యార్థులు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారన్నారు. అయితే ఈ అంశాన్ని యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఎంపిల ప్రతినిధిబృందం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది. గత మూడు నెలలుగా ఇంటర్‌నెట్‌ను రాష్ట్రంలో నిషేధించడంతో నిరాధారమైన పుకార్లకు లెక్కలేకుండా పోయిందన్నారు. సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న మణిపూర్‌లో తక్షణ ప్రాతిపదికన పునరుద్ధరణ, పునరావాస కార్య క్రమాలను మొదలు పెట్టాలని, ప్రజల మధ్య శాంతి, సామరస్యాలను పాదుకొల్పాలని ఎంపిల బృందం గవర్నర్‌కు రాసిన ఉమ్మడి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రతినిధి బృందం ఆదివారం ఢిల్లీకి చేరుకున్నది.

## ఐఐటి బాంబేలో వెజ్, నాన్‌వెజ్ వివాదం

### సామాజిక మాధ్యమాల్లో విద్యార్థుల పోస్టులు!

**ముంబయి, జులై 30:**ఐఐటి బాంబేలో వెజ్, నాన్‌వెజ్ వివాదం రాజుకుంది. హాస్టల్ క్యాంటీన్‌లో మాంసాహారం తిన్నందుకు ఓ విద్యార్థిని మరో విద్యార్థి అవమానించాడు. గత వారం హాస్టల్ 12లో ఘటన చోటు చేసుకోగా తాజాగా ఈ వివాదం వెలుగులోకి వచ్చింది. మాంసాహారం తినే విద్యార్థులపై క్యాంటిన్‌లో వివక్ష చూపు తున్నారని పలువురు విద్యార్థులు ఆం దోళన వ్యక్తం చేశారు. వెజిటేరి యన్లు మాత్రమే ఇక్కడ కూర్చోవడానికి అనుమతిస్తామని రాసిన పోస్టర్లను సైతం ట్విటర్లో పంచుకున్నారు. క్యాంటిన్ గోడలపై ఈ పోస్టర్లు అతికించారని, మాంసాహారులెవరైనా అక్కడ కూర్చుంటే వారిని బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారని ఆరోపించారు. వెజ్, నాన్‌వెజ్‌పై నిబంధనలు ఏమైనా ఉన్నాయా? అనే విషయంపై మూడు నెలల క్రితమే సమాచార హక్కు చట్టం ద్వారా విద్యార్థులకు అడిగిన ప్రశ్నకు విద్యార్థులు తినే ఆహారం ఆధారంగా ఎలాంటి విభజన లేదనే సమాధానం వచ్చింది. అయినప్పటికీ విద్యార్థుల ఆహార ఎంపికల ఆధారంగా వారు కూర్చోవాల్సి న చోటును నిర్దేశిస్తున్నారని ఓ విద్యార్థి తెలిపాడు. ఇది తమకు అవమానకరంగా ఉందని కొందరు విద్యార్థులు ట్విటర్‌లో పోస్టులు పెట్టారు. అంబేద్కర్ పెరియార్ పూలే స్టడీ సర్కిల్ పేరిట ఉన్న ట్విటర్ అకౌంట్లో ఆర్టీఐ ద్వారా వచ్చిన సమాధానం ప్రకారం ఇన్‌స్టిట్యూట్‌లో ఆహార విభజన విధానం లేదు. అయినా కొంత మంది వ్యక్తులు అధికారం చెలాయిస్తూ వెజిటేరియన్స్ మాత్రమే అనే పోస్టర్లు ఏర్పాటు చేశారు. ఇతరులెవరైనా అక్కడ కూర్చోంటే బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారని పోస్టు చేశారు. ఆధిపత్యం చాటుకోవడానికి, అట్టడుగు వర్గాల విద్యార్థులను అవమానించడానికే ఈ పోస్టర్లు వేశారని కొందరు సామాజిక మాధ్యమాల్లో ఆరోపించారు. తాజా వివాదంపై ఐఐటి పొవాయ్ డైరెక్టర్, అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. 2018లోనూ మాంసాహారం తీసుకునే విద్యార్థులు విడిగా ప్లేట్‌లు వాడాలని ఓ సర్కులర్ జారీ అయింది. అప్పట్లో దానిపై వివాదం చెలరేగింది. మాంసం తినని విద్యార్థుల నుంచి వచ్చిన డిమాండ్ ఆధారంగానే ఆ నిర్ణయం తీసుకున్నామని మెస్ కౌన్సిల్ మెయిల్‌లో సమాధానం ఇచ్చింది.





## ఉత్తరప్రదేశ్‌లో దివ్యాంగునిపై గస్తీ సిబ్బంది దాడి

### నీళ్లు అడిగాడని చావబాదిన రక్షక్‌దళ్ జవాన్లు



**లక్నో, జులై 30:** కష్టాల్లో ఉన్నప్పుడు చేయూతనందించాల్సి న భద్రతా సిబ్బంది విచక్షణ కోల్పోయి ప్రవర్తించారు. నీళ్లు అడిగాడనే కారణంతో దివ్యాంగుడని కూడా చూడకుండా సచిన్‌సింగ్ అనే వ్యక్తిని ఇద్దరు ప్రాంతీయ రక్షక్‌దళ్ జవాన్లు చావబాదారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని డియోరియోలో చోటు చేసుకుంది. అక్కడికి సమీపంలో ఉన్న వ్యక్తి టెర్రస్‌పై నుంచి వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేయడంతో వైరల్‌గా మారింది. బాదితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసిన పోలీసులు కారకులపై చర్యలకు ఉపక్రమించారు. వారిద్దరిని విధుల నుంచి తప్పించారు. వివరాల్లోకి వెళితే 26 ఏళ్ల సచిన్‌సింగ్ అనే వ్యక్తి 2016లో జరిగిన రైలుప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయాడు. సిమ్‌కార్డులు విక్రయిస్తూ, స్థానికంగా ఓ రెస్టారెంట్‌లో డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రాత్రి సమయంలో ఇంటికి తిరిగి వస్తుండగా దారిలో ఓ గుడికి సమీపంలో సచిన్‌సింగ్‌కు తాబేలు కనిపించింది. కిందకి దిగి దాన్ని గుడి బయట ఉన్న కొలనులో వదిలి తిరిగి వచ్చాడు. అక్కడ ఇద్దరు ప్రాంతీయ రక్షక్ దళ్ సిబ్బందిని చూసి చేతులు కడుక్కునేందుకు వారిని నీళ్లు అడిగాడు. అంతే వారిద్దరూ దుర్భాషలాడుతూ అతడినిచావగొట్టారు. ఆ జవాన్లను రాజేంద్రమణి, అభిషేక్ సింగ్‌గా గుర్తించిన అధికారులు వారిద్దరినీ పూర్తిగా విధులనుంచి తొలగించారు. పిఆర్‌డితో ఇకపై వారిద్దరికీ ఎలాంటి సంబంధాలు ఉండబోవని ఎస్పీ సంకల్ప్‌శర్మ వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు ముగ్గురు అధికారులతో ఓబృందాన్ని ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు.

## వెంటిలేటర్‌పై బుద్ధదేవ్, 11 మంది డాక్టర్లతో అత్యవసర చికిత్స



**కోల్‌కతా, జులై 30:** సిపిఎం కురువృద్ధుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య ఆరోగ్యపరిస్థితి విషమించింది. వెంటిలేటర్‌పై ఆయనకు డాక్టర్లు అత్యవసర చికిత్సను అందిస్తున్నారు. కోల్‌కతాలోని ఉడ్‌ల్యాండ్స్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స తీసుకుంటున్నారు. 79 సంవత్సరాల వయసున్న బుద్ధదేవ్ భట్టాచార్య శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులతో బాధపడుతున్నారు. ఆరోగ్యపరిస్థితి విషయ మించ డంతో ఆయనను ఉడ్‌లాండ్ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. అప్పటి నుంచి ఐసియులోనే ఉంటూ చికిత్స పొందుతున్నారు. డాక్టర్లు అత్యాధునిక చికిత్సను అందిస్తున్నప్పటికీ ఆరోగ్య పరిస్థితి కుదుటపడలేదు. ఈ సాయంత్రం మరింత విషమించింది. దీంతో వెంటిలేటర్‌పై ఉంచారు డాక్టర్లు. లోయర్ రెస్పిరేటరీ ట్రాక్ట్ ఇన్పెక్షన్, టైప్ 2 శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులతో బాధపడుతున్నట్లు డాక్టర్లు తెలిపారు. కొద్దిసేపటి కిందటే హెల్త్ బులెటిన్ విడుదల చేశారు.

# అప్పుల జాబితాలో అగ్రభాగాన ఎపి

## మీడియా సమావేశంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్

**అమరావతి, జూలై 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి 4నెలల్లో వివిధ రాష్ట్రాలు ఆర్‌బిఐ నుంచి చేసిన అప్పుల జాబితాలో అగ్రభాగాన ఆంధ్రప్రదేశ్ నిలిచిందని తెదేపా జాతీయ అధికారి ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు.. ఆదివారం ఇక్కడ తెదేపా జాతీయ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌బిఐ నుంచి చేసినఅప్పుల జాబితాలో జగన్‌రెడ్డి మన రాష్ట్రాన్ని ఒక అగ్రగామి రాష్ట్రంగా నిలిపారన్నారు.. ఏప్రిల్ నుంచి జూలై వరకు గత నాలుగు నెలల్లో మన రాష్ట్రం కేవలం ఆర్‌బిఐ నుంచి రూ.29,500 కోట్లు అప్పుచేసిందన్నారు. మనకంటే ఎక్కువగా రూ.40వేల కోట్ల అప్పుతో ఒక్క తమిళనాడు మాత్రమే మొదటిస్థానంలో నిలిచిందన్నారు. తమిళనాడు రాష్ట్రం స్థూలఉత్పత్తి (జిఎస్‌డిపి) సుమారు 28లక్షల కోట్లు కాబట్టి, ఈ ఆర్థిక సంవత్సరం దానిలో మూడు శాతం అంటే దాదాపు రూ.85 వేల కోట్ల దాకా వారికి అప్పుచేసే అవకాశం ఉంద న్నారు. ఆ రకంగా చూస్తే తమిళ నాడు నేటి వరకు వారికి ఉన్న రుణపరిమి తితో కనీసం 50శాతం కూడా వాడుకోలేదన్న విషయం సుస్పష్టమవుతోందని అన్నారు.

> ఈ ఆర్థిక సంవత్సరంలో ఉన్న రుణపరిమితి రూ.30,275 కోట్లు
>
> ఇప్పటికే ఆర్‌బిఐ నుంచి తీసుకున్న అప్పు రూ.29,500 కోట్లు



ఆంధ్రప్రదేశ్‌కి ఈ ఆర్థిక సంవత్సరంలో ఉన్న రుణపరిమితి రూ.30,275 కోట్లు అని, కానీ ఇప్పటికే దానిలో 97.4 శాతం మనం వాడుకోవటం జరిగిందన్నారు. ఆ రకంగా తమిళనాడు కంటే అత్యంత దారుణస్థితిలో మన రాష్ట్రం ఉందనేది అర్థమవుతోందని అన్నారు. పొరుగున్న ఉన్న కర్ణాటక, ఒడిస్సా రాష్ట్రాలైతే ఈ ఆర్థిక సంవత్సరంలో నేటి వరకు ఆర్‌బిఐ నుంచి నయాపైసా అప్పు చేయలేదని అన్నారు. వెనుకబడిన రాష్ట్రమైన జార్ఖండ్, ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలు ఈ ఏడాది ఆర్‌బిఐ నుంచి ఒక్క రూపాయి కూడ అప్పు తీసుకోలేదని అన్నారు. కానీ మన రాష్ట్రం మాత్రం దేశంలోనే అత్యధికంగా రూ.29,000 కోట్లు అప్పు ఒక్క ఆర్‌బిఐ నుంచే తీసుకుందన్నారు.

మన రాష్ట్రం కంటే తక్కువగా పెద్ద రాష్ట్రాలైన మహారాష్ట్ర రూ.23వేల కోట్లు, రాజస్థాన్ రూ,20,500 కోట్లు, తెలంగాణ రూ,17వేల కోట్లు, పంజాబ్ రూ.16,500కోట్లు, కేరళ రూ,12,500 కోట్లు, ఉత్తరప్రదేశ్ రూ. 9,500కోట్లు , పశ్చిమబెంగాల్ రూ.6,500 కోట్లు, గుజరాత్ రూ.5,500 కోట్లు, బీహార్ రూ,4వేల కోట్లు అప్పు తీసుకున్నాయని తెలిపారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బిఐ మొదటి నాలుగు నెలల్లో 17సార్లు స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీ వేలం ద్వారా రాష్ట్రాలకు అప్పులిస్తే, మన రాష్ట్రం దేశంలోనే అత్యధికంగా 14సార్లు ఆ అవకాశాన్ని వినియోగించుకుని భారీగా అప్పు చేసిందన్నారు.. మరే ఇతర రాష్ట్రాలు ఈ సంవత్సరంలో ఇన్నిసార్లు అప్పుకోసం ఆర్‌బిఐ గుమ్మం తొక్కలేదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి నెల ఏప్రిల్‌లో మొదటి మంగళవారమే జగన్‌రెడ్డి సాధర్యంలోని మన రాష్ట్రం రూ.3వేల కోట్లు అప్పుతో ఆర్‌బిఐ వద్ద బోణీ కొట్టిం దన్నారు. దేశంలో మరే ఇతర రాష్ట్రం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి వారంలోనే ఆర్‌బిఐ వద్ద అప్పు చేయలేదన్నారు. ఆ విధంగా కూడ జగన్‌మోహన్‌రెడ్డి ఒక రికార్డు సృష్టించారని అన్నారు. ఒక వ్యాపారి తన దుకాణం తెరిచి పైసా వ్యాపారం చేయకుండానే అప్పుకో సం తన దుకాణం బయట బొచ్చె పట్టుకున్న చందాన ఉందన్నారు. మరే ఇతర రాష్ట్రం ఆర్‌బిఐ గుమ్మం తొక్కనన్నిసార్లు మన రాష్ట్రం ఆర్‌బిఐ గుమ్మం వద్దకు దేనికి వెళ్తుందని అన్నారు..ఎక్కడా లేనంత అప్పుల అవసరం మన రాష్ట్రానికి ఎందుకు వస్తోందని ప్రశ్నిస్తూ.. వీటిన్నింటికీ సమాధానం ఒక్కటే నని, అది జగన్‌రెడ్డి భారీ అవినీతి, విచ్చలవిడిగా దొరికినకాడికి వేల కోట్లు అప్పుచేసి వాటిని దొడ్డిదారిన భారీగా తన సొంత ఖజానాను నింపుకోవటం జగన్‌రెడ్డికి పరిపాటిగా మారిందన్నారు. అందుకే నేడు దేశంలోని అత్యంత సంపన్న సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అవతరించారన్నారు.

ఒక్కపైసా కూడా అభివృద్ధికి ఖర్చుచేయలేదన్నారు.. అందుకే నేడు రోడ్లు గుంతలమయమై వర్షాలకు పూర్తిగా మునిగిన రోడ్లు దర్శనమిస్తున్నాయని తెలిపారు. పేదవాడి జగన్‌కాలనీలు చెరువులుగా మారిపోయాయని అన్నారు. అసంపూర్తిగా మిగిలి పోయిన ఇరిగేషన్ ప్రాజెక్టులు, పెచ్చులూడ పోతున్న స్కూల్ భవనాల పైకప్పులు మన కళ్లెదురుగా వెక్కిరిస్తున్నాయని అన్నారు.

## పాకిస్థాన్‌లో బాంబు పేలుడు, 35 మంది మృతి

### ఇస్లామిక్ పార్టీ జెయుఐకి గట్టి దెబ్బ

**ఇస్లామాబాద్, జులై 30:** పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫఖ్తున్‌ఖ్వాలో భారీ బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోగా మరో 30 మందికిపైగా గాయపడ్డారు.కాగా ఈ పేలుడులో 35 మందివరకు చనిపోయారని మీడియా కథ నాలు ప్రసారంచేసింది. బజౌర్స్ కౌర్‌లోని జమియత్ ఉలేమా ఇ ఇస్లాం ఫజుల్ అనే రాజకీయ పార్టీ సమావేశంలో ఈ పేలుడు చోటు చేసుకుంది. బాంబు పేలుడులో ఆ పార్టీకి చెందిన స్థానిక నేత కూడా చనిపోయారని సమాచారం. జెయుఐ భేటీకి 500 మంది వరకు హాజరైనట్లు తెలుస్తోంది. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. భద్రతాసిబ్బంది ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. జమియత్ ఉలేమా ఇ ఇస్లాం అసలు పేరు జమియత్ ఉలేమా ఇ హింద్. 1919లో బ్రిటిష్ ఇండియాలో దీన్ని ఏర్పాటు చేశారు. షబ్బీర్‌అహ్మద్ ఉస్మానీ మరణానంతరం ఆయన సన్నిహితుడైన జాఫర్ అహ్మద్ దీని బాధ్య తలు చేపట్టారు. 1962లో ముఫ్తీ మహ్మద్ ఈ పార్టీ అమీర్ అయ్యారు. 1980 వరకు ముఫ్తీ మహ్మదే ఆ బాధ్యతు నిర్వర్తించారు. ముఫ్తీ మరణానంతరం పార్టీ ముక్కలైంది. ముహ్మద్ జియా ఉల్ హక్ కాలంలో పార్టీ పేరును జమియత్ ఉలేమా ఇ ఇస్లాంగా మార్చారు. 1953లో జరిగిన అహ్మదియ వ్యతిరేక అల్లర్లు, 1974లో చోటు చేసుకున్న షియా వ్యతిరేక ఘర్షణల్లో ఈ పార్టీ చురు కైన పాత్ర పోషించింది. పాకిస్థాన్‌లో స్వచ్ఛమైన ఇస్లాంను స్థాపించాలనేది జిహాద్‌కు మద్దతు పలికే ఆ పార్టీ ప్రధాన అజెండా.



# సిఎం కెసిఆర్ చేతిలో మోసపోయిన పాలమూరు

- బిఆర్ఎస్ పాలనలో అక్కడ అభివృద్ధి శూన్యం
- తండ్రీకొడుకులు కెసిఆర్, కెటిఆర్ వేలకోట్ల ఆస్తులు పోగేశారు
- టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆరోపణ

**హైదరాబాద్, జులై 30 ప్రభాతవార్త :** పాలమూరులో లాండ్, సాండ్, మైన్, వైన్ ఏ దందా చూసినా బిఆర్ఎస్ నేతలే, వాళ్ల అరాచకాలే. కెసిఆర్ చేతిలో పాలమూరు మోసపోయిందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని రేవంత్‌రెడ్డి ఇంట్లో జరిగిన కార్యక్రమంలో మహబూబ్‌నగర్ బిఆర్ఎస్ నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహబూబ్‌నగర్ మాజీ మునిసిపల్ చైర్మన్ రాధ అమర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమరేందర్‌రాజు కౌన్సిలర్ రమాదేవి, పలువురు బిఆర్ఎస్ నేతలకు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అరాచకాలను ఎదిరించడానికి కాంగ్రెస్ పార్టీని ఎంచుకున్న నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పాలమూరును అద్దంలా మారుస్తామని హామీ ఇచ్చి ముఖ్యమంత్రిగా 9 యేళ్లు కొనసాగినా అభివృద్ధి చేసింది శూన్యమని నిష్ఠూరాలు పలికారు. ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాసగౌడ్ భూకబ్జాలకు పాల్పడుతున్నారని వక్ఫ్‌భూములు సైతం వదలకుండా దురాక్రమణ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉద్యమ సమయంలో కెసిఆర్ ఎంపిగా గెలిపిస్తే తన ఇల్లు అమ్మి జిల్లాను అభివృద్ధి చేస్తానని చెప్పారని ఇపుడు ముఖ్యమంత్రి అయినా అభివృద్ధి చేయలేదని కెసిఆర్ వేల ఎకరాల ఫామ్‌హౌజ్, కెటిఆర్ వందల ఎకరాల ఫామ్ హౌజ్ పోగేసుకున్నారని రేవంత్ దుయ్యబట్టారు. వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల భూములు, పేపర్లు, టివిలు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 14 అసెంబ్లీ నియోజక వర్గాలను గెలిపించుకొందామని మీ అందరికి నేను అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. పోలీసులు బిఆర్ఎస్ కార్యకర్తలుగా వ్యవహరించ కూడదని ఆయన హెచ్చరించారు. అక్రమ కేసులు పెడితే మిత్తితో తీర్చు కుంటామని చెప్పారు. కాంగ్రెస్ అధికారలోకి రాగానే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను పూర్తి చేసుకుందాం అని ఆయన చెప్పారు. ప్రాజెక్టు ముంపు బాధితులను ఆదుకొనే బాధ్యత కాంగ్రెస్‌దే అని ఆయన చెప్పారు.

## ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయస్సు పెంపు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ప్రొపెసర్ల(ఆచార్యల) ఉద్యోగ పదవి విరమణ వయస్సును పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసారు.ప్రస్తుతం ఆచార్యుల వయస్సు 62 ఏళ్ళుగా ఉంది.ఈ వయస్సును ప్రభుత్వం 65 ఏళ్ళకు పెంచింది.సుదీర్ఘకాలం నుంచి తమ పదవి విరమణ వయోపరిమితిని 65 ఏళ్ళకు పెంచాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో సీఎం జగన్ ఆ దిశలో చర్యలు తీసుకుం టామని వాగ్దానం చేసారు.అందుకు అనుగుణంగా ప్రభుత్వం త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.ఆ అంశంపై ఆయన ఉన్నత విద్యాశాఖాధికారులతో కీలకంగాను చర్చించారు.ఆచార్యుల వయో పరిమితిని పెంచాలనే నిర్ణయాన్ని అమలు చేయాలని ఆయన ఉన్నత విద్యాశాఖాధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఆచార్యుల వయోపరిమితిని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆయా విశ్వవిద్యాలయాల పాలకమండళ్ళు సమావేశమై దీనిపై చర్చించాలని ప్రభుత్వ పరంగా ఉత్తర్వులు జారీ చేసిన ఉత్తర్వుల్లో ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు పేర్కొన్నారు,విశ్వవిద్యాలయాల పాలకమండళ్ళు సమావేశం అనంతరం ప్రొపెసర్లు పదవి విరమణ వయోపరిమితి పెంపు అమలులోకి వచ్చే అవకాశం ఉంది.ఉన్నత విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి ఆచార్యులు వయోపరిమితి పెంపు అంశం వెంటనే వర్తింపచేయాల్సి వుందని అధికారులు తెలిపారు.



## సంగమేశ్వరం గర్భాలయ ముఖమండపం పైకి చేరిన కృష్ణజలాలు

**కొత్తపల్లి,జూలై 30,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో సంగమేశ్వరం గర్భాలయ శిఖరం ఎత్తు వరకు ఆదివారం కృష్ణాజలాలు చేరాయి. ఎగువ నుంచి శ్రీశైల జలాశయానికి వరద పోటెత్తడంతో శ్రీశైల జలాశయ నీటి మట్టం ఆదివారం సాయంత్రానికి 847 అడుగులకు చేరుకుంది. దీంతో ఆలయ ముఖమండపం పైకి కృషమ్మ చేరింది. శనివారం కంటె నేడు వరద ప్రవాహం తగ్గడంతో ప్రతి మూడు గంటలకు ఒక్కసారి 15 అడుగుల మేర నీరు పెరుగుతున్నది. శ్రీశైల జలాశయ నీటి మట్టం 865 అడుగులకు చేరితే సంగమేశ్వర ఆలయం పూర్తిగా జలాదివాసమౌతుంది. ఇలాగే వరద కొనసాగితే రెండు మూడు రోజుల్లో ఆలయం పూర్తి కృష్ణమ్మ ఒడిలోకి చేకరుకుంటుందని స్తానికులు చెబుతున్నారు. ఎగువనున్న ఉమామహేశ్వర ఆలయం పుష్కరఘాట్ మెట్లవరకు నీరు చేరాయి. కృష్ణానదిలో మండపం వరకు మునిగిన ఆలయం కనువిందు చేస్తుండడంతో సందర్శకులు తరలి వస్తున్నారు. దీంతో నది తీరం వెంబడి సందడి వాతావరణం నెలకొంది.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన బైక్‌ల దొంగలు




టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ద్విచక్ర వాహనాల దొంగలు

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న ఓ ముఠాను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఆరు ద్విచక్ర వాహనాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి ఎవిఆర్ నరసింహారావు ఆదివారం మీడియాకు వెల్లడించారు. చాదర్‌ఘాట్ ఆజంపూరాకు చెందిన మహమ్మద్ హైదర్ అలియాస్ సోను (24) ప్రైవేటుగా కొందరికి నీటిని సరఫరా చేస్తుంటాడు. ఇత ని మిత్రుడు యాకూత్‌పురాకు చెందిన సయ్యద్ అర్బాజ్ మెహదీ బాకిరీ (23) స్విగ్గి డెలివరి బాయ్‌గా వున్నాడు. అయితే వీరిద్దరు తమ తమ వృత్తిలో వస్తున్న సంపాద నతో సంతోషంగా లేరు. దీంతో ఇద్దరు దారితప్పి ద్విచక్ర వాహనాలను దొంగిలించసాగారు. ఆయా ప్రాంతాలలో నిలిపివున్న వాహనాలను రాత్రి వేళలో నకిలీ తాళాల తో దొంగిలించి వాటిని కిషన్‌బాగ్‌కు చెందిన మహమ్మద్ అబ్దుల్ సమద్ (36)కు అమ్మసాగారు. ఇలా వచ్చిన సొమ్ముతో ముగ్గురు జల్సా చేయసాగారు. కాగా వీరి గురిం చి పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం శనివారం దాడిచేసి పట్టుకుంది. ఈ సంద ర్భంగా వీరి వద్ద నుంచి ఆరు ద్విచక్ర వాహనాలను జప్తు చేసింది, ఈ వాహనాలు మలక్‌పేట్, అబిడ్స్, నాంపల్లి, ఫిల్మ్ నగర్, అల్వాల్, ఘట్‌కేసర్ పరిధుల్లో దొంగిలించబడినవి. పట్టుబడ్డ నిందితులను వారి వద్ద లభించిన వాహనాలను తదుపరి విచారణ నిమిత్తం మలక్‌పేట్ పోలీసులకు అప్పగించారు.

## మానసికంగా వేధిస్తున్న సవతి తండ్రి..

### గొంతులో పొడిచి చంపేసిన కూతురు

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** సవతితండ్రి మానసిక వేధింపులు తట్టుకోలేని కూతురు అతడిని గొంతులో పొడిచి చంపేసింది. ఘటన ఆదివారం అంబర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ అశోక్ కథనం ప్రకారం.. గోల్నాక తులసీరామ్‌నగర్‌లో సత్తమ్మ తన భర్త 20 యేళ్ల క్రితం మరణించడంతో అదే ప్రాంతంలో నివసించే జగదీశ్ (40)తో సహజీవనం చేస్తున్నది. సత్తమ్మకు ముగ్గురు కుమారులు ఉండగా ఇద్దరికి పెళ్లిల్లు అయ్యాయి. ఆమె చిన్నకూతురు నిఖిత (23) మలక్‌పేట్‌గంజ్‌లో ఓ డ్రైఫ్రూట్ దుకాణంలో పనిచేస్తున్నది. దుకాణం మూసివేశాక రోజూ ఆమె రాత్రి 10 తరువాత ఇంటికి వస్తుండటంతో ఆమెను సవితితండ్రి జగదీశ్ ఎందుకు ఆలస్యంగా వస్తున్నావని అసభ్యంగా దూషించేవాడు. నిత్యం అతను మద్యం సేవించి నిఖితను అనుమానిస్తూ వేధించాడు. శనివారం రాత్రి సైతం నిఖిత ఇంటికి రాగానే జగదీశ్ దూషించడం మొదలుపెట్టాడు. దాంతో డ్రెసింగ్ టేబుల్ అద్దాన్ని ఆమె పగులగొట్టింది. పగిలిన అద్దం ముక్కతో జగదీశ్‌ను గొంతులో పొడవడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. చుట్టుపక్కల వారు అతన్ని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపిగా నరసింహారావు

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** నగర టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపిగా ఎవిఆర్ నరసింహారావు బాధ్యతలు చేబట్టారు. దక్షిణ, తూర్పు మండలాలతో పాటు కొత్త గా ఏర్పాటైన దక్షిణ...తూర్పు మండలాలకు ఆయన అధిపతిగా వుంటారు. 1991 బ్యాచ్ అధికారి అయిన నరసింహారావు ఉమ్మడి హైదరాబాద్ రేంజికి చెందిన అధికారి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతోపాటు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆయన అనేకచోట్ల పనిచేశారు. ఇంతవరకు ఆయన నగర స్పెషల్ బ్రాంచ్‌లో అదనపు డిసిపిగా వున్నా రు. కాగా ఇంతకుముందు ఇక్కడ డిసిపిగా పనిచేసిన గుమ్మి చక్రవర్తి తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్)లో ఎస్‌పిగా నిమమితులవడంతో నెల రోజులకుపైగా ఈ పోస్టు ఖాళీగా వుంది. ఆయన స్థానంలో టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వున్న రాధాకిషన్ రావు బాధ్యతలు నిర్వహించారు, పాతబస్తీలోని పురాని హవేలిలో వున్నటాస్క్‌ఫోర్స్ కార్యాలయంనుంచి నరసింహారావుబాధ్యతలు నిర్వహిస్తారు.

## వరద బాధితులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- ప్రతి ఇంటికి నెలకు సరిపడా సరకులను పంపిణీ చేయాలి
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సిపిఎం బృందం

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు ముంపునకు గురైన గ్రామాల ప్రజల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. వరంగల్, హన్మకొండ జిల్లాల్లోని వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో సీపీఐఎం బృందం ఆదివారం పర్యటించింది. బృందంలో సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ సీహెచ్ సీతారాములు, వరంగల్ జిల్లా కార్యదర్శి రంగయ్య, హన్మకొండ జిల్లా కార్యదర్శి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికీ ఇండ్లలో నీళ్లు నిలిచి ఉన్నాయని.. సరుకులు నీట మునిగాయని సీపీఎం బృందం తెలిపింది. ముంపుప్రాంతంలో బాధితులకు తిండి, బస సమస్యగా మారిందన్నారు. మహిళలు, పిల్లల పరిస్థితి హృదయ విదారకంగా ఉందన్నారు. ఏ ఒక్క చోటికి అధికారులు పర్యటించలేదని బృందం నాయకులు మండిపడ్డారు. కనీస సహాయక చర్యలు లేవన్నారు. వాస్తవ పరిస్థితులను చూడకుండా అధికారులు కాకిలెక్కలు తయారు చేసి వరంగలన జిల్లాలో రూ. 268 కోట్లు, హనుమకొండ జిల్లాలో రూ. 206 కోట్ల మేరకు నష్టం జరిగినట్టు తప్పుడు అంచనాలు వేశారని నాయకులు మండిపడ్డారు. నీరు చేరి ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని.. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లు, గుడిసెలకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి నెల రోజుల సరుకులు ఇవ్వాలని, వరద నీటి కారణంగా జబ్బులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని.. వైద్య సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి వెంటనే తగు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సీపీఐఎం బృందం డిమాండ్ చేసింది.

## వ్యక్తిగత చట్టాల్లో మార్పులు

### సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 30, ప్రభాతవార్త:** ఉమ్మడి పౌరస్మృతి కన్నా ముందు వ్యక్తిగత చట్టాలలో మార్పులు రావాల్సిన అవసరం ఉందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ఆదివారం దోమలగూడలోని తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అధ్యయన వేదిక సమావేశంలో ఆయన పాల్గొని ఉమ్మడి పౌరస్మృతి, మణిపూర్ పరిణామాలపై ప్రసంగించారు. భిన్న మతాలు, సంస్కృతులకు నిలయమైన భారతదేశం లో వివిధ మతాల వ్యక్తిగత చట్టాలలో గల వివక్షను తొలగించిన అనంతరం మాత్రమే ఉమ్మడి పౌరస్మృతి అమలు సాధ్యమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికలకు ముందు పౌరస్మృతిని పాలకులు ముందుకు తీసుకువస్తున్నారని విమర్శించారు. అన్ని మతాల వ్యక్తిగత చట్టాలలో మహిళల పట్ల వివక్ష ఉందని అన్నారు. ఉమ్మడి పౌరస్మృతి ముసాయిదాను విడుదల చేయకుండా చర్చ పెట్టటం కేవలం భావోద్వేగాలను రెచ్చగొట్టి, ప్రజాసమస్యలను పక్కదారి పట్టించటానికేనని ఆరోపించారు. మేధావులు, లౌకిక ప్రజాస్వామిక వాదులు పాలకుల ఎత్తుగడలను అవగాహన చేసుకుని ప్రజల మధ్య ఐక్యతకు కృషి చేయాలని కోరారు. మణిపూర్ మారణహోమానికి డబుల్ ఇంజన్ సర్కార్ వైఫల్యమే కారణమని అన్నారు. మణిపూర్‌లోని మెజారిటీ తెగ మైతీలు కుకీ తెగ ప్రజలపై దాడులు, ఆస్థుల ధ్వసం, మహిళలపై పైశాచిక వేధింపులకు రాష్ట్ర ప్రభుత్వం పరోక్షంగా సహకరించిందని ఆరోపించారు.




ఆదివారం దోమలగూడలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

గిరిజన ప్రాంతాలలోని అటవీ, ఖనిజ సంపదపై కన్నేసిన కార్పోరేట్ వ్యాపారుల ప్రయోజనం కోసం ప్రజల మధ్య చిచ్చు పెట్టి దారుణ ఘటలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. దీనిపై ప్రధానమంత్రి మౌనంగా ఉండటం సరికాదని అన్నారు. అఖిలపక్షం పర్యటించి శాంతి, సామరస్యం నెలకొల్పాలని, బాధితులకు బాసటగా నిలవాలని దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, స్టడీ సర్కిల్ కన్వీనర్ కే.సోమశేఖర్, కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, పత్రిక సంపాదకుడు పి.మాణిక్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు ఈ.గాలయ్య, కే.రవికుమార్, జి.నాగమణి, ఏ.సింహా చలం, డి.సత్యానంద్, ఎస్.వై.కొండలరావు, వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఉపాధ్యయులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్

### ఆగస్టు 4 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలో నేరుగా అడ్మిషన్లు తీసుకోవడానికి నిర్వహించిన ఈసెట్-2023 మొదటి విడత కౌన్సెలింగ్ ఇప్పటికే ప్రారంభమైన సంగతి తెలసిందే. గత రెండు రోజులుగా ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులకు నేటి(సోమవారం) నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించనున్నారు. ఈసెట్-2023కు సంబంధించి విద్యార్థులు స్లాట్‌బుక్ చేసుకోవడానికి శనివారం నుంచి అవకాశం కల్పించారు. నేటి నుంచి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌ను ప్రారంభించి.. ఆగస్టు 2 వరకు కొనసాగించనున్నారు. జులై 31 నుంచి ఆగస్టు 4 వరకు విద్యార్థులకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఆగస్టు 8న సీట్ల కేటాయింపు చేయనున్నారు. రాష్ట్రంలో ఈసెట్‌లో సుమారు 21వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి. అవి కాకుండా మరో 20వేల సీట్ల వరకు మిగిలిపోయిన సీట్లు అందుబాటులో ఉండనున్నాయి. మొత్తంగా సుమారు 40వేల సీట్ల వరకు అందుబాటులో ఉండనున్నాయి.

## సంస్థాగత పటిష్టతకే పార్టీ అధ్యక్ష మార్పు

### వరద నష్టంపై నివేదిక రాగానే కేంద్ర సహాయం: బిజెపి ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వరద నష్టంపై కేంద్ర బృందం పర్యటన పూర్తవ్వగానే కేంద్రం తరుపున అందిస్తుందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర ప్రతినిధుల బృందం కేంద్ర మంత్రి అమిత్ షాను కలిసారు. ఈ సంరద్భంగా రాష్ట్రంలో వర్షాల కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులను అమిత్ షాకు వివరించినట్లు లక్ష్మణ్ తెలిపారు. అనంతరం ఆయన మీడియా మాట్లాడుతూ రోమ్ నగరం తగలబడుతుంటే చక్రవర్తి పిడేలు వాయించినట్లుగా సిఎం కెసిఆర్ వ్యవహరిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల కోసం రోడ్ మ్యాప్‌పై అమిత్ షాతో చర్చలు జరిపామన్నారు సంస్థాగత బలోపేతంలో భాగంగానే పార్టీ అధ్యక్ష మార్పు జరిగ్గిందన్నారు. బండి సంజయ్‌కు జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి వచ్చిందన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో బండి సంజయ్‌కి మాత్రమే చోటు దక్కిందన్నారు.

ఒక్కరు పార్టీ నుంచి బయటకు వెళ్లే నలుగురు బిజెపిలో చేరుతున్నారన్నారు. కెసిఆర్ కుటుంబ పాలన, అవినీతి పాలనకు చరమగీతం పాడుతామన్నారు. ఒక్క కుటుంబం నుంచి ఆరుగురికి పదవులు ఇవ్వడం రాచరికారానికి నిదర్శనం అన్నారు. 1600 మంది రక్తవు కూడా కాంగ్రెస్ తింటుందని, తెలంగాణ ఇచ్చింది, తెలంగాణ మేమే తెచ్చామంటూ కాంగ్రెస్ నేతలు ఊకదంపు ఉపన్యాసాలు ఇస్తున్నారన్నారు. 1600 మంది ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమే అంశం తెలంగాణ ప్రజలు మరువేలదన్నారు. కాంగ్రెస్‌పై తెలంగాణ ప్రజలకు విశ్వాసం లేదని, ఢిల్లీలో కాంగ్రెస్‌కు బిఆర్ఎస్‌కు తోక పార్టీల వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రజాధనాన్ని వృధా చేయడమే లక్ష్యంగా విపక్షాలు పార్లమెంటులో పనిచేస్తున్నాయన్నారు. మణిపూర్ అంశంపై చర్చకు సిద్ధమని ప్రభుత్వం ప్రకటించినా విపక్షాలు చర్చకు సహకరించడం లేదని మండిపడ్డారు. మణిపూర్ మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా మహిళలు, దళితులపై జరుగుతున్న దాడులపై చర్చ జరపాలని, అప్పుడే పార్టీల రంగు బయటపడుతుందని వ్యాఖ్యానించారు.



బిసిల మహాగర్జన పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, ఎర్రసత్యనారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు

## వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలు బిసి సిఎంను ప్రకటించాలి

### ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలు బిసి ముఖ్యమంత్రిని ప్రకటించాలని అలాగే 50శాతం సీట్లు బిసి అభ్యర్థులకు ఇవ్వాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆగస్టు 6న నల్గొండజిల్లాలో నిర్వహించే బిసి మహాగర్జనసభ పోస్టర్‌ను రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, నల్గొండ జిల్లా అద్యక్షులు తొడుగు లక్ష్మీనారాయణలతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బిసిలకు రాజ్యాధికారంలో వాటా కోసం జరిగే ఈమహాధర్మపోరాటంలో బిసిలందరూ పాల్గొనాలని కృష్ణయ్య పిలుపునిచ్చారు.

76 సంవత్సరాల స్వాంతత్ర్య భారతంలో 56శాతం జనాభా గల బిసిలకు 14శాతం ప్రాతినిధ్యం లేదని కేంద్ర ప్రభుత్వం జరిపిన సర్వేల్లో తేలిందన్నారు. కావున జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించుకునేంతవరకు పార్టీలకు అతీతంగా పోరాడలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో నాయకులు లక్ష్మణ్, టి.నందగోపాల్, టి.రాజ్‌కుమార్, నీల వెంకటేష్, సుధాకర్, రాజేందర్, అంజి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

**8న చలో ఢిల్లీ.. పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన**

కేంనరదంలో బిసిలకు బడ్జెట్ 2లక్షల కోట్లు కేటాయించాలని అసెంబ్లీ, పార్లమెంట్‌లో 50శాతం రిజర్వేషన్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8న ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు కృష్ణయ్య తెలిపారు.

ఈ మేరకు ఆదివారం విద్యానగర్‌లో జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఛలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో నాయకులు చౌటుపల్లి సురేష్, పందరీనాథ్, జిల్లెపల్లి కిరణ్, బట్టు మురళీ కృష్ణ, తోటకూర శ్రీకాంత్‌గౌడ్, నాగేశ్వర్‌రావు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల ఆధునీకరణకు నిధులు కేటాయించాలి

### ప్రభుత్వానికి ఎఐఎస్‌ఎఫ్ డిమాండ్

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలు కల్పించి శిధిలావస్థకు చేరిన ప్రభుత్వ విద్యా సంస్థల భవనాల ఆధునీకరణకు ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వరదలకు రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ ఆవరణలో, తరగతి గదుల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరిసెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ విమర్శించారు.

చాలా ప్రభుత్వ విద్యా సంస్థలు భారీ వర్షాలకు దెబ్బతిన్నాయని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డీఈవోలు, డీఐఈవోలు, ఎంఈవోలు, హాస్టల్ వార్డెన్లు పూర్తిస్థాయిలో లేక ఇన్‌ఛార్జీలతో నెట్టుకొస్తున్నారని.. దీంతో విద్యా ప్రమాణాలు బాగా దెబ్బతింటున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, లెక్చరర్ పోస్టులతోపాటు యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల వరకు అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని మణికంఠ రెడ్డి, పుట్టా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. నేడు(సోమవారం) జరిగే కేబినెట్ మీటింగ్‌లో వీటిపై చర్చించి ప్రభుత్వ విద్యాసంస్థల ఆధునీకరణకు నిధులను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

## అయిటిపాముల ఎస్‌బిఐ ఎటిఎంలో చోరీ

### రూ.23 లక్షల అపహరణ

**కట్టంగూర్, జులై 30, ప్రభాతవార్త:** హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారి అయిన నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలోని ఐటిపాముల గ్రామ పంచాయతీ పరిధిలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన ఎటిఎంలో చోరీ జరిగి రూ.23 లక్షల సొమ్ము అపహరణకు గురైన సంఘటన ఈ ప్రాంతంలో సంచలనం సృష్టించింది. ఈసంఘటనకు సంబంధించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐటిపాముల బ్రాంచ్ మేనేజర్ వెంపటి వీరబాబు పోలీసులకు అందించిన ఫిర్యాదు ప్రకారం ఐటిపాముల ఎస్‌బిఐకి చెందిన ఎటిఎంలోని రెండు మిషన్లలో డబ్బులు ఉండగా దుండగులు ఎటిఎంలోని సిసి కెమెరాలను, ఎటిఎం మిషన్‌ను పగులగొట్టి అందులోని ఒక ఒక మిషనులో నుంచి రూ.23లక్షల 16వేల రూపాయలను అపహరించుకుపోయారు. కాగా మరో మిషన్‌ను పగులగొట్టేందుకు విఫల యత్నం చేసినప్పటికీ వారి ప్రయత్నం సఫలంకాలేదు. కాగా బ్యాంకునకు శనివారం, ఆదివారం వరుస సెలవులు కావడంతో దొంగలు పక్కా ప్రణాళికతతోనే ఈ చోరీకి పాల్పడ్డట్లు తెలుస్తోంది. ఈ సంఘటన ఆదివారం తెల్లవారు జామున 2.30గంటల నుంచి 3.00గంటల ప్రాంతంలో జరిగినట్లు తెలుస్తోంది.

**పోలీస్ ఉన్నతాధికారుల సందర్శన..**

కాగా సంఘటన జరిగిన కట్టంగూర్ మండలంలోని అయిటిపాములలోని ఎస్‌బిఐ ఎటిఎంను ఆదివారం మధ్యాహ్నాం పోలీస్ ఉన్నతాధికారుల బృందం సందర్శించింది. నల్లగొండ డిఎస్‌పి నర్సింహారెడ్డి, అడిషనల్ ఎస్‌పి ప్రసాద్‌లు సందర్శించి సంఘటన జరిగిన ప్రదేశాన్ని బ్యాంకు అధికారుల నుంచి, స్థానికుల నుంచి వివరాలను సేకరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శాలిగౌరారం సిఐ ఆధ్వర్యంలో నేరస్తుల ఆచూకీ కొరకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈమేరకు శాలిగౌరారం సిఐ పర్యవేక్షణలో కట్టంగూర్ ఎస్‌ఐ అంజాద్‌అలీ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. కాగా ఈ చోరీలో ముగ్గురు వ్యక్తులు పాల్గొని వారు పవర్ గ్యాస్ కట్టర్లతో ఈ చోరీకి పాల్పడ్డట్లు సమాచారం. జాతీయ రహదారిపై ఎటిఎంను పగులగొట్టి ఇంత పెద్దమొత్తంలో చోరీకి పాల్పడటం ఒకింత పోలీసులకు సవాల్‌గానే మారిందని చెప్పవచ్చు.



ఐటిపాముల పంచాయతీ పరిధిలో చోరీకి గురైన ఎస్‌బిఐ ఎటిఎం ఇదే

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం, 31 జూలై 2023


## ఏపీ ప్రభుత్వంపై విమర్శలు మానేసి.. విభజన హామీల కోసం కృషి చేయండి

**బిజెపి అధ్యక్షురాలికి సూచించిన ఎంపి విజయసాయిరెడ్డి**



జగదాంబ, జూలై 30, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి తెలుగుదేశం పార్టీ కోసం ఎపి ప్రభుత్వంపై నిరాధారమైన విమర్శలు మానేసి, విభజన హామీలు అమలయ్యే ందుకు కృషిచేయాలని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సిపి జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి **మిగతా 9లో**



అద్దంకిలో పాదయాత్రలో శ్రీభరత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన లోకేష్

## ఆగస్టు 1న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విశాఖ రాక



జగదాంబ, జూలై 30, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆగస్టు 1వ తేదీన నగరంలో పర్యటించనున్నారు. దీనికి సంబంధించి వివరాలిలా వున్నాయి. ఆగస్టు ఒకటో తేదీన ఉదయం 9.30 గంటలకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి నివాసం నుంచి బయల్దేరి రోడ్డుమార్గంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకు 9.50కి చేరుకుంటారు. 10 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి విమానంలో విశాఖపట్నం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి 10.45 నుంచి విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి కైలాసపురం పోర్టు హాస్పిటల్ వద్ద శంకుస్థాపన చేయనున్న ఇనార్బిట్ మాల్ కార్యక్రమంలో పాల్గొనడానికి రోడ్డుమార్గంలో చేరుకుంటారు. అక్కడ శంకుస్థాపన కార్యక్రమం తర్వాత 11.15 నుంచి 12.20 వరకు హైటీ, 12.20కి జివిఎంసి ఆధ్వర్యంలో చేపట్టనున్న 50 వర్క్‌లకు లేయింగ్ స్టోన్ కార్యక్రమంలో పాల్గొని 12.25కు అక్కడ నుంచి బయల్దేరి రోడ్డుమార్గంలో ఎయు క్యాంపస్‌కు చేరుకుంటారు.

## ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి విడదల రజిని, సుబ్బారెడ్డి





9లో

## ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ 70వ వార్షిక సర్వసభ్య సమావేశం

జగదాంబ, జూలై 30, ప్రభాతవార్త

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ 70వ వార్షిక జనరల్ బాడీని జరుపుకుంది. సమావేశం వెల్‌కమ్ హోటల్‌లో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఎసిఎ) తన చారిత్రాత్మక 70వ వార్షిక జనరల్ బాడీ మీటింగ్‌ని విజయవంతంగా నిర్వహించింది. గౌరవనీయులైన ఎసిఎ అధ్యక్షుడు శరంత్‌చంద్రా రెడ్డి నేతృత్వంలో ఈ సమావేశం ఒక ముఖ్యమైన సందర్భంగా నిరూపించబడింది. అసోసియేషన్ యొక్క అద్భుతమైన ప్రయాణం, మరియు ఈ ప్రాంతంలో క్రికెట్ క్రీడకు దానిసహకారాన్ని ప్రతిబింబిస్తుంది ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లోని ప్రముఖులు, ప్రతినిధులు, సభ్యులందరికి ఘనస్వాగతం పలికి కార్యక్రమం ప్రారంభమయ్యింది. అధ్యక్షులు శరత్‌చంద్రారెడ్డి, మరియు సెక్రటరీ గోపీనాథ్‌రెడ్డి, ఎసిఎ, ఎపెక్స్ సభ్యులందరూ ప్రధాన వేదికపైకి వచ్చారు. ఆంధ్రప్రదేశ్ సభ్యులు, క్రికెట్ ఔత్సాహికులు చూపుతున్న నిరంతర మద్దతు, నిబద్ధతకు గర్వం, కృతజ్ఞతాభావంతో సభను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడాకారులు, కోచ్‌లు, సెలెక్టర్లు, అడ్మినిస్ట్రేటివ్‌సిబ్బంది సమిష్టికృషిని గుర్తిస్తూ 70వ వార్షిక జనరల్ బాడీ మీటింగ్ గత సంవత్సరంలో ఎసిఎ సాధించిన ముఖ్యమైన విజయాలను హైలైట్ చేసింది. దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ వయసుల సమూహాలలో ఆంధ్ర క్రికెట్ జట్లు సాధించిన విజయాలను అసోసియేషన్ గర్వంగా జరుపుకుంది. అధ్యక్షులు శరత్‌చంద్రారెడ్డి సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ ఈ ప్రాంతంలో క్రికెట్ భవిష్యత్‌పై తన దృక్పదాన్ని **మిగతా 9లో**



## బిజెపి అంటే బాబు జనతా పార్టీ కాదు



**ఎంపి విజయసాయిరెడ్డి**

జగదాంబ, జూలై 30, ప్రభాతవార్త

అమ్మా పురందేశ్వరి...బిజెపి అంటే 'బాబు జనతా పార్టీ' కాదు, బాబుది స్క్రిప్ట్...వదినది డైలాగ్; తండ్రి పెట్టిన పార్టీపై ప్రేమ.... మరిదికళ్ళలో ఆనందమే టార్గెట్: మీ నాన్నగారు మహానటులు...మీరు కాదనుకున్నాం. పార్లమెంట్లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టినప్పుడు సోనియాకు ధన్యవాదాలు పలికిన ...పురందేశ్వరి.

## రాయపాటిని కాంట్రాక్టర్‌గా పెట్టిన ఘనాపాటివి కదా చంద్రబాబు

**రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి**



జగదాంబ, జూలై 30, ప్రభాతవార్త

అర్థరాత్రి వరకు 'ప్రాజెక్టు పాఠాలు' పోలవరం కాంట్రాక్టర్‌ని మార్చేసారనేగా? కాంట్రాక్టర్ మీరు చెప్పిన వారు ఉంటే అంతా ఓకేనా చంద్రబాబుగారు? ఒక పిల్ల కాలువపై వంతెన కట్టిన అనుభవం కూడా లేని రాయపాటిని కాంట్రాక్టర్‌గా పెట్టిన ఘనాపాటివి కదా చంద్రబాబు అని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలి

**డోరు టు డోరు ఓటర్ల జాబితా సర్వే తనిఖీ : జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున**

విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త

అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లికార్జున పేర్కొన్నారు. ఆదివారం ఉదయం భీమిలి నియోజకవర్గంలో కొమ్మాది 6వ వార్డు వసంత విహార్ అపార్ట్‌మెంట్, 4వ వార్డు రిక్షా కాలనీలో గల ఇంటింటికి ఓటరు సర్వే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎల్ఓ డోరు టు డోరు సర్వే పై స్థానికంగా అపార్ట్‌మెంట్లో నివాసం ఉంటున్న ఓటర్లును కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాత వారి వివరాలు కొత్తగా చేరిన వారి నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటు అనేది భారత రాజ్యంగం మనకు కల్పించిన హక్కు అని, 18 సంవత్సరాలు వయుస్సు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు కార్డులో మార్పులు చేర్పులు చేయుట, కొత్త ఓటర్లను నమోదు చేయుట తదితర విషయాలపై బూత్ లెవెల్ అధికారులను అడిగి తెలుసుకొని ఆ పోలింగ్ బూత్ పరిధిలో ఉన్న కాలేజీల ఓటు హక్కులేని వారు తప్పని సరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఒకే వ్యక్తికి రెండు డోరు నెంబర్లలో పేరు నమోదు కాకుండా చూసూకోవాలని కుటుంబంలో వ్యక్తులు వేరు వేరు పోలింగ్ బూత్‌లో నమోదు అయి ఉంటే కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ **మిగతా 9లో**



## ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన ఏర్పాట్లు దాదాపు పూర్తి



**జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్‌వర్మ**

విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త

ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన ఏర్పాట్లు దాదాపు పూర్తి అయ్యాయని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ పేర్కొన్నారు. ఆదివారం ఆయన 5వ జోన్-45 వ వార్డు పరిధిలోని కైలాసపురం రోడ్లో ఏర్పాటు చేయనున్న ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటి ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటి ఇనార్బిట్ మాల్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిచే మన విశాఖ నగరంలో ఆగస్టు 1వ తేదీన శంకుస్థాపన ఏర్పాటు చేయడం కొరకు పనులు చేపట్టడం జరిగిందని అవి దాదాపు పూర్తయ్యాయి అన్నారు. శంకుస్థాపన ప్రాంగణం పార్కింగ్ స్టేజి రెస్ట్ రూమ్ తదితర పనులు దాదాపు పూర్తయ్యాయని మిగిలిన పనులు త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి ముఖ్యమంత్రి పర్యటించే మార్గంలో ఎక్కడ వ్యర్థాలు లేకుండా పర్యవేక్షించాలని ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర వి.సన్యాసిరావు ప్రధాన ఇంజనీరు రవి కృష్ణరావు. **మిగతా 9లో**

## ప్రతిపక్ష కూటమికి మనదేశం పేరు పెట్టడాన్ని అనుమతించకూడదు

**రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి**



జగదాంబ, జూలై 30, ప్రభాతవార్త

ఐ.ఎన్.డి.ఐ.ఎ అనే పదాన్ని ఉపయోగించడాన్ని ప్రతపక్ష పార్టీలు చట్టబద్ధంగా అనుమతించలేదు. రాజకీయ ప్రయోజనాల కోసం...ఇది భారత దేశం మొత్తానికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు ప్రజలను మోసగించడం, మోసం చేయడం. ఇది చిహ్నాలు మరియు పేర్లు (అనుచిత వినియోగం నిరోధక) చట్టం. 1950ని ఉల్లంఘిస్తుంది. ఏదైనా ప్రతిపక్ష కూటమికి మన దేశం పేరు పెట్టడాన్ని అనుమతించకూడదు.

## పటిష్ఠ ప్రణాళికతో ఓటర్లు జాబితా

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున**



విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త

దోషరహిత ఓటర్ల జాబితాల రూపకల్పన ప్రక్రియలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఇఆర్ఓలు పటిష్ఠ ప్రణాళికతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా ఏ.మల్లికార్జున అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాధన్‌తో కలిసి ఆయన ఈఆర్ఓలు ఏఈఆర్ఓలతో ఆగస్టు నెల 2, 3, తేదీలలో భారత ఎన్నికల కమిషన్ నిర్వహించనున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున మాట్లాడుతూ ఆగస్టు నెల 2, 3, మూడు తేదీలలో విశాఖలో జరగనున్న జిల్లా కలెక్టర్ సదస్సు నాటికి ఈఆర్ఓలు ఏఈఆర్లు బిఎల్వోలతో **మిగతా 9లో**

## విశాఖలో టూరిజం బోట్ బోల్తా

**- రుషికొండ బీచ్‌లో తప్పిన ప్రమాదం - పర్యాటకులను రక్షించిన లైఫ్ గార్డ్స్**





9లో

## ముంచెత్తిన వరద

**గోదావరి-శబరి నదుల ఉగ్రరూపం**

**సహాయక చర్యలను ముమ్మరం చేసిన అధికారులు**



8లో

## శాంతి ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు

### పేట మండల ఫాస్టర్ ఫెలోషిఫ్



పాయకరావుపేట, జూలై 30 ప్రభాతవార్త

పాయకరావుపేట మండల ఫెలోషిప్ ఆధ్వర్యంలో జరిగిన శాంతి ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవ సోదరులు అందరికీ పాయకరావుపేట మండల ఫాస్టర్ ఫెలోషిప్ ప్రత్యేక అభినందనలు తెలియచేసింది. ఈ ర్యాలీ విజయవంతం అయ్యేందుకు కొంతమంది పెద్దలు సహకరించారనివారిని పూర్తిస్థాయిలో గౌరవించలేకపోయినందుకు క్షమించాలని అన్నారు. ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఫాస్టర్ దానియేలు మాట్లాడుతూ మణిపూర్‌లో క్రైస్థవులనుహింసకు గురిచేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనేక చర్చిలు కూలగొట్టారనిమహిళలపట్ల అసభ్యంగా అమానుషంగా ప్రవర్తించారన్నారు. విశాఖ అనకాపల్లి ఉమ్మడిజిల్లాలభీమ్‌సేన ప్రధానకార్యదర్శి నెలపర్తి అర్జున్ మాట్లాడుతూ క్రైస్థవులజోలికి వస్తే ఉరుకునే ప్రసక్తే లేదని బిజెపి, ఆర్ఎస్ఎస్‌లను హెచ్చరించారు. మణిపూర్‌లో క్రైస్థవసోదరులనుఇంత దారుణంగా హింసిస్థారా అన్నారు. మణిపూర్‌లో క్రైస్థవపూజలు చేసుకుంటున్న ఒక మహిళను వివస్త్రను చేసి నడిరోడ్డుపై దారుణంగా ఊరేగించి చంపడం ప్రతిఒక్కరి గుండెను కలిసి వేసిందని నెలపర్తి అర్జున్ సంఘటన పట్ల ఆవేదన వ్యక్తంచేసారు. ఈకార్యక్రమంలో ప్రెసిడెంటు పి ఐజయ, దానియేలు, ఎస్ జార్జు, నాతానియేల్,జాన్‌కాల్విన్, వైసాల్మన్, విల్సన్, పిల్లిప్రకాష్, కెశివప్రసాద్, నెలపర్తిసాల్మన్‌రాజు,రెవ ఓబధ్య, రెవ ఏసురత్నం, సువార్తరాజు, రెవ పిసమాయేల్, బ్రదర్ పీటర్,బెంజిమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్లాకులపాడులో సెల్ టవర్‌కు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

రాజవొమ్మంగి, జూలై 30, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో ఎయిర్‌టెల్ సెల్‌టవర్ విద్యుత్ ట్రాన్స్‌పార్మరు ఏర్పాటు కార్యక్రమం సర్పంచ్ తొంటా ఆదిరాజు, ఉపసర్పంచ్ ముర్ల లక్ష్మి అద్యక్షతన జరిగింది. సెల్‌టవర్ ఏర్పాటు పట్ల ఎయిర్‌టెల్ వారికి గిరిజనులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఆదిరాజు, ఉపసర్పంచ్ ముర్ల లక్ష్మి, మహిళా పంఘ సభ్యులు జర్తా వెంకయ్యమ్మ, జెడ్డంగి లైన్‌మెన్ రాజేశ్వరరావు, సచివాలయ లైన్‌మెన్ బొమ్మిృతి వెంకటరమణ, గ్రామసమైఖ్య విఓఏ ఆదిలక్ష్మి, ఎయిర్‌టెల్ సంస్థ వారు, స్థానికులు పాల్గొన్నారు.

## ఆర్‌అండ్‌బి రోడ్లకు కనీస మరమ్మత్తులు చేయరూ...



రాజవొమ్మంగి, జూలై 30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో ఆర్‌అండ్‌బి రోడ్లు మట్టి రహదారులుగా తయారైనాయి. జెడ్డంగి..కొమరాపురం..గొంటువానిపాలెం వరకూ 39.800 కి.మీ ఆర్‌అండ్‌బి రహదారి గోతులు మయంగా మారింది. దూసరపాము జంక్షన్ నుండి లబ్బర్తి మీదుగా బోయిపాడు వరకూ 19.579 కి.మీ. రహదారికి ఇరుప్రక్కల తుప్పలు పెరిగాయి. గోతులు ఏర్పడి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. నెల్లిమెట్ల..నెల్లిమెట్లకాలనీ గ్రామాలు మద్య రహదారి మద్య కాలువ సప్టాపై వర్షాకాలంలో ఉధృతంగా వాగు నీరు ప్రవహించడంతో వాహనాలు, మనుషులు కొట్టుకుపోవడం, పోలీసులు స్థానికులు సహాకారంతో ప్రాణాపాయం లేకుండా కాపాడటం జరుగుతుంది. ఇక్కడ వంతెన ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈరహదారి ఆధారంగా లబ్బర్తి, లాగరాయి, కింద్ర, కిర్రాబు, గడుఓకుర్తి పంచాయతీలకు చెందిన 16 గ్రామాలకు చెందినవారు రాకపోకలు సాగిస్తుంటారు. మండల కేంద్రానికి ఈరహదారిని ఎక్కువగా వినియోగిస్తుంటారు. జెడ్డంగి. కొమరాపురం..గొంటువానిపాలెం ఆర్‌అండ్‌బి రహదారి ఆధారంగా అమీనాబాద్, వాతంగి, లోదొడ్డి, చికిలింత, వంచంగి, మారేడుబాక పంచాయతీలకు చెందిన 23 గ్రామాలకు వారికి ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తుంటారు. ఈ విషయంపై ఆర్‌అండ్‌బి జెఇ ప్రదీఫ్‌ను ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా అడ్డతీగల సబ్ డివిజన్‌లో వైకుంఠపురం. చెరుకుంపాలెం మద్య 8.85 కి.మీ, జడ్డంగి..కొమరాపురం.గొంటువానిపాలెం 39.800 కి.మీ, దూసరపాము..లబ్బర్తి..బోయిపాడు వరకూ 19.579 కి.మీ, జడేరు. మోహనాపురం వరకూన 15 కి.మీ, ఏలేశ్వరం..పాపంపేట మద్యలో 15 కి.మీ, ఇలా అన్నీ కలిపి 104 కి.మీ ఆరు రహదారుల మరమ్మత్తుల నిమిత్తం రూ.16 లక్షలు 37 వేలుకు ఎస్టిమేట్లు వేసి ఉన్నతస్థాయి అధికారులకు ప్రతిపాదనలను పంపామన్నారు. టెండర్లు ఖరారు కావాల్సి ఉందన్నారు.

## దళిత బహుజన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలుగా దాసరి అన్నపూర్ణ నియామకం

పాయకరావుపేట, జూలై 30 ప్రభాతవార్త



దళితబహుజనపార్టీ రాష్ట్రఅధ్యక్షురాలుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడకు చెందిన మహిళా నాయకురాలు దాసరిఅన్నపూర్ణ నియామితులయ్యారు. ఈమేరకు ఆపార్టీ వ్యవస్థాపక జాతీయఅధ్యక్షులు వడ్డమూరి కృష్ణస్వరూప్ చేతులమీదుగా ఎన్నికల ధృవీకరణ నియామకపత్రంఅన్నపూర్ణ అందుకున్నారు. డిబిపి జనరల్‌కౌన్సిల్‌సభలో పార్టీ నూతన ఏపి రాష్ట్రకమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. రాష్ట్రకార్యవర్గంను ప్రకటించారు. రాష్ట్రవర్కింగ్ కమిటీప్రెసిడెంటుగా వైఎస్సార్ కడపజిల్లాకు చెందిన వారాది. యాకోబు, రాష్ట్రప్రధానకార్యదర్శులుగా తిరుపతినగరానికి చెందినచక్రవర్ జీవక్కుమార్, కృష్ణాజిల్లాకు చెందిన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జక్కుల నెలబాలయ్య, విశాఖపట్నంజిల్లా దువ్వాడదాలీచ, రాష్ట్రసహాయకార్యదర్శిగా అనకాపల్లి జిల్లాకు చెందిన కదరిమల్లేశ్వరరావు, రాష్ట్రకోశాధికారిగా బాపట్లకు చెందిన ఎం లావణ్య, రాష్ట్రమహిళావిభాగం అధ్యక్షురాలుగా ఎన్టీఆర్ జిల్లాకు చెందిన గుమ్మడిమహాలక్ష్మి, రాష్ట్రకార్యదర్శి నల్లపులూరా ఎస్బిజిల్లాకు చెందిన విక్టర్‌ప్రసాద్, గుంటూరుజిల్లాకు చెందిన షేకాదర్వలి, ఉత్తరాంధ్రా లీగల్‌సెల్‌ఇంచార్జ్‌గా అడ్వకేట్ జెసిగాంకృష్ణ తదితరులతో రాష్ట్రకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డిబిపి వ్యవస్థాపక జాతీయఅధ్యక్షులు వడ్డమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. వచ్చేనెల ఆగస్టు 6వ తేదీ నుండి దళిత సిఎం సాధన చైతన్యకార్యక్రమాలు జిల్లాస్థాయిలో నిర్వహించాలని మణిపూర్ హత్యాకాండకు నిరసనగా ఆగష్టు15వ తేదీ స్వాతంత్రదినోత్సవం రోజునునిరసన తెలియజేయాలని కృష్ణస్వరూప్ ఈసందర్భంగా పిలుపుఇచ్చారు.

## ఆన్‌లైన్ అప్పులు చేసి మోసపోవద్దు : జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు



రాజవొమ్మంగి, జూలై 30, ప్రభాతవార్త

ఆన్‌లైన్ అప్పులు చేసి మోసపోవద్దని రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు ప్రజలకు సూచించారు. జెడ్డంగి ఎస్ఐగా విధుల్లో చేరి మొట్టమొదటిగా ఆదివారం అమీనాబాద్ పంచాయితీ అమీనాబాద్ కాలనీ గ్రామ రామాలయం వద్ద ఆన్‌లైన్ అప్పు..ప్రాణాలకు ముప్పు అనే కార్యక్రమాన్ని జెడ్డంగి పోలీసులు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బ్యాంకులు, సొసైటీలు అనేక విధాలుగా అప్పులు తీసుకునే సౌలభ్యం ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ అప్పు చెల్లించినా ఇంకా కట్టాలంటూ వేదిస్తారన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లను ధరించాలని, వేగం కన్నా ప్రాణం మిన్న అని వెల్లడించారు. గ్రామాల్లో ఎక్కడయినా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. సారా, గంజాయి జోలికి పోవద్దన్నారు. గ్రామాల్లో పోలీసులు పరిష్కరించే సమస్యలు ఉంటే తెలపాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ టి.రఘునాధరావు, హెడ్‌కానిస్టేబుల్ కేశవ్, కానిస్టేబుల్లు ప్రసాద్‌రెడ్డి, సురేష్, స్థానికులు పాల్గొన్నారు.

## డబుల్ సెంచరీకి చేరువలో టమోటా ధరలు

### ప్రస్తుతం కిలో రూ170కి అమ్మకాలు : కొనుగోళ్లు పట్ల ముఖం చాటేస్తున్న మహిళలు

పాయకరావుపేట, జూలై 30 ప్రభాతవార్త



టమోటాధరలు ఎన్నడూ లేనివిధంగా ఆకాశాన్నంటాయి. గతకొద్దిరోజులుగా కిలో రూ130గా ఉండే టమోటాలు ప్రస్తుతం మార్కెట్లో కిలో రూ 170గా ధరపలుకుతుంది. సామాన్య, మధ్యతరగతిప్రజానీకం వంటకాల్లో టమోటాలు వినియోగించని పరిస్థితి నెలకొంది. గతేడాది కూడా కిలో రూ100గాపెరిగి ఉన్నట్లుండి ధామమటూ ధర కిలో ఒక్కరూపాయికి పడిపోయిన సంగతి తెలిసిందే.దీంతో ధరలు తగ్గిన ఆసమయంలో టమోటాలను పచ్చళ్ళు కోసం మహిళలు వినియోగించేవారు. అయితే గతంలో ఎప్పుడూ లేనివిధంగా కిలో టమోటా రూ 170కి చేరడంతో రైతుమార్కెట్లో సైతం వ్యాపారులు టమోటాలు అమ్మకాలు కాస్తంత తగ్గించేసారు. దుకాణాల్లో టమోటాలు ఎవరూ కొనుగోలుచేయపోవడంతో అవి నిల్వఉండక పాడైపోతున్నాయని దీంతో నష్టం వాటిల్లుతుందని వ్యాపారులు అంటున్నారు. ప్రస్తుతం కిలో 170గా ఉన్న టమోటాధరలు కిలోరూ 200వరకూ చేరేందుకు ఆస్కారం ఉన్నట్లు తెలియవస్తున్నారు.

## ప్రకృతి వ్యవసాయ కేంద్రం ఏర్పాటు

నక్కపల్లి, జూలై 30 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పాయకరావుపేట డివిజన్ నక్కపల్లి మండలం ఎపిసిఎన్ఎఫ్‌గ్రామం జానకయ్య పేటలోరైతు కురందాసు శ్రీనుతో ప్రకృతి వ్యవసాయవనరుల కేంద్రం ఏర్పాటుచేసారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరికీ పకృతి సహజసిద్ధంగా వ్యవసాయం చేస్తూ భూమి ఆరోగ్యం మానవాళి ఆరోగ్యం కాపాడుకునే క్రమంలో ఈషాపు ఏర్పాటుచేసినట్లు ఇందులో వ్యవసాయానికి సంభందించిన అన్ని రకాల దేశీయ విత్తనాలు కిచెన్ గార్డెన్ విత్తనాలు నేలలో సూక్ష్మజీవుల అభివృద్ధి కొరకు ఘన ద్రవ జీవ అమృతాలు పసుపుపల్లాలు లింగాకర్షక బట్టలు పంటకు నష్టం కలిగించే అన్ని రకాల పురుగులకు అలాగే తెగుళ్ళకు కషాయాలు పంటకు గ్రోథింగ్ ఇచ్చే పంచగవ్య చేప బెల్లద్రావణంలభించనున్నట్లు షాపు యజమాని మండల సిఆర్‌పి అప్పారావు అన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామపెద్దలు పకృతివ్యవసాయరైతులు ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 600 రోజులకు చేరుకున్న మత్స్యకారుల శాంతియుత ధర్నా



నక్కపల్లి, జూలై 30 ప్రభాతవార్త

ఔషద పరిశ్రమ వ్యర్థజలాలను సముద్రంలోనికి విడిచిపెట్టేందుకు నెలకొల్పే పైపులైనుకు వ్యతిరేకంగా మత్స కారులు చేస్తున్న మహాశాంతియుత ధర్నా నేటితో 600రోజులకు చేరుకుంది. ఈ సంధర్భంగా మత్స్యకారులు వినూత్న రీతిలో ఆకులు కట్టుకుని నిరసనతెలియచేసారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎంఅప్పలరాజు మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా చట్టాలను ఉల్లంఘించే పైపులైనునెలకొల్పడం దారుణమని అన్నారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధిఉన్నా ఇచ్చిన అనుమతులను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంమహేష్‌బాబు, బిఅప్పలరాజు, సోమేష్, భూలోక, బినూకరాజు, కాశి, పిరమణ, రోటి, పికాశి, ఎంనానాజీ, డివీర్రాజు, పిసత్తిరాజు, సిహెచ్‌అప్పలరాజు,విదేముడు, జికాశీరావు, సిహెచ్‌రాజు, ఎంజగ్గ, కాశీరావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా లీగల్‌సెల్ కన్వీనర్‌గా ధూళి నూకరాజు నియామకం

పాయకరావుపేట, జూలై 30 ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా బిజెపి లీగల్‌సెల్ కన్వీనర్‌గా న్యాయవాది ధూళినూకరాజు నియమితులయ్యారు. ఈమేరకు జిల్లాఅధ్యక్షులు డిపరమేశ్వరరావు ద్వారా జిల్లాలీగల్‌సెల్ కన్వీనర్‌గా ధూళినూకరాజు నియామక పత్రం పొందారు. గతంలోకూడా ధూళినూకరాజు అనేక ఉన్నతపదవులు అలంకరించారు.న్యాయవాది వృత్తి చేపట్టిన 20ఏళ్ళకాలంలో బార్‌అసోషియేషన్ ఉపాధ్యక్షులుగా, సెక్రటరీగా, బిసి విద్యార్థిసంఘం అధ్యక్షులుగా, ఇంకాఅనేక సేవాకార్యక్రమాల ద్వారా ధూళి నూకరాజుపలువురిచే ప్రశంసలు పొందారు. న్యాయవాదిగా వృత్తిని దైవంగా భావించేతాను నిరుపేద నిస్సహాయులకు సమస్యదారులకు న్యాయం అందించేందుకు అవిరామంగా కృషిచేస్తానని ధూళి నూకరాజు తెలియచేసారు. జిల్లా లీగల్‌సెల్ కన్వీనర్‌గా నియమితులైన ధూళికి అంతా అభినందనలు తెలిపారు.

## అనధికార వసూళ్లకు పాల్పడుతున్న అటవీశాఖ ఉద్యోగులు



### వెలుగు చూస్తున్న పలు ఆసక్తికర విషయాలు

చోడవరం, జూలై 30, ప్రభాతవార్త

చోడవరం, మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల అటవీశాఖ ఉద్యోగులు అనధికార వసూళ్లకు పాల్పడుతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. దేవరాపల్లి సమీపంలో అనధికారికంగా చెక్‌పోస్టు ఏర్పాటు చేసి అక్రమ వసూళ్లకు తెరలేపినట్టు తెలుస్తోంది. ఈ విషయం బయటకు పొక్కడంతో విచారణకు ఉన్నతాధికారులు ఆదేశించడంతో పలు కొత్తవిషయాలు వెలుగు చూస్తున్నాయి. అటవీశాఖ ఉద్యోగులు, అధికారులు చేతివాటంపై నర్సీపట్నం డివిజన్ అటవీశాఖ అధికారి బీ.రాజారావు ప్రకటన విడుదల చేయడం విశేషం. విలువైన కలపను అక్రమంగా రవాణా చేస్తూ వాహనాలు దొరికినా వదిలేస్తున్నారని, దీనివెనుక బీట్ అధికారి శివకుమార్, రేంజ్ అధికారి రవివర్మ, పాత్ర వున్నట్టు వెల్లడైందని రాజారావు పేర్కొన్నారు. ఆయన కథనం ప్రకారం ముందస్తు సమాచారంతో ఈ నెల 27న దేవరాపల్లి చెక్‌పోస్టు వద్ద రెండు వాహనాలను కలపతో పట్టుకున్నారన్నారు. ఒక వాహనంలో రూ.1.59లక్షల విలువ, మరో వాహనంలో రూ.1.15 లక్షల విలువైన టేకు కలప లభ్యమైందన్నారు. దీనిపై శుక్రవారం విచారణ నిర్వహించగా ఈ వాహనాలను బీట్ అధికారి శివకుమార్, విడిచిపెట్టమని చెప్పారని స్ట్రైకింగ్ ఫోర్సు వాచర్స్ తెలిపారనా న్నారు. జూన్ 6న పాచి కలపతో ట్రాక్టర్ జూన్ 18న టేకు కలపతో ట్రాక్టర్, ఏప్రిల్ 22న టేకు కలపతో బొలేరో, వాకపల్లి వద్ద టేకు కలపతో ఆటో దొరికిందన్నారు. వాహనాలతో సహా కలపను బీట్ అధికారి శివకుమార్, చోడవరం రేంజ్ అధికారి రవివర్మకు అప్పగించినట్టు స్ట్రైకింగ్ ఫోర్సు వాచర్స్ ఫోటోలతో స్టేట్‌మెంట్ ఇచ్చారని డీఎఫ్‌వో రాజారావు పేర్కొన్నారు. వీరిద్దరూ అనధికారికంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఇద్దర్ని విధుల్లో వుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని విచారణ జరిపి బాధ్యులపై చర్యలకు సన్నద్ధమవుతుండగా ఈ విషం ముందుగానే గ్రహించిన చోడవరం ప్రాంతంలో దిగువస్థాయి సిబ్బంది ఉద్యోగులు సెలవులో వెళ్లాలని నిర్ణయించినట్టు తెలిసిందన్నారు. ఏదేమైనా బాధ్యులైన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన వివరించారు.

## సాగులో రైతులు.. ప్రారంభమైన వరినాట్లు

### పొలాలు వ్యవసాయ కూలీలతో కళ కళ-గ్రామాలు వెలవెల



కొయ్యూరు, జూలై 30, ప్రభాతవార్త

ఖరీఫ్‌సీజన్‌కు సంభంధించి వరినాట్లు పనులు ఊపందుకున్నాయి. దీనితో రైతులు, వ్యవసాయ కూలీలు 'పొలంబాట' పట్టడంతో పొలాలన్నీ కళకళలాడుతుండగా, గ్రామాలు వెలవెలబోతున్నాయి. మండలవ్యవసాయశాఖ గణాంకాల ప్రకారం ప్రతిఏడాది మండలంలో సుమారు 1800హెక్టార్లలో వరిని రైతులు సాగుచేస్తూ ఉంటారు. ఈ ఏడాదికూడా ప్రభుత్వం విత్తనాలు సకాలంలో అందించడంతోపాటు, వర్షాలు కూడా సరైన సమయంలో ఆశాజనకంగా కురియడంతో రైతులకు సాగునీరు కొదవలేక పోవడంతో వడివడిగా పనుల్లోనికి దిగారు. మండలంలోని జలాశయాలు, రిజర్వాయర్లు ఉన్న ఆయకట్టు ప్రాంతరైతులు మరింత ఉత్సాహంతో వ్యవసాయపనుల్లో నిమగ్నమైపోయారు. ఒకవైపు మండలవ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది కూడా ముందుగానే ఎప్పటికప్పుడు తగు వ్యవసాయసూచనలు, సలహాలు అందిస్తుండటంతో రైతులు వాటిని అనుసరిస్తూ ఆధునికసాగు పద్ధతులు పాటిస్తూ ముందుకు సాగుతున్నారు. ఖరీఫ్ సాగుపనులు ప్రారంభమవడంతో పొలాల్లో రైతులు,కూలీలతో సందడి వాతావరణం నెలకొంది. ఇంతవరకు రాజకీయాల్లో నిమగ్నమైన పలుపార్టీలకు చెందిన రాజకీయనేతలు కూడా పొలంబాట పట్టారు. చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ వ్యవసాయకూలీలతో కలిసి వరినాట్లు పనిలో నిమగ్నమై అందరినీ ఆకట్టుకున్నారు. కాగా దొడ్డవరంలోని పంటకాలువ వంతెన కూలిపోయి, సాగునీరు క్రిందికి వృధాగా పోతుండటంతో సుమారు 1500ఎకరాల ఆయకట్టు ప్రాంతరైతులు సాగునీరుకై కొంత ఆందోళనకు గురవుతున్నారు. మొత్తంమీద ప్రస్తుతం గ్రామాల్లో వరినాట్లు సందడి కనిస్తోంది.

## తీడ గ్రామంలో చీరల పంపిణీ

కశింకోట జూలై 30,ప్రభాతవార్త



అనకాపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర కే.కే.వీ నారాయణరావు జన్మదిన వేడుకలు సందర్భంగా కశింకోట మండలంలోని తీడ గ్రామంలో పేదలకు 102 చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి సన్యాసినాయుడు,రుత్తల అప్పలరాజు,దువ్వల శ్రీను,ఎడ్ల అప్పారావు, కొండ ప్రసాదు,గొంది అబద్ధం,గొంది పోతురాజ పాల్గొన్నారు.

## సంఘవిద్రోహశక్తులకు సహకరించొద్దు సుమీ

### వారోత్సవాల నేపథ్యంలో గిరిజనులకు పోలీసు'హితబోధ'

కొయ్యూరు, జూలై30, ప్రభాతవార్త



సంఘవిద్రోహవక్తులకు ఎట్టి పరిస్తితుల్లో సహకరించొద్దంటూ గిరిజనులకు పోలీసులు హితబోధ చేస్తున్నారు. ఈనెల28నుండి ఆగస్టు3వరకు మావోయిస్టు వారోత్స వాలు నిర్వహిస్తున్న నేపధ్యంలో ఉనికి చాటుకోవడానికి మావోయిస్టులు ఎటువంటి హింసాత్మక సంఘటనలకైనా పాల్పడవచ్చునన్న అనుమానంతో జిల్లాపోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు నేతృత్వంలో మంపపోలీసుస్టేషన్ పరిధిలోని మారుమూల గ్రామాల్లో ఎస్ఐ లోకేష్‌కుమార్, ఎపిఎస్పీ సిబ్బందితో కలిసి ముమ్మరకూబింగ్, వాహనతనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా ఆదివారం మండలకేంద్ర వారపుసంత కావడంతో సంతనుండి ఎటువంటి అనుమానితసామాగ్రి సంఘవిద్రోహశక్తులకు చేరకుండా పోలీసులు నిఘాపెట్టారు. ఇందులోభాగంగా బాలరేవులరోడ్లులో వాహనతనిఖీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా బాలరేవుల, కునుకూరు, పోకలపాలెం, గోధుమలంక, కన్నవరం, నల్లబిల్లి, బొడ్డుమామిడి తదితర గ్రామాల గిరిజనులను ఉద్దేశించి మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ మాట్లాడులతూ-గ్రామాల్లో ఎవరైనా అనుమానిత,అపరిచిత వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారమివ్వాలని కోరారు. వారోత్స వాల్లో ఎటువంటి హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోకుండా నిరోధించేందుకు ప్రజలంతా పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో పంచగ్రామాల భూసమస్య

### చర్చించిన 98వ వార్డు కార్పోరేటర్ పి.వి.నరసింహాం



సింహచలం జూలై 30,ప్రభాతవార్త

టిడిపి పార్టి యువనేత నారా.లోకేష్ నిర్వహిస్తున్న పాదయాత్రలో భాగంగా ఆదివారం అద్దంకి నియోజకవర్గం అద్దంకి వద్ద జరిగిన యువగళం పాదయాత్రలో టిడిపి జివిఎంసి కార్పోరేటర్లు ,నారా. లోకేష్‌ను కలిసి పాదయాత్ర లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా 98వ వార్డు కార్పోరేటర్ పిసిని .వరహానరసింహం ,నారా.లోకేష్ ,తో మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో ప్రధాన సమస్య సింహచలం దేవస్థానం భూ సమస్య ,ఇది 4 నియోజకవర్గాలు కు మరియు సుమారు 11 (జివిఎంసి) వార్డులు సంభంధించి సుమారు 3 లక్షలు మంది ప్రజలు గత 20 సంవత్సరాలు నుండి ఇబ్బంది పడుతున్నారు అని, కావున ఈ సమస్య నుండి విముక్తి కలిగించే విధంగా మన మానిఫెస్టో లో చేర్చి ,ప్రజలు సమస్యలను పరిష్కారించాలని కోరారు.

## ముంచెత్తిన వరద

### గోదావరి-శబరి నదుల ఉగ్రరూపంసహాయక చర్యలను ముమ్మరం చేసి అధికాఆరులు

చింతూరు జూలై29 ప్రభాతవార్త



గోదావరి-శబరి నదుల ఉగ్రరూపంతో ముంపు మండలాలను వరదనీరు ముంచెత్తింది.భద్రాచలం వద్ద ఆదివారం ఉదయం 8గంటల ప్రాంతంలో 56.10అడుగులు ఉన్న గోదావరి నది మట్టం కొంచం కొంచం తగ్గుతూ ఆదివారం రాత్రి 9గంటలకు 49 అడుగులకు చేరింది.గోదావరి,శబరి నదులు ఉగ్రరూపంతో చింతూరు ,కూనవరం ,వి.ఆర్.పురం,ఎటపాట మండలాల్లో దాదాపు 142 గ్రామాలు ముంపునకు గురి అవ్వగా అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు.జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చింతూరులో అందుబాటులో ఉండి నాలుగు మండలాల్లో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తు ముంపుకు గురైన ప్రజలకు ఎటువంటి ఇబ్బది లేకుండా చర్యలకు శ్రీకారం చుడుతున్నారు.ఆదివారం చింతూరు నుండి ముంపు గ్రామాలకు వెళ్ళే రహదారి సౌకర్యం లేకపోవటంతో మరపడవల ద్వారా కూనవరం,వి.ఆర్.పురం మండలాల్లోని ముంపు గ్రామాలకు నిత్యవసర సరుకులు,బియ్యం,కూరగాయాలు,పాలు పంపించారు.లాంచీలను సైతం చింతూరు వద్ద సిద్దంగా ఉంచుకోని అత్యవసర సేవలకు వాడుతున్నారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకోని ముంపునకు గురైన కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.జాతీయ రహదారులతో పాటు అనేక



గ్రామాలను కలిపే రహదారులన్ని నీటమునిగాయి.నాలుగు రాష్ట్రాలను కలిపే యన్.హెచ్ 30.యన్.హెచ్ 326 సైతం నీటమునిగాయి.దాంతో అనేక మంది వాహనదారులు గమ్యం చేరి దారి లేక వాహనాలను రోడ్ల ప్రక్కన ఎత్తైన ప్రాంతాల్లో నిలువుకోని ఎదురుచూడాల్సిన పరిస్థితి.ఆదివారం మద్యాహ్నం నుంచి గోదావరి తగ్గుముఖం పట్టడంతో చింతూరు వద్ద శబరి నది సైతం తగ్గుముఖం పడుతుంది.శబరి నది నీటిమట్టం 36 అడుగులకు చేరితె తప్ప రహదారి సౌకర్యాలు పునఃరుద్దరణ అవుతాయి.మళ్ళి తుఫాను ప్రమాదం పొంచి ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ముంపు ప్రాంతాల్లో ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికే వందలాది గ్రామాలు నీటమునగగా అనేక గ్రామాలను వరదనీరు చుట్టుముట్టింది.ఆగష్టు రెండు నుంచి మళ్ళి భారీ వర్షాలు కురిస్తె గత ఏడాదిలాంటి పరిస్థితి ఉత్పన్నం కావచ్చున భయం ముంపు ప్రాంత ప్రజలను వెంటాడుతుంది.

## కుయుగూరులో జలదీక్ష

### 41.15 కాంటూరులో తమ గ్రామాన్ని కలపాలని ఆందోళన

చింతూరు జూలై29 ప్రభాతవార్త



చింతూరు మండలం కుయుగూరు గ్రామాన్ని 41.15 కాంటూరులో చేర్చి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కుయుగూరు గ్రామస్తులంతా జలదీక్షకు దిగారు ఆదివారం.ఆ ప్రాంతానికి చేరుకునే రహదారి సౌకర్యం లేకపోవటంతో మీడియా బృందం పడవల్లో ఆ ప్రాంతానికి చేరుకోవల్సి వచ్చింది.గత ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి వరదల తరువాత వరద భాధితులను పరమర్శించటానికి కుయుగూరు గ్రామానికి రాగా ఆ గ్రామస్తులు తమ గ్రామాన్ని 41.15కాంటూరు మొదటి ఫేజ్‌లో కలపాలని కోరినా కాంటూరు లెవల్స్ కేంద్రం స్థాయిలో ఉన్నాయని మాట దాటవేశారు.కాంటూరు లెక్కలు దేవుడెరుగు పోలవరం బ్యాక్‌వాటర్‌తో గోదావరి,శబరి నదుల్లోకి వరదనీరు ఎగబాకి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.మరి ప్రజల ఆందోళను అధికారులు ఏమేరకు పరిగణలోకి తీసుకోని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విజయనగరం రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేసిన డిఆర్ఎం సౌరభ్‌ప్రసాద్

జగదాంబ, జూలై 30, ప్రభాతవార్త



డిఆర్ఎం సౌరబ్ ప్రసాద్ ఆదివారం విజయ నగరం రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేసారు. రైల్వేస్టేషన్‌లో ఉన్న నదుపాయాలుతోపాటు, సిబ్బందితో పలు విషయాలపై చర్చించారు. అంతేకాకుండా వెండర్స్, పాసింజర్స్‌ల నుండి వారి సమస్యలను అడిగి తెలు స్కున్నారు. డిఆర్ఎం సౌరబ్ ప్రసాద్‌తో సీనియర్‌డివిజనల్ ఇంజనీర్ (ఈస్ట్) ఎం.వి.రమణ, అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ ఎం.వి.రమణ, ఇంజనీర్ (ఈస్ట్) అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ ఎం.చక్రభర్తి,ఇతర అధికారులు వివిధ విభాగాలను తనిఖీ చేసారు. అంతేకాకుండా కోచ్‌రెస్టారెంట్‌ను సందర్శించారు. అక్కడి వ్యాపారుల నుంచి వినియోగదారులకు అందుతున్న సేవలను పర్యవేక్షించారు. లిఫ్టలు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, వెయింటింగ్ హాల్స్, రైల్వే కార్యాలయాలను సందర్శించారు. అమృత్ భారత్‌స్టేషన్ స్కీం తదితర అంశాలను పర్యవేక్షించారు.

## సమాజ సేవలో డాక్‌యార్డ్ ఉద్యోగులు

### త్వరలో మెగా వైద్య... రక్తదాన శిబిరాలు ఏర్పాటు



విశాఖపట్నం, జూలై 30, (ప్రభాతవార్త)

నేవల్ డాక్‌యార్డ్ కేటీబీ అసోసియేషన్ ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు సమాజ సేవలో కూడా తమవంతు పాత్ర పోషిస్తున్నారని వారి సేవలు ప్రశంసనీయమని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. ఆదివారం ఇక్కడ కాకానినగర్‌లో ఉన్న సంఘం నూతన భవన కార్యాలయం ప్రాంగణంలో కార్యవర్గ సభ్యులతో కలిసి పలు అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నేవల్ డాక్‌యార్డు ఉద్యోగుల అసోసియేషన్ ఇప్పటికే వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని నిరుపేదలకు తమవంతు ఆపన్న హస్తం అందించడం జరిగిందన్నారు. ఉద్యోగుల్లో కూడా పేద కుటుంబాలకు అండగా ఉండాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే మరో మెగా వైద్య, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని నిర్ణయించారన్నారు. సంఘం అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కార్యదర్శి భాస్కరరావులు మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘం నూతన భవన కార్యాలయం ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి సహకారంతో హాల్, రెండు గదులు నిర్మిస్తున్నామన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారి సౌలభ్యం కోసం ఈ నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. త్వరలోనే వీటిని కూడా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. తమ భవనం నిర్మాణానికి సహకరించిన వారందరికీ వీరు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం సభ్యులు తేజతో పాటు పలువురు పాల్గొన్నారు.

## శిష్టకరణాల ఓబిసి సాధనలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ కృషి అభినందనీయం

### రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు పోలు మహంతి ఉమామహేశ్వరరావు



విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త

శిష్టకరణాల ఓబిసి సాధనలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు కృషి అభినందనీయమని రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు పోలు మహంతి ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం జీవీఎల్ నివాసం వద్ద ఆయనను బృందంతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల ఢిల్లీకి తమకు ఆహ్వానం పంపి కేంద్రమంత్రి వీరేంద్రకుమార్ ఎన్సీబీసీ చైర్మన్ హాంసరాజ్ తదితర ప్రముఖులతో శిష్టకరణాలతో సహ మూడు కులాలను ఓబీసీ జాబితాలో చేర్చడానికి వారితో చర్చించడం జరిగిందని ఆ మేరకు సత్ఫలితాలు వస్తాయని తమ ఆశిస్తున్నట్టు పోలు మహంతి తెలిపారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ సామాజికంగా ఆర్థికంగా రాజకీయపరంగా వెనుకబడుతనంతో ఉన్న శిష్టకరణాలను జాతీయ ఓబీసీ జాబితాలో చేర్చడం ద్వారా వారి జీవితాల్లో వెలుగు రేఖలు నింపడడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఓబీసీ అంశంపై జీవీఎల్ నరసింహారావు ప్రశ్న లేవనెత్తి కులాలన్నీ విధాన ప్రోత్సాహాన్ని అందించారని ఈ సందర్భంగా వారికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో సదాశివ లక్ష్మణరావు, సన్‌మూర్తి, కోరాడ పావని, జీవి శ్రీనివాసరరావు బలివాడ హరిబాబు, మంత్రి శాలివాహన, డబ్బిరు శ్రీకాంత్ ప్రభాకర్ దాస్, స్టీల్‌ప్లాంట్ నాయకులు దశమంతరావు కృష్ణ, పిఎన్ మూర్తి ప్రేమ పట్నాయక్, సాలూరు మోహనరావు, తుంబలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నోటి ఆరోగ్యంపై గీతం దంతకళాశాల చైతన్య కార్యక్రమం




విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త

నోటి ఆరోగ్యంపై ప్రజలను చైతన్య పరచడంలో భాగంగా గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌కె బీచ్‌లో ఆదివారం చైతన్య నడక, ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఆగస్టు 1వ తేదీన జాతీయ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గీతం దంత కళాశాల పెమియెరోడాంటిక్స్ విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమంలో దంత కళాశాల పెరియెడాంటిక్స్ విభాగం చైర్ ప్రొఫెసర్ డాక్టర్ వై.రవిశంకర్ మాట్లాడుతూ నోటిని ఆరోగ్యంగా ఉంచుకోవడం ద్వారా శరీరాన్ని చాలా రోగాల బారిన పడకుండా కాపాడుకోవచ్చున్నారు. పొగాకు సంబంధ ఉత్పత్తుల నుంచి దూరంగా ఉండటం దంత సంరక్షణ తరచు బ్రష్ లను మార్చడం తీయటి పదార్థాలను తగ్గించుకోవడం తాజా పళ్ళను స్వీకరించడం.దంత వైద్యులను సంప్రదించడం చేయాలని సూచించారు. దంత విద్యార్థులు నోటి ఆరోగ్యంపై బ్యానర్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పెరియెరోడాంటిక్స్ విభాగం అధిపతి డాక్టర వై.త్రినాధ్ కిషోర్ ఇతర దంత వైద్యులు పాల్గొన్నారు. దాదాపు 100 మంది దంత వైద్య విద్యార్థులు హాజరై బీచ్ రోడ్డులో వాకర్స్‌తో పాటు సాదారణ ప్రజలకు నోటి ఆరోగ్య ప్రాధాన్యతను తెలిపే డిజిటల్ సమాచారం ప్రదర్శించారు.

## అగ్నిప్రమాదానికి గురైన చేనేత కుటుంబానికి ఆర్థిక సహాయం



విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త

అగ్ని ప్రమాదానికి గురైన చేనేత కుటుంబాలకు విశాఖపట్నం అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈనెల 19వ తేదీన నాతవరం మండలం గునుపూడి గ్రామంలో మూడు పూరిళ్లు అగ్నిప్రమాదంకు గురై పూర్తిగా కాలిపోవడంతో ఆ కుటుంబాలను ఆదుకోవడానికి విశాఖ అఖిల భారత పద్మశాలి సంఘం ముందుకొచ్చి రాష్ట్ర ఆప్ కో చైర్మన్ గంజి చిరంజీవి చేతుల మీదుగా రూ. 75000లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ మాజీ చైర్మన్ కొప్పుల ప్రభావతి, విశాఖ అఖిల భారత పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు కోప్పుల రమేష్ విశాఖ జిల్లా అధ్యక్షులు వానపల్లి ఈశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సూరిశెట్టి సూరిబాబు ప్రధాన కార్యదర్శి వానపల్లి సత్య, కోశాధికారి నామల అనేష్‌కుమార్, సహ కార్యదర్శులు సెశెట్టి వెంకట్, బేతా రాజు, గోడగల సూరిప్రకాష్, పిఐడబ్ల్యుఏ అధ్యక్షులు రాపర్తి సుబ్బారావు, కార్యదర్శి కోడిదాస్ ఆనంద్ రాజారత్నం, ఉపాధ్యక్షులు బొజ్జ దుర్గా ప్రసాద్, అనకాపల్లి సంఘం అధ్యక్షులు కార్యదర్శులు పంపాన సత్యనారాయణ, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## తమకు న్యాయం చేయాలని బాధితుల ఆవేదన



జగదాంబ, జూలై 30, ప్రభాతవార్త

కుటుంబంలోని వివాదాలు కారణంగా తమకు న్యాయం చేయమని పోలీస్ స్టేషన్‌కు వెళ్తే కనీసం తాము ఇచ్చి ఫిర్యాదును పటి ంచుకోకుండా తిరిగి పోలీసులు కేసులు నమోదు చేయడం అన్యాయమని బాధితులు దువ్వాడ నాగరాజు అన్నారు. ఈమేరకు ఆదివారం నగరంలో ఆయన తనకు జరిగిన అన్యాయాన్ని మీడియాకు వివరించారు. నగరంలోని సింథియా న్యూకాలనీ చింతలవాని గ్రామానికి చెందిన దువ్వాడ నాగరాజు గత 40ఏళ్ళుగా అదే ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. అయితే కుటుంబంలో తాతయ్య, మేనత్తల మధ్య నెలకొన్న పలు భూవివాదాల కారణంగా తనను తన తండ్రి నిర్మించిన ఇంటి నుంచి బయటకు పంపించేసారంటూ భార య్యతో కలిసి మల్కాపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదును కనీసం పట్టించుకోకుండా తిరిగి ఆయనపై ఆ కుటుంబ సభ్యులతో కలిసి పోలీసులు తప్పుడు కేసులు పెట్టారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే స్టేషన్ అధికారులు తమను ఇష్టానుసారంగా తనను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారంటూ ఆయన తెలిపారు. తనకు జరిగిన అన్యాయంపై ఏప్రిల్ 19న స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికి కనీసం ఆ ఫిర్యాదును పట్టించుకోవడంలేదని, పదే పదే స్టేషన్‌కు పిలుస్తూ తనపై తప్పుడు కేసులు బనాయించారంటూ బాధితులు ఆరోపించారు. తాను ప్రముఖ న్యాయవాది చర్లపల్లి సత్యారావు అనే వ్యక్తి దగ్గర కార్‌డ్రైవర్‌గా పనిచేస్తున్నానని తనపై బనాయించిన తప్పుడు కేసులు విషయాన్ని న్యాయవాది దృష్టికి తీసుకెళ్ళి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా తిరిగి నా కుటుంబ సభ్యులతో కలిసి న్యాయవాదిపైనే తప్పుడు కేసులు పెట్టి, ఇష్టానుసారంగా అసభ్యపదజాలంతో మాట్లాడారని ఆరోపించారు. దీనిపై రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులకు, ఫిర్యాదు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ సభ్యులు నిమ్మకాయల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వంపై విమర్శలు మానేసి.. విభజన హామీల కోసం కృషి చేయండి

7వ పేజీ తరువాయి

సూచించారు. అలాచేస్తే స్వర్గంలో ఉన్న మీ నాన్నగారు ఎన్టీఆర్ సంతోషిస్తారని పురందేశ్వరికి సలహా ఇచ్చారు. ఎపి ప్రభుత్వంపై ఆమె చేసిన విమర్శలపై ఆదివారం విజయసాయిరెడ్డి సోషల్ మీడియాలో స్పందించారు. బిజెపి అంటే బాబు జనతా పార్టీకాదని, తెలుగుదేశం పార్టీ ఇచ్చే స్క్రిప్ట్‌తో, తండ్రి పెట్టిన పార్టీపై ప్రేమతో, చంద్రబాబు కళ్ళలో ఆనందం కోసం పురందేశ్వరి ఎపి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ధన్యవాదాలు తెలిపిన పురంధేశ్వరి ఇప్పుడు బిజెపిలో కొనసాగుతున్నారంటే మిమ్మల్ని అభినందించాల్సి ఒదేనన్నారు. పోలవరం ప్రాజెక్టు కాంట్రాక్టుపై చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, కాంట్రాక్టరు చంద్రబాబు చెప్పిన వారైతే ఆయనకు ఒకేనా అంటూ ప్రశ్నించారు. గతంలో ఎప్పుడూ ఒక పిల్లకాలవపై వంతెన కట్టిన అనుభవం లేనిమాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు కాంట్రాక్టర్‌గా పెట్టిన ఘనాపాటి అంటు మండిపడ్డారు.

### వలంటీర్లే రక్షణ కవచాలు..

ప్రమాదకరంగా ప్రవహిస్తున్న గోదావరి ఏటిగట్లు తెంచుకుని ఊళ్ళపై పడిపోకుండా తీసుకునే రక్షణ చర్యల్లో వలంటీర్లేకీలకంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఏటిగట్లను రేయింబవళ్ళు పర్యవేక్షిస్తూ ప్రజల ప్రాణాలకు రక్షణ కవచంగా నిలుస్తున్నారని తెలిపారు. గోదావరి ఏటిగట్లపై 740 మంది రాత్రి పగలు కాపలా కాస్తున్నారని వెల్లడించారు.

## ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి విడదల రజిని, సుబ్బారెడ్డి

విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గ పోర్టు ఆసుపత్రి సమీపంలో ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన ఏర్పాట్లు పై విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జిల్లా కలెక్టర్ ఏ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికా ంత్ వర్మ, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు తదితరులు పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొంటున్న సభకు సంబందించి ఏర్పాట్లపై జిల్లా ఉన్నతాధికారులు పోలీసులు, ఇతర విభాగాల అధికారులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు కలిసి పాల్గొన్నారు.

## విశాఖలో టూరిజం బోట్ బోల్తా

### - రుషికొండ బీచ్‌లో తప్పిన ప్రమాదం
### - పర్యాటకులను రక్షించిన లైఫ్ గాడ్స్

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని రుషికొండ బీచ్‌లో పెను ప్రమాదం తప్పించి.. టూరిస్ట్ బోటు బోల్తా పడినప్పటికీ డ్రైవర్, ఇద్దరు టూరిస్ట్‌లు లైఫ్ జాకెట్లు వేసుకోవడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. పెందుర్తి, మధురవాడకు చెందిన రవి, సురేష్ సముద్రంలో బోటు షికారుకు వెళ్లారు. అయితే కొంత దూరం వెళ్ళాక బోటు అదుపు తప్పి బోల్తా పడింది. సకాలంలో స్పందించిన లైఫ్ గార్డులు రంగంలోకి దిగి టూరిస్టులను బయటకు తీసుకొచ్చారు. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ 70వ వార్షిక సర్వసభ్య సమావేశం

7వ పేజీ తరువాయి

చాటుకున్నారు. యువ ప్రతిభను పెంపొందించడం, మౌలిక సదుపాయాలను పెంపొందించడం, క్రీడాకారులు రాణించడానికి పుష్కలమైన అవకాశాలను అందించడం వంటి ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. అతని నాయకత్వంలో ఎసిఎ మహిళలక్రికెట్‌ను ప్రోత్సహించడం, క్రీడల్లో చేరికపై దృష్టిసారించింది. ఈ చర్య విస్తృతమైన ప్రశంసలు మరియు గుర్తింపును పొందింది.ఈ సమావేశంలో సంఘం కార్యకలాపాలను మెరుగుపరచడానికి పలు ముఖ్యమైన తీర్మానాలను ఆమోదించారు. ముఖ్యంగా ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ సేవను అంకితంచేసిన రోజువారీ వేతనదారులు ఇప్పుడు శాశ్వత ఉద్యోగ హోదాను మంజూరు చేస్తారు. అదనంగా క్రికెట్ అడ్వైజరీ కమిటీ, సెలక్షన్ కమిటీలు, మరియు డిసెబుల్డ్ కమిటీవంటి వివిధ కమిటీలు క్రీడల వృద్ధిని ప్రోత్సహించే కార్యక్రమాలను నడపడానికి ఏర్పాటు చేయబడ్డాయి. అట్టడుగు స్థాయి, అత్యున్నత స్థాయిలో సమర్థవంతమైన పరిపాలనను నిర్ధారిస్తుంది. అంతేకాకుండా ఆంధ్రా ప్రీమియర్ లీగ్ యొక్క గౌరవనీయుమైన పాలకమండలి, శ్రీమోంచోఫెరర్ నేతృత్వంలో లీగ్ వ్యవహారాలను పర్యవేక్షించడానికినియమించబడింది. ఆత్రుతగా ఎదురుచూస్తున్న ఆంధ్రా ప్రీమియర్‌లీగ్ సీజన్ 2 ఆగస్టు 16 నుండి 27 వరకు ఆరంభం కానుండగా, ఈ సమావేశంలో ఉత్తేజకరమైన వార్తలను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌తో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరి అచంచలమైన అభిరుచి, అంకితభావానికి 70వ వార్షిక సర్వసభ్య సమావేశం నిదర్శనంగా నిలుస్తుందన్నారు. సెక్రటరీ గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ 'సంవత్సరాలుగా మనం సాధించిన అభివృద్ధిని చూడటం చాలా గర్వకారణం. మనం ఎదురుచూస్తున్నప్పుడు, క్రికెట్ అభవృద్ధికి, క్రీడా సంస్కృతిని పెంపొందించడానికి మరియు అసాధారణమైన ప్రతిభను ఉత్పత్తి చేయడానికి మనం కట్టుబడి ఉండాలి. అది జాతీయ అతర్జాతీయ వేదికలపై ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించగలదు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన సభ్యులందరికి ధన్యవాదాలు తెలుపుతూ సమావేశం ముగిసింది. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతోంది. క్రికెట్‌ప్రపంచంలో మరింత ఉన్నత శిఖరాలనుసాధించడం, శాశ్వతప్రభావాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందని శుభాకాంక్షలు. ఎస్‌ఆర్ గోపీనాథ్‌రెడ్డి కార్యదర్శి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్.

## పటిష్ట ప్రణాళికతో ఓటర్లు జాబితా

7వ పేజీ తరువాయి

కలిసి క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పనిచేసే నివేదిక సిద్ధం చేయాలని అన్నారు. ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణతో క్షేత్రస్థాయిలోని బూత్ స్థాయి అధికారులు బీఎల్‌వోలు అప్రమత్తతతో పనిచేయడం ద్వారా దోషరహిత ఓటర్ల జాబితాలను రూపొందించవచ్చున్నారు. ఈ నేపధ్యంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు బీఎల్‌వోలకు మార్గదర్శకంగా ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించాలని సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు కార్యక్రమంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆయన అధికారులకు సూచించారు. అర్హత ఉన్న 18 ఏళ్ల యువతీ యువకులను ఓటర్ల జాబితాలో చేర్చుందుకు క్షేత్రస్థాయిలో కృషి చేయాని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి రెవెన్యూ డివిజనల్ అధజకారులు హుస్సేన్ సాహెబ్,భాస్కరరెడ్డి, ఎస్డీసీలు లక్ష్మారెడ్డి సత్యపద్మ రామ్మోహనరావు ఎస్ వెంకటేశ్వరరావు, ఏఆర్వోల, ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలి

7వ పేజీ తరువాయి

బూత్‌లో నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చినగదిలి మండలం తహశిల్దార్ రమనయ్య, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మల్లేశ్వరరావు, సూపర్ వైజర్ యోగిత కళ్యాణి, బూత్ లెవెల్ అధికారులతో పాటు బూత్ లెవెల్ ఏజెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన ఏర్పాట్లు దాదాపు పూర్తి

7వ పేజీ తరువాయి

ప్రజా ఆరోగ్యపు అధికారి నరేష్ కుమార్, పిడి (యుసిడి) పాపునాయుడు జోన్ల కమిషనర్ శివప్రసాద్ ఆర్ వి జి కృష్ణ మల్లయ్య నాయుడు సింహాచలం పర్యవేక్షక ఇంజనీర్లు ఇనార్బిట్ మాల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సెబి వద్ద డీఆర్‌హెచ్‌పి దరఖాస్తు చేసిన ఫెడ్ బ్యాంక్ ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్

విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త

ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్ ప్రమోట్ చేసిన ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్ మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా వద్ద తమ డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రనాస్పెక్టస్ ను దరఖాస్తు చేసింది, భారతదేశంలో ప్రైవేట్ బ్యాంక్లు ప్రమోట్ చేసిన ఐదు ఎన్‌బిఎఫ్సి ఇలలో ఎఫ్‌ఎఫ్‌ఎస్‌ఎల్ ఒకటి ఇది ఎంఎస్‌ఎంఈలు అభివృద్ధి చెందుతున్న స్వయం ఉపాధి వ్యక్తులుకి (ఈఎస్‌ఈఎల్‌లు ) ద్వారా ఈక్విటీ సేర్ల్ ల దిఫెడరల్ అమ్మకానికి ఉంచనున్నది వ్యాపారం ఆస్తులు పెరుగుదల వల్ల ఉత్పన్నమయ్యే దాని భవిష్యత్తు మూలధన అవసరాలను తీర్చడానికి టైర్-1క్యాపిటల్ చేస్‌ను పెంచడానికి తాజా ఇష్యూ నుంచి వచ్చే నికర ఆదాయాన్ని ఉపయోగించుకోవాలని ఎఫ్‌పఫ్‌ఎస్‌ఎల్ ప్రతిపాదిస్తోంది. తాజా ఇష్యూ ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని ఆఫర్ ఖర్చుల కోసం వినియోగిస్తారు ఐసిఐసిఐ సెక్యూరిటీ లిమిటెడ్ బిఎన్‌పి పారిబాస్, ఈక్విరస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## 86వ వార్డు ఫేస్ 6 కాలనీలో లైన్స్ క్లబ్ సహకారంతో మొక్కలు నాటే కార్యక్రమం




విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త

86వ వార్డు ఫేస్ 6 కాలనీలో లైన్స్ క్లబ్ సహకారముతో కాలనీలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇన్‌చార్జి దామా సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మెడికల్ బాబు, లైన్స్‌క్లబ్ ప్రతినిధులు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ పెరల్ సిటీ న్యూట్రీయాన్ కిట్లను పంపిణీ



విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త

రోటరీ క్లబ్ ఆఫ్ పేర్ల్ సిటీ రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ గీతం యూని వర్సిటీ మద్దతుతో వివిధ వస్తువులతో పోషకాహారం కిట్లను జోడుగుళ్లపాలెంలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లాల సంరక్షణ కోసం పంపిణీ చేయడంజరిగింది. ఈ సందర్భంగా గౌవర అతిధి ఆర్ టి ఎన్ జిజా వల్సరాజ్, డాక్టర్ మానస న్యూట్రిషన్ స్పెషలిస్ట్ గీతంలో విశ్వవిద్యాలయం లబ్దిదారులను ఉద్దేశించి ప్రసంగించారు రోటరీ ప్రెసిడెంట్ కిషోర్ చౌహాన్ మానస న్యూట్రీషన్ స్పెషలిస్ట్ గీతం విశ్వవిద్యాలయం లబ్దిదారులను ఉద్దేశించి ప్రసంగించారు. రోటరీ ప్రెసిడెంట్ కిషోర్ చౌహాన్, అతని సభ్యులు ఏర్పాటు చేసినందుకు 50కంటే ఎక్కువ మంది లబ్ధిదారులు హాజరైనారు.

## వైసిపి నగర అధ్యక్షుడు కోలా గురువులను కలిసిన రాష్ట్ర మత్స్యకార సంఘం అధ్యక్షుడు అల్లిపల్లి ఎల్లాజీ



జగదాంబ, జూలై 30, ప్రభాతవార్త

విశాఖపట్నం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడుగా, డిసిసిబి చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లిపల్లి, ఎల్లాజీ తమ సంఘ సభ్యులతో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పేర్లధనలక్ష్మి, ఎస్.శంకర్, ఎన్.చింటుకుమార్, పి.రాజు, ఎం.సత్తిరాజులు పాల్గొన్నారు.

## వైవిధ్యం ఉంటే విజయాలు తథ్యం

### -కళాశాలల విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ
### -బహు భాషానృత్య కళాకారులకు సత్కారం



జగదాంబ, జూలై 30, ప్రభాతవార్త

వైవిద్యం ఉంటే తప్పక విజయాలు చేకూరుతాయని కళాశాలల విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ చప్పిడికృష్ణ పేర్కొన్నారు. సీతమ్మధారలోని ఎపిఎస్సీబి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన జాతీయ బహుభాషా నృత్య కళాకారుల సత్కార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సృజనాత్మకతకు విశ్వవ్యాప్తంగా చక్కనిప్రోత్సాహం ఉంటుందన్నారు. అతి చిన్న వయసులోనే దేశ, అంతర్జాతీయ స్థాయి బహుభాషా నృత్యాలపై పట్టుసాధించి విశ్వవ్యాప్తంగా ప్రదర్శనలు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇటీవల ప్రధాని ఎదుట ఆంధ్రప్రదేశ్ నృత్య బృందం తరుపున ప్రదర్శన ఇచ్చిన కె.నేహా అక్షయ, ఇండోనేసియా సుబ్బంగ ప్రాంతంలో జరిగిన అంతర్జాతీయ కల్చరల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో పాల్గొన్న మాన్యా సంఘవి, వైష్ణవి, అనూరాధ పూజిత చందన ఆర్‌హెచ్ టీనాలను ముఖ్య అతిధి సత్కరించారు. అదేవిధంగా జాతీయ బహుభాషా నృత్యంలో పాల్గొన్న కమలాని శ్రీవర్ష, సహస్ర, జోషిత, వర్షిని, మోక్షిత, జనిత్ సంఘవిలను ముఖ్యఅతిధి అభినందించి జ్ఞాపికలు అందించారు. ఎపిఎస్ఎబి వెల్ఫేర్ అసోసియేషన్ సారధులు సింహాద్రిరాజు, రామారావులు న్యాయవాది, గాయకులు కె.రంగనాథ్ స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్‌కు చెందిన ప్రతినిధులు ఆర్.నాగరాజు పట్నాయక్, కల్పనా సంఘవిలను అభినందించారు.

## తూర్పుకాపుల ఒబిసి రిజర్వేషన్‌పై జివిఎల్ నరసింహారావుకు ఘనసత్కారం



జగదాంబ, జూలై 30, ప్రభాతవార్త

తూర్పుకాపు నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం, ఇటీవల రాజ్యసభలో తూర్పు కాపులకు ఉత్తరాంధ్ర మినహా మిగతా పది జిల్లాల్లో ఒబిసి రిజర్వేషన్‌పై కల్పించాలిని మాట్లాడి ఒబిసి రిజర్వేషన్ కల్పించాలని కృషి చేస్తున్న జివిఎల్ నరసింహారావుకు తూర్పుకాపు సామాజిక వర్గం ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం జివిఎల్ క్యాంప్ ఆఫీసు దగ్గర ఉత్తరాంధ్ర తూర్పుకాపు అధ్యక్షులు గొర్లె శ్రీనివాసనాయుడు, గాజువాక బిజెపి ఇన్‌చార్జి కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో తూర్పుకాపు నాయకుల సత్కారం చేసారు. గొర్లె శ్రీనివాసనాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర మినహా మిగతా జిల్లాల్లో ఆంధ్ర రాష్ట్రం అంతటా ఒబిసి రిజర్వేషన్ కల్పించేందుకు జివిఎల్ నరసింహారావు గతంలో సంబంధిత కేంద్రమంత్రి మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ డా.వీరేంద్రకుమార్, జాతీయ బిసి కమిషన్ హాన్సరాజ్ గంగారాం ఆహిర్ దగ్గరకు తూర్పు కాపులు తోడ్కొని వారి సమస్య వివరించి న్యాయంచేస్తానని హామి ఇచ్చి ఈనెల 26న రాజ్యసభలో పై విషయాన్ని ప్రస్తావించి కేంద్రప్రభుత్వం దృష్టిలోపెట్టి రాబోయే రోజులలో జాతీయ బిసి కమిషన్ ఆంధ్రరాష్ట్రంలో ప్రజెంటేషన్ చేసి తూర్పు కాపుల సమస్యలపై అధ్యయనం చేసి న్యాయం జరిగేటట్టు చేస్తానని స్పష్టమైన హామి ఇచ్చిన జివిఎల్ నరసింహారావుకు తూర్పుకాపు జాతి రుణపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరణం రెడ్డి నరసింగరావు, బలగసుధాకర్‌రెడ్డి, వెంకటరమణ, కళ్యాణం గోపి, సేనాపతిమహేష్, గణేష్, జి.భువనేశ్వరి, గంగాధర్, లక్షుం నాయుడు,రామజోగి, సంజీవ్ నాయుడు, పిన్నింటి రమణ,అసిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్లుకు ఎస్ఓసిహెచ్ యాప్‌పై శిక్షణా కార్యక్రమం



పీఎం పాలెం, జూలై 30, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, ప్రాధమిక ఆరోగ్య ఆరోగ్య కేంద్రాలలో, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో, పియులలో ఉన్న ఫెసిలిటీ ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్, పరీక్షా కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్లుకు ఎస్ఓసిహెచ్ యాప్‌పై శిక్షణా కార్యక్రమ్మాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం, విశాఖపట్నం జిల్లా నందు హెచ్.ఐ.వి., సిఫిలిస్ పరీక్షలలో పాజిటివ్, నెలవారి ఎస్ఓసిహెచ్ యాప్‌లో నివేదికలు పొందుపరచాలని దానికి సంబంధించిన రిపోర్ట్స్ ప్రతీ నెల నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి జాయింట్ డైరెక్టర్ డా.కామేశ్వర ప్రసాద్ తెలిపారు. డా.పూర్ణేంద్రబాబు, జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టిబి శాఖాధికారి వారు రాష్ట్ర అధికారుల ఆదేశాలు విధిగా అమలు చేయాలని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో రిపోర్ట్స్ ఎస్ఓసిహెచ్ యాప్‌లో పొందుపరచాలని తెలిపారు. డా.రాజేంద్ర ప్రసాద్, పెప్‌ఫర్ కో-ఆర్డినేటర్, ఏపిఎస్ఎసిఎస్ వారు ఎస్ఓసిహెచ్ యాప్ 95-95-95 ప్రాముఖ్యత వివరించారు. సుకుమార్, డబ్ల్యుహెచ్ఓ కన్సల్టెంట్ వారు ఎస్ఓసిహెచ్ యాప్ రిపోర్ట్, రికార్డ్‌లపై శిక్షణ ఇవ్వడం జరిగినది. జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శైలజ, జిల్లా సూపర్‌వైజర్ భద్రి, ఎం అండ్ ఈ క్రిష్ణ, అకౌంట్ లక్ష్మి, వివిధ ఐసిటిసి, డిఎస్‌ఆర్‌సి కౌన్సిలర్, ల్యాబ్ టెక్నీషియన్స్, పియు, సిబ్బందికి పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్‌గా కోలా గురువులు



మాధవధార, జూలై 30, ప్రభాతవార్త

విశాఖపట్నం డిస్ట్రిక్ట్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (డిసిసిబి) నూతన చైర్మన్‌గా నియమితులైన కోలా గురువులు మర్రిపాలెం ఉడా కోలనీలోని డిసిసిబి ప్రధాన కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. విశాఖ వైఎస్సార్సీపి నాయకు రాలు వై.వరలక్ష్మి అతని ప్రమాణ స్వీకారానికి హాజరయి హృదయ పూర్వక అభినందనలు అందజేశారు.

## వరద బాధితులకు కూరగాయలు పంపిణీ



ఎటపాక, జూలై 30, ప్రభాతవార్త

నెల్లిపాక గ్రామ వరద బాధితులకు నిత్యావసర సరుకులు, కూరగాయలను ఆదివారం వైసిపి సీనియర్ నాయకులు సచివాలయం కన్వీనర్ చిలుకూరి నాగయ్య, మూడవ వార్డు నెంబర్ గద్దల ప్రవీణ్ గద్దల రమణయ్య, చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో వీఆర్వో వెంకట రమణ సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు ఉన్నారు.


## వరదల్లో వరద బాధితుల కోసం.. కూరగాయలు, నిత్యావసర సరుకులు పంపిణీ



ఎటపాక, జూలై 30, ప్రభాతవార్త

మండల పరిధిలోని నందిగామ చలంపాలెం ఏర్ర గట్టు ముర్రుమూరు తదితర గ్రామాలు గోదావరి వరదలతో రహదారులు అన్ని జలదిగ్బంధంలో ఉండి గ్రామస్తులు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వరద బాధితులకు ఎం.ఎల్.సి అనంత బాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి చొరవతో ప్రభుత్వం నుంచి వరద బాధితులకు వచ్చిన కూరగాయలను స్థానిక జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత ఎంపీపీ కాక కామేశ్వరి దగ్గర ఉండి ట్రాక్టర్ల ద్వారా పడవల వద్దకు చేర్చి గోదావరి వరదల్లో సచివాలయం గ్రామ పంచాయతీ కార్యదర్శుల సహాయం ద్వారా పడవలతో కూరగాయలను ఆ గ్రామాలకు తరలించి వరద బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితులు అధైర్య పడవద్దు అని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అలాగే కావాల్సిన సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు.

## కొక్కిరాపల్లిలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



యలమంచిలి, జూలై 30, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు పిలుపుతో యలమంచిలి మున్సిపాలిటీ 23వ వార్డు కొక్కిరాపల్లి గ్రామంలో ఉదయం 9గం.ల నుంచి 11గం.ల వరకు నియోజకవర్గ మహిళా కమిటీ సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి మహాశక్తి చైతన్య రథయాత్ర ద్వారా భవిష్యత్తు గ్యారెంటీ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. మాజీ జెడ్పిటిసి రాజన నారాయణమ్మ, ఊడి పుష్పలత, కొటారి దల్లమ్మ దేవి, లాలం శాంతి, జిల్లా సహాయ కార్యదర్శి కే.విజయబాబు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్ఎస్ నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొటార్ సాంబశివరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, ఐటిడిపి పెయ్యల రామకృష్ణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ బోద్దపు శ్రీనివాసరావు, ఏరియా ఇన్‌చార్జ్ కరణం రవి, మజ్జిరాంబాబు, పి.రాము, బొదుపు రమణ, కిల్లాడి చిన్నబ్బాయి, నమ్మి రమేష్, ఒమ్మి రమణ, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం చిన్న గొల్లలపాలెం జనసేన పార్టీ నూతన కమిటీ ఎన్నిక



యలమంచిలి, జూలై 30, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 23వ వార్డు వెంకటాపురం చిన్న గొల్లలపాలెం జనసేన పార్టీ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు శ్రీను ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా మడగల శ్రీకృష్ణ ప్రధాన కార్యదర్శిగా ఎం.రమణ కోశాధికారిగా గొర్రెల సాయి లోకేష్ వైస్ ప్రెసిడెంట్‌గా ఈశ్వరరావు, బార్ కమిటీ మెంబర్గా బొద్దపు శ్రీను మిగతా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు రాబోయే రోజుల్లో జనసేన పార్టీ గెలుపుకు తాము కృషి చేస్తామని అన్నారు.

## యలమంచిలి మున్సిపాలిటీ పెద్దపల్లి గ్రామం జనసేన పార్టీలో భారీ చేరికలు



యలమంచిలి, జూలై 30, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ గ్రామంలో వైఎస్సార్ పార్టీ నుంచి సుమారు 50 మంది మహిళలు పురుషులు కలిసి జనసేన పార్టీ చేరారు. ఆదివారం జనసేన పార్టీ అధికార ప్రతినిధి యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జి సుందరపు విజయకుమార్ సమక్షంలో కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ అధికారి పార్టీపై రోజురోజుకీ వ్యతిరేకత పెరుగుతుందని రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు జనసేన పార్టీలో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి పట్టణ అధ్యక్షుడు బోద్దపు శ్రీను, అచ్చుతాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు బయలపూడి శ్రీరామదాసు పైలా రామనాయుడు రాంబిల్లి మండల అధ్యక్షులు పప్పల నూకల దొరల అధ్యక్షుడు లాలం సోమ నాయుడు వీర మహిళ సుందరపు సత్యవతి చొప్ప శీను తోడుపల్లి అప్పారావు గ్రామ కమిటీ సభ్యులు ఇతర నాయకులు జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులై భారీ చేరికలు

### నర్సీపట్నం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం(నాతవరం), జూలై 30, ప్రభాతవార్త



జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పార్టీలోకి భారీ ఎత్తున యువత చేరుతున్నారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. ఆదివారం నాతవరం మండలం గుమ్ముడు గొండ గ్రామంలో దారా అశోక్నాయుడు, తరుణ్ ఆధ్వర్యంలో బిన్ సామాజిక వర్గానికి చెందిన 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా సూర్యచంద్ర వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో జనసేన పార్టీ పుంజుకుంటుందన్నారు. పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలపై నమ్మకంతో యువత భారీగా పార్టీలో చేరుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో పవన కళ్యాణ్ ను ముఖ్యమంత్రిని చేసేలా వీరంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజలకు భరోసా ఇచ్చే పార్టీ ఏదైనా ఉందంటే అది జనసేన పార్టీ మాత్రమేనన్నారు. పవన్ కళ్యాణ్ కష్టపడి సంపాదించిన రూ.30 కోట్లను రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న కౌలుదారులకు ఇచ్చి వారిని ఆదుకున్నారన్నారు. అలాంటి వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంలో అంతా అవినీతి రాజ్యమేలుతుందని దౌర్జన్యాలు పెరిగాయన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం ఇంటికి వెళ్లే సమయం దగ్గరపడిందన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు పోలుపర్తి సూరిబాబు, యూత్ అధ్యక్షులు బైన మురళీ, బల్లా అశోక్, నమ్మి రమణరాజు, శెట్టి తనుజ్, వర్రి అప్పలనాయుడు, పైలపూడి అప్పలనాయుడు, దుర్గాసతీష్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ సంఘటనపై అర్ధ నగ్న ప్రదర్శన



నర్సీపట్నం, జూలై 30, ప్రభాతవార్త

ఆదివారం మధ్యాహ్నం అబిడ్స్ అంబేద్కర్ విగ్రహం వద్ద మణిపూర్‌ను తగల బెడుతున్నారు. ఐక్య రాజ్య సమితి మానవ హక్కుల హై కమిషనర్, సుప్రీంకోర్టు మణిపూర్‌పై స్పందించారు. దేశంలో మానవత్వం ఉన్న ప్రతి వారు కన్నీరు పెట్టుకున్నారు. ఆ రాష్ట్ర బిజెపి ఇంచార్జీ సైతం ఈ విధ్వంసం ఆపాలని మోడీకి విన్నవించేందుకు విఫల యత్నం చేశారు. పార్లమెంటు స్తంభించింది. అయినా మోడీ సైలెంటు గానే ఉన్నారు. మణిపూర్ కుకీల ఆర్తనాదాలు మోడీకి వినబడలేదు. ఆడ బిడ్డలను నగ్నంగా ఊరేగించిన దృశ్యం మోడీకి కనబడలేదు. ఆదివాసీల గోడుపై మోడీ మౌనం వహించారు. విజయసాయిరెడ్డి, వైసిపి ఎంపీలు మోడీ వెంట ఉంటామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మైటిల కొమ్ము కాస్తున్నారు. ఆదివాసిలపై ప్రభుత్వ ప్రోత్సాహక మారణకాండ ఆపాలని రాష్ట్రపతి ముర్ము స్పందించాలి. ఆర్టికల్ 356ను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వంను బర్తరఫ్ చేయాలని మైటీల అరాచకాలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ ఎంపి చెప్పడం సిగ్గుచేటని తెలిపారు. సుప్రీంకోర్టు ఐక్యరాజ్యసమితి ప్రపంచ దేశాలు అన్యాయమని ఘోషిస్తుంటే అక్కడ బిజెపి ప్రభుత్వం మాత్రం స్పందించలేదని తెలిపారు. సిబిఐ ఎంక్వయిరీ వలన అక్కడ ప్రజలకు న్యాయం జరగదని కుట్రలో భాగస్తులైన వారందరినీ ఉరితీయుడు లేదా ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ రోజు వివిధ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నర్సీపట్నం అంబేద్కర్ సర్కిల్ వద్ద జరుగు అర్ధ నగ్న ప్రదర్శనలో నర్సీపట్నం ప్రాంత ప్రజాస్వామ్య వాదులు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రాన్సిస్, ఎల్ ఎల్లాజి, వై.పాపారావు బొట్ట నాగరాజు మట్ల అప్పారావు అల్లంపల్లి ఈశ్వరరావు, మర్ర చంద్రశేఖర్ వెంకటేశ్వర్లు, కొండ్రు అప్పారావు, డాక్టర్ బూసి వెంకటరావు, ఇనపనప్పుల సత్యనారాయణ పాల్గొన్నారు.

## గునుపూడిలో జగనన్న కాలనీ ఏది ఎమ్మెల్యే గారూ...?

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సూర్యచంద్ర

నర్సీపట్నం(నాతవరం), జూలై 30, ప్రభాతవార్త



నాతవరం మండలం గునుపూడి గ్రామంలో జగనన్న కాలనీ ఎక్కడా అని నర్సీపట్నం ఎమ్మెల్యేను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ప్రశ్నించారు. జనసేన పార్టీ ఆదేశాల మేరకు రెండో రోజు ఆదివారం నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ ఆధ్వర్యంలో నాతవరం మండలం గునుపూడి గ్రామంలో జగనన్న కాలనీ లేఅవుట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాటాడుతూ గునుపూడి గ్రామంలో నాలుగేళ్ల కాలం గడుసున్నా జగనన్న కాలనీలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదన్నారు. ఇక్కడ లేఅవుట్ల కోసం ఏర్పడిన స్థల సమస్యను పరిష్కరించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. దీంతో నాలుగేళ్ల కాలంలో గ్రామంలోని పేదలకు ఇల్లు అందించని దాఖలాలు లేవన్నారు. ప్రతీ గ్రామంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని కబుర్లు చెబుతున్నారే కానీ క్షేత్ర స్థాయిలో నిర్మాణాలు మాత్రం జరగని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, అధికారులు స్పందించి ఇక్కడ నెలకొన్న స్థల సమస్యను పరిష్కరించి పేదలకు ఇళ్లను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, సీనియర్ నాయకులు పోలుపర్తి సూరిబాబు, యూత్ అధ్యక్షులు బైన మురళీ, బల్లా అశోక్, నమ్మి రమణరాజు, శెట్టి తనుజ్, వర్రి అప్పలనాయుడు, పైలపూడి అప్పలనాయుడు, దుర్గాసతీష్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే ప్రధాన లక్ష్యం నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమా శంకర్



నర్సీపట్నం, జూలై 30, ప్రభాతవార్త

ప్రజాసంక్షేమమే ప్రధాన లక్ష్యంగా సీఎం జగన్ పాలన అందిస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఆదివారం నర్సీపట్నం మున్సిపాలిటీ 18వ వార్డు బలిఘట్టంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు భారీ ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ లంచాలు, పైరవీలు లేకుండా నేరుగా సంక్షేమ పథకాలను లబ్ధిదారుల ఖాతాల్లోకే జమా చేయడం జరుగుతుందన్నారు. రాజకీయాలకు ఎక్కడా అవకాశం లేకుండా సంక్షేమ పథకాలను అర్హులందరికి అందిస్తున్నామన్నారు. అనంతరం సమస్యలపై ఆరా తీశారు. గత 20 రోజులుగా తాగునీరు బురదగా వస్తోందని కొందరు మహిళలు ఫిర్యాదు చేశారు. మంచినీటి కొళాయిలకు టాప్‌లు వేయాలని కోరారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, 18వ వార్డు కౌన్సిలర్ విజయమాంబ, సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ శెట్టిమోహన్, బలిఘట్టం దేవస్థానం చైర్మన్ శెట్టి చిన్న, నాయకుడు సుర నాయుడు, టౌన్ వైఎస్ ఆర్ అధ్యక్షుడు ఏక శివ, వైఎస్సార్ పార్టీ నాయకులు పెట్ల నాయుడు, ఎండి బాషా, యలమంచిలి నాని, గణమ్మ, చోటి, రోజా, తదితరులు పాల్గొన్నారు.

## అపోలో ఆసుపత్రి వైద్యుల సంఘం ఆధ్వర్యంలో సీలేరులో వైద్య శిబిరం ఏర్పాటు

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ పరిసరాల పరిశుభ్రత పాటించండి : వైద్యులు

గూడెంకొత్తవీధి, జూలై 30 ప్రభాతవార్త



మండలంలో సీలేరు రామాలయం పరిధిలో విశాఖపట్నం అపోలో ఆసుపత్రి వైద్యుల సంఘం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న 315 మందికి వైద్య సేవలు అందించి బీపీ షుగర్ పరీక్షలను నిర్వహించారు. చిరు వ్యాధులతో బాధపడుతున్న వారికి మందులు అందించారు. వైద్యులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ప్రతిరోజు వ్యక్తిగత శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని సూచించారు. న్యూరో ఫిజీషియన్ రాజేష్ వెంకట్, రేడియోలజీ రవివర్మ, వ్యస్కల్ సర్జన్ గణేష్, అంకాలజిస్ట్ సర్జన్ హేమంత్ నాగవర్మ, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ శ్రీనివాస్, ఆర్థోపెడిట్ రాజ్, ఎమర్జెన్సీ మెడిసియన్ ఖాదర్ మస్తాన్ వలి, సౌమ్య, రవి, ఫిజియోథెరపీ అనిల్, నాగేంద్ర, సూపర్‌వైజర్లు వరలక్ష్మి, సిహెచ్ఓ వనజాక్షి పాల్గొన్నారు.

## 3న రాష్ట్ర మన్యం బంద్ విజయవంతం చేయండి : ఆదివాసి సంఘాలు

పాడేరు, జూలై 30, ప్రభాతవార్త

మణిపూర్ ఆదివాసులపై జరుగుతున్న దాడులు అఘాయిత్యాలు అత్యాచారాలు ఆదివాసీ మహిళలకు నగ్నంగా రోడ్డుపై ఊరేగింపులకు వ్యతిరేకంగా ఆగస్టు 3న ఆంధ్రప్రదేశ్ మన్యం రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం, దండకారణ్య విమోచన సమితి, అనుబంధ సంఘాలు, ఆదివాసీ గిరిజన మహిళ సంఘం, సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, గిరిజన సమాఖ్య, ఏఐఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో పిలుపు నిచ్చారు. మణిపూర్ ఆదివాసులపై జరుగుతున్న హింసలో 160 మంది ఆదివాసులు మరణించారని 500 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని 10వేల ఇళ్లులు ధ్వంసం చేశారని 60 వేల మంది ఆదివాసులు పునారవాస కేంద్రాల్లో ప్రాణాలు అరచేతులు పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారని 1200 చర్చీలు ఇళ్లను తగలబెట్టి వందల కోట్ల ఆస్తులు నష్టం కలగజేశారని తక్షణమే మణిపూర్‌లో కుక్కి నాగ తెగల ఆదివాసులకు వారి ఆస్తులకు రక్షణ కల్పించాలని పార్లమెంట్‌లో ఆమోదించిన అటవీ పర్యావరణ సవరణ చట్టం రద్దు చేయాలని ఆంధ్ర రాష్ట్రంలో రద్దు చేసిన జీవో నెం.3 చట్టబద్ధత కల్పించి ఆదివాసులకు నూరుశాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం బోయ వాల్మీకిలకు ఎస్టీ జాబితాలో చేరుస్తామని అసెంబ్లీ తీర్మానం తక్షణమే రద్దు చేయాలని పోలవరం వరద బాధితులకు పునర్వాశ కేంద్రాలు కల్పించి తక్షణ సాయ సహకారాలు అందించాలని నిర్వాసితులకు శాశ్వత పునర్వాసం కల్పించాలని నాన్ షెడ్యూల్ ఆదివాసి గ్రామాలను షెడ్యూల్ గ్రామాల్లో కలపాలని చింతపల్లి అనంతగిరి మండలాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ బందు జరుగుతుందని ఈ బందులో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక ప్రజా సంఘాలు వర్తకులు ఆదివాసి ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ అధ్యక్షులు ధర్మన్న పడాల్ ఉపాధ్యక్షులు సుందర్రావు నరసయ్య దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర అధ్యక్షులు తెలమల రంజిత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్ ఆదివాసి గిరిజన మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.హైమావతి సిఐటియు జిల్లా నాయకురాలు దాసమ్మ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.మాణిక్యం గిరిజన సమాఖ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి, ఎంఎల్ఎల పర్యటనతో వరద బాధితులకు వరిగింది శూన్యం : జడ్ పి టి సి వాళ్ళ రంగారెడ్డి



వి.ఆర్.పురం, జూలై 30, ప్రభాతవార్త

అధికార పార్టీ ఎంఎల్‌సి అనంతబాబు, ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మిల పర్యటనతో వరద బాధితులకు వరిగింది శూన్యమని వి.ఆర్.పురం జడ్‌పిటిసి సభ్యులు, టిడిపి సీనియర్ నాయకులు వాళ్ళ రంగారెడ్డి ఆరోపించారు. ఆదివారం రేఖపల్లిలోని టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బురకా కన్నారావు అధ్యక్షతన టిడిపి మండల కమిటి సమావేశం జరిగింది. సమావేశంలో జడ్‌పిటిసి రంగారెడ్డి, మాజీ జడ్‌పిటిసి ముత్యాల రామారావు, ఆ పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావులు మాట్లాడారు. గత పది రోజులుగా మండల ప్రజలు గోదావరి వరదలకు ఊర్లు ఖాళీచేసి, కొండలు, గుట్టలు, మెరక ప్రదేశాలను ఆశ్రయించి వర్షానికి తడుస్తు, నిత్యావసర వస్తువులు లేక నరకం అనుభగించారన్నారు. వరదలొచ్చిన పది రోజుల తరువాత వచ్చిన ఎంఎల్‌సి, ఎంఎల్ఏ వరద బాధితులకు వంకాయలు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. వరదలొచ్చిన పది రోజులు దాటుతున్నా, ఇంత వరకు వరద బాదితులకు గుడారాలపై కప్పుకోవటానికి బరకాలు, దీపాలు వెలిగించుకోవటానికి కిరోసిన్ ఇవ్వలేకపోవటం ప్రభుత్వ చాతకానితనానికి నిదర్శనమని వారు విమర్శించారు. టిడిపి సీనియర్ నాయకులు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్‌రావు, బూత్ కన్వీనర్ రేవు సింహాచలం, వడ్డానపు సత్యనారాయణ, పెట్ట శివ, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ క్రైస్తవులను, ఆదివాసీలను రక్షించాలి : అల్లూరి మన్య ప్రాంత క్రైస్తవుల డిమాండ్

### మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలని పాడేరులో శాంతి ర్యాలీ



పాడేరు, జూలై 30, ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో దేశ చరిత్రలో ఎప్పుడూ ఎరుగని దుర్మార్గాలను అదుపు చేసి శాంతి నెలకొల్పేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అల్లూరి జిల్లా మన్య ప్రాంత క్రైస్తవ సమాజం డిమాండ్ చేసింది. ఇటీవల మణిపూర్‌లో జరిగిన దుర్మార్గ చర్యలకు నిరసనగా పాడేరు పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిపిడబ్ల్యుఏ), యునైటెడ్ క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ (యుసివైఏ) సంయుక్త ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో మణిపూర్‌లో శాంతి నెలకొనాలని క్రైస్తవులు ఆదివారం భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ప్రేఫర్ మణిపూర్-సేవ్ మణిపూర్ అంటూ నినాదాలు చేశారు. తొలుత పిఎంఆర్సి జంక్షన్ సమీపంలోని చర్చి వద్ద పాస్టర్స్ వి.సామ్యూల్, జి.తిమోతి ప్రార్థన చేయగా, యుసివైఏ ఫౌండర్ అండ్ చీఫ్ రీమాలి జాన్ ప్రారంభ ఉపన్యాసం చేశారు. అనంతరం పాత బస్టాండ్ అంబేద్కర్ జంక్షన్‌కు ర్యాలీగా చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. మానవహారంగా నిలబడి భారతదేశ క్రైస్తవులను, ఆదివాసీలను రక్షించాలని నినాదాలు చేశారు. కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి, రోడ్డుపై మోకాళ్లతో నిలబడి ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ హింసకాండను ఆపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కులం, మతాలు పేరుతో విద్వేషాలు సమాజానికి మంచిది కాదని, మణిపూర్ లో క్రైస్తవులకు, ఆదివా సీలకు రక్షణ కల్పించాలని, ధ్వంసం చేసిన చర్చిలను ప్రభుత్వ సొమ్ముతో పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. పిపిడబ్ల్యుఏ నాయకులు పాస్టర్స్ పి.డేవిడ్ రాజు, పాపిట్ రాజు కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో బిషప్ సిహెచ్. దైవకృప, అల్లూరి జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు టి.లక్ష్మణరావు, పాస్టర్స్ ఎం.బాబురావు, వైవై రత్నం, పి.సాల్మన్, యోబు, డానియల్, యుసివైఏ నాయకులు బి.ఎలీషా రావు, ఎస్.కళ్యాణం, కె.సత్య రావు, సైమన్ సింహాచలం, ఎం.శ్రీనివాసరావు, కె.సుజిత్, డి.రవికుమార్, క్రైస్తవులు పాల్గొన్నారు.

## అనాథ బాలబాలికలకు వంద కేజీలు బియ్యం, రూ.10 వేలు నగదు సహాయం



పాడేరు, జూలై 30, ప్రభాతవార్త

పాడేరు సంతల వ్యాపారస్తుడు మధుమతి రాము, పార్వతి దంపతులు వారి కుమారుడు భరత్ జన్మదినం సందర్భంగా పాడేరులో గల అనాధ బాలబాలికల అనాధాశ్రమానికి 100 కేజీలు బియ్యం, రూ. 10వేల ఆర్థిక సహాయం ఆదివారం నిర్వాహకులకు అందజేశారు. పాడేరు శ్రీ మోదకొండమ్మ వారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఆధ్యాత్మికాసేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## 2వ వార్డు అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశం



భీమునిపట్నం, జూలై 30, ప్రభాతవార్త

జీవీఎంసీ 2వ వార్డు సంతపేట సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై 2వ వార్డు నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 2వ వార్డు ఇన్‌ఛార్జ్ శిల్లా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ మరో కొద్ది నెలల్లో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో 2వ వార్డు నుండి భారీ మెజారిటీ వచ్చే విధంగా విజయకేతనం ఎగురవేయడానికి అందరం కలిసికట్టుగా కష్టపడి పని చేసి స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ రావుకి 175 నియోజకవర్గాల్లో మెజారిటీ వచ్చే మొదటి 5 స్థానాల్లో ఒకటిగా భీమిలి నియోజకవర్గం ఉండాలని ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వార్డులో ఇప్పటికే పార్టీ వార్డు కమిటీలను నియమించడం జరిగిందని అనుబంధకమిటీలను కూడా మరో రెండు రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామాల్లో వాటర్ ప్రత్యేక జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మనమంతా సహకరించవలసిన అవసరం ఉందని తెలిపారు. వార్డులో తదుపరి కార్యక్రమాల కార్యచరణను, సమస్యల పరిష్కారాలను, వార్డులో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు జనరల్ సెక్రెటరీ శిల్లా వంశీ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సీనియర్ నాయకులు చెట్ల ఏల్లయ్య రెడ్డి, వలందపేట గ్రామ పెద్దలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిల్లా సూర్యనారాయణ, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కంచుబోయిన వెంకట్రావు, వైద్య విభాగ అధ్యక్షులు జగన్నాథ ఎల్లాజీ, సీనియర్ నాయకులు చెట్ల నర్సి, సంతపేట రెడ్డికి వీధి సీనియర్ నాయకులు ఉప్పాడ అప్పలరెడ్డి, యువ నాయకులు చెట్ల కొత్తయ్య రెడ్డి, చెట్ల త్రినాథ్ రెడ్డి, వాసుపిల్లి నరేంద్ర, చిల్లా పైడి ఏల్లా, రెండవ వార్డ్ మహిళా అధ్యక్షురాలు చిల్లా ప్రమీల, జీరు పద్మ, సంతపేట యువత తదితరులు పాల్గొన్నారు.

## జల దిగ్బంధంలోని గ్రామాల ప్రజలకు నిత్యావసరాలు అందివ్వాలి : టిడిపి



వి.ఆర్.పురం, జూలై 30, ప్రభాతవార్త

గోదావరి వరదలకు అన్నవరం చప్టా నీట మునిగి, రహదారి సౌకర్యం లేక జల దిగ్బంధనంలో చిక్కుకున్న ఉమ్మడివరం, రెడ్డిగుంపు, కృష్టారం, తమ్మాయిపేట తదిత గ్రామాల్లోని ప్రజలకు సైతం కూరగాయలు, ఇతరాత్రా నిత్యావసరాలు పంపిణీ చేయాలని జడ్‌పిటిసి సభ్యులు వాళ్ళ రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం టిడిపి నాయకుల బృందం గోదావరి వరదకు నీట మునిగిన అన్నవరం చప్టాని పరిశీలించి, ఉమ్మడివరం గ్రామంలో పర్యటించారు. రెండు రోజులుగా రహదారి సౌకర్యం లేక తామంతా నిత్యవసర వస్తువులు, కూరగాయలు అన్నింటికి ఇబ్బంది పడుతున్నామని వారు వాపోయారు. ఈ విషయంపై స్పందించిన జడ్‌పిటిసిపై విధంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, ఆ పార్టీ మండల ప్రధాన కార్యాదర్శి బురక కన్నారావు, నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

## గోదావరి వరద బాధితులకు ఎంపిపి చేతుల మీదుగా కూరగాయల పంపిణి



వి.ఆర్.పురం, జూలై 30, ప్రభాతవార్త

మండలంలోని రామవరం గ్రామ పంచాయితీ పరిధిలోగల, రామవరం, సోములగూడెం, శబరిరాయి గూడెం, కొప్పల్లి, అడవి వెంకన్నగూడెం గ్రామాల వరద బాధితులకు ఆదివారం ఎంపిపి కారం లక్ష్మి చేతుల మీదుగా ప్రభుత్వం నుండి సరఫరా అయిన నిత్యావసర సరుకులు వంకాయలు, బంగాళదుంప, ఉల్లిపాయలను పంపిణీ చేశారు. ఎంపిపి లక్ష్మి, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణలు మాట్లాడారు. గడిచిన పది రోజులుగా గోదావరి వరదలతో ఇళ్ళు మునిగి, రోడ్లు మునిగి ఎటూ వెళ్ళటానికి మార్గాలు లేక, నిత్యావసర సరుకులు లేక సంభందిత గ్రామాల వరద బాదితులు అనుభగించిన నరక యాతన మాటల్లో చెప్పలేనిదన్నారు. ప్రభుత్వం వరద బాధితులకు నష్ట పరిహారం ఇంటికి రూ. 10. వేల చొప్పున తక్షణమే అందివ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు వడ్లది రమేష్, కారం సుందరయ్య, గ్రామ కార్యదర్శి కుకునూరు మురళి, కుకునూరు సుందర రామయ్య, కుంజా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది..

### బాధితులు ఆందోళన చెందవద్దు : ఎంఎల్‌సి అనంతబాబు, ఎంఎల్ఏ ధనలక్ష్మి



వి.ఆర్.పురం, జూలై 30, ప్రభాతవార్త

గోదావరినది వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని, నిర్వాసితులెవరు ఆందోళన చెందవద్దని ఎంఎల్‌సి అనంతబాబు, రంపచోడవరం ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మిలు వరద బాధితులకు భరోసా ఇచ్చారు. ఆదివారం ముంపు ప్రాంతాల పర్యటనకు వచ్చిన ఎంఎల్‌సి అనంతబాబు, ఎంఎల్ఏ ధనలక్ష్మిలు మండలంలోని శ్రీరామగిరి, రాజుపేట, రేఖపల్లి తదితర ముంపు గ్రామాల్లో పర్యటించారు. పునరావాస కేంద్రాల్లో (గుడారా) తలదాచుకుంటున్న బాదితులను పరామర్శించారు. వారి సాధక బాధలను వారు అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులకు వంకాయలు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు పంపిణీ చేశారు. ప్రభుత్వం నుండి అందుతున్న సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యలేమైనా ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకొనిరావాలని, తద్వారా అదికారులతో చెప్పి సమశ్యను పరిష్కరిస్తామన్నారు. ముంపు మండలాల్లో నెలకొన్న పరిస్తితులను ఎప్పుటికప్పుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్తున్నామని, త్వరలోనే వరద బాధితులందరికి నష్టపరిహారం అందించి ఆదుకుంటామన్నారు. పర్యటనలో ఎంఎల్‌సి, ఎంఎల్ఏ వెంట ఎస్‌టి కమీషన్ సభ్యులు చిచ్చడి మురళి, రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు, శ్రీరామగిరి ఆలయ చైర్మెన్ రేవు బాల రాజు, వైసిపి మండల కన్వీనర్ పొడిఎం గోపాల్, నాయకులు బొడ్డు సత్యనారాయణ, ముత్యాల శ్రీను, ముత్యాల మురళి, మాచర్ల గంగయ్య, చిక్కాల బాలు, మాదిరెడ్డి సత్తిబాబు, మాచర్ల వెంగళరావు, చీమల కాంతారావు, మోడెం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జనంతో జనసేన కార్యక్రమం

భీమునిపట్నం, జూలై 30, ప్రభాతవార్త

జనంతో జనసేన కార్యక్రమం నేడు సాయంత్రం అనగా 31న సోమవారం సాయంత్రం 4గం.కు భీమిలి నియోజకవర్గం గొల్లవీధి శ్రీ లక్ష్మి నరసింహస్వామీ దేవాలయం నుండి పాదయాత్ర ప్రారంభం అవుతుందని డా.సందీప్ పంచకర్ల, భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి జనసేన పార్టీ తెలిపారు.

## రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జడ్పిటిసి జనరేటర్ అందజేత



వి.ఆర్.పురం, జూలై 30, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్దానిక జడ్పిటిసి సభ్యులు వాళ్ళ రంగారెడ్డి ఆదివారం వరదలు ముగిసే వరకు జనరేటర్ ఏర్పాటు చేశారు. గోదావరి వరద కారణంగా, విద్యుత్ స్తంభాలు నీటమునిగి, గత పది రోజులుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. దీంతో రేఖపల్లి పిహెచ్‌సి లో విద్యుత్ వెలుగులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న జడ్పిటిసి రంగారెడ్డి జనరేటర్ ఏర్పాటుచేసి, రోగులకు అంధకారం నుండి విముక్తి కల్పించారు. ఈ కార్యక్రమంలో రేఖపల్లి వైద్యాధికారి డా.ధనలక్ష్మి, మాజీ జడ్పిటిసి సభ్యులు ముత్యాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ రైట్స్ డే పై పబ్లిక్ మీటింగ్

భీమునిపట్నం, జూలై 30, ప్రభాతవార్త



భీమునిపట్నం యందు రెల్లివీధిలో భీమిలి సి.ఐ. రమేష్ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే గురించి పబ్లిక్ మీటింగ్ కండక్ట్ చేయడం జరిగింది. ఈ మీటింగ్‌లో భాగంగా పబ్లిక్‌కి మనం పౌర హక్కులను ఎలా వినియోగించుకోవాలని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు ఏమిటి? అలాగే డా.బి.ఎం.బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కులు, అన్‌టచ్‌బిలిటీ గురించి అలాగే చట్టం కల్పిస్తున్న హక్కులను ఎలా ముందుకు తీసుకుని వెళ్లాలని అలాగే చట్టం కనిపిస్తున్న హక్కులను ఎవరైనా దుర్వినియోగ పరిస్తే చట్టరీత్యా ఎటువంటి చర్యలు ఉంటాయి అనే దానిపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే అక్కడ ఉన్న యూత్ అందరికీ కూడా ఎటువంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని వారు మంచి భవిష్యత్తుతో మెలగాలని సిఐ రమేష్ చెప్పడం జరిగింది.

## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు విశేష స్పందన



మాధవధార, జూలై 30, ప్రభాతవార్త

ఎంవీపీ కాలనీలోగల ఐ.ఐ.ఎ.ఎం.క్యాంపస్ లో స్టార్ హాస్పిటల్స్, మెగాస్టార్ చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలలో వందలాది మంది పాల్గొనగా అవసరమైన నాలుగు వందలకు పైగా క్యాన్సర్‌కి సంబంధిత స్క్రీనింగ్, రక్త పరీక్షలను నిర్వహించి క్యాన్సర్ పైగల అపోహలను తొలగించి చక్కటి అవగాహన కల్పించారు. విశేష స్పందన లభించిన ఈ వైద్య శిబిరంలో తమకు సహకరించిన వాకర్స్ ఇంటర్నేషనల్ యూత్ చైర్‌పర్సన్, యూనివర్సల్ యూత్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపాటి వంశీకృష్ణ వర్మని అలాగే వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాస్ రాజులను స్టార్ హాస్పిటల్స్, హైదరాబాద్ వైద్య బృందం, చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ నిర్వా హకులు అభినందించారు.

## మత్స్యకారులకు న్యాయం చేయండి : జాతీయ మత్స్యకార సంఘ నాయకులు

నక్కపల్లి, జూలై 30, ప్రభాతవార్త



బాపట్ల జిల్లా రామాపురంలో మత్స్యకారులకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలనీ జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు అన్నారు. ఆదివారం రాజయ్యపేటలో స్థానిక విలేఖరులుతో మాట్లాడుతూ రామాపురంనకు చెందిన 160మంది మత్స్య కారులను పోలీస్ స్టేషన్లో ఉంచి కుమ్మేసారని వృద్ధులన్న కనికరం కూడా రక్షకభటులలో లేకపోయిందని మంత్రి అప్పలరాజుకు తెలియచేసినట్లు మోసా తెలిపారు. చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా లేనిపోని కేసులు బనాయించారని కళ్ళకు గంతలు కట్టి చితకబాదినట్లు వారు తెలిపారనీ అన్నారు. పిల్లతల్లిని గర్భవతిని కొట్టికారాగారంలో పెట్టారని మత్సకారులపై పోలీసులకు ఎందుకీ కక్ష అన్నారు. 40రోజులకు పైబడి విడతలుగా బెయిల్ ఇస్తున్నారని కొంతమంది జైలులో మరికొంతమంది పారిపోయి ఇతర గ్రామాలల్లో తలదాచుకుంటున్నట్లు తెలిపారు. ఈనేపద్యంలో జాతీయ మత్సకార సంఘం తరుపున ఢిల్లీ హ్యూమన్ రైట్సు కమీషన్‌కు తెలియచేశామని దీంతో కమీషన్ కేసు రిజిష్టర్ చేసినట్లు తెలిపారు. రామపురం మత్స్యకారులకు న్యాయం చేయాలనీ లేనియెడల మత్స్యకారులు పార్టీలకు అతీతంగా ఏకమై ఉద్యమం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఆనకాపల్లి జిల్లా అధ్యక్షులు కొవిరి వెంకటేష్, బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు పి.సంతోష్, పాయకరావుపేట నియోజకవర్గ నాయకులు పిక్కి కోదండరావు, పిక్కి సత్తియ్య, మడదా రాంబాబు, సిరిపల్లి అప్పలరాజు, వాసుపల్లి శివ, పిక్కి కోదండరావు(బుజ్జి), కొవిరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీరం నరసింహమూర్తిని అభినందించిన మాజీ ఎమ్మెల్సీ డివిఎస్

కోటవురట్ల,జూలై 30, ప్రభాతవార్త



నక్కపల్లి మండల వైకాపా అధ్యక్షులుగా ఎన్నికైన సీరం నరసింహమూర్తిని మాజీ ఎమ్మెల్సీ డివి సూర్య నారాయణ రాజు అభినందించారు. ఆదివారం డివి సూర్యనారాయణ రాజును మర్యాద పూర్వకంగా సీరం నరసింహమూర్తి కలిశారు. ఈ సందర్భంలో పార్టీ కోసం కష్టపడండని మా ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుదని నరసింహ మూర్తికి డివి చెప్పారు. డి.వి. సూర్యనారాయణ రాజును కలసిన వారిలో సింహాచల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ప్రత్యేక ఆహ్వానితులు జనపరెడ్డి శేషారత్నం, సీనియర్ వైకాపా నాయకులు లొడగల చంద్రరావు గొర్ల నరసింహమూర్తి, ఎలమంచిలి తాతబాబు, గొర్ల నాగ అప్పలరాజు, అల్లు రమణ తదితరులు ఉన్నారు.

## సీరం నరసింహమూర్తిని అభినందించిన ముస్లిం యువకులు

నక్కపల్లి, జూలై 30, ప్రభాతవార్త



నక్కపల్లి మండల వైకాపా అధ్యక్షులుగా ఎన్నికైన సీరం నరసింహమూర్తిని మండలంలోని పెద్ద బోదిగల్లం గ్రామానికి చెందిన సర్పంచ్ ఆధ్వర్యంలో ముస్లిం యువకులు అభినందించారు. ఆదివారం నక్కపల్లిలో ఉన్న నరసింహమూర్తి తోట వద్ద కలసి అభినందనలు తెలిపారు. అందరం కలిసికట్టుగా గ్రూపులకు అతీతంగా పార్టీ కోసం పనిచేద్దామని, సీనియర్లు గౌరవిద్దామని, 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గొల్ల బాబురావును గెలిపించుకుందామని వాళ్లతో చర్చించారు. నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, గొర్ల నాగ అప్పలరాజు, అల్లు రమణ తదితరులు ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం

మాడుగుల, జూలై 30, ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో ఆదివారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన శిక్షణ నిర్వహించారు. ఏపీసీఎన్ ఎఫ్ మండల ఇన్‌చార్జ్ గండి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సిబ్బంది రైతులు పండించే పంటలకు కావలసిన ఎరువులు పురుగు మందులు సిబ్బంది ప్రకృతి వనరులతో అనగా వేప, కానుగ, సీతాఫలం, వావిలాకు, ఉమ్మెత్త, మారేడు, జామ, నేలవేము, ఉమ్మెత్త ఆకు, అత్తికోడలు, కాకర, తదితర వాటితో కషాయం తయారు చేయడం వంటి వాటి గురించి అలాగే పచ్చిమిర్చి, వెల్లుల్లి, పొగాకు, ఆవు మూత్రం, ఆవుపేడ, ఇంగువ, ప్రకృతిలో దొరికే వనరులతో, పంటలకు వ్యాపించే చీడపీడలు, నివారణకు కావలసిన కషాయాలు, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నాస్త్రం, దశపర్ణి, పేడమూత్రం ఇంగువ ద్రావణం, అలాగే, మీనామృతం, అగారా చేప బెల్లం ద్రావణాలు, తయారు చేయడం జరిగింది. రైతులకు తక్కువ ఖర్చుతో ప్రకృతిలో దొరికే వనరులతో తయారు చేసి రైతులకు ఖర్చు తగ్గించడం, మంచి ఆరోగ్యకరమైన పంటలు పండించవచ్చని, దిగుబడి పెరగడానికి గ్రామంలో ఏఒక్క రైతు కెమికల్ ముందులు, ఎరువులు, వాడకుండా రైతులకు కావాల్సిన ఎరువులు, కషాయాలు, ద్రావణాలు తయారు చేసి ప్రకృతి వ్యవసాయ వనరులకేంద్రంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తయారుచేసి చూపించారు.



ప్రతిష్టాత్మకంగా విశాఖలో ఆదివారం చేపట్టిన మెగాస్టార్ చిరంజీవి అధ్యర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లను క్షుణ్ణంగా ఫ్యాన్స్ తరపున పరిశీలిస్తున్న ఉత్తరాంధ్ర మెగా ఫ్యామిలీ యూత్ లంక శ్రీనివాసరావు ఉన్న దృశ్యం. (విశాఖపట్నం- ప్రభాతవార్త)

## ఇంటింటికి ఓటరు సర్వే



నక్కపల్లి, జూలై 30, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మంగా కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు జరుగుతున్న ఓటరు జాబితాల పరిశీలన విషయమై ఇంటింటికి బిఎల్వోలు పంచాయితీ సిబ్బంది సంబంధిత రెవెన్యూ సిబ్బంది వెళ్తున్నారు. ఈ మేరకు రాజయ్యపేటలో ఆదివారం తహశీల్దారు అంబేద్కర్ ఆధ్వర్యంలో ఇంటింటికి జాబితాలో ఆధారంగా పరిశీలించారు. ఆయా పోలింగ్ బూతులు ఓటరు వివరాలను జాబితాల వారీగా పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ రాజకీయ పార్టీ నాయకులు పిక్కి గంగరాజు, కోదండరావు, సిరిపల్లి అప్పలరాజు, వాసుపల్లి శివాజీ లతోపాటు మిగతా పార్టీల నాయకులతో కలసి పరిశీలించారు. ఓటరు జాబితాలో ఉన్న పేర్లు ఆ ఇంట్లో నివసిస్తున్న వారి పేర్లు సక్రంగా ఉన్నాయా లేదా అనేది పరిశీలిస్తున్నారు. ఒకవేళ ఇంటికి సంబంధించిన వారి పేర్లు వేరే చోటు ఉంటే ఒకచోట తీసుకొచ్చే ప్రక్రియ కూడా చేస్తున్నామని వారి వివరించారు. అర్హత కలిగిన వారు ఓటరు నమోదు చేయించుకోవచ్చని కొన్ని గ్రామాల్లో పర్యటించిన తహశీల్దార్ అంబేద్కర్ వారికి తెలియజేశారు. ఆయనతోపాటు వీఆర్వో కామరాజు, రమేష్, కొప్పిశెట్టి చిట్టిబాబు, రాజబాబు, రాంబాబు, మూర్తి, మడత రాంబాబు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

## జగనన్న సురక్ష ప్రజలకు ఎంతో ఉపయోగపడింది

### ధృవపత్రాలపై అవగాహన కలిగింది : ప్రత్యేక అధికారి త్రినాధరావు

నక్కపల్లి, జూలై 30, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు అవసరమైన సేవలను ఏ విధంగా అందించవచ్చు అనే విషయంపై ప్రతిష్టాత్మంగా ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని మండల పరిషత్ ప్రత్యేక అధికారి, ఏపిఐఐసి జోనల్ అధికారి త్రినాధరావు ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు. నక్కపల్లి మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం అప్పట్లో ఉన్న ఎండిఓ దెందు కూరు సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్, ఈవోపీఆర్డి వెంకట్ నారాయణ, డిటి నీరజ, ఎండిఓ శ్రీనివాసరావు పలు శాఖలకు సంబంధించిన అధికారులు, సచివాల సిబ్బంది, రెవెన్యూ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్లు అందరు భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. ప్రధానంగా వివిధ కార్యక్రమాలకు ఉపయోగపడే ధృవపత్రాలు ఏ విధంగా తీసుకోవచ్చు అనే విషయంపై పూర్తిస్థాయిలో గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించగలిగామని అన్నారు. ఈ జగనన్న సురక్ష ప్రజాప్రతినిధులతోపాటు అందరూ భాగస్వామ్యంతో 22 సచివాలయ పరిధిలో 27, 422 గృహాలు ఉండగా 20వేల 684 గృహాలను సందర్శించడం జరిగిందని, వాలంటీర్ యాప్ ద్వారా అవసరమైన దరఖాస్తులను నమోదు చేయడం జరిగిందని చెప్పారు. వివిధ విభాగాలకు చెందిన ధృవపత్రాలకు 15,371 దరఖాస్తులు పొందేందుకు దరఖాస్తు చేసుకొనగా 14,945 మందికి అర్హులుగా గుర్తించి ప్రభుత్వ పథకాలు అవసరమైన ధృవపత్రాలను అందజేశామని చెప్పారు. కేవలం 193 దరఖాస్తుల మాత్రమే తిరస్కరించామని రెవెన్యూకి సంబంధించిన దరఖాస్తులు స్వీకరించామని అవసరమైన వాటిని సకాలంలో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జూలై 1 నుంచి 24వ తేదీ వరకు జరిగిన సభల్లో ఎక్కువ మంది ప్రజలను కలుసుకోవడం ఎంతో ఉపయోగపడిందని చెప్పారు.

## విద్యుత్ షాక్‌తో ఒక వ్యక్తి మృతి



మాడుగుల, జూలై 30, ప్రభాతవార్త

విద్యుత్ షాక్‌తో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం వీరవిల్లి బ్రిడ్జి వద్ద చోటు చేసుకుంది. గ్రామస్తులు అందించిన సమాచారం ప్రకారం పోతనపూడి గ్రామానికి చెందిన ముచ్చకర్ల రామానాయుడు ఆదివారం ఉదయం వీరవల్లి బ్రిడ్జి వద్ద విద్యుత్ స్తంభంపై చేయి వేసిన వెంటనే విద్యుత్ షాకుకు గురైనట్టు చెప్పారు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ సమయంలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా అవుతున్నట్టు తెలిసింది. అయితే ఈ సంఘటన ఎలా జరిగింది.. ఏం జరిగింది అన్నదానిపై విచారణ జరపాలని విద్యుత్ అధికారులు మాడుగులు పోలీసులకి ఫిర్యాదు చేశారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.

## ప్రతిభావంతులకు బిగ్ హెల్ప్

చోడవరం, జూలై 30, ప్రభాతవార్త



ప్రతిభావంతుల్కైన పేద విద్యార్థులకు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ పెద్ద సాయమే చేసింది. చోడవరం మండలం లక్ష్మీపురం జెడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న 13మంది పిల్లలకు ఆదివారం ఆ సంస్థ ఎఫ్ఏ (ఫార్మేటివ్ అసైన్‌మెంట్) పుస్తకాలు పంపిణీ చేసింది. స్కూల్ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ (పీసీసీ) ఏవీ జగన్నాథరావు, సాంఘిక శాస్త్ర టీచర్ గౌరీ శంకర్, గణిత ఉపాధ్యాయులు డి.కొండలరావుతో పాటు ఎం. విద్యా సాగర్, జి.సత్యనారాయణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.వీ.లక్ష్మి తదితరుల సమక్షంలో వీటిని విద్యార్థులకు అందజేసి ఆ సంస్థ ప్రతినిధి చాంద్ పాషా మన్ననలు పొందారు.

## ప్రకృతి వ్యవసాయంతో పురుగుల నివారణకు దశ పత్ర కషాయం

చోడవరం, జూలై 30, ప్రభాతవార్త



చోడవరం మండలం దామనపల్లి గ్రామంలో ఎన్‌పిఎం షాపు దగ్గర ఆదివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం మండల ఇన్‌చార్జ్ ఎల్ సన్నీ బాబు మాట్లాడుతూ పంటలపై వచ్చే అన్ని రకాల చీడ పీడలను అరికట్టేందుకు పది రకాల ఆకులు 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల దేశి ఆవు మాత్రం, 1/2 పసుపు,1/2 కేజీ అల్లం,15 గ్రాముల ఇంగువ,కేజీ పొగాకు పొడి ఒక కేజీ పచ్చిమిర్చి, 1/2 వెల్లుల్లి ముద్ద కలిపి 35 నుంచి 40 రోజులు మురగపెట్టి తయారైన కషాయాన్ని 8 లీటర్లలో 200 లీటర్ల నీటిలో కలిపి అన్ని రకాల పురుగులను అరికట్టడానికి పంటపై పిచికారి చేయాలి. దీనివలన రైతుకు రసాయనాల ఖర్చులు తగ్గడంతోపాటు ఆరోగ్యకరమైన పంట వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్ పి పద్మ రైతులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి భారీ చేరికలు.. కండువా కప్పి ఆహ్వానించిన రాయిపురెడ్డి కృష్ణ

మాడుగుల, జూలై 30, ప్రభాతవార్త



మాడుగుల మండలం జాలంపల్లి పంచాయితీ రావిపాలెం గ్రామంలో ఆదివారం మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ, హరేరామ్, వెంకటేష్ వర్మ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో భారీ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కృష్ణ వారందరినీ పార్టీలోకి ఆహ్వానించి కండువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో రావిపాలెం గ్రామ పెద్ద మారయ్య మాట్లాడుతూ గ్రామంలో పలు సమస్యలను జనసేన పార్టీ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపరెడ్డి కృష్ణ మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గంలో అధికారం లేకపోయినా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని రానుని ఎన్నికల్లో జనసేన పార్టీకి ఒక్క అవకాశం మాడుగుల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని. కాబట్టి ఒక్క అవకాశం ఇవ్వవలసిందిగా గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో హరేరామ్, గుమ్మడి అప్పారావు. బొడి శ్రీనివాస్, రామి శ్రీనివాస్, బచ్చల వెంకీ, బచ్చల రాము, బచ్చల రవి, కవ్వల రాజు, నల్లి పవన్, మాడుగుల మండల జనసేన నాయకులు ఘట్టా రామారావు, కోన శ్రీను, గుమ్మాల నానాజీ, రామ కృష్ణ, కాలింగి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## స్వల్పంగా తగ్గుముఖం పట్టిన గోదావరి

### కొనసాగుతున్న మూడవ ప్రమాద హెచ్చరిక

### -పునరావాస కేంద్రాల్లో, రోడ్డు ప్రక్కన గుడారాల్లో తలదాచుకుంటున్న బాధితులు

### -మండలంలో ముంపు బారిన పడిన 48 గ్రామాలు



కూనవరం, జూలై 30, ప్రభాతవార్త

గోదావరి వరద కూనవరంలో మూడవ ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తూనే స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. ఆదివారం సాయంత్రం 56 అడుగుల వద్ద అత్యంత ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తూనే కేవలం ఆరు పాయింట్ మాత్రమే తగ్గింది. ఎగువ ప్రాంతమైన భద్రాచలంలో 56.1 అడుగుల నుండి 51 అడుగులకు చేరుకుని ఐదు అడుగులు తగ్గడం జరిగింది. స్థానికంగా పోలవరం కాపర్ డ్యాం కారణంగాస్వల్పంగా తగ్గడం జరుగుతుంది. మండలంలోని మొత్తం 48 గ్రామాలు ముంపు బారిన పడ్డాయి. అధికారికంగా 27 పునరావాస కేంద్రాల్లో బాధితులు ఇవి కాక అనధికారికంగా వివిధ గ్రామాల్లో ఎత్తయిన ప్రాంతాలలోబాధితులు తలదాచుకుంటున్నారు. శబరి పరివాహక ప్రాంతాల్లోని గ్రామాలైన శబరి కొత్తగూడెం, కోన్దాజు పేట, చిన్నార్కూర్, శ్రీరాంపురం, వెంకన్నగూడెం, పంద్రాజుపల్లి, జీన్నెలగూడెం గ్రామాల ప్రజలు రోడ్డు ప్రక్కన గుడారాలు వేసుకుని తలదాచుకుంటున్నారు. వందలాది ఇండ్లు వరద నీటిలో మునిగిపోయి ఉన్నాయి. గ్రామానికి గ్రామానికి మధ్య పూర్తిగా రహదారులు మూసుకుపోయాయి. అధికార యంత్రాంగం సహాయక చర్యలను ముమ్మరం చేశారు. గతవారం రోజులుగా పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న బాధితులు దుర్భర జీవితాన్ని కొనసాగిస్తున్నారు. రోడ్డు ప్రక్కన గుడారాల్లో తలదాచుకుంటున్న బాధితులకు విద్యుత్ సౌకర్యం లేక బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. వరద సహాయక చర్యలు బాధితులకు ముమ్మరంగా చేపట్టాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అన్ని గ్రామాల్లో సోమవారం నుండి నిత్యావసర వస్తువులు, పాలు పంపిణీ చేయడం జరుగుతుందని, గత రెండు రోజులుగా గ్రామ వాలంటీర్ల ద్వారా నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు స్థానిక తహశీల్దార్ అనసూయ తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అందించే సహాయంతో పాటు ఈ విపత్కర పరిస్థితుల్లో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి బాధితులకు తమవంతు సహాయాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నాడు.. నేడు రోడ్డు పరిస్థితి.. విద్యార్థుల అవస్థలు చూసి చలించిన దాతలు



చోడవరం, జూలై 30, ప్రభాతవార్త

నిత్యం పాఠశాలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు చూసి చలించి పోయి విషయం తెలుసుకున్న మాకవర పాలెం గ్రామానికి చెందిన రవికుమార్ బృందం ఆ రోడ్డు మార్గాన్ని ఆదివారం పరిశీలించి క్రషర్ మట్టితో సరి చేయించారు. దీంతో బాలికల పాఠశాలకు నిత్యం రాకపోకలకి విద్యార్థులకు అవస్థలు తగ్గాయని చెబుతున్నారు. చోడవరం కొత్తూరు జంక్షన్ ప్రాంతంలో పిఎస్ పేట రోడ్డులో గల రహదారి గుంతలమయం కావడంతో వర్షాకాలంలో ఆ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు అటుగా రాకపోకలు సాగించే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవి. ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడంలేదని మండి పడ్డారు. ఈ మధ్యకాలంలో కురుస్తున్న వర్షాలతో ఆ రహదారి చెరువులు మాదిరిగా తయారైంది. దీంతో విద్యార్థుల అవస్థలు ఎక్కువైన నేపథ్యంలో కొందరు దాతలు ముందుకు వచ్చి తాత్కాలిక ఉపశమనం కలిగించే విధంగా చర్యలు చేపట్టారు. దీంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## ప్రకృతి అందాలకు సిరి..... విశాఖ కైలాస గిరి

విశాఖపట్నం, ప్రభాతవార్త

మీరు ప్రకృతి ప్రేమికులైతే కైలాసగిరి మీకు మరచిపోలేని అనుభవాలను పంచుతుంది. విశాఖపట్టణానికి పర్యాటక మణిహారంగా భాసిల్లుతున్న కైలాస గిరికి మరో పేరుకూడా ఉంది. ఇది చాలా మందికి తెలియని ఓ నిజం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక ఆకర్షణ కలిగిన నగరంగా విశాఖపట్నంకు ప్రత్యేక గుర్తింపు ఉంది.దీనికి కారణం ఇక్కడ ఉరే పర్యాటక ప్రదేశాలే అని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నగరంలో అడుగు పెట్టింది మొదలు తిరుగు ప్రయాణం అయ్యే వంకూ ఇక్కడ సందర్శించే అనేక ప్రదేశాలు టూరిస్టులకు ఎన్నో మరపురాని జ్ఞాపకాలను అందిస్తాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కైలాసగిరి ఒకటే. పేరుకు తగినట్టే భువిపై ఉన్న కైలాసంలా ఈ ప్రాంతం అనిపిస్తుంది. విశాఖ నగరానికి ప్రధాన ఆకర్షణగా, ఏ మూల నుంచి చూసినా కనిపించే విధంగా ఈ పర్వత ప్రాంతం ఉంటుంది.

### కైలాస గిరికి మరో పేరు ఉందని తెలుసా?

విశాఖ కైలాసగిరికి దేశ, విదేశీ పర్యాటకుల తాకిడి ఎప్పుడూ అధికంగా ఉంటుంది. అంతగా దేశ వ్యాప్తంగా ఈ ప్రాంతం పేరుగాంచింది. అయితే కైలాసగిరికి మరో పేరుకూడా ఉంది. అదే థామస్ ఫొల్లీ. ఇది చాలా మందికి తెలియని విషయం. విశాఖపట్నం జిల్లాలో స్కాటిష్ జడ్జి అయిన జాన్ రెయిడ్ థామస్ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది. 1830 కాలంలో ఆయన ఇక్కడ బంగ్లాను నిర్మించి నివాసం ఏర్పరుచుకున్నట్లు విశాఖపట్నం జిల్లా గెజిటీర్ ద్వారా తెలుస్తుంది. ఆయన తరువాత అనేక మంది బ్రిటిష్ అధికారులు ఈ ఆశ్రయాన్ని వినియోగించుకున్నారు. దీంతో ఈ ప్రాంతం థామస్ ఫొల్లీగా అప్పట్లో ప్రసిద్ధి చెందింది. కైలాసగిరి ప్రకృతి అందాలు ఎంతటి ఎరినైనా ముగ్ధులను చేస్తాయనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

### కోర్కెలు తీర్చే కైలాస నాథుడు

కైలాస నాథుడి ఆలయం వలన ఈ ప్రాంతానికి కైలాసగిరిగా పేరు వచ్చిందని చెబుతారు. ఓంకార స్వామీజీ అనే వ్యక్తి తన తపో శక్తిని ధారపోసి 1951 జనవరి 21న కైలాస నాథుని శివలింగాన్ని ప్రతిష్ట చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఇక్కడ పరమశివుణ్ణి మనసారా ఏదైనా కోరుకుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. ఈ ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేసి కోరిక కోరుకోవాలి. ఆ కోరిక నెరవేరిన తరువాత మళ్లీ 108 ప్రదక్షిణలు చేయాలని ఆలయం వద్ద భక్తులకు సూచిస్తారు.

### తెలుగు చరిత్ర తెలిపే తెలుగు మ్యూజియం

కైలాస గిరిపై పర్యాటకును ఆకర్షించే ప్రదేశాల్లో తెలుగు మ్యూజియం ఒకటి. తెలుగు జాతి చరిత్ర. సంస్కృతి సాంప్రదాయాల గురించి ఇక్కడ ప్రదర్శిస్తారు. కొండపై 6 ఎకరాల స్థలంలో ప్రపంచ తెలుగు సూఖ్య వారు విశాఖ నగర అభివృద్ధి సంస్థ సహకారంతో 2016 నవంబర్ 19న తెలుగు సాంస్కృతిక నికేతనం (తెలుగు మ్యూజియం)ను ఏర్పాటు చేశారు. భావి తరాలకు తెలుగు భాష, సంస్కృతిని పదిలపరిచే వేదికగా దీనిని చెబుతారు. ఈ సౌండ్ మరియు లైట్ మ్యూజియంలో సినీ నటుడు సాయి కుమార్ గొంతుతో కూడిన తెలుగు చరిత్ర ఆడియోను, చరిత్రలోని వివిధ ఘట్టాలను ప్రదర్శిస్తారు. తెలుగు, ఆంగ్ల భాషల్లోనూ ఈ ప్రదర్శన ఉంటుంది. మ్యూజియంలోకి ప్రవేశించిన వెంటనే దివంగత మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు ఎన్టీఆర్ విగ్రహం కనిపిస్తుంది. అక్కడి గోడలపై తెలుగు జాతి ఔన్నత్యాన్ని ఇనుమడింప జేసిన ప్రముఖుల జనన, మరణ తేదీలతోకూడిన చిత్రాలనుకూడా ఏర్పాటు చేశారు. తెలుగు వైభవాన్ని కళ్లకు కట్టే ఓ అద్భుత ప్రదేశంగా తెలుగు మ్యూజియం పర్యాటకులను ఆకట్టుకుంది.

### వినోదానికి కేరాఫ్

విశాఖ కైలాసగిరిని వినోదానికి కేరాఫ్‌గా చెబుతారు. సముద్ర మట్టానికి 360 అడుగుల ఎత్తులో 380 ఎకరాల విస్తీర్ణంలో విసరించి ఉన్న ఈ ప్రదేశంలో పర్యాటకులు ఎంతో అమూల్యమైన సమయాన్ని గడుపుతారు. ఎత్తైన తెల్లని శివపార్వతుల విగ్రహ రూపాలు టరిస్టులను విపరీతంగా ఆకట్టుకుంటాయి. ఇక్కడ ఫొటోలు దిగేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. 2014లో వచ్చిన హుద్ హుద్ తూఫాన్‌లో కైలాసగిరిలో అనేక ప్రదేశాలు దెబ్బతిన్నా ఈ శివ పార్వతుల విగ్రహాలు మాత్రం చెక్కు చెదరకపోవడం విశేషం. కైలాసగిరిలో వివిధ పర్యాటక ఆకర్షణలను వీక్షించేందుకు టాయ్ ట్రైన్ అందుబాటులో ఉంటుంది. ఇందులో ఏసీ, నాన్ ఏసీ అనే రెండు విభాగాలు ఉంటాయి. ఏసీ బోగీల్లో పెద్దలకు రూ.110, పిల్లలకు (4 నుంచి 8 సంవత్సరాల లోపు) రూ.80, నాన్ ఏసీ బోగీల్లో పెద్దలకు రూ.80, పిల్లలకు రూ.50లు, రుసుము వసూలు చేస్తారు. కుటుంబ సభ్యులు, పిల్లలు, స్నేహితులతో కలిసి ఇందులో సరదాగా షికారు చేయడం ఎంతో బాగుంటుంది.

కైలాస గిరిలో పిల్లలకోసం ప్రత్యేక పార్కులు, ఆట ఎరికరాలు అందుబాటులో ఉంటాయి. గుర్రపు స్వారీను కూడా ఇక్కడ ఎంజాయ్ చేయవచ్చు. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరినీ ఆకర్షించే అమ్యూజ్‌మెంట్ పార్క్ మరో అదనపు ఆకర్షణ. ఇందులో పెద్దలకురూ.40, పిల్లలకు రూ. 20 (3 ఏళ్ల లోపు) ప్రవేశ రుసుము వసూలు చేస్తారు. వాతావరణ విషయాలను తెలుసుకునే డాప్లర్ వెదర్ రాడార్ స్టేషన్‌నుకూడా కైలాసగిరిలో పర్యాటకులు వీక్షించవచ్చు. పార్క్ ముందు భాగంలో ఉండే టైటానిక్ వ్యూ పాయింట్ నుంచి సాగర తీర అందాలను చూడడం ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. వేసవి కాలం, శీతాకాలం సమయాల్లో కైలాసగిరికి టూరిస్టుల తాకిడి అధికంగా ఉంటుంది. కైలాస గిరి మెట్ల మార్గం, రోడ్డు మార్గం, రోప్ వే మార్గం ద్వారా పర్యాటకులు చేరుకోవచ్చు. వీటిలో రోప్ వే ప్రయాణం టరిస్టులకు మరపురాని విధంగా ఉంటుంది. నగర అందాలను వీక్షిస్తూ సాగే ఈ ప్రయాణాన్ని పర్యాటకులు తప్పక ఆస్వాదించి తీరాలి. ఇందులో రానూ పోను పెద్దలకు రూ.75, పిల్లలకు రూ.40 రుసుము వసూలు చేస్తారు.

### ఎలా చేరుకోవాలి...

విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి 10.5 కిలోమీటర్లు. రైల్వే స్టేషన్ నుంచి 11.7 కిలోమీటర్లు, ఎయిల్ పోర్ట్ నుంచి 18 కిలోమీటర్ల దూరంలో కైలాసగిరి పర్యాటక ప్రాంతం ఉంటుంది. ఇక్కడికి పర్యాటకులు బస్సు, ఆటో, క్యాబ్ రవాణా ద్వారా సులభంగా చేరుకోవచ్చు.

కైలాస గిరి భారత దేశంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో ఉన్న ఒక కొండపైన ఉన్న ఉద్యాన వనం. ఈ పార్క్ విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ చేత అభివృద్ధి చేయబడింది. ఇది 380 ఎకరాల (150 హెక్టార్లు) భూభాగం, ఉష్ణమండల చెట్లతో కప్పబడి ఉంటుంది. 360 అడుగుల (110 మీ.) వద్ద ఉన్న కొండ, విశాఖపట్నం పట్టణాన్ని విస్తరిస్తుంది.

2003లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కైలాసగిరిని ఉత్తమ పర్యాటక ప్రదేశంగా గుర్తించింది. సగటున, సుమారు మూడు లక్షల మంది భారతీయ, విదేశీ పర్యాటకులు ప్రతి సంవత్సరం ఈ ఉద్యానవనాన్ని సందర్శిస్తారు. వాతావరణాన్ని కాపాడటానికి, వుడా ఈ కొండను ప్లాస్టిక్ రహిత మండలంగా ప్రకటించింది. ఒక కేబుల్ కారులో కొండ పైభాగానికి చేరుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో ఇది మొదటిది.

## మహా కాలభైరవ స్వామి దర్శనం.. పవిత్రం

విశాఖపట్నం, ప్రభాతవార్త

సింహాచలంలో భైరవకోనలో కాలభైరవస్వామి దర్శనం సర్వ పాప నాశినిగా భక్తులు భావిస్తారు. కాలభైరవా నమోస్తుతే... కాశీ విశ్వేశ్వరా నమో స్తుతే... ఈ కాలభైరవ స్వామి పుట్టుకకు సంబంధించిన ఆసక్తికరమైన కథ శివపురాణం ద్వారా తెలియవచ్చినది.

### కాలభైరవ ఆవిర్భావం...

ఒకసారి శివుడు బ్రహ్మలు మాట్లాడుకుంటున్నారు. ఆ మాటలు కాస్తా వాదోపవాదాలుగా మారాయి. బ్రహ్మదేవుడు నేను సృష్టికర్తను... పరబ్రహ్మ స్వరూపుడను.. నేను చెప్పినట్లుగానే మీరంతా నడుచుకోవాలి... అన్నాడు. దానికి శివుడు సమ్మతించలేదు. దాంతో వారి మధ్య వాదం పెరిగింది. బ్రహ్మదేవుడు శివుని తూలనాడడం ప్రారంభించాడు. శివుడి కోపం పట్టలేక హూంకరించాడు. ఆ హూంకారం నుంచి ఒక భయంకరమైన రూపం ఆవిర్భవించింది. మహోన్నత కాయముతో మూడు నేత్రాలతో, త్రిశూలము, గద, ఢమరుకం వంటి ఆయుధాలను చేతులతో ధరించి కనిపించిన ఆ మహోన్నత రూపమే శ్రీ కాలభైరవుడు. హూంకారంతో జన్మించిన కాలభైరవుడు తన జననానికి కారణం చెప్పమిన శివుడ్ని కోరాడు. శివుని ఆజ్ఞ మేరకు కాలభైరవుడు బ్రహ్మదేవుని ఐదు శిరస్సులలో మధ్యన ఉన్న ఐదవ శిరస్సును ఖండించాడు. దీనితో బ్రహ్మదేవుని గర్వం అణిగిపోయింది. తిరిగి కాలభైరవుడు శివుని చెంత నిలిచాడు. నీవు బ్రహ్మదేవుని శిరస్సును ఖండించడం వల్ల నీకు బ్రహ్మహత్యాపాతకం సోకింది. కనుక నీవు బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి తీర్థయాత్రలు చేయు... అని శివుడు సలహా ఇచ్చాడు. నీవు బ్రహ్మదేవుని శిరస్సును ఖండించడం వల్ల నీకు బ్రహ్మ హత్యాపాతకం సోకింది. కనుక నీవు బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి తీర్థయాత్రలు చేయి అని శివుడి సలహా ఇచ్చాడు.

### కాలభైరవుడు కాశీ క్షేత్రపాలకుడు..

కాలభైరవుడు బ్రహ్మ హత్యాపతకాన్ని తొలగించుకోవడం కోసం బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి క్షేత్ర పర్యటన ప్రారంభించాడు. ఎన్ని క్షేత్రాలు పర్యటించినా తనకు సోకిన పాతకం విడవనందున మహావిష్ణువు వద్దకు వెళ్లి ఆయన్ను ప్రార్థించుతాడు. అందుకు కాలభైరవా నీవు శివుని పుత్రుడివి. కనుక శివునితో సమానం. బ్రహ్మదేవుని గర్వం అణచడానికి జన్మించిన వాడవు. నీవు ఎన్ని యాత్రలు చేసినా ఉపయోగం ఉండదు. నీవు కాశీ క్షేత్రానికి వెళ్లు, కాశీక్షేత్రంలో అడుగు పెట్టినంతనే నీ బ్రహ్మహత్యాపాతకం భస్యమైపోతుంది. అని సలహా మహావిష్ణువు ఇచ్చాడు. దీంతో కాలభైరవుడు కాశీ చేరుకున్నాడు. ఆయన బ్రహ్మహత్యాదోషం పోయింది. బ్రహ్మ కపాలాన్ని కాశీలో పూడ్చి పెట్టాడు. బ్రహ్మ కపాలం పూడ్చి పెట్టిన చోట ఏర్పడిన తీర్థమే నేటి కాశీలోని కపాల మోక్ష తీర్థం. తర్వాత కాలభైరవుని చూసి శివుడు కాలభైరవా... నీవు ఇక్కడే కొలువుదీరి క్షేత్రపాలకుడిగా బాధ్యతలు చేపట్టు. ముందుగా నీకే పూజలు జరుగుతాయి. నీ తరువాతనే నాకు పూజలు జరుగుతాయి అని శివుడు పలికాడు. దీనితో కాలభైరవుడు కాశీ క్షేత్రంలో కొలువు దీరి క్షేత్రపాలకునిగా పూజలందుకొంటున్నాడు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

# రాష్ట్ర అభివృద్ధిపై సీఎం దృష్టి పెట్టడం లేదన్న మాజీ ఎమ్మెల్యే

లక్కవరపుకోట, జూలై 30 ప్రభాతవార్త



రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులు పడకేశాయని ప్రస్తుత సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కంటే పబ్లిసిటీతో కూడిన తాత్కాలిక తాయిలాలతో ప్రజలను మభ్య పెడుతున్నారని మాజీ ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి అన్నారు. గ్రామంలో తన నివాసంలో ఆమె మాట్లాడుతూ నాలుగేళ్ళలో వైసీపి ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల పరిస్థితిపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎంతో మంది ముఖ్య మంత్రులుగా ప్రజాప్రతినిధులుగా జవాబుదారీగా పని చేశారని కానీ సీఎంగా జగన్ లా మరి ఇంత పరిపాలన చేతగాని దిగజారుడు నియంత పాలన చేయడం చూడలేదని అన్నారు. అంతేకాకుండా కేంద్రం ఇచ్చిన నిధులు,రాష్ట్రం తెస్తున్న అప్పులు అన్ని రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టు పూర్తి చేస్తే అవుతాయి. కానీ ఆ డబ్బులన్నీ వైసిపి ప్రభుత్వం, అసమర్థత నాయకులు మింగేయడం వల్ల రాష్ట్రంలో ప్రాజెక్టులు అర్థాంతరంగా పూర్తి అవకుండా మిగిలిపోయాయన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోవడానికి జగన్మోహన్‌రెడ్డి చేతగాని తనంగా రాష్ట్ర ప్రజల కళ్లకు కటినట్లు కనిపిస్తోందని ఆమె పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో ఉత్తరాంధ్రలోని అన్ని నదులను అనుసంధాన ప్రక్రియను ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పేరుతో అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్రణాళికలు వేసిందని ఆమె తెలిపారు. దీంతో ఉత్తరాంధ్రలో ఉన్న వంశదార, నాగావళి, కింద చంపావతి, గోస్తా,శారద, వారాహి, తాండవ, ఏలేరు వంటి అనేక ఉప నదులన్నింటినీ అనుసంధానం చేయడం జరిగిందని అదేవిదంగా టీడీపీ హయాంలో రైవాడ రిజర్వాయర్ మొత్తం ఆయకట్టు 25 వేల ఎకరాలకు రూ.30 కోట్లు ఖర్చు పెడితే, వైసిపి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో తక్కువ మాత్రమే ఖర్చు పెట్టిందని, దీనివల్ల ఎక్కడా ఒక అంగుళం పని జరగలేదు సరికదా కాంట్రాక్టర్లకు బిల్లు చెల్లించకపోవడంతో ఎక్కడ పనులు అక్కడే ఆపివేసి వెళ్ళి పోయారని ఎద్దేవా చేశారు. దీని కారణంగా కాలువలు బాగు చేయకపోవడంతో,ఆయకట్టుకు నీరందని పరిస్థితి ఏర్పడిందని ఆమె అన్నారు.తాటిపూడి రిజర్వాయర్‌కి తెలుగుదేశం పార్టీ హయాంలో రూ.96 కోట్లు ఖర్చు పెడితే వైసిపి ప్రభుత్వం కేవలం రూ.27 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందన్నారు. దీనివల్ల రైతులు సకాంలో పంట పొలాలకు నీరందక చాలా ఇబ ందులు పడుతున్నా పట్టించుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల రాష్ట్రంలో ఆర్థిక రుణాలు కట్టుకోలేక చాలా మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిని పట్టించుకోకపోవడం, వారికి పరిహారం గాని, బీమాలు గాని అందకుండా రైతుల్ని వైసిపి ప్రభుత్వం హేళన చేయడం చాలా దురదృష్టకరమన్నారు. అదేవిధగా ప్రజాప్రతినిదులై ఉండి, మంత్రులు స్థాయిలో ప్రజావేదికలపైన ప్రజలకు, సమాజానికి జవాబుదారీ తనం లేకపోగా, నోటికి ఏది వస్తే అది మాట్లాడుతుంటే టీడీపీ ఊరుకోదని ఆమె హెచ్చరించారు మీరు ఎన్ని నాటకలు అడిన 2024లో వైసిసి ప్రభుత్వం ఇంటికి వెళ్ళడం నూటికి నూరు శాతం ఖాయమని ఆమె జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్, ఎల్.కోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లునాయుడు, ఎల్.కటోమండల పార్టీ ప్రదాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు,మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, వెలమ కార్పొరేషన డైరెక్టర కొట్టాన విజయ్‌కుమార , కోళ్ళ కృష్ణ, జాగరపు ఆదినారాయణ, నిరుగోజి అమ్మతల్లినాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు : జనసేనపార్టీ

శృంగవరపుకోట, జూలై 30 ప్రభాతవార్త



అనర్హులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేశారని ఎస్.కోట నియోజకవర్గ జనసేనపార్టీ సీనియర్ నాయకులు వబ్బిన సత్యనారాయణ, వబ్బిన సన్యాసినాయుడులు ఆరోపించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎస్.కోట పుణ్యగిరి రోడ్డులోని సర్వే నెంబర్ 147 లేఅవుట్‌లో వేసిన జగనన్న కాలనీని సందర్శించారు. అనంతరం నాయకులు సత్యనారాయణ, సన్యాసినాయుడులు మాట్లాడుతూ జగనన్న కాలనీలో 70 శాతం మంది అనర్హులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేశారని నిజమైన అర్హులను గుర్తించలేదని విమర్శించారు. కాలనీ ప్రజలు తాగునీరకు ఇబ్బందులు పడుతున్నారని అలాగే రోడ్ల నిర్మాణాలు చేపట్టలేదని అసలు మౌళిక సదుపాయాలు లేవని తెలిపారు. అలాగే పేదల ఇళ్ల కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల పట్టాలు మంజూరులో అవకతవకలను గుర్తించి అర్హులకు పట్టాలు మంజూరు చేయాలని తెలిపారు. లేకపోతే జనసేనపార్టీ పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల జనసేన పార్టీ అధ్యక్షుడు రామకోటి, పార్టీశ్రేణులు ఈశ్వరరావు, సతీష్, వర్మరాజు,ఫిరోజ్, రుద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న బీమా రూ.పది లక్షల చెక్కులు పంపిణీ



కొత్తవలస, జూలై 30 ప్రభాతవార్త

మండల జగనన్న బీమా పథకం ద్వారా సుంకరిపాలెం గ్రామానికి చెందిన పెదిరెడ్డ సన్నిబాబు ప్రమాదవశాత్తూ మరణించగా ఆయన భార్య గంగకు రూ ఐదు లక్షల రూపాయలు,కంటకాపల్లి గ్రామానికి చెందిన సేనాపతి గణేష్ ప్రమాదవశాత్తూ మరణించగా ఆయన తండ్రి వెంకటరావుకు ఐదు లక్షల రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అయ్యాక పాత్రుల డైరెక్టర్ పి.శివపార్వతి, కంటకాపల్లి మదీనా అప్పలరాము,మాజీ వైస్ ప్రెసిడెంట్ పెదిరెడ్డ వెంకట సత్యనారాయణ, కళ్ళపు సత్యనారాయణ, పార్వతి, పెదిరెడ్డ పాత్రుడు, పెదిరెడ్డ రాజేష్, పెదిరెడ్డ రావాలు,లెంక రావాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కమిషనర్ సభ్యుల కృషితో నిధులు మంజూరు

శృంగవరపుకోట, జూలై 30 ప్రభాతవార్త



ఎస్.కోట పుణ్యగిరి రోడ్డులో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ పోస్టుమెట్రిక్ బాలికల వసతి గృహం విద్యార్థులు ఇబ్బీల వసతి గృహంలో మౌళిక సదుపాయాలు కల్పించలేదని, విద్యార్థులకు తగిన స్నానపు గదులు, టాయిలెట్ రూమ్‌లు లేవని వసతి గృహంకు ప్రహరీ కూడా నిర్మించలేదని వసతి గృహం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వసతి గృహం విద్యార్థులు పెద్ద ఎత్తున ఎస్.కోట దేవిబొమ్మ జంక్షన్ అలాగే పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా, ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించిన సంగతి అందరికీ తెలిసిందే. ఆ తరువాత ఈ విషయం తెలుసుకున్న ఎస్టీ కమిషన్ సభ్యులు కొర్రా రామలక్ష్మి వసతి గృహం చేరుకుని వసతి గృహంను పరిశీలించి విద్యార్థుల సమస్యలను తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

**ఎస్టీ కమిషనర్, జడ్పీ చైర్మన్ దృష్టికి సమస్యలు ..**

ఎస్.కోట ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో చోటుచేసుకున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎస్టీ కమిషనర్ సభ్యులు కొర్రా రామలక్ష్మి ఈ విషయాన్ని ముందుగా ఎస్టీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి అనంతరం ఆమె జిల్లా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వద్దకు నేరుగా వెళ్ళి సమస్యలను వివరించారు. ఆ మేరకు ముందుగా వసతి గృహంలో స్నానపు గదులు, టాయిలెట్ రూమ్‌లు నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధులు నుంచి మొత్తం 7.75 లక్షల రూపాయలను జడ్పీ చైర్మన్ వెంటనే మంజూరు చేశారు.మొత్తం మీద ఎస్టీ కమిషన్ సభ్యురాలు కొర్రా రామలక్ష్మి కృషితో వెంటనే నిధులు మంజూరు కావడం బాలికల వసతిగృహంలో ప్రస్తుతం కొంతవరకు విద్యార్థుల సమస్యలు పరిష్కరించినట్లు తెలుస్తుంది. ఇక వసతిగృహంలో ప్రహరీ నిర్మాణం సమస్యలైనా పరిష్కరించేందుకు మరి మన పాలకులు గాని సంబంధిత అధికారులుగాని ఏ మేరకు కృషి చేస్తారో వేచి చూడాల్సిందే.

# దేసూరు గెడ్డకు వరద ప్రమాదం



గరుగుబిల్లి, జూలై 30 ప్రభాతవార్త

మండలంలోని రావుపల్లి వద్ద దేసూరు గెడ్డకు వరద పోటెత్తింది. వందమంది రైతులకు సంబంధించిన 300 ఎకరాల్లో వరిపంట ముంపునకు గురైంది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెద్దూరు సమీపంలోని దక్షిణాయని చెరువు నుంచి అధికంగా దేసూరు గెడ్డకు వరద పోటు ఏర్పడుతుంది. ప్రతియేటా ఖరీఫ్ సమయంలోనే ఈ సమస్య నెలకొనడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేసూరు గెడ్డలో గత కొన్నాళ్లుగా పూడిక తొలగించలేదు. ముఖ్యంగా పెద్దూరు నుంచి కొత్తపల్లి వరకు సుమారు ఆరు కిలోమీటర్లు మేర గెడ్డలో పూడిక పేరుకుపోయింది. అలాగే కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో చేపల చెరువుల గేట్లు ఎత్తుగా ఉండటంతో వర్షాలకు తమ పొలాలు ముంపునకు గురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి రైతు సాగు చేస్తున్న పంటలు యేటా ముంపునకు గురవుతుండటంతో తీవ్రంగా నష్టపోతున్నామని రావుపల్లికి చెందిన రైతులు చింత మోహనకృష్ణ, సురేష్, సి.హెచ్.రామారావు, సత్యనారాయణ, డి.భాగ్యారావు, జి.కృష్ణ, అప్పలస్వామి, శివన్నాయుడు తదితరులు వాపోయారు.

# కోడి పందాలు ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు

కొత్తవలస, జూలై 30 ప్రభాతవార్త



మండలంలోని ముసిరం ఏరియాలో కోడి పందెం ఆడుతున్నట్లు సమాచారంతో ఐదుగురిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ వీరజనార్థన్, హేమంత్ కుమార్ తెలిపారు. వారి వద్ద నుంచి రెండు కోడిపుంజులు, 11070 రూపాయలు నగదు స్వాదీన పరుచుకున్నట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే ముసిరాం గ్రామం శివారు చెరువు వద్దకు వెళ్ళి అక్కడ కోళ్ళు పందెంను డబ్బుఉ ఫణంగా పెట్టి ఆడుతున్న పెదిరెడ్ల బాబురావుతో పాటు ఐదుగురు ముద్దాయిలను అదుపులోకి తీసుకుని వారి వద్ద లభించిన 11070 రూపాయలు, రెండు కోడి పుంజులను స్వాదీన పరుచుకుని సదరు ముద్దాయిలపై కొత్తవలస ఎస్.ఐ వై.వీర జనార్థన్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

# లోన్ మేళా నిర్వహణ

పార్వతీపురం, జూలై 30 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ కళాశాల గౌండ్‌లో మార్నింగ్ వాకింగ్ సమయంలో ఏపీజీవీబీ హౌసింగ్ లోన్ మేలా నిర్వహించారు. హౌసింగ్ లోన్ రేట్ ఆఫ్ ఇంట్రెస్ట్ 8.30 శాతం నుంచి ప్రారంభమవుతుందని అలాగే 2023 సెప్టెంబర్ 30 వరకు హౌసింగ్ లోన్స్‌పైన ప్రొసెసింగ్ చార్జిస్ ఉండబోవు అని తెలియజేశారు. అలాగే వికాస్ హెల్త్ కేర్ ఎంఎస్‌ఎంఇ లోన్స్, గోల్డ్‌లోన్స్, అలాగే డిపాజిట్స్ అత్యధిక వడ్డీ రేటు 7.75శాతం కల్పించే బ్యాంకు ఏపీజీవీబి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాకర్స్‌తో మిళితం అయి బ్యాంకు కల్పించే సర్వీసెస్‌ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీజీవిఈ రీజనల్ అడ్వాన్స్ మేనేజర్ సోమేశ్వరరావు, స్టాప్ అలాగే ఏపీజీవిబీ పార్వతీపురం బ్రాంచ్ మేనేజర్ కృష్ణ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# చక్కదిద్దుతారా...! వేటువేస్తారా!!...

**మన్యం జిల్లా టీడీపీలో హాట్ టాఫిక్**

కురుపాం, జూలై 30 ప్రభాతవార్త



రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని దృడ నిశ్చయంతో ఉన్న పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రతి నియోజకవర్గ పరిస్థితులను ప్రత్యేక సర్వేలను నిర్వహిస్తూ పార్టీ బలోపేతం చేసే దిశగా పయనిస్తున్నారు. ముఖ్యంగా నియోజకవర్గాలకి నియమించిన ఇన్‌చార్జిల పనితీరులను గమనిస్తున్నారు. మన్యం జిల్లాలో గల పార్వతీపురం సాలూరు కురుపాం, పాలకొండ నియోజకవర్గాలలో పార్టీలో అసమ్మతి సెగలు ఎక్కువగా ఉన్నాయి. ఆగస్టు 9న మన్యం జిల్లాకు రానున్న పార్టీ అధినేత చంద్రబాబునాయుడు చక్కదిద్దుతారా... వేటువేస్తారా... అనేది పార్టీలో హాట్‌టాఫిక్‌గా మారింది. ఇప్పటికే పార్వతీపురంలో అడుగు ముందు వేసి ఇన్‌చార్జిని మార్పు చేశారు. అధికారపార్టీపై ప్రజలలో ఎక్కువగా అసంతృప్తితో ఉందని భావిస్తున్న టీడీపీ నాయకులలో గెలుపు తథ్యం అని భావిస్తున్నారు.దీంతో తమ మత నియోజకవర్గాల్లో సీటు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. దీంతో నియోజకవర్గం నాయకులు మధ్య విబేదాలు చోటు చేసుకున్నాయి. కురుపాం నియోజవర్గానికి వస్తే నాయకులు రెండు వర్గాలుగా చీలిపోయి తెలుగుదేశంపార్టీ చేస్తున్న ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ఎవరి దారిన వారు చేపట్టారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్సీ శచ్రతచర్ల విజయరామరాజు ఆశీస్సులతో నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించిన తోయక జగదీశ్వరి పట్ల వ్యతిరేకత వ్యక్తం చేసిన మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ టీడీపీ సీనియర్ నాయకుడు దత్తి లక్ష్మణరావు ఆధ్వర్యంలో తమకే సీటు కావాలని ఆశిస్తూ ఐదుగురు గిరిజన నాయకులతో కార్యక్రమాలు చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇరువర్గాలకి అమరావతికి పిలిచి మందలించడం జరిగింది. అనంతరం చేపట్టిన బస్సుయాత్రలో రెండు వర్గాలు కలిసి పాల్గొన్నారు. కాని ఎవరి దారి వారిదిగా వర్గాలవారీగానే ఉంటూ సాగింది. మళ్ళీ దూరమయ్యారు.ఇటీవల ఇరువర్గాల సమక్షంలో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు,వైరుచర్ల వీరేష్‌చంద్రదేవ్‌కు పార్టీలో చేర్చుకున్నారు. అప్పటి నుంచి వీరేశ్‌దేవ్ ఇరువర్గాల నాయకులకు కలుస్తూ వర్గాలను కలిపేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. చివరరకు తాను పార్టీలో కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికే ఇరువర్గాలు కలిసిన దాఖలు కనిపించడం లేదు. ఇప్పటికి ఎవరు దారి వారిదిగానే ఉన్నారు. పార్వతీపురం నియోజకవర్గం విషయానికొస్తే ఈ సీటు పార్టీ కొద్దిగా కష్టపడితే గెలుపు తమదే అని భావిస్తున్న తెలుగుదేశంపార్టీ ఇప్పటికే కీలకమ ఐన నిర్ణయం తీసుకుంది. మాజీ ఎమ్మెల్యే చిరంజీవిలను ఇన్‌చార్జి నుంచి తప్పించింది. దీంతో పార్టీ గెలుపు కోసం ఎంతటి కఠినమైన నిర్ణయాలు తీసుకోవడానికి సిద్దంగా ఉందని నిరూపించారు. పాలకొండ నియోజకవర్గానికి వస్తే అక్కడ కూడా ప్రస్తుతం ఇన్‌చార్జి జయకృష్ణ అసమ్మతి సెగలను ఎదుర్కొంటున్నారు. అక్కడ భూదేవి వర్గం బలంగా జయకృష్ణకు వ్యతిరేకంగా పార్టీ కార్యక్రమాలను దిగ్విజయంగా చేస్తున్నారు.దీంతో పార్టీ అసమ్మతి లేకుండా ప్రయత్నం చేస్తుందా అనేది పార్ట వర్గాలలో ఉంది. అలాగే సాలూరు నియోజకవర్గం వస్తే భంజ్‌దేవ్, సంధ్యారాణిల మధ్య చాపకింద నీరులా వర్గాపోరు సాగుతోంది. ఇక్కడ తెలుగుదేశం పార్టీలు బలంగా ఉన్నప్పటికీ ఇరువర్గాల పోరుతో పార్టీని మట్టి కల్పిస్తున్నారని ఆ నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు అదిష్టానం నాకు ఫిర్యాదు చేశారు. సాగునీటి ప్రాజెక్టుల పోరారుబాట పేరుతో చంద్రబాబునాయుడు పర్యటిస్తున్న సందర్భంగా ఆగస్టు 9న జంఝావతి తోటపల్లి ప్రాజెక్టును పరిశీలించనున్నారు. ఆ రాత్రి జిల్లా కేంద్రం పార్వతీపురంలోనే బస చేసి పార్టీ పరిస్థితిని పరిశీలించనున్నారు. జిల్లాలో గల నాలుగు నియోజవర్గాలకు సమీక్ష చేసి పార్టీకి వ్యతిరేకంగా ఎవరైనా నడుచుకున్న వారి పట్ల కఠినమైన నిర్ణయాలు తీసుకునే పరిస్థితి ఉంది. అలాగే ఇన్‌చార్జిల పనితీరు కూడా గమనించి అవసరమైతే వారిని కూడా మార్చి గెలుపు గుర్రాలకి నియమించవచ్చునని పార్టీ వర్గాలు భావిస్తున్నారు. ఇప్పటికే పార్వతీపురం నియోజకవర్గంలో ఇన్‌చార్జి విషయంలో నిర్ణయం తీసకోవడం జరిగిందని పార్టీ వర్గాలు నాయకులు బహిరంగగా చర్చించుకుంటున్నారు.

# రైతుభరోసా ఆరోగ్యకేంద్ర భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

దత్తిరాజేరు, జూలై 30 ప్రభాతవార్త



మండలంలోని పాచలవలస సచివాలయ పరిధిలోగల రైతుభరోసా కేంద్రం ఆరోగ్య కేంద్రం నూతన భవనాలను ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య ప్రారంభించారు. ముందుగా పురోహితులు రవి స్వామి పూజ చేసి ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేశారు. 17.60 లోల రూపాయలతో ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించారు. 21.80 లక్షల రూపాయలతో రైతుభరోసా కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు అందాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గ్రామంలోని సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చసి ప్రజల ఆరోగ్యాల కోసం ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించారని రైతులకు వ్యవసాయ సంబంధించిన పరికరాల పనిముట్లు విత్తనాలు పురుగుమందులు రైతులకు అందుబాటులో ఉంచాలని రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధర వచ్చేలా కొనుగోలు చేయడానికి రైతుభరోసా కేంద్రాన్ని గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ రైతు దళారుల చేతిలో మోస పోకుండా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తారన్నారు. నాణ్యమైన ధరలు రైతులకు అందుబాటులో ఉండేలా రైతుభరోసా కేంద్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ప్రజలకు ఆరోగ్య సేవలను గ్రామంలోని అందించాలని ఆరోగ్య కేంద్రాలు నిర్మించి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించిన ప్రభుత్వ వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. గాంధీజీ కలలగనన గ్రామం స్వరాజ్యమే ఈ సచివాలయ నిర్మాణమని ప్రజలందరూ ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్ని పథకాలు వాలంటీర్ ద్వారా ఇంటి వద్దకే అందించిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని అటువంటి ముఖ్యమంత్రిని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేస్తారని ప్రజలకు తెలియజేశారు. ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యాలనాయుడు, సర్పంచ్ ఎంపిటిసి పాలూరి హైమావతి, వైసిసి సీనియర్ నాయకులు సుమల వెంకటప్పలనాయుడు, గ్రామ పెద్దలు పాలూరు అప్పారావు పాల్గొన్నారు.

# అక్రమాలకు అడ్డుకట్ట వేసేది ఎవరు!

మెంటాడ, జూలై 30 ప్రభాతవార్త

మండలంలో ఆంధ్ర రెవెన్యూలో నక్కాన తిరుపతి భూమిఇ చనిపోయిన కారణంగా భార్య నక్కాన కొండమ్మ పేరున ముటేషన్ చేసి రెవెన్యూ కార్యాలయానికి ఇచ్చారు. ఏం ఇచ్చుకోలేని స్థితిలో ఉండటం గమనించి, అడిగే వారు లేక తన పలుకుబడి ఉపయోగించి ఆంధ్ర సర్వే నెంర్ 174.3లో 00.44 సెంటులను వేరే వాళ్ళ పేరిట రికార్డు మార్చారు.మరోకటి కూడా యాభై సంవత్సరాల నుంచి మీసాల పాపయ్య సాగుబడిలో ఉండి ఆంధ్ర రెవెన్యూలో 31 సెంట్లు భూమి రికార్డును విజయనగరం వాసుకి తారుమారు చేసినట్లు గుర్తించడం అయ్యింది. ఇలా చూసుకుంటూ పోతే నరవగుడి, సుధాకర్ ల్యాండ్, లక్ష్మీపురం గ్రామానికి ఆనుకున్న వంకర అప్పయ్య,పేరున 74 సెంట్లు ఉంటే అందులో సగం గోర్జ నచ్చినట్లు రికార్డులు మార్చడంలో మేమే నెంబర్ అంటూ నిరుపించుకుంటున్నారు. చాలా అక్రమాలకు బారీ ఎత్తున మార్పులు జరగాయని పలువురు రైతులు ఆరోపణలు చేస్తున్నారు.

# చందన లాడ్జిలో మహిళ అనుమానస్పద మృతి

శృంగవరపుకోట, జూలై 30 ప్రభాతవార్త



ఎస్.కోట పట్టణంలోని చందన ఏసీ లాడ్జిలో మహిళ అనుమానస్పదంగా మృతి చెందిందని ఇన్‌చార్జి సి.ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ ఎదురుగా ఉన్న చందన ఏసి లాడ్జిలో ఈ నెల 24న అరకు మండలం, ఉరుముల గ్రామానికి చెందిన మాదాల శ్రీరాములు అనే వ్యక్తి 103 నెంబర్ రూమ్‌ను తీసుకుని ఏ రోజు రూమ్ రెంట్ ఆ రోజే చెల్లిస్తూ ఈ నెల 28 వరకు ఉన్నాడని 28 తేదీ శుక్రవారం సినిమాకి వెళ్ళి వస్తానని బాయ్‌తో చెప్పి ఆదివారం వరకు లాడ్జికి రాలేదని ఆదివారం రూమ్ నుంచి దుర్వాసన వస్తుండటంతో లాడ్జి నిర్వాహకులు 100కు డయల్ చేసి విషయాన్ని చెప్పారని వెంటనే స్థానిక స్టేషన్ ఇన్‌చార్జి సి.ఐ చంద్రశేఖర్, ఎస్.ఐ తారకేశ్వరరావు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని లాడ్జి రూమ్ తెరచి చూడగా ఓ మహిళ రక్తపు మడుగులో మృతి చెంది ఉండటాన్ని గమనించారని వెంటనే విజయనగరం క్లూస్ టీమును రప్పించారన్నారు. డిఎస్పీ ఆర్.గోవిందరావు సంఘటన స్థలానికి చేరుకుని మహిళ మృతి చెంది ఉన్న గదిని పరిశీలించారని అన్నారు. క్లూస్ టీమ్ వేలిముద్రలు,వివరాలు సేకరించారని త్వరలో నిందితుడిని పట్టుకుని అన్ని వివరాలు వెల్లడిస్తామని సి.ఐ తెలిపారు. మృతి చెందిన మహిళ ఎవరు అనేది తెలియాల్సి ఉందన్నారు. కాగా మృతి చెందిన మహిళ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

# దేశంలో మహిళలకు రక్షణ కరువు

సాలూరు, జూలై 30 ప్రభాతవార్త



కేంద్రంలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా హింసకు గురి చేసి విధానాలను అమలు చేసి ప్రభుత్వాలపై అన్ని సంఘాలు ఐద్వా కలుపుకుని పోరాటానికి సిద్ధమవుతుందని ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి ఆద్వర్యంలో పోరు యాత్ర ప్రారంభించి సాలూరు పట్టణానికి చేరుకున్నారు. అందులోభాగంగా ఆదివారం ఉదయం పోరుయాత్ర బృందానికి వామపక్ష సంఘాల నాయకులు అంగన్వాడీ సంఘాలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ మహిళలపై హింస అన్యాయాన్ని అణిచివేయాలని, చిన్నారులకు, మహిళలకు రక్షణ కోసం కఠిన చట్టాలను అమలు చేయలన్నారు. మండలానికి ఒక్క మద్యం షాపు నడపాలని, దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులను నివారించాలని డిమాండ్ చేశారు. ఐద్వా సంఘం నాయకులు రమణి, పూర్ణ, శ్రీదేవి రమణమ్మ,విజయగౌరి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10 నుంచి విద్యుత్ ఉద్యోగులు సమ్మె

**రౌండ్‌టేబుల్ సమావేశంలో తీర్మానం**

విజయనగరం కార్పొరేషన్, జూలై 30 ప్రభాతవార్త



ఏపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సిఐటియు కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి స్ట్రగుల్ కమిటీ నాయకుడు జి.అప్పలసూరి అధ్యక్షత వహించారు. ఆగస్టు 10వతేదీ నుంచి జరిగే విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు సిఐటియు, అనుబంధ సంఘాలు అన్ని రకాల పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మద్దతు తెలిపారు. విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి చేస్తున్న పోరాటానికి అన్ని విధాల సహకరిస్తామన్నారు. విద్యుత్ ఉద్యోగులు పిఆర్‌సి కాలపరిమితి 2022 మార్చి 31వ తేదీతో ముగిసింది. 2022 ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త పిఆర్‌సి అమలు కావాల్సి ఉంది. కొత్త పిఆర్‌సి ఇవ్వాలని విద్యుత్ ఉద్యోగుల సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యుత్ యాజమాన్యాలకు ఎన్నోసార్లు విన్నివించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఏకసభ్య కమిషన్ వేసి 90 రోజుల్లో రిపోర్టు ఇవ్వాలని నిర్దేశించింది. ఏక సభ్య కమిటీ తమ రిపోర్ట్‌ను సకాలంలో ప్రభుత్వం నిర్దేశించింది. 2022 ఏప్రిల్ నుంచి విద్యుత్ ఉద్యోగుల సంఘాలు, అసోసియేషన్‌లు,కార్మికసంఘాలు పిఆర్‌సి ఇవ్వాలని గత 16 నెలలుగా వివిధ రూపాల్లో పోరాటం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సుబ్బరావమ్మ దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం తగదని హెచ్చరించారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్.రంగరాజు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు చేపట్టే పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.రమేష్ పట్నాయక్, ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుఎఫ్ రీజనల్ సెక్రటరీ వి.రాములు, మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్, విజయనగరం,పార్వతీపురం సిఐటియు ప్రధాన కార్యదర్శి కె.సురేష్, వై.మన్మధరావు తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై బారాలు వేయడం తగదని రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం వేసే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విద్యుత్ సవరణ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని,విద్యుత్ ఉద్యోగులకు 45 శాతం పిట్‌మెంటుతో పిఆర్సీ ఇవ్వాలని,విద్యుత్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలనే తదితర డిమాండ్లను అమలు చేయాలని వారు కోరారు.

# మాట తప్పని ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం : ఎమ్మెల్యే



దత్తరాజేరు, జూలై 30 ప్రభాతవార్త

ఏదైతే ఎన్నికల ముందు హామీలు ఇచ్చారో మాట తప్పకుండా మడమ తిప్పకుండా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. పాచలవలసలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ అందజేసిన పథకాలపై వివరించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేస్తారని తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలన్నీ పరిష్కారం చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే ప్రజాప్రతినిధులు,అధికారులు ప్రజల ముందుకే తెప్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇన్ని సంక్షమ పథకాలు పెట్టలేదని ముఖ్యంగా విద్యవైద్యం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు.కార్పొరేట్ ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారు చేసే పేదవిద్యార్థులు దేశానికి ఆదర్శవంతంగా చదవాలని ఉద్దేశ్యంతో ఇంగ్లీషు విద్యను తీసుకొచ్చి పై చదువులను కోసం విద్యాదీవెన వసతి దీవెన వంటి పథకాలు తీసుకొచ్చి నేరుగా తల్లులు ఖాతాలకు జమ చేస్తున్నా ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు.మన ప్రాంతానికి దేశంలో రెండో గిరిజన యూనివర్సిటీ వచ్చే నెలలో శంకుస్థాపన జరుగుతుందని కాబట్టి మన ప్రాంతం ఇంత అభివృద్ధి జరుగుతుందని పది వేలు మంది విద్యార్థులు చదువుతారని నిరుద్యోగులకు, ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వైస ఎంపిపిలు, సర్పంచ్ శ్యామల, ఎంపిటిసి హైమావతి వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో అప్రెంటిస్‌కు దరఖాస్తు ఆహ్వానం

విజయనగరం టౌన్, జూలై 30 ప్రభాతవార్త

ఏపీఎస్ ఆర్టీసీలో అప్రంటీస్ చేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నటర్ల ప్రజా రవాణా అధికారి అప్పలనారాయణ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆదివారం పత్రి ప్రకటనలో పేర్కొన్నారు. ఐటిఐ చదువుకున్న, అర్హతగల అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్‌లో వచ్చేనెల 1వతేదీ నుంచి 15వ తేదీలోగా ఆన్‌లైన వెబ్‌సైట్ అడ్రస్ జిల్లాలకు చెందినవారు తమ పేర్లు ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 08922294906 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

# భారీగా గంజాయి పట్టివేత

గజపతినగరం, జూలై 30 ప్రభాతవార్త



గజపతినగరం సర్కిల్ పరిధిలోని ఆంధ్ర పోలీసులు ఆదివారం ఉదయం భారీగా గంజాయి పట్టుకున్నారు. దీనికి సంబంధించి బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీధర్ ఆదివారం సాయంత్రం విలేకర్ల సమావేశంలో అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిసాలోని బాడువా నుంచి విజయ నగరానికి గంజాయి తరలిస్తున్నట్లు ఆంధ్ర పోలీసులకు ముందుస్తు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన ఆంధ్ర పోలీసులు ఆంధ్ర ప్రాంతంలోని లోతుగడ్డ వద్ద 32 సంచులతో రవాణా చేస్తున్న 320.05 కిలోల గంజాయిని పట్టుకున్నారు.ఈ దాడిలో వ్యాన్ డ్రైవర్ బాక్‌బాల్‌ను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. వ్యాన్ సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. ఈ సమావేశంలో సి.ఐ లంక అప్పలనాయుడు, ఎస్.ఐలు సి.హెచ్.గంగరాజు, సిద్దార్థ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచడమే సుపద ఆశ్రమ లక్ష్యం

లక్కవరపుకోట, జూలై 30 ప్రభాతవార్త



సమాజంలోని విద్యార్థుల్లో విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు పెంపొందించే లక్ష్యంతో సుపద కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఎల్.కోట సుపద నిర్వాహకులు శ్రీహరి శర్మ అన్నారు. ఆదివారం ఎల్.కోట సుపద ఆశ్రమంలో విద్యార్థులకు సుపద విజ్ఞాన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నేటి సమాజంలో మనుసుల తీరు ఎలా ఉంది ఈ విధంగా నడుచుకుంటే సన్మార్గంలో వెళ్ళవచ్చో వివరించారు. ఈ ప్రపంచంలో మంచి మార్గంలో నడిచే వారికి నేటి ముషల మధ్య ఆదరణ లేదనేది వాస్తమైనప్పటికీ చివరకు మంచితోనే మనిషికి మంచి జరుగుతుంది అనేది వందశాతం నిజమన్నారు. ఎందుకంటే తీపితో ఎన్ని వస్తువులు ఎంత రుచిగా తయారు చేరసుకుని తినాన ఆ తీపి చివరకు ఏదో రగానికి కారణమవుతుందని అలాంటప్పుడు మనిషి చేదురుచితో కూడిన ఔషధాన్ని సేవించి జబ్బుఉ తాగించుకోవాలి తప్ప వేరే మార్గం లేదన్నారు అలాగే సమాజంలో తీయగా అనిపించే చెడుని వదిలి చేదుగా మంచినేఆశ్రయించక తప్పదన్నారు. మనకు అందరి ద్వారా అన్నింటి నుంచి మంచి కోరుకునే మనం ఇతరులకు మంచి చేయాలని మంచిగా ఉండాలని అనుకోకపోవడం చూస్తే ఆశ్చర్యం కలుగుతుందన్నారు. మంచి మార్గం మాత్రమే మనిషికి మన:శాంతి ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పాము కాటుతో వ్యక్తి మృతి



లక్కవరపుకోట, జూలై 30 ప్రభాతవార్త

మండలంలోని కొట్యాడ తలారి గ్రామానిక చెందిన మేగడ శ్రీను (38) శనివారం రాత్రి పాము కాటుకి గురై ఎస్.కోట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎల్.కోట ఎస్.ఐ ముకుందరావు తెలిపారు, మృతుడు శ్రీను శనివారం సాయంత్రం పొలం పనులు ముగించుకుని కళ్లంకి వచ్చి పశువులకు గడ్డి వేసేందుకు గడ్డి వేటు దగ్గరకు వెళ్ళగా గుర్తు తెలియని పాము ఆరు గంటల ప్రాంతంలో కాటు వేయడంతో హుటాహుటీన బంధువులుఎల్.కోట ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అందజేశారు. అక్కడి నుంచి ఎస్.కోట ప్రభుత్వ హాస్పటల్‌కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ 9 గంటల ప్రాంతంలో మృతి చెందాడు. మృతుని అక్క కొట్యాడ రమణమ్మ ఫిర్యాదు మేరకు ఎస్.ఎస్.ఐ గోవింద కేసు నమోదు చేసి దర్యాపుత చేస్తున్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



బలిజిపేట, జూన్ 30 ప్రభాతవార్త

మండలంలో చిలకపలపల్లి గ్రామంలో వైఎస్సార్ గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఆదివారం రక్షిత మంచినీటి ట్యాంకును పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సుమారు 15 లక్షల కెపాసిటీ 20 కిలో లీటర్‌గల ట్యాంకు ప్రారంభించారు.దీనికి నిధులు గ్రాంట్ విడుదల చేశారు.గ్రామ సర్పంచ్ సుదర్శన్, ఎం.పి.పి గుడివాడ నాగమణి, జెపిటిస్ అలజంగి రవి, వైస్సార్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సమాజసేవలో రోటరాక్ట్ క్లబ్‌ల పాత్ర విశేషం..!


విజయనగరం కలెక్టరేట్,జూలై30 ప్రభాతవార్త



ప్రపంచవ్యాప్తంగా రోటరీక్లబ్ అందిస్తున్న సేవలను విస్తృత ం చేస్తూ స్థానికంగా ఉన్న రోటరాక్ట్ క్లబ్‌లు మరింత ఉత్సా హంగా పనిచేయాలని వక్తలు విజ ప్తి చేసారు.రోటరీ విజయనగరం సెంట్రల్ ఆధ్వర్యంలో 'స్నేహితం' పేరిట నిర్వహించిన రోటరాక్ట్ నూతన క్లబ్‌ల జాయింట్ ఇన్‌స్టలేషన్ కార్యక్రమం ఆదివారం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న రోటరీ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ (2024-25) డా.ఎం.వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ విఎస్.కిరణ్,డిస్ట్రిక్ట్ రోటరాక్ట్ రిప్రజెంటేటివ్ భానుపూజిత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. సమాజాభివృద్ధిలో కీలక పాత్ర వహించే యువత పెడదోవ పట్టకుండా వారిని సమాజసేవలో భాగస్వాములను చేస్తూ రోటరాక్ట్ క్లబ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని,ఆమేరకు ఆయా క్లబ్‌లలో పని చేస్తున్న యువతీ యువకులు విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్య క్రమంలో భాగంగా రోటరాక్ట్ క్లబ్‌లు విసి ఏక్తా,ధర్మపురి,ఆర్.కె కాలేజీ రోటరాక ్లబ్‌లకు నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ అధ్యక్షులు వివి రాజేష ,కార్యదర్శి అరుణ్‌కుమార్ సొథాని తదితరులు పాల్గొన్నారు, ధర్మపురి క్లబ్ నూతన అధ్యక్షునిగా సాయిబాలి,కార్యదర్శిగా హేమశంకర్, విసి ఏక్తా క్లబ్ అధ్యక్షునిగా సిద్ధి అగర్వాల్,కార్యదర్శిగా కె.నయన,ఆర్.కె.కాలేజ్ అధ్యక్షునిగా కౌషిక్ నందిగాం,కార్యదర్శిగా ప్రవీణ్‌లు నియమితులయ్యారు.

# యాత కులస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దృష్టి సారించాలి

విజయనగరం జూలై 30 ప్రభాతవార్త



యాత కులస్తులు ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులపై దృష్టిసారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును బీసీ సాధికారత సమితి టిడిపి రాష్ట్ర సమితి సభ్యుడు పట్నాల వెంకటేష్ కోరారు. ఈ మేరకు మంగళగిరి టిడిపి కార్యాలయంలో బీసీ వర్గాలతో ఏర్పాటు చేసిన సమావేశాలలో భాగంగా నిర్వహించిన యాత సామాజికవర్గ సమావేశంలో వెంకటేష్ పాల్గొని యాత కులస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రస్తావించారు. చెట్టుమీద నుండి పడి మరణించిన వారికిఎక్స్‌గ్రేషియా అందించాలని, నీరా ప్రాజెక్టును రా ష్ట్రంలో అమలు చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ భూములను చెట్లు నాటేందుకు కేటాయించాలని అడిగారు. ప్రభుత్వ భూములలో ఉన్న తాటి,ఈత చెట్లను సొసైటీలకు అప్పగించాలని,జిల్లా కేంద్రంలో యాత కమ్యూనిటీ భవనం నిర్మించాలని,గీత కార్మికులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

# బాలల హక్కులకు భంగం కలగకుండా చూడాలి

## ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు, హక్కుల కమిషన్ చైర్మన్ అప్పారావు



నెల్లిమర్ల, జూలై 30 ప్రభాతవార్త

బాలల హక్కులకు భంగం కలగకుండా చూడాలని, అలాగే వసతి గృహంలో సదుపాయాల కొరత లేకుండా చూడాలని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు సూచించారు. వారు ఆదివారం నెల్లిమర్లలోని ఎంజెపి మత్స్య కార బాలుర గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్దులకు అందుతున్న వసతి, విద్యా సదుపాయాలపై ఆరా తీశారు. విద్యార్దులతోనూ, ఉపాధ్యాయులతోనూ వేర్వేరుగా మాట్లాడారు. విద్యార్దుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో మంచాలు బాగోలేవని, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండవని విద్యార్దులు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్‌బాబు, బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ విద్యార్దుల హక్కుల కు భంగం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిషా ్కరానికి చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. అంతకు ముందు కేసలి అప్పారావు ఎంజెపి ఎపి బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడారు.బాలికలు నిత్యజీవితంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇబ్బందులు ఎదుర్కొన్నా, వేధింపులకు గురయినా తమకు తెలియజేయాలని అన్నారు. అపరిచిత వ్యక్తులకు దూర ంగా వ్యవహరించాలని సూచించారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికే 'గడప గడపకు...'

## ఎంఎల్‌ఎ బడ్డుకొండ, ఎంఎల్‌సి సురేష్‌బాబు

నెల్లిమర్ల, జూలై 30 ప్రభాతవార్త



ప్రజల సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కొండవెలగాడలో ఆదివారం గడప గడపకు... కార్యక్రమాన్ని జెడ్‌పిటిసి గదల సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు గ్రామంలో అన్ని వీధుల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. అలాగే వారికి వైసిపి ప్రభుత్వం నుంచి అందిన ఆర్థిక సదుపాయాల గురించి వివరించారు.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ తమ వైసిపి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం అని అన్నారు. ప్రతి ఇంటికి లక్షలాది రూపాయిల ఆర్థిక లబ్ది చేకూరిందని వివరించారు. మళ్లీ సిఎంగా జగన్మోహనరెడ్డి వచ్చేలా ప్రజలు ఆశీస్సు లు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబల్ల సుధారాణి, ఎపిఎస్‌ఆర్‌టిసి రీజనల్ చైర్‌పర్స న్ గదల బంగారమ్మ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబల్ల శ్రీరాములునాయుడు, వైస్ ఎంపీపీ సారికి వైకుంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, తుమ్మలపేట పిఎసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు, వైసిపి నాయకులు కర్రోతు వెంకటరమణ, వాళ్లె అప్పలనాయుడు, బెల్లాన రామారావు, మక్కువ రమణ, ఎంపీటీసీ సంగంరెడ్డి జగన్నాథం, సంగిరెడ్డి శ్రీను, సాంబ తదితరులు పాల్గొన్నారు

# ప్రసిద్ధ పుణ్యక్షేత్రం...రామతీర్థం

## ఇటు ఆధ్యాత్మికం... అటు పర్యాటకం



నెల్లిమర్ల, జూలై 30 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్య క్షే త్రంగా విరాజిల్లుతున్న రామతీర్ధంలోని శ్రీ రామస్వామి వారి దేవస్థానం 16వ శతాబ్దంలో నిర్మించబడింది. అప్పటి విజయనగర మహారాజు శ్రీపూసపాటి సీతారామచంద్రగజపతి ఈ ఆలయాన్ని నిర్మించినట్లు క్షేత్ర మహాత్యం ద్వారా తెలుస్తున్నది.దేవస్థానం పక్కనే 800 అడుగుల ఎత్తులో ఉన్న నీలాచలం ఆ కొండపై ఎన్నెన్నో అందాలు తో కూడిన రామతీర్థం ప్రాంతం అందర్ని అలరిస్తుంది.అలాగే ఎన్నో అనుభూతులను మిగులుస్తుంది.ఇక్కడ మరో ప్రత్యేకత ఏమిటంటే భూమికి సమాంతరంగా ఉన్న తెల్లటి శేషాచలం అనే బల్లపరుపు కొండపై దేవస్థానం మొత్తం రాతి పలకల పేర్పుతో నిర్మించడాన్ని చారిత్రక కట్టడాల విశిష్టతకు నిలువుటద్దంలా నిలుస్తున్నది. జిల్లా కేంద్రం విజయనగరానికి ఈ రామతీర్థం పుణ్యక్షేత్రం 15 కిలో మీటర్ల దూరంలోనూ, మండల కేంద్రం నెల్లిమర్ల 5 కిలో మీటర్ల దూరంలోనూ ఉంది. విజయనగరం నుంచి నెల్లిమర్ల, రణస్థలం మీదుగా శ్రీకాకుళం పోయే రోడ్డు మార్గంలో ఈ క్షేత్రం ఉన్నది.

### రెండో భద్రాచలం....



రామతీర్థంలోని 16వ శతాబ్దంలో నిర్మించిన రామ స్వామి వారి దేవస్థానం రెండో భద్రాద్రిగా పేరుగాంచింది. ఈ ఆలయంలో శ్రీరామనవమితో పాటు శివరాత్రి నాడు, ఏటా భీష్మ ఏకాదశి నాడు పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తారు. ఉగాది పర్వదినం నుంచి ప్రారంభమయ్యే శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు శ్రీరామ నవమి నాడు దేవస్థానం వెనుక ఉన్న నాలుగు ఎకరాల విశాలమైన స్థలంలో శ్రీరామనవమి కళ్యాణోత్సవాలు ఏటా ఘనంగా జరుగుతాయి. ఈ ఉత్సవాలను తిలకించేందుకు విజయనగరం,శ్రీకాకుళం జిల్లాల వారితో పాటు ఒడిషా వాసులు కూడా వస్తుంటారు. ఈ ఉత్సవాలకు సుమారు 50 వేల మంది హాజరయ్యే అవకాశం ఉంది. రెండు రోజుల పాటు జరుగనున్నఈ శివరాత్రి జాతరకు రోజుకు లక్ష మంది భక్తులు హాజరవుతారు.దేవస్థానం క్షేత్ర పాలకుడు, శ్రీ ఉమా సదాశివ స్వామి ఆలయం ఇక్కడే ఉండడం వల్ల కార్తీక మాసంలో భక్తులు ఇక్కడకు తరలి వస్తారు. భీష్మ ఏకాదశి నాడు జరిగే సీతారాముల తిరుక్కళ్యాణోత్సవం ముగిసిన తర్వాతే ఈ ప్రాంతీయులు వివాహాలు చేసుకోవడం ఆనవాయితీ

### అనుభూతిని మిగిల్చే నీలాచలం ....



రామతీర్థం రామస్వామి వారి దేవస్థానానికి ఉత్తర దిక్కున 800 అడుగుల ఎత్తులో ఉన్న నీలాచలం కొండకు వివిధ అనుభూతుల సమాహారంగా ప్రత్యేకత ఉంది. అరణ్య వాసంలో పాండవులు ఈ కొండ పై సంచరించారని చారిత్రక కథనం ఉండడం వల్ల ఈ కొండపై ఉన్న చారిత్రక ఆధారాలను చూసి ఆనందించేందుకు రామతీర్థం వచ్చిన ప్రతి భక్తుడు, పర్యాటకుడు ఉబలాటపడతారు. ప్రధానంగా ఈ కొండ ఎక్కేందుకు మెట్టు మార్గంలేక ఎన్నో కష్టాలు ఎదుర్కోవాల్సి ఉన్నప్పటికి పర్యాటకులు కొండ ఎక్కేందుకు ఎపుడూ వెనుకాడలేదు. అయితే గత ఏడేళ్ల కిందట కొండపైకి మెట్ల నిర్మాణం చేపట్టడంతో ఇపుడు మీదకు వెళ్లడం సుళువయింది. కొండ పైకి ఎక్కగానే కోదండరాముడు దర్శన మిస్తాడు. కొండ ఎక్కిన ప్రతివాడు కొండ పై భాగానికి ముఖ ద్వారంగా ఉన్న కోదండ రాముని దర్శించుకుని ఆ ఆలయంలోనే కొంత సేపు సేద తీరుతారు. ఆ తర్వాత కొండపై పర్యటనకు వెళతారు. .అలాగే ఈ కొండ పై కోదండ రాముని ఆలయం వెనుక నే ఉన్న నీటి మడుగు సంవత్సరంలో 365 రోజులు నీటి నిండి ఉండడం విచిత్రంగా భావిస్తారు. మండు వేసవిలో కూడా ఆ నీటిమడుగులో అదే స్థాయిలో నీరు ఉండడం వెనుక కారణాలు ఏమిటన్నవి ఇంత వరకు స్పష్టం కాలేదు.యాత్ర ల సమయాల్లో ఈ నీటి మడుగు చుట్టూ దేవస్థానం సిబ్బంది హెచ్చరిక బోర్డులు కూడా పెడతారు. కొండపై భీముని బుర్ర, భీముని గుహ, పాండవుల పంచలు, సీతమ్మతల్లి పురటి మంచం తదితర ప్రాంతాలు పర్యాటకులు చూసేందుకు కనువిందు చేస్తాయి. అరణ్య వాస కాలంలో పాండవులు ఈ కొండ పై దాక్కున్నప్పుడు ఎత్తుగా ఉన్న మరో కొండ ఈ కొండపై పడకుండా భీముడు తన బుర్రతో అడ్డి మీద కొండను పడకుండా చేశాడని చారిత్రక కథనం. భీముని బుర్ర కథనాన్ని నమ్మించే విధంగా అక్కడ పెద్ద బండ రాతి కింద భాగంలో ఒక అచ్చు ఇప్పటికీ ఉండడం కథనానికి మరింత బలాన్ని చేకూరుస్తున్నది. అక్కడికి వెళ్లే ప్రతి పర్యాటకుడు కూడా ఆ అచ్చులో తమ బుర్రలను పెడుతుంటారు. అలా చేస్తే భీముడంతటి శక్తి మనకూ వస్తుందని నమ్మకం. ఈ కొండ పక్కనే ఉన్న గురుభక్త కొండ బౌద్ధారామాల నిలయం గా ఉంది. బౌద్ధులు సంచరించిన దాఖలాలు ఈ కొండపై ఇప్పటికీ ఉన్నాయి. బౌద్ధుల సమావేశ గదులు, ప్రార్ధనా మందిరాల అవశేషాలు ఇప్పటికీ ఉన్నాయి. అటు ఆధ్యాత్మికంగా, ఇటు చారిత్రాత్మకంగా రామతీర్థం పేరు గాంచింది. దేవస్థానం లోని దైవాలకు ధూపదీప నైవేద్యాలకు సుమారు 880 ఎకరాల భూమిని అప్పటి పూసపాటి వంశీయులు దేవస్తానానికి కేటాయించారు. భూములు సాగు చేస్తు న్న రైతులు ఇస్తున్న కౌలుతో పాటు భక్తులు సమకూర్చిన విరాళాలు, ఇతర ఆదాయంతో ఈ దేవస్థానం ప్రసిద్ది చెందింది. ఈ దేవస్థానానికి వార్షికాదాయం కోటి రూపాయిలకు పైగా ఉంటుంది.

# రూ.768.30కోట్లతో అభివృద్ధి పనులు

## మళ్లీ మా ప్రభుత్వమే వస్తుంది: విమర్శలు చేసే అర్హత టిడిపి కి లేదు

## గజపతినగరం ఎంఎల్‌ఎ బొత్స అప్పలనర్సయ్య

గజపతినగరం, జూలై 30 ప్రభాతవార్త



గజపతినగరం నియోజక వర్గంలో 768 కోట్ల రూపాయిలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎంఎల్‌ఎ బొత్స అప్పలనర స్యయ్య వెల్లడించారు.'ప్రభాతవార్త'తో ఆయన గజపతి నగరంలో మాట్లాడారు.పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ అమలుచేసిన ఘనత సిఎం జగన్మోహనరెడ్డిదేనని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంతో పాటు గజపతినగరం నియోజకవర్గం లో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో సాగు తున్నదని అన్నారు. వివిధ సంక్షేమ పధకాల ద్వారా 3,13,736 మంది లబ్దిపొందారని అన్నారు. వైఎస్ఆర్ పించన్లు 319.86 కోట్లు, వైఎస్ఆర్ రైతు భరోసా 135.34 కోట్ల రూపాయలు,వైఎస్ఆర్ చేయూత 68.39 కోట్లు,వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ 15.09 కోట్లు, ఆసరా 64.96 కోట్లు, అమ్మ ఒడి 62.44 కోట్లు, జగనన్న విద్యాదీవెన 32.35 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. అలాగే జగనన్న వసతి దీవెన 13.20కోట్లు, చేదోడుకు 4 కోట్లు, వ్యవసాయ భీమా 5.81 కోట్లు లబ్దిదారులకు చేరిందని అన్నారు. అలాగే 4.012 కుటుంబాలకు స్థలంలో పాటు ఇళ్లు,మరో 2.184 కుటుంబాలకు ఇంటి స్థల పట్టాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం ఇంతలా ప్రజలకు ప్రయోజనం చేకూర్చిన దాఖలాలు లేవని ఆయన వివరించారు. ఒక్క గజపతిగరం నియోజక వర్గ ంలోని ఇప్పటివరకు కొత్తగా 57,107 రేషన్ కార్డులు మంజూరుచేసినట్లు ఆయన చెప్పారు. ప్రజా సంక్షేమం పట్ల తమ ప్రభుత్వ చిత్తశుద్దిని అర్ధం చేసుకోవచ్చని ఆయన పూర్కొన్నారు.ప్రతి గ్రామపంచాయితీలోనూ శాశ్వత ప్రయోజన భవనాలను వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం సమకూర్చిందని అన్నారు. గజపతినగరం నియోజకవర్గంలోనే మొత్తం 74.96కోట్ల తో 321 భవనాలు నిర్మించినట్లు వివరించారు. 31.37 కోట్ల రూపాయిలతో 87గ్రామ సచివాలయాలు,18.31 కోట్ల రూపాయిలతో 84 రైతు భరోసా కేంద్రాలు, 12.25 కోట్ల రూపాయిలతో 69 వైఎస్ఆర్ వెల్‌నెస్ సెంటర్లు, 8.08 కోట్ల రూపాయిలతో 50మిల్ క బల్క్ కూలింగ్ సెంటర్లు,4.96 కోట్లతో 31 డిజిటల్ లైబ్రరీలు నిర్మించి ప్రజలకు అందుబాటులోనికి తీసుకువచ్చినట్లు ఎంఎల్‌ఎ అప్పలనర్స య్య స్పష్టం చేశారు. గజపతినగరం ప్రజల దీర్ఘకాల డిమాండ్ బైపాస్ రోడ్డు పాదయాత్ర సమయంలో సిఎం హామీ ఇచ్చి నిలబెట్టుకున్నారని అన్నారు. 40 కోట్ల రూపాయిలతో బైపాస్ రోడ్డు పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. టిడిపి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విజయనగరం నుంచి గజపతినగరం వరకు శిధిలమైన రాయ్‌పూర్ హైవేకు తాము అధికారంలోనికి వచ్చిన వెంటనే సుమారు 19.73 కోట్ల రూపాయిలతో మరమ్మత్తులు చేయించామని ఆయన వివరించారు. 116.44 కోట్ల రూపాయిలతో చేపట్టిన రాయ్‌పూర్ -విశాఖపట్నం హైవే విస్తరణ పనులు కొలిక్కి వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మానాపురం రైల్వే గేట్ వద్ద 22 కోట్ల రూపాయిలతో ఫ్లైఓవర్ వంతెన పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. విజయనగరం - బౌడారా రోడ్డు కొట్టక్కి వరకు 81.80 కోట్ల రూపాయిలతో పనులు జరుగుతున్నాయని అన్నారు.నియోజకవర్గంలో 768.30 కోట్ల రూపాయిలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టడానికి తెలుగుదేశం పార్టీ ప్రయత్నిస్తున్నదని ఆయన విమరి ్శంచారు. తమపై విమర్శ చేసేందుకు టిడిపి కి అర్హతలేదని ఆయన స్పష్టం చేశారు. టిడిపి నాయకులు ఎన్ని కుతంత్రాలు పన్నినా ఫలించవని ఆయన పేర్కొన్నారు. మళ్లీ తమ ప్రభుత్వం అధికారంలోనికి రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# సమ్మె తాత్కాలిక విరమణ

రామభద్రపురం. జూలై 30 ప్రభాతవార్త

సమ్మె తాత్కాలిక విరమన ఎందుకంటే పాలకవర్గం కార్మికులకు మద్య జరగిన చర్చలు సందర్భంగా పాలకవర్గం మార్చి నుంచి వేతనాలు పెంచడానికి అంగీకరించింది. ఈ సందర్భ ంగా ఏడుగురికి 5,700 అయితే ఇప్పుడు 7,200 ఏడుగురికి 8,200,ఇప్పుడు తొమ్మిది వేలుకి పెరిగింది. అయితే ప్రస్తుతానికి ఆ రకంగా మేము ఇవ్వలేం కాబట్టి తాత్కాలికంగా పెంపుదల చేయగలమని కార్మికులకు మాకు పాలకవర్గాలకు మధ్య జరగిన చర్చల సందర్భంగా అంతగీకారం కుదిరింది. సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసుకోవడం జరిగింది. ఈ సమ్మె కాలంలో సహకరించిన ప్రజలందరికీ సిటియు తరపున ఏపి గ్రామ పంచాయతీ వర్కర్స్ తరపున అబినందనలు తెలియజేస్తున్నాం. ఏదైతే మార్చి బడ్జెట్‌లో పది వేల రూపాయలు పెంపుదల చేయకపోతే మళ్ళీ సమ్మెకు వెళ్ళేందుకు వెనుకాడమన్నారు.

# బూత్ కన్వీనర్లు పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

బొబ్బిలి, జూలై30, ప్రభాతవార్త



బూత్ కన్వీనర్లు పార్టీ బలో పేతానికి కృష్టిచేయాలని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు కోరారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి సమావేశం ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలుపై ప్రతీ కార్యకర్త గుర్తించి ఆసమస్యపరిస్కరం అయ్యే విధంగా మనం ప్రయత్నం చేయాలని అన్నారు.ప్రతీ కార్యకర్త, బూత్‌కమీటి మెంబర్లు ప్రతీ ఓటరును కలసి పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేవిదంగా మనం వారికి తోడ్పడి పార్టీఅభిమాన్ని పొందేవిదంగా కృషిచేయాలని అన్నారు.2024లో వచ్చే ఎన్నికలకు మన వైఎస్ఆర్ పార్టీ మెజార్టీ కోసం మీరుచేసే పనితనం నుంచి వస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి శంబంగి లక్ష్మి, జెడ్పీటీసి సంకిలిశాంతకుమారి, మండలపార్టీనాయకులు శంబంగి వేణుగోపాలనాయుడు, పట్టణపార్టీ అధ్యక్షుడు ఇంటి గోపాలరావు జేఏసి కన్వీనర్ విస్స, తమ్మిరెడ్డి దామోదరరావు, మున్సిపల్ చైర్మన్ సావువెంకటమురళీకృష్ణారావు, నాలుగు మండలాకు చెందిన జెడ్పీటీసిలు, ఎంపిపిలు, బూత్ కమిటీ లీడర్లు పాల్గొన్నారు.

# విద్యకు పెద్దపీట శ్రీచింతామణి ట్రస్టు ధ్యేయం



కవిటి, జూలై30ప్రభాతవార్త

విద్యకు పెద్దపీట శ్రీచింతామణి ట్రస్టు ద్యేయం అంటూ స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు.ఈమేరకు ఆది వారం మండలకేంద్రంలో శ్రీచింతామణి ట్రస్టు హైదరాబాద్ వారు సౌజన్యంతో ఐఐటికి ఎంకికైన విధ్యార్ధికి 20వేల రూపాయిల ఆర్ధిక సహకారం అందించే కార్యక్రమము సర్పంచ్ పూడి లక్ష్మణరావు చేతుల మీదుగా జరిగింది.ఈ సందర్భముగా పూడి లక్ష్మణరావు మాట్లాడుతూ ఇప్పటికే ఎందరో పేద తెలివైన విధ్యార్ధులకు శ్రీచింతామణి ట్రస్టు హైదరాబాద్ వారు సహకారం అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమములో మండలకోప్స న్ పాండవ చంద్రశేఖర్,మాజీ సర్పంచ్ ఆరంగి మధు,గ్రామపెద్దలు బెందాళం రమణమూర్తి,పొల్లాయి లక్ష్మణమూర్తి,పొల్లాయి సంత కేశవరావు,పొల్లాయి ఉమామహేశ్వరరావు,జన్ని లోకనాధం,ఉషోదయ కార్యదర్శి పులకల వెంకటరావు,జన్ని లోకనాధం,పందిరి ధశరధరామమూర్తి,ఉపాధ్యాయులు నెయ్యిల విశ్వనాధం,పొల్లాయి వాసులతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# ఉద్ధానం అభివృద్ధికి కృషిచేస్తా : ఎంఎల్‌సి నర్తు రామారావు

కవిటి, జూలై30ప్రభాతవార్త



ఉద్ధానం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తానంటూ ఎంఎల్‌సి నర్తు రామారావు అన్నారు.ఈమేరకు ఆదివారం మండలం శవసాన పుట్టుగ గ్రామములో ఎంఎల్‌సి నర్తు రామారావు దంపుతులకు ప్రజలు ఘనంగా సన్మానించే కార్యక్రమము చేపట్టారు.ఈ సందర్భముగా నర్తు రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నారని అందులోని బాగంగానే నన్ను ఎంఎల్‌సిగా చేసారని అన్నారు.ఉద్ధానం ప్రాంతంలో ఉన్న ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోయి పరిష్కారం అయ్యే దిశగా ప్రయత్నాలు చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమములో ఎంపిపి కడియాల పద్మప్రకాష్,మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు పులకల శ్రీరాములు, నేతలు మద్దిల ఈశ్వరరావు,దట్టి అజయ్,లక్ష్మణరావు, లక్ష్మణరావు తోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కోటబొమ్మాళి, జూలై 30 ప్రభాతవార్త

మండలం జాతీయ రహదారిపైన పొడుగుపాడు గ్రామం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పోలాకి మండలం రెల్ల గోదాయవలస గ్రామానికి చెందిన పిలక పున్నయ్య గాయపడ్డాడు. పున్నయ్య కోటబొమ్మాళి వైపు నుంచి ద్విచక్ర వాహనంపై వస్తుండగా పొడుగుపాడు వద్దకు వచ్చేసరికి ఒక్కసారిగా రోడ్డు క్రాస్ చేసే ప్రయత్నంలో వెనుక నుంచి వచ్చిన మరో మోటార్ సైకిల్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఎస్సై ఎస్‌కె.మహమ్మద్ ఆలీ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆ నలుపు పోవాలంటే !



ముఖంపై చిన్న మచ్చ వచ్చినా అది తగ్గే వరకూ ఏవేవో క్రీములు రాస్తుంటాం. అందమైన చేతులు, కాళ్ల కోసం మానిక్యూర్, పెడిక్యూర్ చేయిస్తూ ఉంటాం.

ముఖంపై చిన్న మచ్చ వచ్చినా అది తగ్గే వరకూ ఏవేవో క్రీములు రాస్తుంటాం. అందమైన చేతులు, కాళ్ల కోసం మానిక్యూర్ పెడిక్యూర్ చేయిస్తూ ఉంటాం. కానీ మోకాళ్లు, కాలి మడమలు, మోచేతుల్ని మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటాం. దీనివల్ల అక్కడి చర్మం గరుకుగా, నల్లగా మారుతుంది. ఇలాంటప్పుడు ఇంటి చిట్కాలతో ఈ సమస్యనెలా దూరం చేయొచ్చంటే..

**పచ్చిపాలు-బాదం :** ఐదు బాదం గింజలను తీసుకుని నాలుగు గంటలు పచ్చి పాలల్లో నానబెట్టి పేస్టులా చెయ్యాలి. దీనిని మోచేతులు, కాళ్ళ, నల్లగా ఉన్న చోట రాసి ఆరాక శుభ్రం చేస్తే సరి. బాదంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి.

**కలబంద గుజ్జు :** చర్మ సమస్యలకు కలబంద మంచి మాయిశ్చరైజర్ లాగా పని చేస్తుంది. ఈ గుజ్జని గురుకుగా ఉన్నప్రదేశాల్లో రాసి మృదువుగా మర్దన చేయాలి. ఆరాక చల్లటి నీటితో కడిగితే ఫలితం ఉంటుంది.

**నిమ్మరసం..** ఇది సహజ క్లీనరుగా పని చేస్తుంది. శరీరంపై పేరుకున్న మృతకణాలను సులభంగా తొలగిస్తుంది. నిమ్మచెక్క పై కొద్దిగా ఉప్పు వేసి మోచేతి, కాళ్ల, మడమలు పై రుద్దాలి. కొంత సేపు ఆగాక గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే సరి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే మేలు.

**వెనిగర్:** పెరుగులో ఉండే లాక్టిక్ యాసిడ్ చర్మాన్ని కాంతిమంతం చేయడమే కాకుండా తేమగా ఉంచుతుంది. రెండు చెంచాల పెరుగులో మూడు చుక్కల వైట్ వెనిగర్ కలిపి నల్లగా ఉన్న ప్రాంతంలో రాయాలి. ఆరాక వేడి నీటితో కడిగితే సరి.

**చక్కెర ..** స్పూన్ చక్కెరలో నాలుగైదు చుక్కలు ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మోచేతులపై పదిహేను నిమిషాలు స్క్రబ్ చేసి గోరువెచ్చని నీటితో కడగాలి. ఆలివ్ ఆయిల్ చర్మాన్ని తేమగా ఉంచుతుంది. చక్కెర మృత కణాలను తొలగిస్తుంది. ❑

# ప్రపంచవ్యాప్తంగా అభిమానులు..



కుస్తీ పోటీలకు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ (వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్) పెట్టింది పేరు. ఈ టెలివిజన్ రియాలిటీ షోకు ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్నారంటే అతిశయోక్తి కాదు. ఇందులో పాల్గొనే రెజ్లర్లకు గ్లోబల్ స్థాయిలో గుర్తింపు లభిస్తుంటుంది. అయితే ఈ పోటీల్లో పురుషుల హవానే ఎక్కువగా కొనసాగుతుంటుంది. మహిళలు ఇందులో అరుదుగా రాణిస్తుంటారు.


కానీ కెనడాకు చెందిన నటాలియా మాత్రం ఈ రంగంలో 15 ఏళ్లకు పైగా రాణిస్తూ సూపర్‌స్టార్‌గా పేరు సంపాదించుకుంది. ఈ క్రమంలో ఆరు గిన్నిస్ రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. రెజ్లర్. అంతేకాదు ఆమె తాత స్టుహర్ట్ కూడా ప్రముఖ రెజ్లర్. ఇతని పేరు మీద కెనడాలో రెజ్లింగ్ ఈవెంట్లు జరుగుతుంటాయి. వీరి స్ఫూర్తితోనే నటాలియా చిన్నప్పటి నుంచే రెజ్లింగ్‌పై మక్కువ పెంచుకుంది. ఇందుకోసం ప్రొఫెషనల్ రెజ్లింగ్‌తో పాటు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకుంది. ఆ కుటుంబంలో రెజ్లింగ్‌లో శిక్షణ తీసుకున్న మొదటి మహిళ నటాలియానే కావడం విశేషం.

**మొదటి ఛాంపియన్‌షిప్‌లోనే....** నటాలియా తన రెజ్లింగ్ కెరీర్‌ను 2003లో ప్రారంభించింది. స్థానికంగా జరిగిన ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడం ద్వారా రెజ్లింగ్‌లోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఇంగ్లాండ్, జపాన్‌లలో జరిగిన పలు ఛాంపియన్‌షిప్‌లలో పాల్గొంది. ఈ క్రమంలో 2005లో మొదటిసారి జరిగిన 'స్టాంపీడ్ ఉమెన్స్ ఫసిఫిక్ ఛాంపియన్షిప్'లో విజయం సాధించి తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది.

**అలుపెరగని ప్రయాణం...** నటాలియా రెజ్లర్‌గా గుర్తింపు తెచ్చుకోవడంతో 2007లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ (వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్ మెంట్)తో ఒప్పందం చేసుకుంది. అప్పటి నుంచి దాదాపుగా 15 ఏళ్లుగా తన ప్రయాణాన్ని కొనసాగి స్తోంది. ఈ క్రమంలో అనేక పోటీల్లో పాల్గొంది. 2008 విక్టోరియాతో కలిసి మొదటిసారి స్మాక్‌డౌన్ పోటీల్లో పాల్గొంది. ఈ క్రమంలో 2010లో 'దివస్ ఛాపియన్ షిప్' 2017లో స్మాక్‌డౌన్ ఛాంపియన్‌షిప్'లను సొంతం చేసుకుంది. తద్వారా ఈ రెండు ఛాంపియన్ షిప్‌లు గెలుచుకున్న మొదటి మహిళగా ఘనత సాధించింది.

**గిన్నిస్ రికార్డులు ఇలా ....** నటాలియా రెజ్లింగ్‌లో ఎన్నో మరపురాని విజయాలను సొంతం చేసుకుంది. ఆమె ప్రతిభకు గుర్తింపుగా ఆరు గిన్నిస్ రికార్డుల్లో చోటు దక్కింది. ఇటీవలే జరిగిన ఓ కార్యక్రమంలో ఆమెకు ఈ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె గిన్నిస్ రికార్డుల గురించి తెలుసుకుందాం..

- డబ్ల్యూ డబ్ల్యూలో భాగంగా నటాలియా 1514 మ్యాచ్‌ల్లో పాల్గొంది. ఇందులో 663 విజయాలను సొంతం చేసుకుంది. అ క్రమంలో ఎక్కువ మ్యాచ్‌ల్లో



పాల్గొనడంతో పాటు అధిక విజయాలను నమోదు చేసిన మహిళగా రెండు గిన్నిస్ రికార్డులను దక్కించుకుంది.

- వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో భాగంగా స్మాక్‌డౌన్, రా (ఆర్ఎడబ్ల్యూ) మ్యాచ్‌లు జరుగుతుంటాయి. ఈ క్రమంల నటాలియా 200 స్మాక్‌డౌన్ మ్యాచ్‌లు, 174 రా మ్యాచ్‌ల్లో పాల్గొంది. వీటిలో కూడా అత్యధిక మ్యాచ్‌ల్లో పాల్గొన్న మహిళగా మరో రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.
- డబ్ల్యూడబ్ల్యూఇలో లైవ్ మ్యాచ్‌లు కూడా జరుగుతుంటాయి. వీటిని 'రెజిల్ మేనియా'. ప్రీమియం లైవ్ ఈవెంట్ (పిఎల్ఇ)'గా పిలుస్తుంటారు. నటాలియా 8 రెజిల్ మేనియా, 75 ప్రీమియం లైవ్ ఈవెంట్స్‌లో పాల్గొంది. అలా మరో రెండు గిన్నిస్ రికార్డులను కొల్లగొట్టింది. దీంతో మొత్తంగా ఆరు గిన్నిస్ ఆరు గిన్నిస్ రికార్డులను తన ఖాతాలో వేసుకుంది.

**రెజ్లర్‌నే పెళ్లాడి !**

- నటాలియా తన చిన్ననాటి స్నేహితుడు టైసన్ కిడ్‌ని 2013లో పెళ్లి చేసుకుంది. ఇతను కూడా రెజ్లరే కావడం విశేషం.
- నటాలియా రింగ్ బయట కూడా మంచి పేరు సంపాదించుకుంది. ఆమె డబ్ల్యూడబ్ల్యూకి సంబంధించిన 8 వీడియో గేమ్స్‌లో పాల్గొంది.
- నటాలియా పలు సిరీస్‌ల్లోనూ నటించి మెప్పించింది. ప్రముఖ సిరీస్ 'టోటల్ దివాస్'లోని అన్ని భాగాల్లోనూ నటించింది.
- నటాలియా యుక్త వయసులో ఉన్నప్పుడు సేల్స్ ఉమన్‌గానూ పని చేసింది.
- నటాలియాకు పిల్లులంటే చాలా ఇష్టం తన పెంపుడు పిల్లుల కోసం ప్రత్యేకంగా ఇన్‌స్టాగ్రామ్ ఖాతను కూడా నిర్వహిస్తోంది. ❑

## చెలి చిట్కా

శ్వాస సంబంధ సమస్యలకు పుదీనా చక్కటి ఔషధంలా పనిచేస్తుంది. జలుబూ, గొంతునొప్పి లాంటి వాటిని వెంటనే తగ్గిస్తుంది. ఒక గిన్నెలో వేడినీటిని తీసుకుని దాంట్లో కొన్ని చుక్కల పుదీనా నూనె వేసి ఆవిరి పట్టు కున్నా ఉపశమనం లభిస్తుంది. ❑

# నిద్రపోయాక మాట్లాడండి !

అతికోపం. ఏదైనా చెడ్డ అలవాటు.. మార్చుకోమని పిల్లలకు చెబితే ఓ పట్టాన మారరు. దీంతో ఒక్కోసారి చేయి చేసుకుంటూ ఉంటాం. అలాంటప్పుడు వాళ్ల నిద్రలోకి జారుకున్నాక చెప్పిచూడండి. లాభముంటుంది అంటున్నారు మానసిక నిపుణులు.

❖ పిల్లల్లో మార్చాలనుకుంటున్న అలవాట్లేంటి? ఉదాహరణకి



తిండి దగ్గర పేచీలు, అతికోసం, కొట్టడం, పక్కతడిపేయడం.. ముందు వీటిని ఓ జాబితాగా రాసుకోవాలి. వాటిని వారు పడుకున్నాక తల, ఒళ్లు నిమురుతూ తీరు మార్చుకోమని చెప్పాలి. జాబితా అయిదు దాటకుండా చూసుకోవాలి. మరీ ఎక్కువైతే చిన్నారికి ఇబ్బందే.

❖ గొంతు మంద్రంగా ఉండాలి. నెమ్మదిగా మాట్లాడాలి. మీ ప్రేమనూ మాటల్లో వ్యక్తం చేస్తూ చెబితే ఇంకా మంచిది. కన్నా.. నేనూ అమ్మని. నువ్వంటే నాకు చాలా అంటే చాలా ఇష్టం. నీకు కొన్ని కబుర్లు చెప్పనా అంటూ మొదలు పెట్టండి.

❖. తర్వాత తనలో ఏవి మారితే బాగుంటుందో వాటిపై మాట్లాడాలి. అయితే మాటల్లో సానుకూలత కనిపించాలి. నీకు కోపం ఎక్కువగా వస్తోంది కన్నా. అది తగ్గించుకుంటే అందరూ నిన్ను ఇష్టపడతారు. తగ్గించుకో సరేనా.. కూరగాయలన్నింటినీ తినాలి. అప్పుడే కదా..నీకు బలమొస్తుంది. తినాలి సరేనా అంటూ మాట్లాడండి.

❖ ఇలా రోజూ 5 నిమిషాలు మాట్లాడితే సరిపోతుంది. అయితే రోజూ ఎంచుకున్న వాటినే చెప్పాలి. నెగెటివ్ వాక్యాలకు చోటివ్వొద్దు. కావాలంటే పేపర్ మీద రాసుకున్నా మంచిదే. ఇలా కనీసం నాలుగు వారాలు చెబితే మార్పు స్పష్టంగా కనిపిస్తుందట. బిడ్డ పడుకున్న గంట లోపు అయినా.. నిద్ర లేచే గంట ముందు అయినా మాట్లాడొచ్చు. నిజానికి ఇది ప్రపంచ వ్యాప్తంగా ఎప్పట్నుంచో వాడుకలో ఉన్నదేనట. ఆ సమయంలో మెదడు అంతశ్చే తనంగా పనిచేస్తూనే ఉంటుంది. మనం మాట్లాడే మాటలు మెదడులో నిక్షిప్తమై కోరుకున్న మార్పునకు కారణమవుతాయన్న మాట. ❑

# మొటిమలకు మంచి మందు

- టీ ట్రీ నూనె మొటి మలకు మంచి మం దు. ఇది చర్మంలో త్వరగా ఇంకి పోతుంది. దీంతో ముఖాన్ని రాత్రి సమ యాల్లో మృధువగా మర్దనా చేసుకుంటే మొటిమలు రాకుండా పరిరక్షిస్తుంది.
- తలలో చుండ్రు కూడా మొటి మలకు ప్రభావాన్ని చూపుతాయి. మరికొందరికి సబ్బు, షాంపూవంటివి మారినప్పుడు కూడా మొటిమలు వస్తాయి. కొందరిలో హార్మోన్ల ప్రభావమూ కారణమవుతుంది. వైద్యులను సంప్రదించి ఈ సమస్యనుంచి బయటపడాలి.
- మొటిమలు తగ్గుముఖం పడుతున్నప్పుడు చాలామంది గొటితో గిల్లుతుంటారు. దీన్ని వల్ల ఆ ప్రాంతంలో మచ్చలేర్పడి శాశ్వతంగా ఉండి పోతాయి. వీటిపై రోజుకి రెండుసార్లు పుచ్చకాయ రసం లేదా తేనె రాస్తే చాలు. మటుమాయం అవుతాయి. ముఖమూ కాంతులీనుతుంది. ❑

# చినుకుల్లో చింత లేకుండా..








రెండు రోజులు గట్టిగా మబ్బేస్తే.. దుస్తులు ఆరబెట్టడం ఎలా? అనే చింత మొదలవుతుంది. ఆరని బట్టలు ముక్క వాసన వస్తుంటే ఇంట్లో ఉండటం కష్టమే. ఈ చిక్కులేకుండా చేస్తున్నాయీ స్టాండులు. తక్కువ స్థలంలోనే పిల్లల దుస్తులు, సాక్సులు, జేబురూళ్లు, లోదుస్తులు, చొక్కాలని ఇలా తేలిగ్గా ఆరేసుకోవచ్చు. బాల్కనీకి తగిలించుకొనే స్టాండులు కూడా వస్తున్నాయి. పెద్ద పెద్ద దుప్పట్లు ఆరబెట్టుకోవడానికీ స్పైరల్ స్టాండులు వస్తున్నాయి. మీరు ఓ సారి ప్రయత్నించండి..







# శ్మశానంలో శివుడు

ఒకసారి పార్వతి 'నాథా కడిగిన ముత్యంలా కాకుండా ఒళ్లంతా బూడిద పులుముకుని శ్మశానాల్లో తిరుగుతావు. కపాలాలు, ఎముకలు, పాములు కంఠంలో ధరిస్తావు. ఆ దుర్వాసన ఎలా భరిస్తున్నావు? అనడిగింది. పార్వతీ భూతాలు శ్మశానాల్లో తిరుగుతూ ప్రజలను పీడిస్తున్నాయని బ్రహ్మదేవుడు కోరడంతో నేనొక తరుణోపాయం ఆలోచించాను వాటిని కఠినంగా శిక్షించాను. శరణుకోరిన వాటికి అభయమిచ్చి భూత గణాల్లో చేర్చుకున్నాను. ఆ సమస్య తీరడంతో ప్రజలు సంతోషించారు. కానీ మోక్షం మీద అనురక్తితో యోగులు శ్మశానాల్లో యోగసాధన చేయడం ఆరంభించారు. వాళ్లకి సాయపడాలని నేనూ అక్కడే ఉంటున్నాను.



లోకంలో శీతలం. ఉష్ణం అని రెండు తత్వాలుంటాయి. ఈ జగత్తు అంతా సౌమ్యం (పొడిగా ఉండేవి, ఆహ్లాదకరమైనవి, చల్లనివి) ఆగ్నేయం (అగ్ని సంబంధం తీవ్రత కలిగినవి, భీకరమైనవి) అనే రెండింటి కలయికతో ఏర్పడుతున్నాయి. వాటిలో సౌమ్యతకు విష్ణువు, ఆగ్నేయానికి నేను అధిపతులం, రెండూ కలిసిన జగత్తును భరించడం వల్ల ఆగ్నేయ తత్వంతో పాతుకుపోయిన ఆకృతిని ధరించాను. లోక శ్రేయస్సే లక్ష్యం కదా! అంటూ బదులిచ్చాడు శివుడు. ❑

ఆధ్యాత్మికం

# టిఫిన్ అంటే విసుగొస్తోందా..

ఉదయాన్నే పిల్లలకు పెట్టే అల్పాహారం ఆరోగ్యంగానూ, రుచిగాను ఉండాలి. ఏ మాత్రం రుచి తగ్గినా తినేందుకు ఇష్టపడరు. రోజూ ఇదే ఇడ్లీ, దోశ పెట్టినా తినడానికి మారాం చేస్తారు. తృణధాన్యాలతో టిఫిన్లు ప్రయత్నిస్తే రుచితోపాటు పోషకాలూ అందుతాయంటున్నారు నిపుణులు.



**సజ్జలు :** సజ్జపిండిలో, పెరుగు, తాజా కూరగాయ ముక్కలు, తగినంత ఉప్పువేసి బాగా కలపాలి. ఈ పిండితో ఊతప్పం, పునుగులు వేసుకోవచ్చు. గ్రీన్ చట్నీతో తింటే చాలా బాగుంటుంది. కావాల్సినన్ని పోషకాలూ అందుతాయి.

**జొన్నలు..** వీటిలో ఫైబర్, ప్రొటీన్లు అధికం, దీన్ని రవ్వ పట్టిస్తే, ఉప్మా చేసుకొని కొబ్బరి చట్నీతో తినొచ్చు. గ్లూటెన్ రహిత పోషకాలు ఆరోగ్యంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి.

**అరికెలు :** వీటిల్లో క్యాల్షియం ఎక్కువ. కీళ్లనొప్పులు ఉన్నవారు క్రమం తప్పక తీసుకుంటే మంచి ఔషదం లాగా పనిచేస్తాయి. అరికెల్లో కొద్దిగా మెంతులు, మినపప్పు వేసి రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే దోశలు వేసుకుంటే సరి.

వీటితో ఇడ్లీ, దోశ తెలిసిన విషయమే. ఇప్పుడు రాగుల సేమ్యా అమ్ముతున్నారు. దాంతో సాధారణ సేమ్యాతో ఉప్మా చేసుకున్నట్టే తేలికగా చేసుకోవచ్చు. దీంట్లో ఇనుము, క్యాల్షియం, ఫైబర్ అధికం. రక్తహీనతను కూడా దూరం చేస్తుంది. ❑

# బియ్యాన్ని ఇలా కూడా వాడచ్చు !



సాధారణంగా బియ్యంతో ఏం చేస్తాం? అన్నం వండుకోవడం, ఇతర వంటకాలు తయారుచేసు కోవడం.. ఇవే మనకు తెలిసినవి! కానీ బియ్యాన్ని ఇంటి అవసరాల్లో భాగంగా వివిధ రకాలుగా వాడుకోవచ్చంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం రండి..

- మొబైల్ ఫోన్, రిమోట్.. వంటి ఎలక్ట్రానిక్ పరికాలు అప్పుడప్పుడూ పొరపాటున నీళ్లలో పడిపోవడం లేదంటే తడవడం.. వంటివి జరుగుతుంటాయి. ఇలాంటప్పుడు వీటిని బియ్యం నింపిన డబ్బాలో బియ్యంతో కప్పి రెండు గంటల పాటు ఉంచాలి. తద్వారా వాటిలోని తేమను బియ్యం పీల్చుకోవడం గమనించచ్చు.
- బియ్యపు గింజల్ని పేర్చుతూ వివిధ రకాల అలంకరణ వస్తువులు తయారుచేయడం మనం అప్పుడప్పుడూ చూస్తుంటాం. ఓపిక ఉంటే మీరూ ఇలాంటివి సిద్ధం చేసుకోవచ్చు. ఇక ఈ గింజలకు రంగులు అద్దితే మరింత ఆకర్షణీయమైన డెకరేటివ్ పీసెస్ సిద్ధమవుతాయి. వీటికి సంబంధించి యూట్యూబ్‌లో బోలెడన్ని వీడియోలు చూడచ్చు. లేదంటే మీలోని సృజనకు పదును పెట్టచ్చు.
- కిచెన్ కప్‌బోర్డులు, రిఫ్రిజిరేటర్ల నుంచి అప్పుడప్పుడూ దుర్వాసనలు రావడం గమనిస్తాం. ఇలాంటప్పుడు బియ్యం నింపిన బౌల్‌ను ఆయా అల్మరాలు, ఫ్రిజ్‌లో ఓ మూలన ఉంచితే ఆ వాసనను బియ్యం పీల్చేసుకుంటుంది.
- డబ్బాలో నిల్వ ఉంచిన ఉప్పుకు తడి తగిలితే గట్టి పడుతుంది. అలా జరగకుండా ఉండాలంటే అందులో కొన్ని బియ్యపు గింజలు వేసి చూడండి!



- మామిడి, సీతాఫలం.. వంటి పండ్లను త్వరగా పక్వానికి తీసుకురావడానికి కొన్ని రకాల రసాయనాలను వాడుతుంటారు. అలాకాకుండా వాటిని బియ్యంలో కప్పి ఉంచితే సహజంగానే అవి త్వరగా పండుతాయి.
- బియ్యం కడిగిన నీళ్లు, అన్నాన్ని ఉడికించేటప్పుడు వేరు చేసిన గంజిలో బోలెడన్ని పోషకాలుంటాయి. ఈ నీటిని ముఖం, జుట్టు పాదాలు, గోళ్ల సంరక్షణకు.. వేర్వేరు పద్ధతుల్లో ఉపయోగించచ్చు.
- ఇక బియ్యం కడిగిన నీళ్లను కాయగూరలు, పండ్లను శుభ్రం చేసుకోవడానికి వాడుకోవచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఆ నీళ్లలో కాయగూరలు, పండ్లను పావుగంట పాటు ఉంచి.. ఆపై సాధారణ నీటితో మరోసారి శుభ్రం చేస్తే సరిపోతుంది.
- బియ్యాన్ని ఉడికించిన నీటి (గంజి)లో ప్రొటీన్లు, ఫైబర్, మెగ్నీషియం, మాంగనీస్, జింక్.. వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ నీటిలో కాస్త ఉప్పు వేసుకొని తాగితే.. అందులోని పోషకాలు శరీరానికి అంది సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుంది.
- గంజిని మొక్కలకు ఎరువుగా కూడా వాడచ్చంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే పోషకాలు మొక్కల్ని చీడపీడల నుంచి రక్షిస్తాయని చెబుతున్నారు.



- 10 తేమ వల్ల కత్తులు, కత్తెర, వంటి కొన్ని వస్తువులు తుప్పు పట్టడం చూస్తుంటాం. అయితే వీటిని బియ్యం నిల్వ ఉంచే డబ్బాలో వేస్తే ఈ సమస్య ఉండదు.
- తేమ, హ్యుమిడిటీ ప్రభావం వెండి ఆభరణాల పైనా ఉంటుంది. తద్వారా అవికళ తప్పినట్లుగా కనిపిస్తాయి. అలాంటప్పుడు ఒక మెష్ బ్యాగ్‌లో బియ్యాన్ని నింపి.. వీటిని భద్రపరిచే బాక్సులో ఉంచితే ఆ తేమను బియ్యం పీల్చేసుకుంటుంది. అలాగే నిర్ణీత వ్యవధుల్లో ఆ బియ్యాన్ని మార్చడం మర్చిపోవద్దు. ❑

## సువ్వారి బర్త్‌డేకు విస్తృత ఏర్పాట్లు

ఆమదాలవలస, జూలై 30 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ నాయకులు సువ్వారి గాంధీ జన్మదిన వేడుకలు ఈ నెల 31న జరుగనున్నాయి. దీని కోసం సువ్వారి కుటుంబంతో పాటు ఆయన అభిమానులు వీరి వెంట నడుస్తున్న పార్టీ శ్రేణులు సువ్వారి గాంధీ జన్మదిన వేడుకలు విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఆమదాలవలస నియోజకవర్గానికి ఎంతో ప్రత్యేకత ఉంది. కుటుంబ రాజకీయాలు నడుమ అటు స్పీకర్ తమ్మినేని సీతారాం వైకాపాలో కానసాగుతుండగా అతని మేనల్లుడు, ప్రభుత్వ మాజీ విప్ కూన రవికుమార్ టీడీపీలో ఉన్నారు. నియోజకవర్గంలో వీరిద్దరి మధ్య నడుస్తున్న రాజకీయంలో ఇప్పుడు వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఉన ్న సువ్వారి గాంధీ యువతరం నాయకునిగా తన శక్తిని రోజురోజుకు పెంచుకున్నారు. నియోజకవర్గంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతూ వాటి పరిష్కారానికి ముఖ్యమంత్రి స్థాయిలో సువ్వారి చేస్తున్న కృషి ప్రజలకు ఆకట్టుకుంది. ఆమదాలవలస నియోజకవర్గంలోని పెద్ద మండలాన్ని తన జాగీరుగా భావించిన టీడీపీకి ఇప్పుడు పట్టు లేకుండా చేయడం వెనుక సువ్వారి కృషి యువతను కదిలించింది. రాజకీయ పెద్దలను ఒక కుదుపు కుదిపేందుకు సువ్వారి ఆహర్నిశలు శ్రమిస్తున్నారు. కుటుంబ రాజకీయాన్ని కూకటి వేళ్లతో పెకిలించేందుకు తన శక్తిని ఉపయోగిస్తూ నియోజకవర్గంలో ప్రత్యేకతను సంపాదించుకున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ సువ్వారి గాంధీ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిపేందుకు ఆయన అభిమానులతో పాటు పలువురు వైకాపా శ్రేణులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. రాజకీయంగా సున్నితమైనర ఆమదాలవలస నియోజకవర్గంలో ఇప్పుడు సువ్వారి గాంధీ కొత్త తరానికి కొత్త నాయకునిగా ఎదుగుతున్నాడనడంలో అతిశయోక్తి లేదు. ఆమదాలవలస నియోజకవర్గ నాయకునిగా, ప్రజల ప్రతినిధిగా నిలిచేందుకు ఈ జన్మదిన వేడుకలు ఏ మేరకు దోహదపడతాయో రానున్న రోజుల్లో వేచి చూడాల్సిందే.

## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

గార, జూలై 30 ప్రభాతవార్త



గార సెంటర్‌లో ఎంతో రద్దీగా ఉండే సిఎస్‌పి రోడ్డు, జి.సి.రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. గార బస్టాండ్ మలుపు వద్ద నిత్యం వాహనాలు తిరుగుతుండడం వల్ల ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయబ్రాంతులకు గురౌతున్నారు. దీనిపై ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి స్పీడు బ్రేకర్లు వేయాలని కోరుతున్నారు.

## అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలి

గార, జూలై 30 ప్రభాతవార్త



మండలంలోని గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచిస్తే వెంటనే సమాచారం అందించాలని గార ఎస్సై ఎన్.కామేశ్వరరావు తెలిపారు. ఇటీవల మండలంలో జరుగుతున్న సంఘటన దృష్ట్యా ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అలాగే గంజాయి, మత్తు పదార్థాలు, పేకాట వంటివి జరిగితే సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని అన్నారు.

## నిరుపేద కుటుంబానికి జనసేన రూ.20వేలు ఆర్థికసాయం

ఆమదాలవలస, జూలై 30 ప్రభాతవార్త



ఆమదాలవలస నియోజకవర్గం పూజారిపేటలో ఒక నిరుపేద కుటుంబానికి చెందిన పెద్దదిక్కు మునకాల ప్రభాకరరావు ఇటీవల ఆకస్మాత్తుగా చనిపోయారు. ఆ కుటుంబం చాలా ఇబ్బందుల్లో ఉన్నారన్న విషయం తెలుసుకుని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో రూ.20వేలు పార్టీ నాయకులు పాత్రుని పాపారావు మాస్టారు, మండల అధ్యక్షులు కొత్తకోట నాగేంద్ర, కోరుకొండ మల్లేశ్వరరావు, ఎంపీటీసీ అంపిలి విక్రమ్, అంబలా కోటేష్, సురేష్, తేజేశ్వరరావు, అనూషకుమార్, సేపెన రమేష్, బాలకృష్ణ, చందు మనోహర్, వెంకిబాబు, రాము చేతుల మీదుగా ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా జనసేన పార్టీ ఉంటుందని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు భరోసా ఇవ్వడం జరిగింది.

## విద్య, వైద్యం, సేద్యం రంగాలకు సిఎం పెద్దపీట వేస్తున్నారు

### ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, జూలై 30 ప్రభాతవార్త



విద్య, వైద్యం, సేద్యం ఈ మూడు రంగాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. నాడు, నేడు కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో రూపురేఖలను మారుస్తున్నారన్నారు. సేద్యంలో విప్లవాత్మకమైన మార్పులకు చర్యలు చేపట్టారన్నారు. అదే విధంగా వైద్యరంగంలో ప్రతి పేదవాడికి వైద్యం అందాలనే ఏకైక లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని తెలియజేశారు. ఆమదాలవలస మండలం తురకపేట గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాస రావు, మండల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, సర్పంచ్ మామిడి దమయంతమ్మ, నాయకులు మామిడి ఢిల్లేశ్వరరావు, సోమరాజు తేజేశ్వరరావు, మానుకొండ వెంకటరమణ, పాల్గొన్నారు.

## శుద్ధజలం పేదలకు అందని వరం

పలాస, జూలై 30 ప్రభాతవార్త



ఎన్‌టిఆర్ సుజల స్రవంతి మినరల్ వాటర్ స్కీం ఒక అద్భుతమైన పథకమనే చెప్పాలి. 16 మే 2015లో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 13000 పంచాయతీల్లో మొదలైన ఈ పథకం పేదల కోసం రెండు రూపాయలకే దాదాపుగా ఇరవై లీటర్ల మంచినీటిని అందివ్వడమే ఈ పథకం ఉద్దేశ్యం. ఏదో రెండు రూపాయలకే ఇస్తున్నారు ఏదో ఆషామాషీగా కూడా కాదు. మూడుసార్లు ఫిల్టర్ అయిన స్వచ్ఛమైన మంచినీరు ఇవ్వగలడం ఈ పథకం ఉద్దేశ్యం. ఐతే ప్రస్తుత పాలకులు మెంటినెన్స్ కారణాలతో రెండు రూపాయల వాటర్ క్యాన్‌ని ఏడు రూపాయలకు పెంచడం నిజంగా శరాఘతమే. కొన్ని పథకాలు అందులోనూ పేదల కోసం ఉన్న పథకాలలో లాభనష్టాలు బేరీజు వేసుకుని చేయడం అనేది అంత సహేతుకమైన చర్య అని అనిపించడం లేదు. ఎందుకంటే ధనవంతులు, మధ్యతరగతి వారు ఇరవై ముప్పై రూపాయలకు కొంటున్న వాటర్ క్యాన్‌ల కంటే కూడా ఈ శుద్ధ జలం అనేది చాలా బాగుంటుందని ప్రజలు ఆనందించే లోపల దానిని ఏడు రూపాయలకు పెంచడంతో పేదలు పెదవి విరుపు షరా మామూలే.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో దువ్వాడ వాణి

నందిగాం, జూలై 30 ప్రభాతవార్త



నందిగాం మండలం పెద్దబాణాపురం సచివాలయ పరిధి పెద్దబాణాపురం పంచాయతీ పెద్దినాయుడుపేట, పాత్రు నివలస గ్రామాల్లో టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ 2024 ఎమ్మెల్యే అభ్యర్థిని దువ్వాడ వాణి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగిస్తు న్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు మరియు సచివాలయ ఉద్యోగులు మరియు వాలంటీర్లు, సంబంధిత అధికారులతో కలిసి గడపగడపకు వెళ్లి వారికి ఈ ప్రభుత్వంలో అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారి కుటుంబాల వారీగా పొందిన లబ్ధిని సవివరంగా వివరించారు. పథకాల ద్వారా మరియు ఎన్నో సబ్సిడీ స్కీంలు ద్వారా ప్రజలకు జగనన్న ప్రభుత్వంలో చేయాలనుకున్న మంచి ఆయన కృషిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు. జగనన్న ఇచ్చిన మాట కోసం ఎన్ని అవాంతరాలు వచ్చినా ఎదుర్కొని ఈ పథకాలను అమలు పర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు సంపతి రావు రాఘవరావు, మోహన్ హైందవి, స్థానిక సర్పంచ్ పైల రమేష్‌బాబు, మాజీ ఎంపీపీ ఎర్ర చక్ర వర్తి, పిఎసిఎస్ చైర్మన్ బాలక మధు, జెసిఎస్ చైర్మన్ జడ్యాడ జయరాం, ఎంపీటీసీలు సైలాడ లావన్న, పలువురు నాయకులు, వివిధ హోదాల్లో గల సీనియర్ పార్టీ నాయకులు, టెక్కలి నియోజకవర్గం ఎంపీపీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు, వైస్ ఎంపీపీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు మరియు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన హనుమంతు ఉదయ్‌భాస్కర్

నందిగాం, జూలై 30 ప్రభాతవార్త



రాష్ట్ర అధ్యక్షురాలు దుగ్గపాటి పురంధేశ్వరి ఆదివారం బిజెపి సెల్స్ మరియు డిపార్ట్‌మెంట్ విభాగాల సమ్మేళనం కార్యక్రమానికి బిజెపి టెక్కలి నియోజకవర్గం నాయకులు డాక్టర్ హనుమంతు ఉదయ్ భాస్కర్ హాజరయ్యారు. మోదీ ప్రసంగించిన మన్‌కిబాత్ కార్యక్రమం తర్వాత రాష్ట్రంలో ఉన్న 17 సెల్స్, 28 డిపార్ట్‌మెంట్‌లు ప్రముఖ్, కన్వీనర్లు మరియు మెంబర్స్‌తో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన్‌కిబాత్ రాజకీయ ధృక్పదంతో నిర్వహించింది కాదని, పూర్తిగా సామాజిక అభివృద్ధికి సంబంధించిన అంశమని అన్నారు. పంచాయతీ నిధులు రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ దుర్వినియోగానికి పాల్పడిందని ఆగస్టు 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ధర్నాలు దిగ్విజయంగా జరపాలని దిశ నిర్దేశాలు చేశారని ఉదయ్‌భాస్కర్ తెలిపారు.

## పోర్టు వాహనాలను అడ్డుకున్న మూలపేట గ్రామస్తులు

సంతబొమ్మాళి, జూలై 30 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మూలపేటలో గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణానికి మెటీరియల్ తరలిస్తున్న వాహనాలను నిర్వాసిత గ్రామస్తులు ఆదివారం ఉదయం అడ్డుకున్నారు. పూర్తిస్థాయిలో నిర్వాసితులకు పరిహారం ఇవ్వలేదని, పోర్టు పనుల్లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఇంత వరకు చేయలేదని నిర్వాసితులు ఆందోళనకు దిగారు. అలాగే భారీ వాహనాలు తిరగడంతో రోడ్లు ధ్వంసమై ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. నౌపడ నుంచి మూలపేట వరకు ఉన్న ఇరుకు రోడ్ల మీద భారీ వాహనాలు తిరుగుతుండడంతో రెండు బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని దానికి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. మూలపేట, విష్ణుచక్రం, కొత్త లింగూడు, పాతలింగూడు, ఎం.సున్నాపల్లి, రాజపురం, తదితర గ్రామస్తులు ఆటోలలో ఇతర వాహనాల్లో ప్రయాణించాలంటే నిత్యం భయపడుతున్నామని అన్నారు. ఈ వాహనాలు వల్ల వాటర్ పైప్‌లైన్ దెబ్బతింటున్నాయని తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పోర్టు వాహనాలు అడ్డుకున్న విషయం తెలుసుకున్న నౌపడ ఎస్సై కిషోర్‌వర్మ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని నిర్వాసితులతో మాట్లాడారు. కొంత సమయం పోలీసులు నిర్వాసితులు మధ్య వాగ్వివాదం జరిగింది. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మూలపేట వచ్చి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిర్వాసితులు వెనక్కి తగ్గి వాహనాలకు దారి ఇచా్చరు.

## సంతబొమ్మాళిలో ప్రత్యేక పారిశుద్యం

సంతబొమ్మాళి, జూలై 30 ప్రభాతవార్త



సంతబొమ్మాళి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు దోమల బెడద ఎక్కువైందని ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదు మేరకు పలు వీధుల్లో అలాగే మంచినీటి బావుల వద్ద బ్లీచింగ్ వేయడం మురికి కాలువల దగ్గర శానిటేషన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు, శానిటేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలి

కొత్తూరు, జూలై 30 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం పరిధిలో ఉన్న కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట మండలాల్లోని వంశధార ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిశీలనకు వచ్చే నెల 10న ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గ పర్యటనకు విచ్చేయుచున్న శుభ సందర్భంగా విజయవంతం చేయాలని పాతపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎంజీఆర్ యువసేన ప్రకటన ద్వారా స్థానిక విలేకర్లకు ఆదివారం వెల్లడించారు. చాలా కాలం తర్వాత జిల్లాకు వస్తున తెదేపా అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పర్యటనను ప్రతి తెదేపా కార్యకర్త ప్రెస్టీజియస్‌గా తీసుకుని విజయవంతం చేసి పార్టీ సత్తా ఏమిటో తెలిపాలని మామిడి అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఘన స్వాగతం పలకాలని మరో ప్రకటనలో ఎంజీఆర్ యువసేన పిలుపునిచ్చింది.

## రాష్ట్ర భవిష్యత్తుకు దేశం పార్టీ గ్యారెంటీ

కంచిలి, జూలై 30, ప్రభాతవార్త



రాష్ట్ర భవిష్యత్తుకు దేశంపార్టీ గ్యారెంటీ అని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు అన్నారు. ఆదివారం కంచిలి మండలం డీజీపురం గ్రామంలో దేశం పార్టీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంపై ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో పల్లె గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, ప్రతి పల్లె గ్రామానికి గతంలో రోడ్లు వేశారని, ఎన్‌టిఆర్ సుజల పథకం ద్వారా రెండు రూపాయలకే మంచినీరు 20లీటర్లు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తాము అభివృద్ధి చేయలేదని చెప్పడం కాదని పల్లె గ్రామాల్లోకి వెళితే తెలుస్తుందని అన్నారు. ప్రతి పంచాయతీలో తారురోడ్లు, సిమెంట్ రోడ్లు వేశామని వీధివీధికి మంచినీటి ట్యాంకులు ఏర్పాటు చేశామని, 200 ట్రాక్టర్ల ద్వారా కిడ్నీ బాధిత ప్రాంతాలకు మంచినీరు అందజేశామని అన్నారు. వైఎస్సార్ పార్టీ నాయకులు ఒట్టి మాటలు చెప్పడం కాదని గ్రామాల్లో తిరిగితే అభివృద్ధి కనబడుతుందని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధికే ఈ నియోజకవర్గ ప్రజలు ప్రతిసారి తెలుగుదేశంపార్టీని గెలిపిస్తున్నారని తెలిపారు. తెలుగుదేశంపార్టీలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేస్తారని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మహానాడులో విడుదల చేసిన మేనిఫెస్టోకు వైఎస్సార్‌పార్టీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. 200 నుంచి 2000 రూపాయల పెన్షన్ అందించిన ఘనత తమకే దక్కుతుందని వైఎస్సార్‌పార్టీ అధికారంలోకి వచ్చి 5 సంవత్సరాలు అవుతున్నప్పటికి 2000 నుంచి 750 పెంచారని, ప్రజలంతా వైఎస్సార్‌పార్టీ బూటకపు మాటలు ఆలకిస్తున్నారని అన్నారు. ప్రజలకు ఎంత మభ్యపెట్టాలన్నా ప్రజలు తెలివితేటలతో ఉన్నారని అన్నారు. పూర్ణ, మాదిన రామారావు, తెలుగుదేశంపార్టీ మహిళా అధ్యక్షురాలు ఆశి లీలారాణి, మురళీమోహన్ పట్నాయక్, పైల సూర్యనారాయణరెడ్డి, వాసాల రమేష్, కిషోర్ పాడి, కొత్తకోట శ్రీకాంత్, పోలేరు, ఎంఎస్‌పల్లి, కంచిలి, తలతంపర, కుత్తుమ, నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

బూర్జ, జూలై 30 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని వైకుంఠపురం సర్పంచ్ వెంకట సత్యం అన్నారు. మండలంలోని వైకుంఠపురం గ్రామ పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం ఆదివారం ఆయన మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం అల్లిపల్లిగూడ ఎస్‌టి గ్రామంలో ఏడుగురు రైతులకు 490 జీడి, మామిడి, సపోట మొక్కలు పంపిణీ చేశారు. పంచాయతీలో ఉన్న నేరేడు చెరువు, కంబాల చెరువు, చంద్రమ్మకోనేరు గట్టులపై 150 మొక్కఉ నాటారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పచ్చదనంతో పాటు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుని స్వచ్ఛమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యావరణ పరిరక్షణ పరిశుభ్రత వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేసేందుకు అడుగులు వేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమానికి సర్పంచ్, వివిస్‌తో పాటు గ్రామ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సూర్యకుమారి, ఫీల్డ్ అసిస్టెంట్ కె.శ్రీనివాసరావు, గ్రామ యువత, మహిళలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## మినీ మహానాడు మేనిఫెస్టోపై మహిళల అవగాహనలో పాల్గొన్న 'కూన'

కొత్తూరు, జూలై 30 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మండలం కుద్దిగాం గ్రామంలో మినీ మహానాడులో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోపై గ్రామస్థాయిలో మహిళలకు అవగాహన పరిచే మహిళా శక్తి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం శ్రీకాకుళం పార్లమెంట్ పార్టీ తెదేపా అధ్యక్షులు కూన రవికుమార్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కూన రాకతో కుద్దిగాంలో జనం పోటెత్తారు. ప్రధానంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. కార్యక్రమంలో కూన రవికుమార్‌తో పాటు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి, దేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీకి వినతిపత్రం అందజేత

కోటబొమ్మాళి, జూలై 30 ప్రభాతవార్త



శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు మండలం దంత గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్తలు మరియు గుత్తేదారులు చల్ల సింహాచలం, మండవెల్లి జగదీష్‌లు ఆదివారం శ్రీకాకుళంలో వినతిపత్రం అందజేశారు. కోటబొమ్మాళి మండలం దంత గ్రామస్తులమైన మేము ఊహ తెలిసిన దగ్గర నుంచే కాక పూర్వీకుల నుంచి ఈ మండలంలోనే నివశిస్తున్నామని ఆ వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. గ్రామం నుంచి పాకివలస వరకు రెండు లైన్ల రహదారి సౌకర్యం, నిత్యావసర సరుకుల కొనుగోలు, బ్యాంకులు ఇతర కార్యాలయాల సేవలు ఈ మండలం నుంచే పొందుతున్నామన్నారు. మాయొక్కపంట భూములు టెక్కలి రెవెన్యూ డివిజన్ పరిధిలోనే ఉన్నాయన్నారు. అయితే మా పంచాయతీని సారవకోట మండలంలో విలీనం చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారే కాక 3-8-23న మా గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించుటకు కొంత మంది ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ ప్రయత్నాలు నిలుపుదల చేయుటకు సహాయ సహకారాలు అందివ్వాలని వినతిపత్రంలో వారు కోరారు. ఈ విషయంపై ఎంపీ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## పాకివలసకు తాగునీటి సౌకర్యం

కోటబొమ్మాళి, జూలై 30 ప్రభాతవార్త



సుమారు 3వేల జనాభా కలిగిన మండలం కురుడు పంచాయతీ పరిధి పాకివలస గ్రామానికి వైసీపీ ప్రభుత్వంలో తాగునీటి సౌకర్యం కల్పించారని గ్రామస్తులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిషత్ నిధులతో బోరుబావిని తవ్వి వాటి ద్వారా ట్యాంక్‌కు సరఫరా ఇస్తూ తద్వారా ప్రజలకు ఈ సౌకర్యం కల్పించడం వల్ల గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు టెక్కలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి, ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి,ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ కావ్యశ్రీ, కార్యదర్శులకు సర్పంచ్ కోతి చిన్నారావు, 3వ వార్డు సభ్యులు దండాసి కృష్ణవేణి, సింహాచలంలు తాగునీరు అందించేందుకు సహకరించిన వీరందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే 1, 2 వార్డు సభ్యులు ఆదిలక్ష్మి, జయమ్మలు కూడా ఉన్నారు.

## కదిలిన ఏనుగులు... ఊపిరి పీల్చుకున్న ప్రజలు

రేగిడి, జూలై 30 ప్రభాతవార్త






విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం రేగిడి మండలం సరసనాపల్లి గ్రామసమీపంలో శుక్రవారం ప్రవేశించిన ఏనుగులు గత రెండు రోజులుగా గ్రామ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన మాట తెల్సిందే. తహశీల్దార్ టి.కళ్యాణ్‌చక్రవర్తి పోలీసు సిబ్బంది చొరవతో గ్రామంలో అప్రమత్తం చేసిన మాట వాస్తవమే. ఎట్టకేలకు గత రెండు రోజులుగా తిష్ట వేసిన ఏనుగులు గ్రామం నుంచి కదిలి వేరే స్థానానికి చేరుకున్నాయి. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కళ్యాణ్‌చక్రవర్తి స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ వంగర మండలం నుంచి రేగిడి మండలం సరసనపల్లి గ్రామంలోకి గత రెండు రోజులుగా ప్రవేశించిన ఏనుగులు శనివారం సాయంత్రం గ్రామం నుంచి కదిలి వేరే స్థానానికి చేరుకున్నాయని తెలిపారు. ఎప్పటికప్పుడు గ్రామంలో అందుబాటులో ఉంచిన విఆర్వో రామకృష్ణకు ఎప్పటికప్పుడు సమాచారం అడిగి తెలుసుకుంటూ వీఆర్వో తెలిపిన సమాచారం మేరకు వంగర మండలం సంగా సమీపంలోని ఏనుగులు చేరుకున్నాయని తెలిపారు. స్థానిక ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రెండు రోజులుగా ప్రజలకు ఎలాంటి ప్రాణహాని కలగకుండా 144 సెక్షన్ ఉంచడం జరిగిందని ప్రస్తుతం సమస్య లేనందున 144 సెక్షన్‌ని తీసివేయడం జరిగిందని తెలిపారు. ప్రజలెవ్వరూ భయబ్రాంతులకు గురి అవ్వవల్సిన పని లేదని ధైర్యంగా ఉండొచ్చని ప్రజలకు తహశీల్దార్ కళ్యాణచక్రవర్తి, ఎస్సై శ్రీనివాసులు ధైర్యం ఇచ్చారు. ఎటువంటి సమస్య ఉన్నా వెంటనే తమకు తెలియపర్చాలని వారు తెలిపారు. గ్రామంలో గల పలువురు రైతులు యొక్క వరి పంట అలాగే చెరుకు సుమారు 20 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ఈ నష్టపోయిన రైతులకు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు ఎవరెవరు ఏఏ పంట ఎన్ని ఎకరాల్లో నష్టపోయింది అన్నది పూర్తిగా పరిశీలన చేసి తెలియపరుస్తామని తెలిపారని వారు ఇచ్చిన వివరాల మేరకు ప్రతి రైతుకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా పై అధికారులు దృష్టిలో పెట్టి వారికి న్యాయం చేస్తామని తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి రైతులకు హామీ ఇచ్చారు. ఎవరికి ఎటువంటి ప్రాణహాని జరగకుండా గత రెండు రోజులుగా అటు పోలీసు సిబ్బంది, ఇటు రెవెన్యూ సిబ్బంది సహకరించారని తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, ఎస్సై శ్రీనివాసరావులకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## నాటుబాంబులతో వ్యక్తి అరెస్ట్

కోటబొమ్మాళి, జూలై 30 ప్రభాతవార్త

మండలం మూలపేట గ్రామ సమీపంలో ఉన్న చెరువు గట్టుపై సుమారు 24 నాటుబాంబులతో పొడుగుపాడు గ్రామానికి చెందిన జోగి సింహాచలంను పట్టుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఎస్.కె.మహమ్మద్‌ఆలీ తెలిపారు. సింహాచలం మూలపేట చెరువుగట్టుపై పందులు చంపేందుకు నాటుబాంబును విసరగా బాంబు పేలి అక్కడ ఉన్న మూలపేట గ్రామానికి చెందిన పాడిపల్లి మల్లేసుతో పాటు మరికొంత మందికి స్వల్ప గాయాలయ్యాయి. మల్లేసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సింహాచలంను అదుపులోకి తీసు కోగా ఇంకా అతని వద్ద సుమారు 20 బాంబులు ఉన్నట్లు గుర్తించి వాటితో పాటు నిందితుడు సింహాచలంను డి ఎస్‌పి ముందు హాజరు పర్చికేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.









# ఫ్యాన్‌ను మంచితనంతో ఏడిపించేసిన కోహ్లీ...

## చిన్నారి కళ్లలో ఆనందం చూసి హ్యాపీ!

**ముంబయి:** వెస్టిండీస్‌తో జరిగిన రెండో వన్డేలో భారత జట్టు ఘోరంగా ఓడింది. అయితే ఈ మ్యాచ్ అనంతరం భారత సూపర్ స్టార్ విరాట్ కోహ్లి చేసిన పని ఎంతో మంది మనసులు గెలుచుకుంది. ఈ మ్యాచ్ చూసేందుకు వచ్చిన ఓ కుటుంబాన్ని కోహ్లి కలిశాడు. స్టేడియంలో నిలబడి కోహ్లి, కోహ్లీ అంటూ ఒక చిన్నారి కేకలు వేయడం చూశాడీ మోడ్రన్ గ్రేట్. దీంతో అక్కడకు వెళ్లిన అతను ఆ కుటుంబాన్ని, చిన్నారిని కలిశాడు. ఈ సమయంలో తను స్వయంగా చేసిన బ్రేస్‌లెట్‌ను ఆ చిన్నారి కోహ్లికి అందచేశాడు. ఇది నేను వేసుకోనా? అంటూ దాన్ని తీసుకున్న కోహ్లి ఆ కుటుంబం ముందే దాన్ని తన చేలికి వేసుకున్నాడు. అనంతరం ఆ కుటుంబంతో కలిసి సెల్ఫీ తీసుకున్నాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్‌కూడా ఈ కుటుంబాన్ని కలవడం గమనార్హం. దీనికి సంబంధించిన వీడియోను బిసిసిఐ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది. ఇది చూసిన ఫ్యాన్స్ కోహ్లి మంచి మనసును తెగ మెచ్చుకుంటున్నారు. ఈ ఘటన గురించి ఆ చిన్నారి పాప కూడా మాట్లాడింది. నేను కోహ్లి కోసం అరుస్తుంటే తను విని నా దగ్గరకు వచ్చాడు. అప్పుడే నేను నా చేతుల్తో చేసిన బ్రేస్‌లెట్‌ను తనకు ఇచ్చా అని ఆ పాప చెప్పింది. కోహ్లి ఇలా ఆ బ్రేస్‌లెట్ తమ ముందు వేసుకోవడం చూసి ఆనందంతో తన కళ్లలో నీళ్ల తిరిగాయని ఆ పాప తండ్రి చెప్పారు. తమ కుటుంబానికి క్రికెట్ అంటే చాలా ఇష్టమని, కోహ్లి అంటే ఇంకా ఇష్టమని అన్నారు.

# క్రికెటర్లకు అహంకారం ఎక్కువైంది!

## టీమిండియాపై మండిపడ్డ మాజీ లెజెండ్!





**న్యూఢిల్లీ:** విండీస్‌తో రెండో వన్డే ఓడిపోయిన టీమిండియాపై మాజీ లెజెండ్ కపిల్ దేవ్ మండిపడ్డారు. డబ్బు,స్టార్‌డమ్‌చూసే సరికి భారత క్రికెటర్లకు అహంకారం పెరిగిపోయిందని చెప్పాడు.తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో కపిల్ ఈ షాకింగ్‌కామెంట్స్ చేశాడు. తన సహచర ఆటగాడు సునీల్ గవాస్కర్ చేసిన వ్యాఖ్యలను కూడా గుర్తుచేశాడు. కొన్నిరోజుల క్రితం డబ్ల్యుటిసి ఫైనల్‌లో భారత జట్టు ఓడింది. ఆ సమయంలో సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుతం జట్టులోని ఒక్క ప్లేయర్ కూడా సలహాల కోసం తన వద్దకు రాలేదని చెప్పాడు. అసలు మాజీ వద్ద సలహా తీసుకోవడానికే ఎవరూ ప్రయత్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీనిపై మాట్లాడిన కపిల్‌దేవ్ భారీగా డబ్బులు సంపాదించేసరికి భారత కుర్రాళ్లకు అహంకారం పెరిగిందని మండిపడ్డాడు. ఈ టీంలో పాజిటివ్ విషయం ఏంటంట వాళ్లు చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. నెగిటివ్ ఏంటంటే మేం ఎవరిని ఏం అడగాల్సి న పనిలేదు అనే ధోరణి ఈ జట్టులో కనిపిస్తోంది. మా తరంలో అనుభవం ఉన్న వాళ్లు మనకు సాయం చేయగలరని నమ్మేవాళ్లం అనిచెప్పాడు. మనదగ్గర భారీగా డబ్బులు ఎక్కువైనప్పుడు కొన్నిసార్లు యారొగెన్స్ వచ్చేస్తుంది. ఈ క్రికెటర్లు తమకు అంతా తెలుసు అనుకుంటున్నారు. అదే తేడా. నన్నడిగితే చాలా మంది ఆటగాళ్లకు సాయం అవసరం ఉందనిచెప్తా. సునీల్ గవాస్కర్ అక్కడ ఉన్నప్పుడు తనతో ఎందుకు మాట్లాడరు? అక్కడ ఇగో ఏముంటుంది? అని నిలదీశాడు. ప్రస్తుతం క్రికెటర్లు మేం అద్భుతమైన ప్లేయర్లం, మాకు ఎవరి సలహా అక్కర్లేదు అనుకుంటున్నారు. వాళ్లు నిజంగానే సత్తా ఉన్న క్రికెటర్లే కావచ్చు. కానీ అదనంగా లభించే సహాయం ఇంకొంచం ఉపయోగపడుతుంది కదా. యాభై సీజన్ల క్రికెట్ చూశాడంటే తనకు ఏవో కొన్ని విషయాలు తెలిసే ఉంటాయి. ఒక్కసారి అవి వింటే మన ఆలోచన మారొచ్చు అని కపిల్ అన్నాడు.

# డేవిడ్ వార్నర్ ప్రపంచ రికార్డు

**న్యూఢిల్లీ:** ఆసీస్ వెటరన్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. టెస్టుల్లో అత్యధికసార్లు 100 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాలు నెలకొల్పిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. యాషెస్ సిరీస్ 2023లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న అయిదో టెస్ట్ నాలుగో రోజు ఆటలో ఉస్మాన్ ఖ్వాజాతో తొలి వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యాన్ని నమోదు చేయడంతో వార్నర్ ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో అతను జాక్‌హబ్స్, గ్రేమ్ స్మిత్,అలిస్టర్ కుర్‌ల పేరొట సంయుక్తంగా ఉన్న రికార్డును అధిగమించాడు. ఈ జాబితాలో మైఖేల్ అథర్టన్, వీరేంద్ర సెహ్వాగ్ మూడో స్థానంలో ఉన్నారు. కాగా, యాషెస్ ఆఖరి టెస్ట్‌లో ఇంగ్లండ్ నిర్దేశించిన 384 పరుగుల లక్ష్యాన్ని ఛేధించేందుకు బరిలోకి దిగిన ఆసీస్ 38 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 135 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం మొదలు కావడంతో అంపైర్లు మ్యాచ్‌ను నిలిపివేశారు. ఆసీస్ గెలుపుకు ఇంకా 249 పరుగుల దూరంలో ఉంది. డేవిడ్ వార్నర్, ఉస్మాన్ ఖ్వాజా క్రీజ్‌లో ఉన్నారు. యాషెస్ 2017,18 సిరీస్ తర్వాత తొలిసారి శకత భాగస్వామ్యం నమోదైంది.

# ధోని నిద్రపోతుండగా వీడియో తీసిన ఎయిర్‌హోస్టెస్

## మండిపడుతున్న నెటిజన్లు



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీకి ఎంతటి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుందో తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా క్రీడాభిమానులే కాకుండా ఇతర జట్లలోని ఆటగాళ్లు అతడిని ఆరాధిస్తారు. అతడి కనిపిస్తే చాలు ఫొటోలు, వీడియోలు తీసుకునేందుకు ఉత్సాహం చూపిస్తారు. ఈ క్రమంలో పలువురు హద్దులు దాటి కూడా ప్రవర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధోనీకి సంబంధించిన ఓ వీడియో బయటకు రాగా దీనిపై సామాజిక మాధ్యమాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల ఓ విమానంలో ధోనీ భార్య సాక్షితో కలిసి ప్రయాణించాడు. అయితే అతడు నిద్రపోతున్న సమయంలో ఎయిర్‌హోస్టెస్ ఒకరు ధోనీకి తెలియకుండా వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. ఈ వీడియోలో ధోనీ ప్రశాంతంగా నిద్రపోతుండగా పక్కనే సాక్షి కనిపిస్తున్నారు. ధోనీ ఇక్కడే ఉన్నారు. చూడండంటూ ఈ వీడియో తీసిన ఎయిర్ హోస్టెస్ ఆ పక్కనే నవ్వుతూ కనిపిస్తున్నారు. అయితే ఇది ఎప్పుడు ఎక్కడ జరిగిందో తెలియరాలేదు. తమ అభిమాన ఆటగాడు ప్రశాంతంగా నిద్రపోతున్న వీడియోను చూసి పలువురు సంతోషం వ్యక్తం చేస్తుండగా విమాన సిబ్బంది ప్రవర్తనపై మరికొందరు విమర్శలు గుప్పిస్తున్నారు. ధోనీ ప్రైవసీని గౌరవించాలని సూచిస్తున్నారు. ధోనీ, సాక్షిల ప్రైవసీపై ఇది దాడిలాంటిది. ఇది పూర్తిగా తప్పు అని మండిపడుతున్నారు. ఆ ఎయిర్ హోస్టెస్‌కు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ఎవరైనా చెప్పండి. ఇతరుల గోప్యతకు భంగం కలిగించకుండా ఉండేలా అవగాహన కల్పించండి అంటూ ఆ విమానయాన సంస్థపై ధ్వజమెత్తుతున్నారు. ఇక మహీ ఈ ఐపిఎల్‌లో చెన్నై జట్టును విజేతగా నిలబెట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అతడు మోకాలి సర్జరీ చేయించుకున్నాడు. ధోనీ కోలుకుంటున్నాడని సాక్షి ట్విటర్‌లో వీడియో పోస్టు చేసి తెలిపింది.

# ఐటి కంపెనీల్లో తగ్గుతున్న ఉద్యోగులు

**ముంబై, జులై 30:** గత వారం రోజులుగా దేశంలోని టాప్ టెక్ దిగ్గజ కంపెనీలు తమ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేస్తున్నాయి. అవి కంపెనీల వాస్తవ పరిస్థితులకు అద్దంపడుతున్నాయి. ముఖ్యంగా కంపెనీలు భవిష్యత్తుపై



ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మొదటి త్రైమాసిక ఫలితాల్లో అన్ని కంపెనీల్లో కామన్‌గా కనిపించిన అంశాలు ఉద్యోగుల నియామకాలు, ఖర్చుల మదింపు, తగ్గిన ఆదాయపు అంచనాలు, ఏఐపై పెరుగుతున్న కంపెనీల ఫోకస్. అయితే ఇప్పుడు ఎక్కువ మంది టెక్కీలను ఆందోళనకు గురిచేస్తున్న అంశం మాత్రం ఆగిపోయిన నియామకాలు, పెరుగుతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం. ఈ క్రమంలో టాప్-10 భారతీయ ఐటి కంపెనీలు తమ ఉద్యోగుల సంఖ్యను గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే తక్కువగా నమోదు చేశాయి. తొలి త్రైమాసికంలో ఈ కంపెనీల్లో మొత్తం ఉద్యోగుల సంఖ్య 21,327 తగ్గగా, కొత్తగా 69,634 మందిని మాత్రమే రిక్రూట్ చేసుకున్నాయి. నాస్కామ్ మార్చి నెలలో విడుదల చేసిన నివేదిక ప్రకారం భారత టెక్ రంగంలో మొత్తం 54 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. పైగా దేశీయ ఐటి కంపెనీలు ప్రధానంగా ఉత్తర అమెరికా,యూరప్ మార్కెట్లపై తమ ప్రాజెక్టులకోసం భారీగా ఆధారపడి ఉన్నాయి. వివరంగాపరిశీలిస్తే, తొలి త్రైమాసికంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఎల్అండ్‌టి టెక్నాలజీ సర్వీసెస్, పెర్సిస్టెంట్ ఈ త్రైమాసికంలో ఉద్యోగుల సంఖ్యను పెంచిన నాలుగు కంపెనీలుగా ఉన్నాయి. ఈ క్రమంలో టిసిఎస్ నికరంగా 523 మందిని, పెర్సిస్టెంట్ నికర ప్రాతిపదికన 241 మందిని,ఎల్‌టిటిఎస్ అత్యధికంగా 1,159 మంది టెక్కీలను రిక్రూట్ చేసుకున్నాయి. ఇదే క్రమంలో చాలా కంపెనీలు ప్రాజెక్టులు లేక ఎంపిక చేసిన టెక్కీలను ఆన్‌బోర్డ్ చేయకుండా ఆలస్యం చేస్తున్నాయి. ఇదిలా ఉండగా, బయటి పరిస్థితులతో భయపడుతున్న చాలా మంది టెక్కీలు ఉద్యోగాలు మారేందుకు వెనకడుగు వేస్తున్నారు. దీని కారణంగా అట్రిషన్ రేటు గంలో కంటే తక్కువగా నమోదైంది. అయితే అట్రిషన్ కారణంగా మానేసిన ఉద్యోగుల స్థానాల్లో కొత్త వారిని నియమించుకోకుండా కంపెనీలు ఖాళీలను అలాగే ఉంచుతున్నాయి. రానున్న త్రైమాసికంలో కూడా పరిస్థితులు ఇలాగే కొనసాగవచ్చని, నియామకాల్లో ఎలాంటి దూకుడు కనిపించడం లేదని స్టాఫింగ్ సంస్థలు చెప్పడం టెక్కీలను ఆందోళనకు గురిచేస్తోంది. చాలా కంపెనీలు ఇప్పటికే తమఉద్యోగుల వేతన పెంపులను వాయిదా వేయగా, వేరియబుల్ పే విషయంలోనూ కోతలు విధించిన విషయం విదితమే.

# ఎల్ఐసి నుంచి 'జీవన్ కిరణ్'

**న్యూఢిల్లీ, జులై 30:** ప్రభుత్వ రంగ అతి పెద్ద బీమా సంస్థ ఎల్ఐసి కొత్త టర్మ్ పాలసీని విడుదల చేసింది. జీవన్ కిరణ్ పేరుతో తెచ్చిన ఈ పాలసీ నాన్-లింక్డ్, నాన్-పార్టిపేటింగ్ ఇండివిడ్యువల్ సేవింగ్స్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్. ఈ టర్మ్ ప్లాన్ తీసుకున్న పాలసీదారులకు మెచ్యూరిటీ పూర్తయిన తర్వాత ప్రీమియం మొత్తం వెనక్కి ఇచ్చేస్తారు. ఒకవేళ పాలసీ సమయంలో అనుకోని ప్రమాదం జరిగితే కుటుంబ సభ్యులకు ఆర్థికంగా భద్రత ఉంటుంది. సాధారణ టర్మ్ పాలసీల తరహాలో కాకుండా ఇందులో పాలసీ సమయంలో బీమా మొత్తానికి హామీతో పాటు మెచ్యూరిటీ సమయంలో ప్రీమియం సొమ్మును వాపసు ఇవ్వడం జరుగుతుంది. ఎల్ఐసి జీవన్ కిరణ్ పాలసీకి 18 యేళ్ల అర్హత వయసు. గరిష్టంగా 65 యేళ్ల ఉండొచ్చు. మెచ్యూరిటీ కనీస వయసు 28 సంవత్సరాలుగా నిర్ణయించగా, గరిష్టంగా 80 సంవత్సరాలుగా ఎంచుకోవచ్చు. 10 నుంచి 40యేళ్ల పాలసీ టర్మ్‌తో ఇది అందుబాటులో ఉంటుంది. బీమా హామీ కనిష్టంగా 15 లక్షల రూపాయలు కాగా, గరిష్ట మొత్తానికి పరిమితి లేదు. ప్రీమియం 3వేల రూపాయలు ఉండగా, సింగిల్ ప్రీమియం 30వేల రూపాయలు. యేడాది లేదా ఆరు నెలలకు ఒకసారి ప్రీమియం చెల్లించే వీలుంటుంది. ఇంకా ఈ పాలసీని నేరుగా లేదా సంస్థ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తీసుకోవచ్చు.




# వాణిజ్యం


# ఐటిఆర్ దాఖలుకు ముగుస్తున్న గడువు!

**న్యూఢిల్లీ, జులై 30:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు మొత్తం 5.03 కోట్ల పన్ను రిటర్నులు దాఖలయ్యాయని ఐటి శాఖ వెల్లడించింది. జులై 31తో ఆదాయ పన్ను రిటర్నుల దాఖలు చేయడానికి గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో రిటర్నులు దాఖలు చేయని పన్ను చెల్లింపుదారులు ఫైల్ చేయాలని ఐటి శాఖ ట్విట్టర్ ద్వారా తెలియచేసింది. ఇదే సమయంలో రిటర్నుల దాఖలు చేసే గడువును పొడిగించాలని పన్ను చెల్లింపుదారుల నుంచి అభ్యర్థనలు వస్తున్నాయి. ఇప్పటి వరకు దాఖలైన రిటర్నులలో 4.46 కోట్ల రిటర్నుల ఇ-వెరిఫికేషన్ పూర్తయిందని, అందులో 2.69 కోట్ల ఐటిఆర్‌లను ప్రాసెస్ చేసినట్లు ఐటి శాఖ తెలిపింది. ఐటిఆర్ దాఖలుకు సంబంధించి చెల్లింపులు కానీ, ఇతర సందేహాలు, సహాయానికి ఐటి విభాగం హెల్ప్‌డెస్క్‌లు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్టం చేసింది. కాల్స్, లైవ్ చాట్‌ల, వెబ్‌ఎక్స్ సెషన్‌లు, సోషల్ మీడియా ద్వారా సహకారం అందిస్తున్నామని ఐటి శాఖ పేర్కొంది. గడువు లోగా ఐటి రిటర్నులను చెల్లించకపోతే ఆదాయ పన్నుచట్టంలోని సెక్షన్ 234ఏ ప్రకారం, చెల్లించాల్సి న పన్ను మీద నెలకు ఒకశాతం సాధారణ వడ్డీ విధించబడుతుంది. అదే విధంగా రూ.5 లక్షల కంటే తక్కువ ఆదాయం ఉన్న వారికి రూ.1000 జరిమానా ఉంటుంది. రూ.5 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న పన్నుచెల్లింపుదారులకు రూ.5వేలవరకు ఫైన్ అమలవుతుంది.




# క్రెడిట్ సూసీ బ్యాంకులో కొలువుల కోత!

**వాషింగ్టన్, జులై 30:** సంక్షోభంలో చిక్కుకున్న క్రెడిట్ సూసీ బ్యాంకు ఉద్యోగులకు త్వరలో ఉద్వాసన తప్పదని ఒక నివేదిక వెల్లడించింది. ఈ క్రెడిట్ సూసీ బ్యాంకును స్విట్జర్లాండ్ దిగ్గజ బ్యాంకు యుబిఎస్ టేకోవర్ చేస్తున్న విషయం విదితమే. ఈ రెండు బ్యాంకుల విలీనాన్ని యుబిఎస్ ప్రారంభించిందని, క్రెడిట్ సూసీలోని వేలాది మంది ఉద్యోగులు త్వరలో తొలగింపు నోటీసులు అందుకోనున్నారని కూడా ఆ నివేదిక వెల్లడించింది. క్రెడిట్ సూసీ బ్యాంకును 3.5 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడానికి గత మార్చి నెలలో యుబిఎస్ అంగీకరించింది. ఇక అప్పటి నుంచి దీని ప్రభావం ఉద్యోగాలపై కచ్చితంగా ఉంటుందని ఊహాగానాలు ఊపందుకున్నాయి. విలీనం అనంతరం క్రెడిట్‌సూసీలోని చాలామంది ఉద్యోగులను తొలగించే యోచనలో యుబిఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సెర్గియో ఎర్మోట్టి ఉన్నట్లు పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా క్రెడిట్ సూసీకి చెందిన 30వేల నుంచి 35వేల ఉద్యోగాల కోత ఉంటుందని ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి. గత సంవత్సరం చివరి నాటికి యుబిఎస్, క్రెడిట్ సూసీ బ్యాంకుల్లో కలిపి ప్రపంచవ్యాప్తంగా 1,20,000 మంది ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 37 వేల మంది స్విట్జర్లాండ్‌లోనే పని చేస్తున్నారు. దీనిపై వ్యాఖ్యానించడానికి యుబిఎస్ నిరాకరించింది.




# పెరిగిపోతున్న సైబర్ మోసాలు..

**న్యూఢిల్లీ, జులై 30:** డిజిటల్ ఇండియా మిషన్ వేగవంతమైన పురోగతిని సాధించింది. ఇది ఆర్థిక లావాదేవీలను మరింత సులభతరం చేసింది. ప్రస్తుతం ప్రజలు చిన్న చిన్న లావాదేవీలను కూడా డిజిటల్‌గా చేస్తున్నారు. దీంతో పాటు దేశంలో సైబర్ దుండగుల మోసాల వల కూడా వేగంగా విస్తరిస్తోంది. ఈ అంశంపై ఆర్‌బిఐ నివేదిక నిజంగా ఆందోళన కలిగిస్తోంది. డిజిటల్ మోసాలను అరికట్టేందుకు ఆర్‌బిఐ పట్టు బిగించింది. అన్ని రకాల మోసాల కేసులను రిపోర్ట్ చేయడం ఇప్పుడు తప్పనిసరి అని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. ఆన్‌లైన్ మోసాలను నిరోధించేందుకు బ్యాంకులు ఎలాంటి ఏర్పాట్లు చేశాయని గట్టిగా ప్రశ్నిస్తోంది. ఆర్‌బిఐ 2022-23 వార్షిక నివేదిక ప్రకారం 2021-22 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 9,097 మోసాలు జరిగాయి. 2022-23లో ఈ సంఖ్య 13,530కి పెరిగింది. కాబట్టి మోసాల సంఖ్య దాదాపు 48 శాతం పెరిగింది. అయితే ఈ మోసాల్లో నష్టపోయిన మొత్తం 49 శాతం తగ్గింది. మోసంలో నష్టపోయిన డబ్బు మొత్తం తగ్గింది అంటే దేశంలో చిన్న చిన్న మోసాల సంఖ్య పెరిగింది అని అర్థం. డిజిటల్ మోసాల గురించి చెప్పుకుంటే, 2021-22 సంవత్సరంలో మొత్తం 3,596 డిజిటల్ మోసాలు నమోదయ్యాయి. ఇది 2022-23 ఆర్థిక సంవత్సరంలో 6,659 కేసులకు పెరిగింది. ఆ విధంగా డిజిటల్ మోసాలకు సంబంధించిన కేసులు చాలా సంవత్సరాలలో రెట్టింపు అయ్యాయి. 2022-23 సంవత్సరంలో దేశంలో మొత్తం 30,252 కోట్ల రూపాయల విలువైన బ్యాంకింగ్ సంబంధిత మోసాలు జరిగాయని ఆర్‌బిఐ నివేదిక పేర్కొంది. ఇందులో లోన్స్‌కు సంబంధించిన మోసాలు 28,792 కోట్ల రూపాయలు. ఇది 95 శాతానికి సమానం. వీటిలో చాలా వరకు లోన్స్ పేరుతో మోసం చేశారు. దేశంలో ఎక్కువ మోసాలు డిజిటల్ చెల్లింపుల ద్వారా అంటే ఆన్‌లైన్ లావాదేవీల ద్వారా జరుగుతున్నాయి. సైబర్ దుండగులు ఓటిపి అడగడం ద్వారా ప్రజల కార్డులు అలాగే వారి యుపిఐ ఉపయోగించి మరిన్ని మోసాలకు పాల్పడుతున్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.